సంపుటము V
సం. 4

2 ఏప్రిల్, 1990,
సోమవారము,
(శక సం. 1912,
చైత్ర 12).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార వివేదిక

విషయ సూచిక

	పేజీ సం.
1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.	.. 435
2. స్వల్పావ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు.	.. 463
3. సభా కార్యక్రమము	.. 466
4. రూలు 304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయము :	
(1) పెట్రోలు ధర పెరుగుదల గురించి.	.. 472
(2) వ్యవసాయములో బాగ్ అంబేద్కర్ సమీపాపాల అతకమ్మ కుంటనుండి తొలగించిన గుడిసెవాసుల పునరావాసము గూర్చి.	.. 477
5. ప్రముఖ వ్యక్తికి కేసుకువచ్చిన అత్యవసర ప్రాధాన్యాంశములు :	
(1) వ్యవసాయ పంపుసెట్ల [illegible]	.. [illegible]
(2) [illegible]	[illegible]

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	: శ్రీ పి. రామచంద్రారెడ్డి
ఉపసభాపతి	: శ్రీ ఎ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ కె. ప్రభాకరరావు
	శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకట్రామిరెడ్డి
	శ్రీ డి. శ్రీపాదరావు
	శ్రీ కె. కళావెంకటరావు
	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	శ్రీ జి. యాదగిరిరెడ్డి
కార్యదర్శి	: శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
అదనపు కార్యదర్శి	: శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
ఉపకార్యదర్శులు	: శ్రీ వి.వి. భాస్కరరావు
	శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి
సహాయ కార్యదర్శులు	: శ్రీమతి ఎస్.టి. సుమిత్రాబాయి
	శ్రీ వి. వర్మవాభస్
	శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి
	శ్రీమతి పీ.వి.ఎస్. జయలక్ష్మి
	శ్రీ వి.వి. రాజారావు
	శ్రీ పి. [illegible]రెడ్డి

సోమవారము, 2 ఏప్రిల్, 1990

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

కె·సి· కాలువ అభివృద్ధి

135–

*270–శ్రీమతి జి· అరుణ (చంద్రగిరి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు–కడప కాలువను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందా;

(ఆ) అయినచో, చేపట్టనున్న పనుల వివరాలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున పంచాయతీ రాజ్‌శాఖామంత్రి (శ్రీ ఆర్· వెంగారెడ్డి):–

(అ) అవునండి·

(ఆ) (I) 120 సంవత్సరాల పాత ఆనకట్ట స్థానంలో సుంకేసుల గ్రామం దగ్గర తుంగభద్ర నదిపై తుంగభద్ర బారేజి నిర్మాణానికి రూ· 33·72 కోట్లకు పరిపాలక మంజూరు ఇవ్వడం జరిగింది·

(II) 3 టి·ఎం·సి·ల నీరు నిల్వచేయటానికి అలగనూరు బ్యాలెన్సింగు రిజర్వాయరు నిర్మాణానికి రూ· 25·50 కోట్లకు అంచనాను తయారుచేయడం జరిగింది· పథకానికి ఆమోదం లభించవలసివుండగా పనులు చేపట్టటానికి రూ· 3·06 కోట్లకు పాక్షికంగా పరిపాలక మంజూరు ఇవ్వడం జరిగింది·

(III) ప్రపంచ బ్యాంకు సహాయంతో జాతీయ జలనిర్వహణ ప్రాజెక్టు క్రింద అభివృద్ధి పనులకు కె·సి· కాలువ క్రింద ఈ క్రింది నాలుగు సబ్–కమాండ్లను ప్రతిపాదించడమయింది·

1) తుడిచెర్ల సిస్టం· 2) హరివరం ఛానెల్ 3) 27వ లాకు క్రింద ఆయకట్టు 4) చేపాడు ఛానెల్·

*An asterisk before the name indicates confirmation by the member.

శ్రీమతి డి. అరుణ:– సుంకేసుల గ్రామం దగ్గర తుంగభద్ర బ్యారేజీ నిర్మాణం క్రింద కాలువ అభివృద్ధికి ఇంత వరకు ఎంత ఖర్చు చేశారు? ఈ సంవత్సరము బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించారు? కొత్త బ్యారేజీ నిర్మాణం క్రింద కాలువ అభివృద్ధి పనులు ఎపుడు పూర్తి అవుతాయి? మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– సుంకేసుల బ్యారేజీ నిర్మాణము కోసము ఇప్పటికి 33.72 కోట్ల రూపాయలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని ఇపుడే చెప్పాను. 20–12–89కి ప్రీ క్వాలిఫికేషన్ టెండర్లు పిలువడం జరిగింది. దీనికి సుమారు 4 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దానికి సపరేట్‌గా ఒక డివిజన్ ఏర్పాటు 1–11–89న కన్‌స్ట్రక్షన్ తుంగభద్ర బ్యారేజీ మొదలు పెట్టడం జరిగింది. అంతేకాకుండా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు కూడా సుమారు కోటి రూపాయల వరకు ఈ బడ్జెట్‌లో శాంక్షన్ చేయడం జరిగింది. టెండర్లు ఏప్రిల్‌లో పిలువడం జరుగుతుంది. తరువాత పనులు ప్రారంభించడం జరుగుతుంది. అదేవిధంగా నేషనల్ వాటర్ మానేజిమెంట్ ఈ ప్రాజెక్టుకు 9 1/2 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. నవంబరు 1990 నాటికి ఇవన్నీ కంప్లీట్ అవుతాయి. 1999 నాటికి పనులు పూర్తి అవుతాయి. ఇంప్రూవ్‌మెంట్స్ క్రింద కోటి రూపాయల వరకు తీసుకోవడం జరిగింది. టెండర్లు పిలుస్తున్నారు. ఇవన్నీ ఈ సంవత్సరం పనులు మొదలు అయ్యాయి. ఇప్పటి వరకు కర్నూలులో 3.25 కోట్ల ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా ట్రీచ్ క్లోజింగ్ వర్క్సుకు కర్నూలులో 70 వేలు ఖర్చు చేయడం జరిగింది. బ్యాంక్స్, సిల్ట్ క్లియరింగ్ కోసము (అభివృద్ధి) కర్నూలులో 25.74, కడపలో 21.17, మొత్తం 46.91 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. రిపేర్స్‌కు గాను 3.42 లక్షలు వుంది. అదేవిధంగా కడపలో 7.10 లక్షల మొత్తం 10.92 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది. ఇంకా పనులు జరుగవలసి వుంది. ఇవన్నీ కూడా ఖర్చు పెట్టడానికి అంచనాలు తయారు చేశాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– కె.సి. కెనాల్ నీటి మళ్లింపు పథకంగానే వుంది వంద సంవత్సరాల నుండి. ఇపుడు తుంగభద్రలో నీటి ప్రవాహము తగ్గిపోయింది. రెండవ పంటకు నీరు రాక రైతులు నష్టపోతున్నారు. దానికోసము బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కావలెనని ప్రజలు కోరుతున్నారు. కానీ అలగనూరు కర్షకహిత అని చెప్పి, 3 టి.ఎం.సి. నీరు ఒకే ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఇచ్చారు. దాని సామర్థ్యాన్ని కనీసం 10 టి.ఎం.సి.కి పెంచడానికి ఆలోచన ప్రభుత్వము దగ్గర వుందా? రెండవది, మాడర్నైజేషన్‌కుగాను కె.సి. కెనాల్‌కు లైనింగ్ అయితేనేమి, సుంకేసుల బ్యారేజీ నిర్మాణమయితేనేమి, అలగనూరు కర్షకహిత అయితేనేమి గత ప్రభుత్వము ఖర్చు చేసింది ఎంత? ఈ సంవత్సరం ప్రభుత్వము ఖర్చు పెట్టబోతున్నది ఎంత?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– గౌరవసభ్యులు అలగనూరు రిజర్వాయర్‌కు 3 టి.ఎం.సి. నీరు పరిమితం వుంది. దాన్ని 10 టి.ఎం.సి.కి పెంచాలని అడుగుతున్నారు. కాని ఎస్. ఆర్.బి.సి. ఎన్నెన్‌మెంటులో కొన్ని నిబంధనలున్నాయి. అయినప్పటికీ పరిశీలన చేయడం జరుగుతుంది. రెండవది పోయిన సంవత్సరం ఎంత? ఈ సంవత్సరం ఎంత ఖర్చు చేశారని అడిగారు. పోయిన సంవత్సరం ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరం కోటి రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్· వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):– తుంగభద్ర నది నుండి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే వాటా నీటిలో, పై ప్రాంతము అయిన రాజోలిబండ వద్ద రావలసిన నీరు ఆంధ్రప్రదేశ్‌కు రాకుండా అక్కడ వుండేటటువంటి గండ్లను పూడ్చినారని తెలిసింది· ఇది వాస్తవమేనా? పూడ్చితే, ప్రభుత్వము ఏమి శ్రద్ధ తీసుకొన్నది? ప్రపంచ బ్యాంకు ద్వారా రీమాడరన్నైజేషన్ చేసి లైనింగ్ చేయడానికి ప్రపోజల్ వుందని అంటున్నారు· అది ఎపుడు ప్రపంచ బ్యాంకుకు సిఫారసు చేయడం జరిగింది? ఇపుడు ఎంతవరకు అయింది? ఎపుడు చేపడుతారు?

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– మొదటి ప్రశ్నకు నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు· దానిలో వారు గండ్లు పూడ్చే విషయం అడిగారు· రెండవది ప్రపంచ బ్యాంకువారు 1 1/2 కోటి రూపాయలకు ఈ ప్రాజెక్టును తీసుకొన్నారు· నవంబరు 1990 నాటికి వర్కు మొదలవుతుంది· 1993కు పని పూర్తి అవుతుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):– కె·సి· కెనాల్ క్రింద వున్న రైతులకు నీరు సరిపోవడం లేదని ఒక పెద్ద సంఖ్యలో ఆర్·డి·ఎస్· అనకట్ట దగ్గరకు వెళ్లి దాన్ని పగల గొట్టే ప్రయత్నం చేశారు· దానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొంది?

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– దానికి సంబంధించిన వేరే ప్రశ్న వస్తున్నది· దానిమీద మరల సమాధానము చెబుతాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నేను ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నాను· ఈ విషయాన్ని తెలుసుకుని ఈ సభలో కాకపోయిన తరువాత అయినా చెప్పమనండి· 8 ఉ

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– దీనిమీద వేరే ప్రశ్న ఉంది· దీనిని గురించి అరగంట డిస్కషన్ వస్తూ ఉంది· అప్పుడు చెబుతాను·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి (కర్నూలు):– అధ్యక్షా, కె·సి· కెనాల్ మాడరన్నైజేషన్ కన్న ప్రధానంగా ఇప్పుడు కె·సి· కెనాల్‌లో వాటర్ ప్రాబ్లమ్ ఉంది· We are entitled for 10 TMCs of water and is it a fact that we are not getting it for the last four or five years? If so, what steps the Government will take to see that 10 TMCs of water will be supplied through the K.C. Canal? రెండవది అధ్యక్షా, కె·సి· కెనాల్ కేటాయించినటువంటి పది టి·ఎం·సి·ల వాటర్‌ని తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు డైవర్టు చేసి అనంతపూర్, ఆ ప్రాంతానికి ఇస్తాము అంటున్నారు· అది వాస్తవమా? అయినచో కె·సి· కెనాల్‌కి ఏవిధంగా వాటరు మీరు సప్లిమెంటు చేయగలుగుతారు? మూడవది అధ్యక్షా, ఇప్పుడు కె·సి· కెనాలులో ఇప్పుడు రెండవ పంట వేసుకోడానికి వీలులేకుండా నంద్యాల షుగర్ ఫ్యాక్టరీలాంటి ప్రధానమైన ఫ్యాక్టరీస్‌లో వాటరు లేనందున మూతపడే ప్రమాదము ఏర్పడుతుంది· మరి ఆ షుగర్‌కేన్ గ్రోయర్స్‌ని కాపాడడానికి రెండవ పంటకి నీరు ఇచ్చే దానికి ఏయే చర్యలు ఈ ప్రభుత్వము తీసుకుంటుంది? (4) కె·సి· కెనాల్ క్రింద అనాథ రైతుడుగా చాలా లీఫ్ ఇరిగేషనులు వచ్చాయి· మరి ఈ లీఫ్ ఇరిగేషను వల్ల

ఆయకట్టుదారులకు రావలసిన నీరు రావడంలేదు అన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– అధ్యక్షా, ఈ తుంగభద్ర వాటర్ 10 టి.ఎం.సి.లు మనం కె.సి. కెనాల్‌కి ఇవ్వవలసిందే. దాంట్లో అనుకున్న ప్రకారం రావడం కూడా లేదు. 1987–88 – 0.601 టి.ఎం.సి. వచ్చింది. 1988–89లో 3.39 టి.ఎం.సి. వచ్చింది. 1989–90లో 7.742 టి.ఎం.సి. వచ్చింది. కాబట్టి మరల వారితో సంప్రదించి, ఎందుకంటే – వర్షాధారముగా .....

Sri V. Ramabhupal Chowdary:– When we are entitled for 10 TMCs of water, మరి తక్కువ వచ్చింది అంటే గవర్నమెంటు ఏవిధంగా ఇవ్వగలుగుతుంది?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– వర్షాధారముతో రావలసి ఉంటుంది. వారితో సంప్రదించి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను.

మిష్టర్ స్పీకర్:– షుగర్‌కేన్ సేవ్ చేసేందుకు ఏమైనా చేస్తారా? అని అడుగుతున్నారు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– వర్షాన్ని బట్టి వాటర్‌నిబట్టి, మనం ఇవ్వవలసి వస్తుంది. చేయవలసి వస్తుంది. సెకండు క్రాప్‌కి సంబంధించి మరల ప్రశ్న వస్తున్నది. సెకండు క్రాప్‌కి ఎంత వాటరు కావాలో అది కూడ చెప్పడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అది కన్‌సరన్డ్ సబ్జెక్టు సర్. స్పెసిఫిక్‌గా అడిగాను. 10 టి.ఎం.సి. హ్వాలెవెల్ కెనాల్‌కి డ్రైవర్టు చేస్తున్నారు. అది నిజమా? డ్రైవర్టు చేస్తే మా కె.సి. కెనాల్‌కి ఏవిధంగా వాటర్ సప్లిమెంటు చేస్తారు?

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– మా ప్రభుత్వం హయాములో కె.సి. కెనాల్ క్రింద పంటలకు ఎప్పుడైనా నష్టము సంభవిస్తుంది, ఎండిపోతాయి అని మా దృష్టికి వచ్చినప్పుడు కృష్ణాలోనుంచి నీరు ఇవ్వడం ఆ పంటలను కాపాడడం కూడ జరిగింది అని గౌరవనీయులు అయినటువంటి మంత్రిగారికి ఘనవి చేస్తున్నాను. అటువంటి వాళ్ళే ఈరోజు రైతులకు ఇస్తారా? పంటలను కాపాడడానికి పూర్తిగా బాధ్యత వహిస్తారా అని మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అప్పుడు ఇవ్వలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. రైతులను కాపాడడం కోసం.....

శ్రీ ఎన్·టి· రామారావు:– మేము ఇచ్చాము అని చెప్పాను· తరువాత మీ ఇష్టము·

మిష్టర్ స్పీకర్:– ఇదివరలో కన్వెన్షన్లు ఉన్నాయి ఆ విధంగా ఇవ్వగలరా అని అడుగుతున్నారు· ఏమ్మెనా చెబుతారా?

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– ఇప్పటి పరిస్థితులను బట్టి అక్కడ వారికి ఇవ్వడం జరుగుతుంది అధ్యక్షా· తప్పక మన రైతులకు సహాయం చేయాలి అనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉంది· వీల్నెనంత వరకు ప్రభుత్వం ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంది·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– 10 టి·ఎం·సి·ల వాటర్ హ్రాలెవెల్ కెనాల్‌కి డ్రెవర్టు చేస్తామని చెప్పారు· 10 టి·ఎం·సి·హెచ్·ఎల్·సి·కి ఇచ్చినప్పుడు కె·సి· కెనాల్‌కి ఏ విధంగా సప్లిమెంటు చేయగలరు?

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– కె·సి· కెనాల్‌కి డ్రెవర్టు చేయడం జరుగుతుంది· కృష్ణా వాటర్ వచ్చినప్పుడు దీనికి ఇవ్వడం జరుగుతుంది·

మిష్టర్ స్పీకర్:– గౌరవనీయ సభ్యులు ఇన్‌ఫర్మేషన్ పాస్ ఆన్ చేసినారు· అక్కడ నీరు లేనప్పుడు కృష్ణా నుంచి నీరు ఇవ్వమని కన్వెన్షన్లు ఉన్నాయని అడుగుతున్నారు· అది ఏమ్మెనా వేస్తారా చెప్పండి·

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– పరిశీలిస్తాము, అధ్యక్షా·

గుంటూరు జిల్లాలో ఎలాంగోవన్ ఏజన్సీస్ వంచన

136–

*293– సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి), కె· శివప్రసాదరావు (నరసరావుపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎలాంగోవన్ ఏజన్సీస్ పేరిట కొందరు వ్యక్తులు గుంటూరు జిల్లా ప్రజలను ఒక కోటి రూపాయల మేరకు దగా చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నేరస్థులను అరెస్టుచేసి డిపాజిట్లు వేసిన వారికి సొమ్మును వాపసు చేయించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి;

(ఇ) అట్టి సంస్థలను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

రెవిన్యూ మరియు శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి (శ్రీ డి·కె·సమరసింహారెడ్డి):–

(అ) అవునండీ· మోసగించిన మొత్తం సుమారు రూ· 10·00 లక్షల మేరకు ఉంటుంది·

(ఆ) విలకలూరిపేట టౌన్ పోలీసు స్టేషనులో ఐ·పి·సి· 420, 511 సెక్షన్ల క్రింద క్రియిం నెం· 304/89లో ఒక కేసు రిజిష్టరు చేయడమయింది·

(ఇ) ఈ సంస్థకు ఆకర్షితులు కారాదని ప్రజలను కోరుతూ దినపత్రికలలో ప్రకటనలు ఇవ్వడం జరిగింది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇటువంటి ఏజన్సీస్ రిజిష్టర్ అయిన తరువాత అమాయకులను మోసగించిన తరువాత ప్రభుత్వ దృష్టికి రావడం జరుగుతుంది. మంత్రిగారు దయచేసి ఈ ఏజన్సీ ఏ చట్టము క్రింద రిజిస్ట్రేషన్ కాబడ్డది అన్నది మొదటి అనుబంధ ప్రశ్న. రెండవది ఆంధ్రరాష్ట్రములో చాలా పట్టణాలలో ఫ్లెనాన్సు కంపెనీలు అని వస్తున్నాయి. ఒక గది, రెండు కుర్చీలు, ఒక బేబీలు దొరికితే దానిని రిజిస్ట్రేషన్ చేసి ఫ్లెనాన్సు కంపెనీలు నడుపుతున్నారు. వందల ఫ్లెనాన్సు కంపెనీలు ఉన్నాయి మా కరీంనగరులో, మా కాన్స్టిట్యూయన్సీలో. వీరందరు ప్రపంచములో లేని వడ్డీని వసూలు చేస్తున్నారు. దీనివల్ల చాలమంది బాధ పడుతున్నారు. చాలామంది మోసపోతున్నారు. ఎలాంటి అదుపులేదు. గత ప్రభుత్వంలో కూడ ఇది నేను తీసుకువచ్చినాను. ఇంతవరకు చర్యలు లేవు. దయచేసి వాటిపై ప్రివెంటు చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు. ఈనాడు ఈ బోగస్ ఫ్లెనాన్సు కంపెనీలు ఏ చట్టము ప్రకారము నడుస్తున్నాయి? అవి ఒక ఏక్టు క్రింద రిజిష్టరు అవుతున్నాయి. పర్పసు మాత్రం డెఫినెట్‌గా ఉంటుంది. దానిని అదుపు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు వ్యక్తపరచినటువంటి దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. కాని వారు వేసిన సప్లిమెంటరీస్‌లో ఇది ఏ చట్టము క్రింద రిజిష్టరు కాబడింది, ఈ బోగస్ ఫ్లెనాన్సు కంపెనీల మీద ఏమి చర్యలు తీసుకున్నారు అని వారు అడిగారు. అధ్యక్షా, ఇది కె.ఎల్. ఎలాంగోవన్ ఏజన్సీస్ పేరిట ఇది రిజిష్టర్ చేసుకుంటూ కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటు వారి నుంచి రిజిస్ట్రేషన్ పొందడం జరిగింది. పొందిన పిదప వాళ్లు ఏ పద్ధతిలో ప్రజలను ఆకర్షణ చేశారంటే "మీరు 40 శాతము డబ్బు కట్టేస్తే మొత్తము ఆర్టికల్సు అన్నీ మీ ఇంటికి తెచ్చి ఇచ్చేస్తాము" అనే పద్ధతి లోపల ఆకర్షించారు. మొదట కొంత ఎట్రాక్టు చేయడానికి కొందరికి ఏవో ఇచ్చినట్లు వుంది. దీనిమీద వాళ్లు మోసము పెద్ద ఎత్తున చేసినట్టుగా కంప్లయింటు 10–10–1989వ తేదీన రావడంతోనే తక్షణమే ఆ ఎలాంగోవన్‌ని కూడ దుకాణం బందు చేసి తలుపులు కట్టేసి పోయినా వెతుకులాడి ఆయనను అరెస్టు చేయడం, అరెస్టు చేసి ఆయనను జుడిషియల్ రిమాండుకు పంపడం తదుపరి కండీషన్‌లో బెయిలులో ఆయన బయటికి రావడం జరిగింది. తదుపరి ఆయన హైకోర్టులో రిట్ ఫైలు చేశారు. తాను చట్టబద్ధముగా చట్ట పరిధిలోపల కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, ప్రభుత్వము వారు అడ్డంకులు కల్పిస్తున్నారు అనేటటువంటి ఎవర్‌మెంటుతో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టువారు "చట్ట పరిధిలోపల పని చేస్తున్నటువంటి దానిలో as usual, as you are aware Sir, not to interfere with the lawful activities", అని ఒక డైరెక్షన్ ఇచ్చారు. ఇచ్చినప్పటికి కూడ ఆయన మళ్లీ ప్రయత్నం చేశారు. ప్రజలను మోసగించాలని మళ్లీ కొంత డబ్బు వసూలు చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు పోలీసు వాళ్లు ప్రభుత్వ యంత్రాంగము కూడ పత్రికలలో ప్రకటనలు చేసి లీఫ్‌లెట్సు పంపిణీచేసి వీరికి డబ్బు కట్టవద్దండి, వీళ్లకు ఇవ్వవద్దండి అని ఎప్పటికప్పుడు ప్రకటించడం జరిగింది. వారికి ఎసిసు చేసినటువంటి ఇంకా 5 మంది వ్యక్తులను కూడ

22-10-89వ తేదీన అరెస్టు చేయడం, వారిని కూడ జుడీషియల్ రిమాండుకి పంపడం జరిగింది. తదుపరి వీరు కండీషనల్ బెయిలు మీద ఉన్నారు. The entire thing is closely watched by the Government. అని కూడ నేను సవినయంగా మనవి చేస్తున్నాను. No doubt there has been mushroom growth of similar companies and there have been 23 cases registered of such nature against 11 companies in the State. ఈ 11 కంపెనీల విషయం లోపల 23 కేసులు కూడ రిజిష్టరు చేయడం జరిగింది. They have been functioning from Karnataka, and some from Kerala and Madras. దానితోబాటు ఒక చట్టాన్ని సమగ్రంగా తీసుకురావాలన్నప్పుడు ఇప్పుడు కేరళలో కేరళ మనీలెండర్సు ఎమెండుమెంటు ఏక్టు 1987 అని ఒకటి తెచ్చారు. తెలంగాణాకి సంబంధించినంత వరకు తెలంగాణా ఏరియా మనీ లెండర్సు ఏక్టు అని ఒకటి ఉంది కాని its applicability has not been extended to both the regions. Keeping the provisions of both these enactments, we have been on the job and examining to bring in a legislation to check all these mushroom agencies.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు):- ఇందులో రెండు విషయాలు ఉన్నాయి; ఒకటి, చిన్న చిన్న ఫైనాన్స్ చేసే ఏజన్సీస్, కంపెనీలు వస్తువులు చెప్పి డబ్బు కట్టించుకొనేవి. రెండు, ఫైనాన్షియల్ హెల్ప్ చేస్తాము లారీస్‌కి వాటికి అనేది. వీరికి బ్యాంకు గ్యారంటీ కూడా ఉంటుంది. కాని వస్తువులు ఇస్తామని డబ్బు కట్టించుకొనే వారికి బ్యాంక్ గ్యారంటీ ఏమీ ఉండదు. వీరు ప్రకటనలు చేసి ఆకర్షించి ప్రజలను మోసగిస్తారు. విజయవాడలో సప్తగిరి అనే ఏజన్సీ ఇలాగే చేసింది. ఇలా జరగకుండా మూడడానికి మన అడ్మినిస్ట్రేషన్ మిషనరీ లేక జరుగుతోందా, లేక ఉండి కూడా ఇలా జరుగుతోందా? దీనికి జిల్లాలలో పోలీసు డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ముందుగా ఇలా జరగకుండా ఉండడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ వారు ఎందుకు? జిల్లాలలో ఇలా జరుగుతూ ఉన్నప్పుడు వీటి గురించి తెలుసుకోవలసిన అవసరం లేదా? ఈ విషయములో ఇటువంటివి అరికట్టడానికి జిల్లాలలో వారికి గ్రైడ్‌లైన్స్ ఇవ్వడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, he has rightly put it as two categories viz., 1. Agencies and 2. Other Financial Companies. In all, there have been 4182 depositors in our State, who have been deprieved of their deposits made in these bogus companies to a tune of Rs. 9,47,49,016/-. This is the information, we had with us. The C.I.D. of A.P. State, with close co-ordination with their counter-parts of other States, is taking all the measures that are necessary. Unfortunately, the High Court of Karnataka had interfered in the matter and had ordered restraining the police of Andhra

Pradesh, Tamil Nadu and Karnataka States from arresting the accused involved in some of the financial companies like Man-Jog. Now we have taken steps that the Stay is vacated and necessary action is already in full vogue.

శ్రీ బి.వెంకటేశ్వరరావు (మధీర):– ఇప్పటికే తమరు చాలినంత సమయం ఇచ్చారు. నేను మంత్రిగారికి ఒక విషయం గురు్ చేస్తున్నాను. గతములో ఇదే శాసనసభలో 1988–89లో కూడా ఈ బోగస్ కంపెనీలపైన చర్చ జరిగింది. తమకు తెలుసు, విజయవాడలో సప్తగిరి ఏజన్సీ మోసం చేసింది. అట్లాగే గుంటూరులో కూడా జరిగింది. ఈ కంపెనీ ఎక్కడిది? కర్నాటకదా, కేరళదా, తమిళనాడుదా? ముఖ్యంగా ఇలాంటివి జరుగుతూ ఉన్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగములో దీనికి లైసెన్సులు ఇచ్చే అథారిటీ ఎవరు? భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా తగిన చట్టము చేసి ఈ బోగస్ కంపెనీలకు లైసెన్స్ ఇచ్చేటటువంటి పద్ధతిని నిరాకరిస్తూ ఏక్షన్ తీసుకుంటారా? రూ. 9 కోట్ల మోసం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఇట్లాంటివి చాలా ఉన్నాయి. పోలీసు యంత్రాంగానికి తెలియకుండా ఇట్లాంటివి జరగవు. మంత్రిగారు అట్లాంటి చట్టము తీసుకువస్తారా? ఈ కంపెనీపై ఇప్పటి వరకు తీసుకున్న వర్యలు ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఎలాంగోవన్ ఏజన్సీస్ అనేది They have done their business under the cover of the Licence issued to them under the Commercial Tax Department vide their No. APGST/GNT/1/CST. Under that cover they have done this business. But the rest of the Companies ఈ విధంగా కమర్షియల్ టాక్స్ లైసెన్స్ క్రింద బిజినెస్ చేయడానికి తీసుకున్నారు. They are doing this business. There are two categories, as I have already stated. తమతో ఇవి రెండు కేటగిరీస్ అని మనవి చేస్తున్నాను. They come under different categories. Unfortunately, there are loopholes in the law. That is why, we are bringing a comprehensive legislation. The Reserve Bank of India had realised the folly that has been existing in the legal system and they have introduced Section 45 for causing search and seizure of the financial company. They have made that such offences are noncognizable offences.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– ఈ ఎలాంగోవన్ కంపెనీలాగే ఇటీవల కాశవాస్మిలో ఇదే మాదిరిగా కొన్ని లక్షల రూపాయలు మోసం చేయడం జరిగింది. కాశవాస్మికి సంబంధించిన ఇన్వర్‌మేషన్ మంత్రిగారి దగ్గర ఉందా? ఇలాంటివి రాష్ట్రములో ఎన్ని ఉన్నాయి? వీరు పోలీసులకు తెలియకుండా చేయరు. వారు కూడా ఇన్‌వాల్వ్ అవుతున్నారా? ఎందుకంటే ఈ ప్రాసీజర్ కంప్లీట్ చేయాలంటే కొన్ని నెలలు పడుతుంది. ఇన్ని రోజులు పోలీసులు గమ్మునీ ఉన్నారు. పోలీసుల మీద ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు? రాబోయే రోజులలో ఇలాంటివి జరగకుండా ఏమి వర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నా దగ్గర చిలకలూరిపేట, నర్సారావుపేట వరకే వివరాలు ఉన్నాయి· I have no information with me. If the Hon'ble Member gives me that information, I will get them enquired into and I will write back to him what action we have taken.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఒక నెలలో రూ· 50 లక్షలు కాళహస్తిలో మోసం చేయడం జరిగింది·

Sri D.K. Samarasimha Reddy:– Definitely, we will look into it and I will also write back to the Hon'ble Member.

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– ఈ రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు సమగ్రమైన విచారణ చేసే దానికి సోత్మత ఏమైనా ఉన్నదా? విషయాలు సేకరించకుండా రిజిస్ట్రేషన్ చేసిన అధికారి ఎవరు? మీరు ఎలాంగోవన్ ఏజన్సీస్ రికార్డ్స్ సంపూర్ణముగా సీజ్ చేశారా, లేదా?. అందులో ఎంత మంది దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది? వసూలు చేసిన లక్షలాది డబ్బు తిరిగి రైతులకు, ఇతరులకు ఇప్పించేదానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? వివరాలు చెపుతారా? దీనిపైన రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఇన్‌కమ్ వచ్చిందో చెపుతారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్‌కమ్ దేవుడెరుగు కాని···· The entire transaction has taken place in two months. They have collected Rs. 60,000/- per day in these two months. ఇంత పెద్ద ఎత్తున మోసం చేయడములో సిద్ధహస్తులని దీనివల్ల అర్థమవుతోంది· He has not registered it as a Company, but as an Agency he has registered it. ఏజన్సీ పెట్టుకొని కమర్షియల్ టాక్సెస్ లైసెన్స్ తీసుకొని బిజినెస్ చేశాడు· Under that cover, he has done that business. We have noted the entire thing. He was also arrested. We have been contemplating to bring a comprehensive legislation.

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– రికార్డ్స్ సీజ్ చేశారా? రికార్డ్స్‌లో ఎంత మంది పేర్లు ఉన్నాయి· తిరిగి ఇప్పించేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– ఇది మొదటే మనవి చేశాను·

మిష్టర్ స్పీకర్:– చాలా విషయాలు చెప్పారు·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

మిష్టర్ స్పీకర్:– అరెస్ట్ చేశారు. కేసు పెట్టారు. కాన్‌ఫిడ్‌కేట్ చేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– పోలీసులపైన ఏమి ఏక్షన్ తీసుకున్నారు?

మిష్టర్ స్పీకర్:– కాళహస్తికి సంబంధించిన ఇన్ఫర్‌మేషన్ వారి దగ్గర లేదు.

శ్రీ సి. నర్సారెడ్డి:– సింపుల్ క్వశ్చన్ మంత్రిగారిని అడుగుతున్నాను. నాలుగువేల మందిని మోసం చేశారనీ, రూ. 9 కోట్లు మోసం చేశారని అన్నారు. ఇదే విధంగా ముందు కూడా జరిగే అవకాశం ఉంది. ఏమైనా కఠిన చర్యలు తీసుకుని ఇటువంటివి అరికట్టే దానికి ఏమైనా ఆలోచిస్తున్నారా? ఉంటే అది ఏవిధంగా ఉందో చెపుతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మొదటే మనవిచేశాను. లీగల్ ప్రాబ్లమ్స్ ఏమి వున్నాయి, ఏ పద్ధతిలో వట్టాన్ని తేవాలనుకొంటున్నాము; కోర్టులో ఆర్డర్స్ ఏ పద్ధతిలో వచ్చాయి, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని We have been making all other efforts even to educate the people not to become the pray to such allurements. అని మనవి చేశాను. మనందరం కలిసి దీని విషయంలో సమిష్టి కృషి చేయవలసిన అవసరం ఉంది. పోలీస్ డిపార్ట్‌మెంట్ వైపునుంచి – they have done what all they are expected to. They are already on this job.

శ్రీ సిపాచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, మంత్రిగారు 9 కోట్ల రూపాయల డబ్బు మిస్ ఎప్రాప్రియేషన్ గురించి, 4 వేల మంది ఎఫెక్ట్ అయిన విషయం గురించి చెప్పారు. మిగతా రాష్ట్రాల నుంచి వచ్చినవారు ఏర్పాటుచేసిన చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీస్ ఉన్నాయి. అవేకాకుండా మన రాష్ట్రానికి చెందిన యువకులు పట్టణాలలో ఫైనాన్స్ కంపెనీలు పెడుతున్నారు. రిజిస్ట్రేషన్ లీగల్‌గానే వుంటుంది, కాని యాక్టివిటీస్ ఇల్లీగల్. ఒక గ్రామం నుంచి నలుగురైదుగురు యువకులు హైదరాబాదుకు వచ్చి – Under some Registration Act, they register their Finance Company. There is flexible provision. ఆ ప్రొవీజన్ వుంది రిజిస్ట్రేషన్ అక్టులో దాని ప్రకారం రిజిస్టర్ చేస్తున్నారు. అలా రిజిస్టరు అయిన కంపెనీలు ఒక్కొక్క చిన్న టౌన్‌లో వంద వరకు వుంటున్నాయి.

మిష్టర్ స్పీకర్:– మీరు ఏమి ప్రతిపాదిస్తున్నారు?

శ్రీ సిపాచ్. విద్యాసాగర్‌రావు:– వారి దృష్టికి వచ్చినవి ఈ కంపెనీస్ కావు. వేరే కంపెనీస్ ఉన్నాయి. నా సప్లిమెంటరీ వేరు. ప్రతి టౌన్‌లోనూ ఇలాంటివి వున్నాయి. ఇమీడియేట్‌గా కరీంనగర్ జిల్లాకు మీరు ఒక పోలీస్ టీమును డిప్యూట్ చేయండి. ఒక్కొక్క టౌన్‌లో 110, 150 ఫైనాన్స్ కంపెనీలు వున్నాయి. వాటిని లీగల్‌గానే రిజిస్ట్రేషన్ చేశారు. వడ్డీ పర్సెంటేజ్ లెక్కలేదు. గ్రామస్థులను మోసం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ అక్టు క్రిందే కంపెనీలు రిజిస్ట్రేషను అవుతున్నాయి. They are taking advantage of the weak legislation. దానిని అధిగమించడానికి ఎంక్వయిరీ చేయిస్తారా? మీరు

ఎంక్వయిరీ చేయిస్తే చట్టంలోని లోపాలేమిటో తెలుస్తుంది. తద్వారా చట్టానికి మార్పులు తెచ్చి వీటిని ఎలా అరికట్టాలో తెలుస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వాటిని చెక్ చేయాలన్నప్పుడు వారు చెప్పినట్టు కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ అవసరం. దాని కొరకు కేరళ మనీ లెండర్స్ ఆక్టు ఏదైతే వుందో.....

(అంతరాయము)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కేసులో లేకుండా ఇప్పుడు ఫంక్షనింగ్ అవుతున్న అనేక కంపెనీల గురించి చెపుతున్నాను. అన్‌ఎంప్లాయిడ్ యూత్స్ రెండు లేబుల్స్ వేసుకొని ఫైనాన్స్ కంపెనీలు ప్రారంభిస్తున్నారు. మా ఫైనాన్స్ కంపెనీకి ప్రారంభోత్సవం చేయమని అనేక మంది యువకులు మా దగ్గరికి, అంటే శాసన సభ్యుల వద్దకు వస్తున్నారు. They are taking advantage of weak provision of the Act. మీరు ఒక టీమ్‌ను పంపించి దానిని ఏ విధంగా అధిగమించాలో ఆలోచించండి.

Mr. Speaker:- He is asking for deputing a team there.

Sri D.K. Samarasimha Reddy:- Already that is there to check it.

Sri Ch. Vidyasagar Rao:- అనేక కంపెనీలు వస్తున్నాయి. Everyday, they are coming to us taking advantage of the loopholes of the legislation.

Sri D.K. Samarasimha Reddy:- I am aware of the fact that in every town such finance companies have been coming into existence now-a-days. But under the Constitution of India, every body has got the right to have his own trade. But here the trade turned out to a trade that is contrary to the enactments of the I.P.C. So, then alone the Government will come into picture. Wherever there have been such specific cases, if they come to the notice of the Government, then they will be investigated into. Such cases, were reviewed and I have submitted that information to this August House.

Sri Ch. Vidyasagar Rao:- As on to-day, they are extracting money and they are running their business.

Mr. Speaker:- A statement has already been made by the Minister. We will go to the next question.

ఖాజీపేట వద్ద ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

137-

*218- శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖాజీపేట వద్ద నెలకొల్ప దలచిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేట వద్ద నెలకొల్పడానికై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నచ్చ జెప్పలేకపోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, కోచ్ ఫ్యాక్టరీని తప్పకుండా ఖాజీపేట వద్ద నెలకొల్పునట్లు చూడటానికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థికశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):-

(అ) ప్రతిపాదిత ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేటకు బదులు పంజాబ్‌లో ఏర్పాటు చేయడానికి ఒక స్థలాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

(ఆ) లేదండి. ఈ కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేట వద్ద ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేటలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేసిందన్నారు. ఇది ఎట్లా ఉంది అంటే 'ఆపరేషన్ సక్సెస్‌ఫుల్ బట్ పేషెంట్ డెడ్' అన్నట్లు ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ఏ ఏ విధాలుగా కృషి చేశారో వివరించవలసిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- మొట్టమొదట్లో 1979 ఫిబ్రవరిలో పెరంబూరు తరువాత మరొక కోచ్ ఫ్యాక్టరీని పెట్టాలని కూడా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది అనే వార్తను చూసిన తరువాత అప్పటి గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు కేంద్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరం వ్రాశారు. మీరు రెండవ కోచ్ ఫ్యాక్టరీ పెట్టాలనుకొంటున్నారు. ఆ ఫ్యాక్టరీని పెట్టడానికి మా రాష్ట్రం అనువైన ప్రాంతం. ఖాజీపేటలో నీరు, స్థలం, ఎలక్ట్రిసిటీ, – మొదలైన అన్ని సదుపాయాలు వున్నాయని లెటర్ వ్రాయడం జరిగింది.

దానిపై కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రాకపోతే 1983 ఆగష్టులో మరలా అప్పటి ముఖ్యమంత్రిగారు కేంద్ర రైల్వే మంత్రిగారికి ఉత్తరం వ్రాయడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– పేరు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– ఆనాటి ముఖ్యమంత్రి గౌరవనీయులైన ఎన్.టి. రామారావు గారు 30–8–83వ తారీఖున కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగింది. తరువాత కేంద్రం నుంచి ఇక్కడికి ఒక టీము వచ్చి 1–8–84న స్థలాన్ని కూడా పరిశీలన చేసి వెళ్ళారు. అయితే మరలా 2–5–1985న శ్రీ ఎన్.టి. రామారావుగారు కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాస్తే కేంద్ర ప్రభుత్వం వారు కోచ్ ఫ్యాక్టరీని పంజాబులో ఏర్పాటు చేయడానికి అంతిమ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలియజేస్తూ 18–5–85న జవాబు వ్రాశారు. కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించినంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా కేంద్ర ప్రభుత్వంలో వున్న రైల్వే శాఖా మంత్రిపై తగు వత్తిడి తేవడానికి సాధ్యమైనంత మేరకు ప్రయత్నం చేయడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం దానిని పంజాబులోనే పెట్టడానికి నిర్ణయం గైకొనడం జరిగింది.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– వారు చెప్పారు. ఆ విషయం చాలా క్లియర్‌గా వుంది. అప్పుడు వుండే కాంగ్రెస్ ప్రభుత్వం చేసినదానివల్ల.....

మిష్టర్ స్పీకర్:– అందులోకి పోకండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:– 1983 నుంచి 1989 దాకా కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉందో తమకు తెలియనిది కాదు. అందరికీ తెలుసు. అది చెపితే పాపంలేదు.

మిష్టర్ స్పీకర్:– అందరూ కలిసి ప్రయత్నం చేయండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:– ఆ ప్రభుత్వం పోయింది. పోయినదాని గురించి సమస్య కాదు. ప్రాఫిటెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇప్పుడు ప్రతిపక్ష నాయకులుగా వున్న రామారావు గారు 2 వేల ఎకరాల స్థలాన్ని ఇస్తామని ఆనాడు చెప్పడం జరిగింది.

మిష్టర్ స్పీకర్:– అది ఏమీ ఉత్పత్తి చేస్తుంది?

శ్రీ ఎన్. యతిరాజారావు:– డిఫెన్స్ సామగ్రి ఉత్పత్తి చేస్తుంది. ఆ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఇక్కడ రెండు వేల ఎకరాల భూమి, నీరు, విద్యుత్తుకి మొదలైనవి ఇస్తామని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఈ విషయాన్ని ప్రస్తావించవలసిందిగా పార్లమెంటు సమావేశాలకు ముందు ఇక్కడ జరిగిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో అన్ని పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులకు అప్పటి ముఖ్యమంత్రిగారు విజ్ఞప్తి చేయడం జరిగింది. అది వస్తుందా లేక దీనితోపాటు అది కూడా పోతుందా?

శ్రీ కె. రోశయ్య:– దానికి పరోక్ష సమాధానం వా దగ్గరలేదు. ఐనా అది ప్రధాన ప్రశ్నకు అనుబంధ ప్రశ్న కూడా కాదు. ఏమైనప్పటికీ ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయవలసిన పరిశ్రమల విషయంలో కేంద్ర ప్రభుత్వం మంచి కోఆపరేషన్ పొందడానికి

రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధతో ప్రయత్నం చేస్తుంది. అందుకు రాష్ట్రంలో వున్న ప్రతిపక్షనాయకులు, ప్రతిపక్ష పార్టీల తోడ్పాటును సంతోషంగా స్వీకరిస్తాం. కేంద్ర ప్రభుత్వంపై తగు వత్తిడి తెచ్చి మన రాష్ట్రానికి అన్యాయం జరగకుండా న్యాయం జరిగేట్టు కృషిచేయడం ప్రభుత్వం కర్తవ్యంగా భావిస్తున్నాను.

ం శ్రీ ఎం. నరసింహారెడ్డి (శ్యాంపేట):– ఈ ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వమే కాదు, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా వున్న శ్రీ పి.వి. నరసింహారావు గారు కూడా ఎంతో ప్రయత్నం చేశారు. కానీ ఒక పొలిటికల్ డిసిషన్‌గా దానిని పంజాబ్‌కు తరలించడం జరిగింది. అయితే పంజాబులో కూడా ఇప్పటి వరకూ ఏమీ పని ప్రారంభం కానట్టుగా తెలుస్తున్నది. అందువల్ల మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం వారు దానిని భాడీపేటకు తరలించడానికి ప్రయత్నించాలి, కేంద్ర ప్రభుత్వం అందుకు అనుమతిస్తే బాగుంటుంది. ఇక ఇందాకా యతిరాజారావుగారు ఫ్రాఫలెంట్ ఫ్యాక్టరీ విషయం చెప్పారు. దాని విషయంలో మేము ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి. రామారావుగారి వద్దకు ఒక డెలిగేషన్‌గా వెడితే వారు ఒక లెటర్ వ్రాసి ఇచ్చారు. అయితే మేము డెలిగేషన్‌లో పోయినప్పుడు ఆనాడు కేంద్రంలో ఆర్మినెన్స్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన మంత్రి శివరాజ్ పాటిల్‌గారు ఒక విషయం చెప్పారు. వారు ఏమన్నారు అంటే ఆంధ్రప్రదేశ్‌కు ఏ ఫ్యాక్టరీ ఇవ్వాలన్నా భయంగా వుంది, ఆర్మినెన్స్ ఫ్యాక్టరీకి ఎలక్ట్రిసిటీ కట్ చేశారు, ఇక్కడ ఇండస్ట్రీ పెడితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన సహకారం రాదేమోనన్న భయాందోళనలు వారు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తే ఫ్రాఫలెంట్ ఫ్యాక్టరీగాని, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీగాని వచ్చే అవకాశం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు పెట్టమని కోరే సందర్భంలో ఏ రకమైన హామీలు గతంలో ఇచ్చినా వాటిని తప్పక అమలుపరుస్తాం. కేంద్ర ప్రభుత్వంలో ఒక్కరికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం సహకార నిరాకరణ చేస్తుందనే భావన కలుగజేయడానికి మీలులేకుండా తప్పనిసరిగా ఇతోధికంగా శ్రద్ధ తీసుకొని వారి సందేహాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని చెప్పడానికి ఒక మచ్చుతునక మాత్రమే. ఈనాడు హామీలు ఇచ్చేవారు గతంలో ఇక్కడే కూర్చున్నారు. వారు ఎందుకు అనాటి ప్రభుత్వంతో సహకరించలేదు? అప్పటి కేంద్ర మంత్రి జలగం వెంగళరావుగారికి నేను ప్రత్యేకంగా ఫోన్ చేసి కలర్ ట్యూబ్ ఫ్యాక్టరీ, ఫ్రాఫలెంట్ ఫ్యాక్టరీ విషయం, భాడీపేటలో వర్క్‌షాప్ వచ్చే విషయంలో ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. కాని కేవలం నిర్లక్ష్య భావంతో అనాడు రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేశారు, దయచేసి ఈనాడు అయినా శ్రద్ధ వహించినట్లయితే కొంచెం తెలుగు జాతి పరువును నిలబెట్టిన వారు అవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– ఇది ప్రశ్నా? నాకు సలహానా?

శ్రీ ఎన్.టి. రామారావు:– అనాడు మీరు ఎందుకు సహాయం చేయలేదని అడుగుతున్నాను. "ఇక్కడే కూర్చున్నారు మీరు."

శ్రీ కె. రోశయ్య:– నేను ఒక్క విషయం గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులకు మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి రావలసిన సహాయాన్ని రాబట్టుకోవడానికి శ్రద్ధగా ప్రయత్నం చేస్తాము. ఆ సందర్భంలో వారి సహాయసహకారాలు కూడా కోరుతాము. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం ఒకవేళ సరిగా సహాయాన్ని అందివ్వడంలేదని అనుకొన్నా మరలా వత్తిడితెచ్చి నవ్వచెప్పడానికి ప్రయత్నం చేస్తాం తప్ప వారిని బజారులో పట్టుకొని మీరు ఇట్లా చేశారని వివాదంలోకి పోమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– వారిలా పార్టీ రాజకీయాలకు పోకుండా రాష్ట్రాభివృద్ధిని కోరుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– రాష్ట్రాభివృద్ధిని కోరడంలో కాంగ్రెస్ పార్టీకి ఎవరికంటే తక్కువ శ్రద్ధలేదు. వారికంటే ఎక్కువ శ్రద్ధతో పనిచేస్తాం.

శ్రీ యన్. యతిరాజారావు:– పెండింగు ప్రాజెక్ట్సులో ఫ్రొఫలెంట్ ఫ్యాక్టరీ కూడా ఉంది. దయచేసి ఆ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– వారు ఇచ్చిన సమాచారాన్ని తీసుకొని తప్పక రాష్ట్రప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుంది.

పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక సహాయ పథకం

138–

*90–శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి), శ్రీమతి డి. అరుణ:– పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక సహాయ పథకాన్ని నెలకొల్పడానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– (అ) (ఆ) అవునండి, ఆ విషయం పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, పంచాయతీరాజ్ మంత్రిగారు ఫ్రాంచైజ్ సంస్థలకు అదనంగా అధికారాలు ఇస్తాం, బాధ్యతలు అప్పగించి స్వయం ప్రతిపత్తి కలుగజేస్తాము, అట్లాగే పంచాయతీరాజ్ సంస్థలకు ఫ్రెచైజ్ కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నో సందర్భాలలో చెప్పారు కాని ఈరోజు కూడా ఇంకా పరిశీలనలోనే వుందని చెప్పారంటే – వారి సంగతి ఎలా వుంది అంటే 'మాటలు కోటలు దాటుతున్నాయి కాని కాళ్ళు తంగెళ్ళు దాటవన్నట్టుగా' ఉంది. పంచాయతీరాజ్ బాడీస్ ఫ్రెచైజ్ కార్పొరేషన్లను ఏమి

అధికారాలు ఇస్తున్నారు? ఎంతమేరకు నిధులు కేటాయిస్తున్నారు? అలాగే గతంలో మీరు చెప్పినట్టు లోకల్ బాడీస్‌కు రాష్ట్ర ఫండ్స్ నుంచి 30 పర్సెంట్ కేటాయించే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– అధ్యక్ష, పద యతీరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు విషయం పరిశీలనలో వుందని చెప్పాను. 1982వ సంవత్సరంలో ఫైనాన్స్ కార్పొరేషన్‌ను కాన్సిస్టెన్సీ చేయడం జరిగింది. సుమారు 19 లక్షలు దానికోసం ఖర్చుపెట్టడం జరిగింది. కాని అంతటితో అది నిలిచిపోయిన తరువాత మరలా వెనుకటి ప్రభుత్వం దాని గురించి ఆలోచనచేసింది కాని నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడు దీనిని పరిశీలన చేయాలనీ, దీనికి వీలైనంతవరకు పంచాయతీరాజ్ ఎమౌంట్స్ కూడా చేర్చాలనే ఆలోచన ఉంది.

హౌ.ఎం.బి. కాలనీలోని చౌకధరల దుకాణంలో అక్రమ వర్యలు

139–

*188–సర్వశ్రీ కె. రామిరెడ్డి (పరిగి), పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– పౌర సరఫరాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హౌ.ఎర్.బి. కాలనీలోని 121వ నెం. చౌకధరల దుకాణం డీలరు అనేక అక్రమ వర్యలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా;

(అ) అయినచో, అతనిపై తీసుకున్న చర్య ఏమి?

పౌర సరఫరాల శాఖమంత్రి (శ్రీ యం. పద్మనాభం):–

(అ) లేదండీ.

(అ) ఈ ప్రశ్నకు తావులేదు.

Dr. M.V. Krishna Rao (Ichapuram):– Sir, for any Question to be admitted it has to fulfil certain conditions and it shall NOT seek information on trivial matters.

You know there are 30,000 fair price shops, and if any information is required on them, there will be 30,000 Questions & Answers, for in every shop there is some irregularity or the other.

This present Question is also a trivial one.

Mr. Speaker:- But, here this shop is situated in industrial area, and you know the difficulties of industrial labour and how shrewd these people would be.

Anyhow, there is no supplementary and therefore let us to go to the next question.

అర్చకులకు వారసత్వ హక్కులు

140-

*1138-సర్వశ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం), ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్), బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (నిడుమోలు), కె. బొడ్డు (భద్రాచలం), డి. రాజగోపాల్ (ఆచంట), దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా:-

(అ) అర్చకుల వారసత్వ హక్కులను పునరుద్ధరించడానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా;

(ఆ) అయినచో, అందుకు కారణాలేవి?

దేవాదాయ శాఖామంత్రి (శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి):-

(అ)ఈ విషయము సుప్రీం కోర్టు వాజ్యములోనున్నది. ప్రస్తుతము ప్రభుత్వము ముందు ఇటువంటి ప్రతిపాదన లేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, సుప్రీం కోర్టు పరిశీలనలో ఉంది కాబట్టి ఈ విషయం గురించి పరిశీలించే అవకాశం లేదు. ఒక్క మాట అడుగుతున్నాను. సుప్రీం కోర్టులో కంటెస్ట్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? లేక అక్కడ కంటెస్ట్ చేయకుండా కేసు కొట్టివేసిన తరువాత వాళ్ళు కొట్టివేశారు మమ్మల్ని ఏమిచేయమంటారు అని అంటారా? ప్రభుత్వం వేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? ఇంతవరకు ఏమి జరిగింది చెపుతారా?

శ్రీ ఎం. రవీంద్రనాథ చౌదరి:- పరిశీలిస్తాము. ఈ నెలలోనే తీర్పు రావచ్చనే 9.20 ఆశతో ఉన్నాము. ఉ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది?

శ్రీ ఎం. రవీంద్రనాథ చౌదరి:– ప్రయత్నిస్తోంది. హైకోర్టులో ఒప్పుకోకపోతే మా ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది.

మిస్టర్ స్పీకర్:– బహుశా ఈ నెలలో జడ్జిమెంటు వస్తుంది. అయినా ప్రయత్నం చేస్తున్నాము. గవర్నమెంటు నుంచి అప్పీలు వేశామన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వేశారు సరే. పోయిన ప్రభుత్వం ఉండగానే అప్పీలు వేశారు. ఈ ప్రభుత్వ ఉద్దేశమేమిటి? దానిని బలపరుస్తున్నారా? బలపరచకుండా ఊరుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:– అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని వివరణ కోరుతున్నాను లోగడ ప్రభుత్వం యాక్ట్ తెచ్చి, వల్లా కొండయ్య రిపోర్టు ప్రకారం వారసత్వం లేకుండా చేయాలనే ప్రయత్నంలో, ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశమేమిటి? కంటిన్యూ చేస్తుందా? స్పెషల్ లీవ్ పిటిషన్ ఏమయినా విత్‌డ్రా చేసుకుంటారా?

శ్రీ ఎం. రవీంద్రనాథ చౌదరి:– మాకు విత్‌డ్రా చేసే ఉద్దేశం లేదు. తేలిన తరువాత వ్యవహారం చూస్తాము.

సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అనంతరం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించిన బీతాలపై వ్యయం

141–

*830–శ్రీ పి.వి. రంగారావు (హనుమకొండ):– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గించిన మీదట ఉద్యోగుల పదవీ విరమణ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం తీర్పుయిచ్చిన అనంతరం పని చేయకుండానే వారికిచ్చిన బీతాల చెల్లింపుపై ఎంత మొత్తం వెచ్చించారు?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి, ఉన్నత విద్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):–

రూ. 67.82 కోట్లు.

శ్రీ పి.వి. రంగారావు:– అధ్యక్షా, రాజకీయాలలో హత్యలు ఉండవు. ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయని చాలామందికి తెలిసిన సత్యం. ఏవో కొన్ని పరిస్థితుల ప్రభావం వల్లనో, అవకాశాలు కలిసివచ్చిన దుష్టాత్మ, అదృష్టం తలుపు తట్టి మంత్రులు, ముఖ్యమంత్రులు అయినంత మాత్రాన, పదవిలోకి రాగానే....

మిస్టర్ స్పీకర్:– దిస్ ఈజ్ నాట్ రిలవెంట్.

శ్రీ పి.వి. రంగారావు:– రిలవెంట్ క్వశ్చనే.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– ఛైర్ నుండి అభ్యంతరం తెలుపుతుంటే, ఇంటరప్షన్స్ ఎందుకు?

శ్రీ పి.వి. రంగారావు:– రు. 67.82 కోట్లు ఖర్చు చేసినట్లు ఆర్థిక శాఖామంత్రి గారు చెప్పారు. రిట్రెంచ్ అయిన ఉద్యోగస్తులలో, తీర్పు రాకముందు ఎంత మంది మరణించారు? సమాచారం ఉందా? వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? ముఖ్యమంత్రిగా రాగానే రద్దులు ప్రారంభించి .....

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న అడగండి.

శ్రీ పి.వి. రంగారావు:– మొదటి ప్రశ్న: రిట్రెంచ్ అయిన ఉద్యోగులలో, తీర్పు రాకముందు ఎంతమంది మరణించారనే సమాచారం ఉందా? ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? రెండు: తొలగించిన ఉద్యోగులను కోర్టు ఆదేశాల ప్రకారం తిరిగి ఉద్యోగాలలో జాయిన్ చేసుకున్నారా? మూడు: పదవీ కాలం తగ్గించి, తొలగించిన ఉద్యోగులకు ముందు నోటీసులు ఇచ్చిన తరువాత తొలగించారా? లేక అకస్మాత్తుగా, అర్ధరాత్రి ఆలోచన వచ్చి తొలగించారా?

శ్రీ కె. రోశయ్య:– మొదటి ప్రశ్నకు ప్రస్తుతం నా వద్ద సమాచారం లేదు. అందరిలాగానే పత్రికలలో నేనూ చూశాను. ఇద్దరు, ముగ్గురు హార్ట్‌ఎటాక్‌తో చనిపోయినట్లు, పెరాలసిస్‌కు ఎటాక్ అయినట్లు వార్తలు చదివాను. అధెన్‌టిక్‌గా సమాచారం లేదు. గౌరవసభ్యులు ఇన్‌సిస్ట్ చేస్తే డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం ఉందేమో, తెలుసుకుని చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– పాస్ ఆన్ చేయండి.

శ్రీ కె. రోశయ్య:– ఈ నిర్ణయం వల్ల ఎఫెక్ట్ అయినవారు 21,548 మంది. వారిలో రీఇన్‌స్టేట్ చేసినవారి సంఖ్య అడిగారు. ఆ ఫిగర్ నా వద్ద లేదు. 21,548 మంది మాత్రమే కాక పెన్షనరీ బెనిఫిట్స్ క్రింద ఇన్‌డెరెక్ట్‌గా రు. 9 కోట్ల 31 లక్షలు ప్రభుత్వానికి అదనంగా ఖర్చయింది. రీఇండక్టెడ్ పర్సన్స్ 3,412 మంది ఉన్నారు.

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి):– ఈ ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు ఎంత నుండి ఎంతకు తగ్గించడం జరిగింది? న్యాయస్థానం అప్పుడు ఏమని తీర్పునిచ్చింది?

శ్రీ కె. రోశయ్య:– పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది. ఆ మేరకు ఫిబ్రవరి 8, 1983వ సంవత్సరంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం 28-2-83 నుంచి అమలులోకి వచ్చింది. సహజంగా మేలో ఎప్పుడు రిట్రెంచ్‌మెంట్ కావలసి ఉన్నా, నెలాఖరులోపే రిట్రెంచ్ చేయడం

జరుగుతుంది. ఆ రకంగా జరిగింది. ఈ విధానం 28-8-84 వరకూ అమలులో ఉంది. 1984వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మరొకసారి సవరణ చేసి 58 సంవత్సరాలు ఉండాలని నిర్ణయం చేసినందున, ఇది అమలులోకి వచ్చింది.

సహాయ పబ్లిక్ ప్లీడర్లు నియంత్రణ

142-

*425-సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), జి.ఎస్.ఎస్. శివాజి (నోంపేట), సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు), ఎ. మాధవరెడ్డి, డి. శివరామరాజు (అత్తిలి), కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ఆంధ్ర ప్రాంతంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్లీడర్లు జిల్లా కలక్టర్ల నియంత్రణలో ఉండగా తెలంగాణా ప్రాంతంలో వారు పోలీసు సూపరింటెండెంట్ల నియంత్రణలో వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రాష్ట్రమంతటా వారినందరినీ పోలీసు సూపరింటెండెంట్ల నియంత్రణలోనికి తీసుకురావడానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- నేరాల సంఖ్య రోజు రోజుకూ పెరగడానికి కారణం, పోలీస్ స్టేషన్స్‌లో చాలా వరకూ ఛార్జ్‌షీట్స్ లోపభూయిష్టంగా ఉన్నందువల్ల, సరైన నియంత్రణ, వారి మీద సరైన అజమాయిషీ లేనందువల్ల అని నా అభిప్రాయం. ఇప్పుడు ఈ పబ్లిక్ ప్లీడర్స్ ఎవరి నియంత్రణ క్రింద ఉన్నారు? వారు సరిగ్గా పని చెయ్యకపోతే ఎవరు చర్య తీసుకుంటారు? రాష్ట్రం మొత్తం మీద నియంత్రణ చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందా?

Mr. Speaker:- Are you sure, there is no disparity?

Sri D.K. Samarasimha Reddy:- Yes, Sir.

Keeping in view the recommendations made by the Law Commission and the National Police Commission; and One-man Commission, the Directorate of Prosecution has been formed. It is an independent agency and a controlling authority. All

such appointments are made by this authority. It consists of one sitting judge and three district judges.

Mr. Speaker:- So, the Directorate of Prosecution is the appointing authority.

Sri D.K. Samarasimha Reddy:- Yes, it is.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్ష, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లేక చాలా కోర్టులలో వందల, వేల కేసులు పెండింగులో ఉన్నాయి. పాలకొల్లు, తదితర ప్రాంతాలలో ఈ పరిస్థితి ఉంది. ఈ పోస్టులను ఎంత కాలంలో ఫిలప్ చేస్తారు? అసలు ఫిలప్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

Sri D.K. Samarasimha Reddy:- The process of filling up of vacancies is already on. Regular interviews are taking place, and the Directorate of Prosecution, which is the controlling authority, is monitoring the entire matter.

There is some confusion between APPO and Additional Public Prosecutor, because of a provision in the Criminal Procedure Code and judgement of the Honourable High Court. Their working method is being evolved. We are at it.

With regard to vacancies, they would be filled up in due course.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్ష, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సరి అయిన పద్ధతిలో ప్రభుత్వ కేసులను వాదించకపోవడం మూలంగా కేసులను ఓడిపోవడం జరుగుతోంది. ఈ సిస్టంను మార్చే ఆలోచన ఏదయినా వుందా? ఎందుకంటే ఎలాగూ పేమెంట్ వేస్తున్నాము. వారు నిర్లక్ష్యం వెంబడినే అవలంబిస్తున్న మూలంగా ప్రభుత్వపరంగా కేసులను ఓడిపోతున్న మాట వాస్తవమా? కాదా? ఈ సిస్టంను అప్పేమెంటు ఏదయినా మార్చే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్ష, గౌరవసభ్యులు అప్పేమెంట్ అని అంటున్నారు. ఎవరికి పేమెంట్, ఏ పద్ధతిలో పేమెంట్ అయిన వివరంగా చెబితే I can answer him in a much better fashion. The function of the Public Prosecutor in a Court is a matter, which will be regularly supervised by the Director of Prosecutions, as well as when any remark is made about the style of function from a District Judge or District Magistrate will definitely send...

శ్రీ సిహెచ్. వితల్‌రెడ్డి:– అధ్యక్షా, వారికి తెలుగు భాషలో ప్రావీణ్యం వుంది కదా. వారిని తెలుగులో జవాబు చెప్పమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మన్నించండి. తెలుగులోనే సమాధానం చెబుతాను. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ యొక్క ఫంక్షనింగ్ ఎలా వుందనేది తమకు కూడా తెలుసు అధ్యక్షా. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వారు రెగ్యులర్‌గా, ఒక పద్ధతిలో, సక్రమంగా ఛార్జ్ షీట్ వేస్తున్నారా? లేదా, సక్రమంగా కేసెస్ అపియర్ అవుతున్నారా అనేదిచూడడం జరుగుతుంది. ఏకోర్టులో అపియర్ అవుతారు, మొదలైన వివరాలను సంబంధిత జ్యుడిషియల్ ఆఫీసర్స్ వీరి గురించి రిపోర్టులను వ్రాస్తారు. పోలీసు వారి నుంచి రిపోర్టులు వస్తాయి. డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌గా కలెక్టర్ రిపోర్టును వ్రాస్తారు. వీటన్నింటినీ సమీకరించి వీరి ఫంక్షనింగ్‌ను గురించి బేరీజు వేయడం జరుగుతుంది. మన రాష్ట్రంలో 1986లో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అనే దాన్ని డిస్ట్రిక్ట్ సిట్టింగ్ జడ్జ్‌ద్వారా ఏర్పాటు చేశాము. లా కమిషన్ ఆఫ్ ఇండియా, వన్ మ్యాన్ కమిషన్, వీటన్నింటి రికమెండేషన్స్ పర్యవసానంగా చేసిన చర్య యిది. ఈ వ్యవస్థ సక్రమంగా పని చేస్తోందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు జిల్లాలో ఎక్కువగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి సలహాతోనే, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కేసులను విత్‌డ్రా చేయడం కాని, కేసులను నడపడంకాని జరుగుతూ వుంది. ఈ ప్రాసిక్యూటింగ్ ఏజన్సీ యిండిపెండెంట్ ఏజన్సీ అని అంటున్నారు. ఇండిపెండెంట్ ఏజన్సీగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సలహా మేరకు పనిచేస్తారా? లేకపోతే పోలీస్‌వారి సలహా తీసుకోకుండా పని చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను మనవి చేశాను the function of the Director of Prosecutions ఎలా వుంటుందనేది. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కంట్రోల్ వుండదు కానీ there will be an inter-action with the Police People. ఎందుకంటే వారి నుండి వీరికి, 162 స్టేట్‌మెంట్ రావాలి. కేస్ డైరీస్ రావాలి. ఛార్జ్‌షీట్ ప్రిపేర్ చేసే ముందు రిమాండు రిపోర్టులు వారి నుండి సేకరించాలి. వీటి ఆధారంగా ఛార్జ్‌షీట్ డ్రాఫ్ట్ చేయవలసి వుంటుంది. There will be a regular interaction with the police and the mere inter-action cannot lead us to the conclusion that they are working under the supervision of police only.

కాకినాడ ఓడరేవు అభివృద్ధి

143–

*173–సర్వశ్రీ వీక్కాల రామచంద్రరావు, ఎం.వి. కృష్ణారావు, డి. శివరామరాజు:– రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) కాకినాడ ఓడరేవును పెద్ద ఓడరేవుగా అభివృద్ధి చేయడానికి రూ. 133 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ పని ప్రారంభమైనదా, ప్రస్తుతం పరిస్థితి ఏమిటి?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):–

(అ) అవునండీ రూ. 124.08 కోట్ల మంజూరు చేయడమయింది.

(ఆ) 1990–91 నుండి పనిని ప్రారంభించడం జరుగుతుంది. ప్రాజెక్టు కోసం పరిపాలక మంజూరును జారీ చేయడం జరిగింది. భూ సేకరణ యూనిటును, ఇంజనీరింగు సిబ్బందిని మంజూరు చేయడమయింది. కన్సల్టెన్సీ నిర్ణయించే విషయం పరిశీలనలో వుంది.

శ్రీ సి. రామచంద్రారావు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో రూ. 124 కోట్ల 8 లక్షలు కాకినాడ పోర్టు అభివృద్ధి కొరకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. గతంలో నాలుగైదు సార్లు పత్రికాముఖంగా రూ. 133 కోట్లు శాంక్షన్ అయినట్లుగా అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ వ్యత్యాసానికి కారణాలు ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత? కేంద్రప్రభుత్వం వాటా ఎంత? 15 సంవత్సరాల క్రితం కాకినాడ పోర్టు అభివృద్ధి కోసం, అక్కడ వున్న వాతావరణాన్ని బట్టి పోర్టు ప్లాన్ను, డిజైన్ను, ఇంజనీరింగ్ ఇండియా కంపెనీ వారికి యిచ్చి వున్నారు. అయితే గత తెలుగుదేశం ప్రభుత్వం ఈ డిజైన్ను సరిపోవని చెప్పి....

మిస్టర్ స్పీకర్:– ఏ ప్రభుత్వం అయితేనేమి? ప్రశ్న సూటిగా అడగండి.

శ్రీ సి. రామచంద్రారావు:– ఈనాడు 14 లక్షల టన్నుల ఎగుమతి జరుగుతూ వుంది. రాబోయే కాలంలో 50 లక్షల టన్నుల వరకు ఎగుమతి జరిగే అవకాశం కనబడుతూ వుంది. గత ప్రభుత్వం ఇంజనీరింగ్ ఇండియా కంపెనీకి ప్రాజెక్టు రిపోర్టును యిచ్చింది. రిపోర్టు వివరాలు ఏమయినా వున్నాయా? పోర్టు డెవలప్‌మెంట్‌కు ఎస్సార్. గుజరాత్ కంపెనీ వారికి ప్రణాళిక అమలు చేయడానికి అధికారాలు యిచ్చారా? టెండర్స్ పిలవకుండా, వీరికి అధికారాలు యిచ్చారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు 5 సప్లిమెంటరీస్ వేశారు. వీళ్ళెనంతమటుకు సమాధానం చెబుతాను. మొదటిది – 133.58 కోట్ల రూపాయలు అని ప్రభుత్వ ప్రకటనలో వచ్చింది కదా. మంత్రిగారు ఆ విధంగా చెప్పినట్లుగా వచ్చింది కదా అని అడిగారు. దీని విషయం ఏమిటంటే యాక్చువల్‌గా కేపిటల్ కాస్ట్ రూ. 122.33 కోట్లు. ల్యాండ్ యాక్విజీషన్ కొరకు రూ. 1.50 కోట్లు, కన్సల్టెన్సీకి రూ. 25 లక్షలు, మొత్తం కలిపితే రూ. 124 కోట్ల పైచిలుకు వస్తూ వుంది నేను సమాధానం చెప్పినట్లుగా. ఫైనాన్స్ ఛార్జెస్‌తో కలుపుకుంటే గౌరవసభ్యులు చెప్పినట్లుగా రూ. 133.58 కోట్లు వస్తుంది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎంత యిస్తున్నాయని అడిగారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా యివ్వడం లేదు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు కాస్ట్‌లో 80 శాతం లోనుగా

యిస్తుంది. అందులో, అంటే ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు యిచ్చే 80 శాతంలో 70 శాతం కేంద్ర ప్రభుత్వం మనకు యిస్తుంది. అంటే 55.3 శాతం మాత్రమే మనకు యిస్తుంది. మిగతా 44.7 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. అందువల్ల, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం తప్ప కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఈ విషయంలో భరించడం లేదు. ఎస్సార్ సంస్థకు ఈ పస్రాజెక్టును ఎగ్జిక్యూషన్ కొరకు అప్పచెప్పారా అని అడుగుతున్నారు. ఇంతవరకు అప్పచెప్పలేదు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుకు కూడా ఎస్సార్ సంస్థకు అప్పచెప్పడానికి, అందుకు మీ అభిప్రాయం ఏమిటో తెలపండి అని యింతవరకు వ్రాయలేదు. కన్సల్టెన్సీ గురించి ఆలోచిస్తున్నాము. వీల్లైనంత త్వరలో కన్సల్టెన్సీ హారిని సంప్రదించి ఆ ప్రాజెక్టుకు సంబంధించిన డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ వగ్రైరా తయారు చేయించి, డిజైన్సు, ప్లాన్సు కూడా డిటెయిల్డ్ ఎస్టిమేట్స్‌తో తయారు చేయించి, అప్పుడు ఎగ్జిక్యూషన్ ఎవరు, ఎట్లా చేయాలనేది నిర్ణయించడం జరుగుతుంది. ఎట్లా అయితేనేమి యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మిష్టర్ స్పీకర్:– ఎలాబరేట్ అన్సర్ వచ్చింది. అదనంగా ఏమయినా వుంటే అడగండి ప్రభాకరరావుగారూ.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, పెర్మినెంట్ పాయింటే అడుగుతాను. ఈ సభలో పదేపదే ప్రతిపక్ష నాయకులు ఈ ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ విషయంలో గ్లోబల్ టెండర్స్ పిలవకుండా ఎస్సార్ కంపెనీకే యిచ్చినట్లుగా అభియోగం తీసుకురావడం జరిగింది. ఎస్సార్ కంపెనీ నుండి, ఈ కన్‌స్ట్రక్షన్‌ను వారికి (ఎస్సార్) యిచ్చినట్లయితే ఫలానా, ఫలానా పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం రాకుండా చేస్తామని ఏదయినా ప్రపోజల్ వారి నుండి వచ్చిందా? ఆ విధంగా ప్రపోజల్ సబ్‌మిట్ చేసిన పక్షంలో, దాన్ని ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుకు పంపించి వారి ఆమోదం – గ్లోబల్ టెండర్స్‌ను పిలవకుండా నామినేట్ చేసే పద్ధతి – పొందడానికి ప్రపోజల్ ఏదయినా వుందా? ఈ ప్రాజెక్టు యిక్కడికి రాకుండా కాకినాడ జిల్లా కలెక్టర్, గతంలో వున్న జిల్లా కలెక్టర్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గవర్నమెంట్‌కు వ్రాశారని, దాని ప్రభుత్వం తిరగతోడుకొని వివరణ వేసుకోవలసిందిగా కలెక్టర్‌ను అడిగిందనీ, కలెక్టర్ వివరణ వేసుకోకపోతే అతనిని ట్రాన్స్‌ఫర్ చేశారనీ ప్రభుత్వం మీద అభియోగం వచ్చింది. ఎంతవరకు వాస్తవమో వివరీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఎస్సార్ సంస్థ వాళ్లు మాకు డిస్కషన్‌లో చెప్పిందేమంటే – మేము 'షెడ్యూల్ ఆఫ్ రేట్స్, కాస్ట్ ఆఫ్ ది ఎస్టిమేట్, కాస్ట్ ఆఫ్ ది ప్రాజెక్టు' ఎంత ఉన్నదో అంతకే 2 1/2 సంవత్సరాల లోపల మేము చేసిపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మీరు 5 సంవత్సరాలు దానికి టార్గెట్ పెడితే మేము 2 1/2 సంవత్సరాలలో అందజేస్తామన్నారు. ఇచ్చినందుకు అక్కడ ఇండస్ట్రీస్ అదీ కూడా పొడ్యూస్ చేసినటువంటి ఫినిష్డ్ ప్రొడక్టు వెంటనే ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఎకానిమిక్ పెర్మిట్‌కు ఇది ఉపయోగపడుతుందని వాళ్లు ఆఫర్ చేశారు. కానీ ఆ ఆఫర్ పరిశీలనలో ఉంది. ఇంతవరకూ మేము డిస్కస్ చేసి వాళ్లకు ఇవ్వలేదు. కనీసం మేము ఏషియన్

డెవలప్‌మెంట్ బ్యాంకుకు కూడా ప్రతిపాదనలు పంపలేదు. దీని విషయం కూడా నేను స్పష్టంగా చెబుతున్నాను సర్. ప్రతిపక్షానికి చెందిన ఒక శాసనసభ్యుడు ఎస్పార్ దగ్గరకు పోయి మంత్రులు కాకినాడకు పోయి డబ్బు తెమ్మకొంటున్నారని తీవ్రమయిన అభియోగం చేశాడు. ఇది మంచిది కాదు. ఇటువంటిది ఏమయినా రుజువు చేయగలిగితే మంత్రులు ఎవరు తప్పుచేసినా వాళ్ళు రాజీనామా చేసి పోవడానికి సిద్ధంగా ఉన్నాము. అటువంటి దుస్థితి మాకు పట్టలేదు. రెండవది కలక్టరు విషయం చెప్పారు....

Mr. Speaker, – Please stop a minute. Mr. Srinivasul Reddy garu, you are a very senior Legislator and the Minister. ఈ హౌసులో అంటే తప్ప ....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఒక గౌరవ ఎం.ఎల్.ఏ. అన్నారు కాబట్టి..

Mr. Speaker:– If you bear with me for one minute.

Sri Nallapareddy Srinivasul Reddy:– I am not using any unparliamentary language, undignified language. అప్రస్తుతమ్మైనది నేను వాడలేదు. అన్ డిగ్నిఫైడ్ లాంగ్వేజ్ నేను వాడలేదు. I am going to the next point Sir.

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ స్టాప్, ప్లీజ్ స్టాప్. ఒక పేపర్లో అన్న విషయం అసెంబ్లీ ప్రొసీడింగ్సులో రాలేదూ అనుకోండి, వాళ్ళు ఇక్కడ అనలేదూ అనుకోండి మీరు సమాధానంలో చెబితే అది రికార్డులోకి పోతుంది. అది చెప్పకపోతే చాలా బాగుంటుంది. తరువాత మీ ఇష్టం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– కుడిహూడి ప్రభాకరరావుగారు ఇంకో ప్రశ్న అడిగారు. దానికి జవాబు చెప్పలేదు. కలక్టరుగారు కాకినాడ పోర్ట్ ప్రాజెక్టు బేకప్ చేయవద్దూ, ఎస్పార్‌కు ఎక్కడా స్కోప్ ఇవ్వద్దూ అనిగానీ కలక్టరుగారు మాకు వ్రాయలేదు

శ్రీ వై. రామకృష్ణుడు (తుని):– ఇంతకు ముందు ఎస్పార్ గ్రూప్ గురించి ప్రశ్న వచ్చినప్పుడు, ఇదే రు. 133 కోట్ల గురించిన కాంట్రాక్టు విషయం వచ్చినప్పుడు నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు స్పష్టంగా మేము ఎ.డి.బి.కి వ్రాసాము. అక్కడి నుంచి వచ్చిన తరువాత ఎవరికి ఇవ్వాలనేది నిర్ణయిస్తామూ అని చెప్పారు. మళ్ళీ ఇప్పుడు అసలు ఎ.డి.బి.కి వ్రాయలేదు అని చెబుతున్నారు. దీనిలో యదార్థం చెప్పవలసిందిగా కోరుతున్నాను. రెండవది. దీనికి సంబంధించినంతవరకూ గ్లోబల్ టెండర్సు పిలవడానికి మీరు అనుమతిస్తారా? గ్లోబల్ టెండర్సు పిలుస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఎ.డి.బి.కి వ్రాయాలి అని అనుకొంటున్నామని చెప్పాము కానీ ఎస్.ఆర్.కి ఇవ్వమని ఏ.డి.బి.కి వ్రాసామని నేను చెప్పలేదు. గ్లోబల్

టెండర్ను విషయం ఏ·డి·బి·తో సంప్రదించి తరువాత చూస్తామని నేను ఇంతకు ముందు ఆన్సర్ చేసాను· ఏ విషయమూ ఒక నిర్ణయానికి వస్తాము· ఏ·డి·బి·తో నిర్ణయించిన తరువాత ఒక నిర్ణయానికి వస్తాము:

శ్రీ ఎ· మోహనరెడ్డి (మదనపల్లి):– కాకినాడ పోర్టుని అభివృద్ధి చేస్తున్నారు· సంతోషం· మచిలీపట్నం పోర్టు అతి పురాతనమైనది· ఆ పోర్టును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకొంటుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– చెప్పడానికి ఎలాంటి అభ్యంతరం లేదు· మచిలీపట్నానికి సంబంధించి కానో, కూనో ఈ సంవత్సరం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము· ఇకపోతే దీనికి సంబంధించి, కాకినాడ పోర్టుకు ఫీడర్స్గా మరొక 9 పోర్టులను ఫిషింగ్ పోర్టులుగా, కమర్షియల్ పోర్టులుగా క్లబ్చేసి, క్లస్టర్ స్కీమ్ తయారుచేసి ఎక్స్టర్నల్ ఎయిడ్ కొరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపాలి చేసుకొన్నాము· దీనికి టెక్నో ఎకనామిక్ ఫిజిబిలిటీ రిపోర్టు తయారు చేయడానికి రు· 10 లక్షలు ఖర్చు అయ్యేట్లు ఉంది· దానిని భరించి రిపోర్టు తయారుచేసి ఆంధ్రప్రదేశ్ కోస్తాలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్నటువంటి మరొక 9 పోర్టులను ఇన్కూడింగ్ మచిలీపట్నం – అటు కమర్షియల్ ఇటు ఫిషింగ్ రెండిటికీ క్లబ్చేసి ఉపయోగ పడే విధంగా కాంప్రహెన్సివ్గా, క్లస్టర్ స్కీమ్ తయారుచేసి త్వరగవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎక్స్టర్నల్ ఎయిడ్కి పంపించవలచుకొన్నాము·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మంత్రిగారు చెప్పిన సుమారు రు· 130 కోట్ల టెండర్ ఏ·డి·బి·తో నెగోషియేట్ చేస్తున్నాము, ఆలోచిస్తున్నాము అంటున్నారు· నేను మంత్రిగారిని కోరేది ఇప్పటికే రాష్ట్రంలో చాలా అపోహలు వచ్చాయి· చాలామందికి అనుమానాలున్నాయి· ఒక కంట్రాక్టర్ మామూలుగా డబ్బులు రాకపోతే సర్వీస్ చేయరు· అయన చెప్పింది కూడా వాస్తవం కాదు· 5 సంవత్సరాల కాలపరిమితిలో 2 1/2 సంవత్సరాలలో చేస్తామని ఎట్లా వారు మీకు ఇచ్చారు? అయనకు డబ్బులు రాకుండా చేయడు· మీ గ్లోబల్ టెండర్లోనే రెండున్నర సంవత్సరాలు క్లాజ్ పెట్టుకొని మీరు గ్లోబల్ టెండర్ను కాల్ఫర్ చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– వాళ్ళ స్వార్థం ఎంతవరకూ ఉందీ అంటే రు· 1000 కోట్లతో ఎస్సార్ వాళ్ళు ఐరన్ ఓర్ పెలటైజేషన్ ప్లాంట్, స్పాంజ్ ఐరన్ ప్లాంట్ అక్కడ పెడుతున్నారు· అది వాళ్ళకు నెలకు వాళ్ళ పెట్టుబడి మీద రు· 20 కోట్లు ఇంటరెస్టు అవుతుంది· అందువల్ల వాళ్ళకు 2 1/2 సంవత్సరాల లోపల ఇంటరెస్టు మిగులుతుంది పూర్తి చేస్తే· అంటే రెండున్నర సంవత్సరాలలోపే ఎక్స్పోర్టుకు ఆ పోర్టు తయారవుతుంది· అందువల్ల వాళ్ళ స్వార్థంతో వాళ్ళు ఇండస్ట్రీ డెవలప్ చేయడానికే – వాళ్ళ స్వార్థంతోనే కానీ, మంత్రులకూ, ఈ ప్రభుత్వానికీ స్వార్థం లేదు· వాళ్ళ స్వార్థానికి వాళ్ళు ఓవరీ అండ్ ఎబౌ····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– రాష్ట్ర ప్రభుత్వానికి·····

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– 'హి కెనాట్ గివ్ మి ఏ థ్రెట్ సర్.... ఆయన ఈ విధంగా మేరు గ్లోబల్ టెండర్స్ పిలిచి తీరాలని అజ్ఞాపించేదానికి, స్టేట్ ఇంటరెస్టుతో ఆలోచించారి. మేము అన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఒక డెసిషన్ తీసుకొంటాము. ఏ.డి.బి.కి వ్రాసి వాళ్ల సలహాతో ఒక డెసిషన్ తీసుకొంటాము కానీ మేము ఏమీ తొందరపడడం లేదు.

మిస్టర్ స్పీకర్:– ఇక తీసుకోబోయే ప్రశ్నలకు ఒక్క సప్లిమెంటరీయే ఎలా చేయబడుతుంది.

జంటనగరాలలో ఎల్.ఆర్.టి.ఎస్. కోసం మ్యాపింగ్ గ్రాంట్లు

144–

*664–సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) జంటనగరాలలో తేలికపాటి రైలు రవాణా వ్యవస్థను ప్రవేశపెట్టడానికి కేంద్ర రైల్వేల మంత్రి రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాపింగ్ వివరాలను కోరిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రతిస్పందించినది?

రవాణా శాఖమంత్రి (శ్రీ జి.వి. సుధాకరరావు):–

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

అయితే ఈ సందర్భంలో కొన్ని వివరాలు ఈ సభకు అందజేయాలనుకొంటున్నాను. హైదరాబాదు నగరంలో ప్రతి సంవత్సరానికి ఒక లక్ష జనాభా పెరగడం జరుగుతోంది. 60 వేల వాహనాలు కూడా వస్తున్నాయి. ఈ ప్రకారంగా మాస్టర్, 1900 శతాబ్దాంతానికి అంచనా వేసినట్లయితే 55 లక్షల జనాభా 44 లక్షల వెహికల్స్ ఉంటాయని అంచనా. హైదరాబాదు నగరంలో, సికింద్రాబాదు నగరంలో ప్లాన్స్‌కు ఇబ్బందిగా ఉన్నాయి. ఈ సమస్య ఎట్లా పరిష్కారం చేయాలన్నది ప్రభుత్వ దృష్టిలో ఉంది. 1980లో రైల్వే ఆర్గనైజేషన్ ఒకటి ఉంది. వాళ్లను అడగడం జరిగింది. వాళ్లు లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టు సర్వేను పెట్టాలని ఇచ్చారు. అది కూడా బాలానగర్ నుంచీ ఖైరతాబాదు వరకూ, ఖైరతాబాదు నుంచీ చార్మినార్ వరకూ. అయితే దీని మొత్తానికి కావలసిన డబ్బు లేదు. వాళ్లు చెప్పిన దాని ప్రకారం రు. 224 కోట్లలో కేంద్ర ప్రభుత్వం నుంచీ రు. 34 కోట్లు ఇవ్వాలి. లాభాలతో వచ్చేది రు. 5 కోట్లు. ఇంకా స్టేట్ ఎక్స్‌పెండిచర్ రు. 44 కోట్లు అయితే ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి వ్యాఖ్యడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచీ ఇప్పటివరకూ

ఎలాంటి సమాధానం రాలేదు. అంటే కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చిన సలహా కాదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారికి సలహా ఇస్తే దానికి తగిన సమాధానం ఇవ్వలేదు కాబట్టి ఈ ప్రశ్నకు తావు లేదు. రెండవ ప్రశ్నకు సమాధానం – ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు తమ యొక్క జవాబులో 55 లక్షల జనాభాకు సంబంధించిన ప్రశ్న అన్నారు. జనవరి 12న జార్జ్ ఫెర్నాండజ్‌గారు హైదరాబాదులో ఒక ప్రకటన చేసారు. తేలిక రకం రైలు రవాణా సంస్థ మంజూరు కోసం రు. 306 కోట్లు ఖర్చవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ చేసి కేంద్ర ప్రభుత్వానికి, ప్లానింగ్ కమీషన్ సిఫారును చేసినట్లయితే అదే విధంగా ఈ తేలిక రకపు రైలురవాణా సంస్థ పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంశం – ప్లానింగు కమీషను నుంచీ, పట్టణాభివృద్ధి సంస్థ నుంచీ అనుమతి పొందినట్లయితే ఈ రు. 306 కోట్లు ఖర్చు అయ్యే ప్రాజెక్టులో హైదరాబాదును అభివృద్ధి చేస్తామని జార్జ్ ఫెర్నాండజ్‌గారు ప్రకటన చేయడం జరిగింది, వాస్తవమా? దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్లానింగ్ కమీషన్ సిఫార్సు కోసం, అదే విధంగా పట్టణాభివృద్ధి అనుమతి కోసం ప్రయత్నం చేస్తామని మంత్రిగారు తెలియజేస్తే బాగుంటుంది. 40 లక్షల హైదరాబాదుకూ, 58 లక్షల జనాభాకు సంబంధించిన ప్రశ్న కనుక స్పష్టం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జి.వి. సుధాకరరావు:– నో అనకుండా నేను మొదలే చాలా వివరంగా అన్ని విషయాలూ చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం వారు స్టేట్ గవర్నమెంటుకు కంట్రిబ్యూషన్ ఎంత పెడతారు అన్నది నేను ముందే మనవి చేసాను. మేము చొరవ తీసుకొని మాకు ఇంత డబ్బు కావాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచీ ఇంతవరకూ సమాధానం రాలేదు. కాబట్టి ప్రశ్నకు తగిన సమాధానం ఏమిటీ అంటే కేంద్ర ప్రభుత్వం వారు చొరవ తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత డబ్బు కావాలీ, ఇంత సహాయం కావాలని చెప్పడం జరిగింది. ఇంతవరకూ వాళ్ళు ఎలాంటి సమాధానం ఇవ్వడం జరగలేదు. కాబట్టి ఇంత స్పెసిఫిక్‌గా చెప్పాను. హైదరాబాదు, సికిందరాబాదులో పెరుగుతున్న జనాభా విషయం కూడా వివరంగా చెప్పాను. ఇంకా ఏదయిని సమాధానం కావాలంటే వేరే ప్రశ్న రూపంలో ఇవ్వవచ్చు. నేను ఇచ్చిన సమాధానం కేవలం ప్రశ్న పైన ఆధారపడి ఉంది. ప్రశ్న ఏమంటే.... request of the Central Government about matching contribution from the State? ఇంక చెప్పేదేమీ లేదు.

వడ్లమూడి, సంగం డైరీలో దుర్వినియోగం

145–

*475–శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల):– పశు సంవర్ధక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) వడ్లమూడి, సంగం డైరీ యాజమాన్యం పై దుర్వినియోగం ఫిర్యాదులు ఏమైనా వున్నాయా;

(ఆ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమిటి?

పశు సంవర్ధక శాఖామంత్రి (శ్రీ ఎస్· వెంకటరెడ్డి):–

(అ) అవునండి·

(ఆ) సమగ్ర దర్యాప్తునకు ఉత్తర్వులు జారీ చేయడమైనది·

శ్రీ కె లక్ష్మినారాయణ (పెదకూరపాడు):– అధ్యక్షా, పాలకవర్గంలో, గుంటూరు జిల్లా సంగం డైరీలో కొన్ని లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగినట్లు నేను ఇంతకు ముందు కార్మిక నాయకుడిగా మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది· 1985వ సంవత్సరంలో కలకత్తా కంపెనీ వారితో కుదుర్చుకొన్న ఒప్పందంలో 2 కోట్ల 72 లక్షల 355 వేల నష్టం వచ్చింది· ఇది నిజమేనా? ఈ నష్టానికి కారకులైన వారి మీద ప్రస్తుత ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకొంటుందా? 1987–88వ సంవత్సరంలో పిజియా స్ప్రే కంపెనీ వారితో కుదుర్చుకొన్న ఒప్పందం విషయంలో రు· 12 లక్షలు నష్టం వచ్చింది· ఇలా కొన్ని లక్షల రూపాయలు నష్టం వచ్చినట్లు వున్న ఆడిట్ రిపోర్ట్ కూడా మంత్రిగారికి ఇవ్వడం జరిగింది· దీని మీద ఏమి చర్య తీసుకొంటున్నారు? లేకపోతే దీని మీద సభా కమిటీ వేసి చర్య తీసుకొనే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఎస్· వెంకటరెడ్డి:– ఒక నెల లోపల రిపోర్ట్ యివ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది· ఎవ్వరయినా, ఎంతటి వాడయినా రిపోర్ట్ వచ్చిన తర్వాత సీరియస్‌గా చర్య తీసుకొంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· జయరాంబాబు (గుంటూరు–II):– మంత్రిగారిని హౌస్ కమిటీకి ఒప్పుకోమనండి·

(జవాబు లేదు)

స్వల్పవ్యవధి ప్రశ్న

సహాయక గ్రాంటును పొందే కళాశాలలో పనిచేస్తున్న బోధనా సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లింపు

1690(జీ)–సర్వశ్రీ యం·వి· మైసూరారెడ్డి, వి· రామ్‌భూపాల్ చౌదరి, బద్వేలు బాల్‌రెడ్డి, గౌరవనీయులైన ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) కళాశాలలకు సహాయక గ్రాంట్లును ప్రభుత్వం చెలవారీ ప్రాతిపదికన్ విడుదల చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) బోధనా సిబ్బందికి జీతాలు సక్రమంగా అందని మాట వాస్తవమేనా;

(ఇ) అయినట్లయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(శ్రీ కె· రోశయ్య):–

(అ) లేదండీ· మూడునెలలకొకసారి గ్రాంట్లను విడుదల చేయడం జరుగుతున్నది·

(ఆ) లేదండీ· సాధారణంగా జీతాలను సకాలంలో పూర్తిగా చెల్లించడం జరుగుతున్నది·

(ఇ) 1-8-1981 తేదీన ఇదివరకే జారీ అయిన ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలోని సిబ్బందికి బ్యాంకుల ద్వారా జీతాలను చెల్లించడం జరుగుతున్నది·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– జీతాలు సక్రమంగా చెల్లించడం లేదంటే మంత్రిగారు సక్రమంగా చెల్లిస్తున్నామన్నారు· కాకపోతే మూడునెలలకొకసారి గ్రాంట్లను విడుదల చేస్తున్నారు· అవి బ్యాంకులలో జాయింట్ అకౌంట్‌వేసి, జాయింట్ కమీషనరో, రీజనల్ డైరెక్టరో, అక్కడున్న ప్రిన్సిపాల్ ద్వారానో ఇస్తున్నారు· కానీ ఇది వచ్చేవరకు మూడుమాసాల వరకు లెక్చరర్స్‌కు జీతాలు అందడంలేదు· ఇప్పుడు మూడునెలలది ఒకేసారి అడ్వాన్స్‌గా గ్రాంట్స్ విడుదల చేస్తే వాళ్లకు నెల, నెలా జీతాలు వచ్చేదానికి అవకాశం ఉంది· మూడునెలలది అడ్వాన్స్‌గా వేయకపోతే 'ముద్ద, ముద్దకు బిస్మిల్లా' అన్నట్లుగా ఉంటుంది· వాళ్లకు జీతాలు అందక అల్లాడుతున్నారు· కాబట్టి మూడు మాసాలది గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్వాన్స్‌గా ఇస్తారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ స్కీమును అమలుచేయడంలో ఉన్న అనుభవాలన్నిటిని పురస్కరించుకొని ఒక స్క్రీమ్‌లెస్ ప్రొసీజర్‌తో ఇప్పుడు అమలుచేస్తున్నాము· ముందుగానే ప్రిన్సిపాల్‌గారు ఆ కాలేజీలో ఉన్న జీతాలన్నీ ఎంతవుతుందో లెక్కగట్టి 15 రోజులలో, ఫస్ట్ పార్ట్‌మెంట్‌లోనే లెక్కలు తెలియజేయాలి· దాని తరువాత జాయింట్ అకౌంట్ నుంచి ఇస్తూనే ఉన్నారు· అంతేగాకుండా ఎప్పటికప్పుడు జాయింట్ అకౌంట్‌లో మూడునెలలకొకసారి అడ్వాన్స్‌గా పే చేస్తున్నాము· గ్రాంట్ ఇన్ ఎయిడ్ అష్యూర్ డ్ పెయిడ్ కాదు· అడ్వాన్స్‌గా పే చేస్తున్నాము· అయినప్పటికి కూడా వారు పంపినట్లు ఇంకా ప్రొసీజర్‌లో ఏదయినా చిక్కులు ఉంటే వాటిని కూడా స్క్రీమ్‌లెస్‌చేసి ఆ చిక్కులను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము·

శ్రీ డి· శివరామరాజు:– అధ్యక్షా, మూడు నెలలకొకసారి అనే పద్ధతికన్నా టోటల్‌గా మాసుకొని గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఒక మంత్ ఏదో తగ్గించి అకౌంట్‌లోకి వెళ్లితే ప్రతినెలా మొదటి తారీఖునాడు చెక్కు ఇచ్చే అవకాశం ఉంటుంది గదా· దాని మీద ప్రభుత్వానికి నష్టం ఏమిటి?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, బహుశ వారికి లెక్కలు గుర్తువుండే ఉంటాయను కొంటున్నాను· రమారమి ఇప్పటివరకు సంవత్సరానికి రూ· 60 కోట్లవరకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ చెల్లించాలి· ఒకేసారి ఒక నెలలోది మినహాయించి 11 మాసాలది గ్రాంట్ ఇన్ ఎయిడ్ అంత పెద్ద మొత్తం రిలీజ్ చేయడం ప్రభుత్వానికి చాలా చిక్కులతో కూడిన సమస్య· ఏమయినప్పటికి కూడా దీనికి ప్రాధాన్యత ఇచ్చి క్వార్టర్లీ రిలీజెస్‌ను ఆ క్వార్టర్ ముందే రిలీజ్ చేస్తున్నాము·

శ్రీ పి·వి· రంగారావు:– ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే విషయంలో డబ్బు రూపేణ గాకుండా చెక్కు రూపేణ చెల్లించే సదుపాయం ఏమయినా కల్పిస్తారా? ఎందుకంటే చాలా విద్యాసంస్థలలో అవకతవకలు జరుగుతున్నాయి·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్ష, ఇప్పుడు వాస్తవంగా వున్నది·Payment through cheque, not in cash.

శ్రీ సీపాచ్· వితల్‌రెడ్డి:– అధ్యక్ష, హైదరాబాద్ జిల్లాలో ప్రయివేట్ కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద ప్రభుత్వం వారు రు· 2 కోట్లు విడుదల చేశారు· అయినప్పటికి డి·ఇ·ఓ·గారు వాళ్లకు సకాలంలో యివ్వడం లేదు· రెండవది మైనారిటీ కాలేజ్ మెదక్‌లో వున్నది· వాళ్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద వాళ్ల షేర్ చెల్లించారు· కానీ ఇప్పటికి వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ శాంక్షన్ కావడం లేదు· కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సంవత్సరం ఆ కాలేజీకి గ్రాంట్ ఇన్ ఎయిడ్ యిప్పించేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్ష, దీనికి వున్న ప్రొసీజర్ ప్రకారంగా ఏదయినా ఒక మైనారిటీ ఇన్స్‌టిట్యూషన్ first of all they must get recognised as a minority institution. మొన్నటివరకు క్యాబినెట్ సబ్ కమిటీ వున్నది· ఇప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ కాన్స్‌టిట్యూట్ కావలసిన అవసరం వున్నది· రెండవది హైదరాబాద్ జిల్లాలో రు· 2 కోట్లు రిలీజ్ చేసినారని, ఆ డబ్బును డి·ఇ·ఓ·గారు రిలీజ్ చేయడంలో, ఆలస్యం అవుతున్నదనే విషయంలో నేను గౌరవనీయులైన వారి దగ్గర సమాచారం తీసుకొని I will ask the departmental people to see that it is sorted out.

శ్రీ వి· రామ్‌భూపాల్ చౌదరి:– 1989–90వ సంవత్సరంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు సంబంధించి అడ్మిట్ అయిన ఇన్స్‌టిట్యూషన్స్ ఎన్ని? ముఖ్యంగా కర్నూల్ వాణీ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ అని it is running on sound lines though it is a minority institution. జి·ఓ·లో వున్న అన్ని నిబంధనలు ఫుల్‌ఫిల్ చేసినప్పటికి ఇంతవరకు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అడ్మిట్ చేయకపోవడానికి కారణం ఏమిటి? కనీసం వచ్చే సంవత్సరం అయినా అడ్మిట్ చేసుకొంటారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్ష, జి·ఓ·నం· 333, తేదీ 21–10–89 ప్రకారంగా 91 కాలేజీలను గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద అడ్మిట్ చేయడం జరిగింది· ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ రిలీజ్ చేసేప్పుడు సక్రమంగా కమ్యూనల్ రోష్టర్‌ను ఇంప్లిమెంట్ చేశారా లేదా అనేది కూడా జాగ్రత్తగా చూసి చేయాలని వున్నది· ఏమయినా ఇది ప్రయత్నంలో వున్నది· ప్రభుత్వం త్వరలో ఫైనల్ డెసిషన్ తీసుకొంటుంది·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ యివ్వమని డి·ఓ· ఇచ్చినప్పటికి కూడా ఫైనాన్స్ సెక్రటరీ మాత్రం మాకు ఏమిటి సంబంధం, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధం అని ఈ రకంగా ఇబ్బందులు పెడుతున్నారు· నేను మార్చి 31వ తేదీవాడు కూడా వెళ్లడం జరిగింది· మరి ఆర్థికశాఖ

మంత్రిగారు ఆ ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తారా? లాప్స్ అవడానికి అవకాశం వున్నది.

మిష్టర్ స్పీకర్:- సర్వెన పదజాలం వాడి అడగండి. విద్యామంత్రి, ఆర్థికమంత్రి తమరే కాబట్టి రెండు కెపాసిటీల్లో క్లియర్‌గా సమాధానం చెప్పాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఎడ్యుకేషన్ సెక్రటరీ యివ్వమని జి.ఓ. పాస్ చేసినా ఫైనాన్స్ సెక్రటరీ యివ్వడం లేదు. లాప్స్ అవుతున్నది. లాప్స్ కావడానికి బాధ్యులు ఎవరు? ఇవ్వమని చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- కావాలని జాప్యం అనే ప్రశ్నే లేదు. ఆర్థిక శాఖ కూడా జాగ్రత్తగా చూచి డబ్బు రిలీజ్ చేయవలసిన అవసరం వున్నది. ఒక వేళ చూడడంలో ఏమాత్రం పొరపాటు జరిగినా పెద్దలు బాల్‌రెడ్డిగారు రేపు ఈ పొరపాటు ఎందుకు జరిగిందని అడిగితే సమాధానం చెప్పాలి కాబట్టి మేము జాగ్రత్తలు తీసుకొంటున్నాము. మార్చి 31వ తేదీ లోపే ఫైనల్ ఆర్డర్స్ యివ్వాలనుకొన్నాము. కానీ ఎంత శ్రమపడినా కాలేదు. ఈ నెలాఖరుకుకపుల్ ఆఫ్ ద డేస్ జి.ఓ.ను రీవాలిడేట్ చేసి డబ్బులు రిలీజ్ చేయడం జరుగుతుంది.

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు ప్రశ్నోత్తరాలు, జవాబులు ముగిసినవి. మొదట 304 తీసుకొందాము.

సభా కార్యక్రమము

10 శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఈ మధ్యన కృష్ణా జిల్లా వుయ్యూరు సమీపాన శివాజిరెడ్డి అనే వ్యక్తిని అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడి కుమారుడు శంతనకుమార్, అతని అనుయాయులు చంపినట్లు తెలిసింది. అధికార పార్టీకి చెందిన శాసనసభ్యుడి కుమారుడు, అతని అనుయాయులు ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసి, నరికి తల ఒక దగ్గర, మొండెం ఒక దగ్గర – ఏలూరు కెనాల్‌లో మొండెమును – వేసిన విషయం మన దృష్టికి వచ్చింది. దానికి సంబంధించి ప్రభుత్వం, అధికారపక్ష శాసనసభ్యుడి కొడుకు మీద అతని అనుయాయుల మీద ఏ విధమైనటువంటి చర్య తీసుకున్నది? ఏ విధంగా కృష్ణా జిల్లాలో లా అండ్ ఆర్డరు సిట్యుయేషనును కాపాడుతున్నారో, మంత్రిగారు సవివరముగా తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే....

(ఇంటరప్షన్)

Mr. Speaker:- One party one question.

శ్రీ యం. రఘుమారెడ్డి:- రెండవ విషయము, ఈ మధ్య కాలములో వడగండ్ల వానలు విపరీతంగా పడ్డాయి. ముఖ్యంగా కూడగండ్ల మండలంలోని మండాయ గ్రామముతో మొన్న 30వ తేదీనాడు పడిన వానల వల్ల దాదాపు 200 ఎకరాల వరి పైరు –

లంబాడీలకు సంబంధించినది – నాశనం అయిపోయింది. ఈ సందర్భములో, అక్కడి లంబాడీలకు యీ ప్రభుత్వం ఏ విధమ్మైనటువంటి సహాయం చేస్తున్నది, ఏ విదమ్మైనటు వంటి వర్య తీసుకుంటున్నది మంత్రిగారు చెప్పాలని మనవి చేస్తున్నాను.....

Mr. Speaker:- No. This is not a good practice. You have already moved the motion for two ministers and you are raising the third one.

శ్రీ యం. రఘుమారెడ్డి:- వోం, రెవిన్యూ సమరసింహారెడ్డిగారే మాస్తున్నారు గాబట్టి; వారి దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆయనకు తొమ్మిది పోర్ట్‌ఫోలియోస్ వున్నవి, తొమ్మిది అడుగుతారా?

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఇంకొకటి, ఐస్‌క్రీం తిని 400 మంది విద్యార్థులు థ్రెంసాలో, అస్వస్థులైనటువంటి విషయం వుంది. దానిమీద ఏమి వర్య తీసుకున్నారో మంత్రిగారు తెలపాలి.

మిస్టర్ స్పీకర్:- ఒప్పందం ఏమిటంటే – జీరో అవర్ వద్దు అనుకున్నాము మొదట – తరువాత పార్టీకి ఒకటి అంటే ఒక సబ్జెక్ట్ అని గాని నాలుగు సబ్జెక్ట్స్ కాదు. You choose one of them, either the murder affair, ice-cream matter or the hail-storm.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మూడూ యింపార్టెంటే – మంత్రిగారు దేనికి సమాధానం చెబుతారో....

Mr. Speaker:- Out of the three, you choose one so that I will request the Minister to reply.

Sri M. Raghuma Reddy:- I leave it to the Minister.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా....

Mr. Speaker:- Only one, Mr. Sivarama Raju.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, జీరో అవర్‌లో వాళా అర్జంటు అయినవి, ప్రాముఖ్యత కలిగినవి వుంటాయి. 74 మంది వున్నా ఒకటే యిస్తాను, ఒక మెంబరు వున్నా ఒకటే అంటే ఏమిటీ న్యాయం? మేము బి.ఎ.సి.లో మాట్లాడుకున్నాము ఇంతే అంటే ఎట్లా? ఆ పక్షములో 180 మంది వున్నారు, నలుగురు అయిదుగురికి ఇవ్వండి. మాకు ముగ్గురికి యివ్వండి. ఇది న్యాయం కాదు. మీరు వాళా అన్యాయం చేస్తున్నారు. అయ్యా, తమరు అంటే మాకు సంపూర్ణమ్మైనటువంటి విశ్వాసం వుంది. దయచేసి యిద్దరు, ముగ్గురికి జీరో అవర్‌లో గాని సప్లిమెంటరీలో గాని యివ్వకపోతే న్యాయం జరుగదు. మాకు నియోజకవర్గాలు వున్నవి. మమ్ములను ప్రజలు ఎన్నుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పింది విన్నాను. దయచేసి మీ ఫ్లోర్ లీడర్ను ఎవర్నైతే వుంటారో, మా మీటింగుకు ఎవర్నైతే వస్తారో, వారితో చర్చించండి. ఇది మార్పు అయ్యేవరకు నేను యిదే పాటిస్తాను. నేను బి.ఎ.సి. నిర్ణయాలు పాటించడానికి ఇక్కడ వున్నాను, నా స్వేచ్ఛ వాడుకోడానికి కాదు. సప్లిమెంటరీస్‌లో తప్ప యింకొక దానిలో దేనిలో స్వేచ్ఛ లేదు. మీరు న్యాయం అనండి, అన్యాయం అనండి, మేము రూల్ను ప్రకారము నడుస్తున్నాము.

శ్రీ డి. శివరామరాజు:- రూల్ను మార్చవచ్చు, మనం చేసినవేగదా.

Mr. Speaker:- You are raising this in a wrong forum. The forum is Business Advisory Committee. (To Mr. M. Raghuma Reddy) If he is challenging your leadership, I am helpless. Please tell your Members.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఆ మూడింటికి సమాధానం చెప్పమనండి.

Mr. Speaker:- You have mentioned three. This time I will try, but in future don't raise three. The purpose in saying one is one subject.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఆ మర్డరు విషయములో ఇప్పటికిప్పుడే నావద్ద వివరాలు లేవు. ఒకటి మాత్రము. The case has been registered and the police has been investigating into the case.

About the hailstorm, guidelines have already been issued to the District Collectors. Even during the recent District Collectors' conference, necessary instructions have been issued to the District Collectors. Wherever any such things have occurred, necessary relief measures will be undertaken and nothing needs to be said here over that subject.

About the ice-cream issue, I don't have the full particulars. If they give notice, I will have it enquired into and give the full information to the House.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా...

Mr. Speaker:- Please resume your seat. మీరు దయచేసి కూర్చోండి. I have not permitted you. It will not go on record.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఇచ్ఛాపురం):- అధ్యక్షా, యం.పి.గారి మనుమడిని కిడ్నాప్ చేశారు, చాలా ముఖ్యమైనటువంటి విషయము -

మిష్టర్ స్పీకర్:- ప్రతిభాభారతిగారు, నేను ఏమి చేయలేను....

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఇది న్యాయం కాదు, చాలా-ఇంపార్టెంట్ విషయం...

మిష్టర్ స్పీకర్:- అదే రేడ్ చేయవలసి ఉండెను, ఆ మూడు లేడ్‌చేసే బదులు. Please give a proper notice, I will consider. మీరు దయచేసి నోటీసు యివ్వండి ఏ రూపములో అయినా గాని డీరో అవర్‌లో కాదు.

శ్రీ వి. నారాయణరావు (మునుగోడు):- అధ్యక్షా, నా నియోజకవర్గము అయిన మునుగోడు ప్రాంతములో 31వ తేదీనాడు 5 గంటల నుండి 8 గంటల వరకు బ్రహ్మండమైన ఘర్షంపడి పెను తుఫాను గాలులు వీచి, పెద్ద రాళ్ల వర్షంపడి 8 గ్రామాలు విపరీతమైనటువంటి దెబ్బతినిపోయి, 1500 ఎకరాలలో పంట నష్టం జరిగింది. నల్లగొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గములోని దామెర, భీమనపల్లి, కమ్మగూడెం, కోడబక్కుపల్లి, శివన్నగూడెం, తాండూర్‌పల్లి, రామిరెడ్డిపల్లి, సరంపేట కొన్ని తండాలలో దాదాపు 1500 ఎకరాలలో వరిపొలం తయారై నోటికి వచ్చిన పరిస్థితిలో, రేపో మాపో కోసుకునే వరి పొలాలు అన్ని రాళ్ల వర్షాలు పడి పెను తుఫాను వచ్చి నాశనం అయిపోయినవి, ఒక మనిషి చచ్చిపోయినాడు. అనేక మోటార్లు నీళ్లలో ఉండిపోయినాయి. చాలా నష్టం జరిగింది.

మిష్టర్ స్పీకర్:- డీర్ అవర్‌లో కాదు, మీరు నోటీసు యివ్వండి.

శ్రీ వి. నారాయణరావు:- ఫలమక్కాలకు కూడ నష్టం జరిగింది. దాని మీద మంత్రిగారు స్టేటుమెంటు యివ్వాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- The administrative machinery has been geared up to tackle all these situation. Necessary guidelines are in vogue.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సెనసరీ ఇనస్పెక్షన్ను అని చెబుతున్నారు. నల్గొండ జిల్లాలో హుజూర్‌నగర్ తాలూకా, సూర్యాపేట తాలూకా, నల్గొండ తాలూకా, దేవరకొండ తాలూకా - అన్ని ప్రాంతాలలో వడగళ్లవాన పడింది. రెండాంగం పంటలు నష్టపోయారు. రైతులకు ప్రభుత్వం ఏమైనా సహాయంచేస్తుందా? ఇనస్పెక్షను ఇచ్చామని అంటున్నారు, ఏమి చేయమని ఇచ్చారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆ ఇనస్పెక్షన్ను డిటెయిల్డుగా నన్ను సభముందు పెట్టమంటే వారిని నోటీసు ఇమ్మని చెప్పండి. లేదంటే I will come forward with a statement about this, tomorrow.

డాక్టర్ బి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, నిన్న ఒంటిగంటకు వరంగల్ టౌనులో రంగసాయిపేటలో ఒక ఇల్లు పేలిపోయి సుమారుగా ఆ ప్రాంతంలో ఆరకిలో మీటరు దూరం వరకు మొత్తం ఇంటి పైకప్పు పడిపోయింది. ఆ ప్రమాదంలో నలుగురు మరణించడం జరిగింది. ఇద్దరు తీవ్రమైన గాయాలతో ఎమ్.జె.ఎమ్. హాస్పిటలులో చికిత్స పొందుతున్నారు. పైనుంచి ఒక బాంబుపడిందా అనే అభిప్రాయం అప్పటి ప్రజలలో

కలిగింది. అలాగే భూకంపం వచ్చిందా అని ఆ పరిసర ప్రాంతాలలోని ప్రజలందరూ భయ పడడం జరిగింది. దానిని గురించి మంత్రిగారు ఏమైనా చెబుతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. వరంగల్ పట్టణంలో రంగసాయిపేటలో 1-4-1990 అర్ధరాత్రి 2 గంటల సమయంలో సడన్‌గా ఫ్లెర్ బ్లోక్ అవుట్ అయింది. అది సత్యసాయి ఏరక్ కంపెనీలో అయింది. అక్కడి కక్కడ నలుగురు వ్యక్తులు మరణించిన మాట వాస్తవం. భూకంపం వచ్చినట్లుగా సెస్మో లాజికల్ రిపోర్టు అయితే ఎక్కడా లేదు. అక్కడ ఫ్లెర్ బ్లోక్ అవుట్ అయి లక్షా 50 వేల రూపాయల విలువగల ఏరక్ మొత్తం దగ్ధమైనది. దానిని గురించి ఇన్వెస్టిగేషను చేస్తున్నారు. దీనిలో ఏమైనా మిశ్చీఫ్ జరిగిందా లేకపోతే is it an accident is being looked into.

Mr. Speaker:- The answer has come. If you want any further information you give a separate notice.

శ్రీ జి. రత్నాకర్‌రావు (బుగ్గారం):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ధర్మపురి, సారంగాపూర్ మండలాలలో 15-2-1990 నాడు రాళ్ల వర్షంపడి అక్కడున్నటువంటి మక్క, మిర్చి, శనగ, జొన్నపంటలకు విపరీతంగా నష్టం జరిగింది. ఒక గ్రామంలో రోట్టీగార్ పనులకోసం ఆ ఇళ్లలో నుంచి కాలువ త్రవ్వితే ఒక ఇల్లు కూలిపోయి ఒక మనిషి చనిపోవడం జరిగింది. అక్కడ ప్రభుత్వపరంగా సహాయం ఏమీ అందించలేదు. గౌరవనీయు లైన జిల్లా కలెక్టరుగారికి, మిగిలిన వారందరికీ ఈ విషయం తెలియజేయడం జరిగింది. పంటల ఎకరాలలో నష్టం జరిగింది. అక్కడ ట్రాయిబల్స్, బి.సి.లు - వీరందరూ ఉన్నారు. వారు పోచంపాడు ప్రాజక్టు కిందన శిస్తుకడుతున్నారు. కనుక మంత్రిగారు దయచేసి ఆ శిస్తు మాఫీ ఏమైనా ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వీటన్నింటి గురించి నేను రేపు ఒక డిటెయిల్డ్ స్టేటుమెంటు చేస్తాను.

شری محمد امان اللہ خان:۔ ہائیر ایجوکیشن منسٹر صاحب یہاں پر موجود نہیں ہیں۔ میں سمجھتا ہوں کہ ڈی کے۔ سمر سمہا ریڈی صاحب سے گذارش کرتا ہوں کہ وہ جواب دیں۔ عثمانیہ یونیورسٹی کے نان گزیٹیڈ اور امپلائیز یونین ملکر ۳۸ تاریخ سے ہڑتال پر ہیں۔ عثمانیہ یونیورسٹی کے وائس چانسلر یونین سے بات کرنے کے لئے تیار نہیں ہیں۔ وہ لوگ بھوک ہڑتال پر ہیں۔ انکے مطالبات ہیں۔ میں گورنمنٹ سے درخواست کرتا ہوں کہ انکے مسائل پر توجہ دیں۔

Sri D.K. Samarasimha Reddy:- We will contact the Vice-Chancellor and we will also find out.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా; రేపు మంత్రిగారు ఈ వడగళ్ల వాన మీద ఇచ్చే వివరాలలో వరంగల్ జిల్లా కొడగండ్ల మండలంలోని మొండిరాయికి సంబంధించి కూడా కవర్ అవుతుందా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– మొత్తం రాష్ట్రవ్యాపితంగా ఎక్కడెక్కడ వడగళ్లవాన కురిసిందో ఈవేళ రిపోర్టు తెప్పించుకొని రేపు వివరంగా స్టేటుమెంటు ఇస్తాను·

(శ్రీ పి· వెంకట్రావు, శ్రీ ఎమ్· కోదండరామిరెడ్డిగార్లు తమ స్థానంలో లేవి నిలబడిరి)

Mr. Speaker:– You decide for yourself or you seek the help of the Minister for Legislative Affairs. ఇది బి·ఎ·సి·లో పునరాలోచన చేసేవరకు జీరో అవర్‌లేదు· నెక్సు మీటింగులో మళ్లీ పునరాలోచన చేద్దాము· శ్రీ వెంకట్రావుగారూ, ఈవేళ నేను ఏమీ చేయలేను· నెక్స్ మీటింగులో పునరాలోచన చేస్తాము· భవిష్యత్తులో ఏమి చేయాలో మళ్లీ కమిటీ సమావేశంలో నిర్ణయం చేస్తాము· అంతవరకు మీరు సహకరించండి, నేనేమీ చేయలేను·

డాక్టర్ పి· శంకర్‌రావు (షాద్‌నగర్):– అధ్యక్ష, నిన్నటి పేపర్లలో మొదటి పేజీలో ఒక సెన్సేషనల్ న్యూస్ వచ్చింది· పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడైన శ్రీ జి· వెంకటస్వామిగారి గ్రాండ్‌సన్ వికాస్ అనే అబ్బాయిని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి 31వ తేదీన కిడ్నాప్ చేసినట్లు అన్ని పేపర్లలోనూ వచ్చింది· అది చాలా సెన్సేషనల్ న్యూస్‌గా వచ్చింది· దాని విషయంలో దయచేసి ప్రభుత్వం ఏమి చర్యతీసుకున్నది, ఆ అబ్బాయిని క్లోస్ చేయడంలో ఏమి చర్యతీసుకున్నదీ హోంమినిష్టరుగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్ష, 31–3–1990వ తేదీ ఉదయం 8–20 నిముషములకు వికాస్ అనే బాలుడు – మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జి· వెంకటస్వామిగారి మనవడిని బేగంపేట పబ్లిక్ స్కూలులో మూడవ క్లాస్ చదువుతున్నతనిని కిడ్నాప్ చేసినటువంటి మాట వాస్తవమే· దాని విషయంలో ఇన్వేస్టిగేషను జరుగుతున్నది· వెహికిలు విషయంలో వీరు నంబర్లు చెప్పారు· కానీ ఆ వెహికిల్ నంబర్లు మాస్తూ ఉంటే టూ వీలరా, త్రీ వీలరా, ఫోర్ వీలరా అనే విషయంలో కొంచెము డౌట్ కలుగుతున్నది· ఇప్పటికిప్పుడే నేను వివరాలు చెప్పడం భావ్యంగా ఉండదని నా మనవిగా గౌరవసభ్యులకు చెబుతున్నాను· ఈరోజు ఉదయం నేను శ్రీ వెంకటస్వామిగారితో మాట్లాడడం జరిగింది· He satisfied with the progress of the investigation sofar made. We have been doing what best we can do in this matter.

Mr. Speaker:– Can you disclose any clause of the case?

Sri D.K. Samarasimha Reddy:– In the best interests of the case, I think, it is not advisable to disclose the clues in the case.

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:– అధ్యక్ష, ····

మిష్టర్ స్పీకర్:– శ్రీ కోదండరెడ్డిగారూ, please resume your seat. Unless, again the Business Advisory Committee sits and decides I am helpless. We will reconsider. Till that time, plese bear with me.

రూలు-304 క్రింద సభా దృష్టికి తెచ్చిన విషయములు :
(1) పెట్రోలు ధర పెరుగుదల గురించి

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, నేను ఇంతకుముందే తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొనవచ్చాను. అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీల ఫంక్షనింగు గురించి తీసుకొని వచ్చాను. రైతుల ప్రొడ్యూస్‌ను అగ్రికల్చరల్ మార్కెట్స్‌లోకి తీసుకొనివస్తే అమ్మకాలలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. అక్కడ సర్వెనటువంటి వ్యవస్థలేదు. అక్కడ మార్కెటింగు కమిటీలకు అధ్యక్షులు కాని మెంబర్స్ కాని దాదాపు రెండు, రెండున్నర సంవత్సరాల నుంచి లేరు. దానివల్ల నిర్వహణ సక్రమంగా జరగడంలేదు. తూకంలో కాని రేట్లలో కాని - అన్నింటిలో చాలా అన్యాయం జరుగుతున్నది రైతులకు. ఈ ప్రభుత్వం వచ్చి 4 మాసాలు అవుతున్నది. ఈ విషయం ఏమైనా ఆలోచించిందా? మెంబర్స్‌ను కాని ప్రెసిడెంట్స్‌ను కాని మార్కెటింగు కమిటీలకు వేస్తుందా లేకపోతే ఇతర విధానం ఇంకా ఏమైనా ఉందా? ఆ విషయాన్ని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. మొన్న నేను ఈ విషయం అడిగినప్పుడు మంత్రిగారు లేరని అన్నారు, ఇప్పుడు మంత్రిగారు వచ్చారు.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:- రాష్ట్రంలో ప్రస్తుతం మార్కెటింగు కమిటీలు లేవు. మార్కెటింగు కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారు పర్మిక్యులర్‌గా ఆ విధంగా జరిగే మార్కెటింగు కమిటీల విషయం ఇస్తే తప్పకుండా యాక్షను తీసుకుంటాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- తమరు చెప్పేది బాగానే ఉందనుకోండి. ఈ మార్కెటింగు కమిటీలను ఏమైనా....

మిష్టర్ స్పీకర్:- శ్రీ నర్సిరెడ్డిగారూ, మీరు మళ్ళీ అడగకూడదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను వేరే విషయం అడగడంలేదు. అదే అడుగుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- నర్సిరెడ్డిగారూ, క్షమించండి. టీరో అవర్ అయిపోయింది.

రూలు-304 క్రింద సభా దృష్టికి తెచ్చిన విషయములు :
(1) పెట్రోలు ధర పెరుగుదల గురించి.

శ్రీమతి ఎస్. ఉమావెంకట్రామరెడ్డి (మేడ్చెల్):- అధ్యక్షా, మన రాష్ట్రంలో పెట్రోలు ధర బాగా మండిపోతున్న సంగతి అందరికీ తెలుసు. మొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఇంట్రడ్యూస్ చేసిన తరువాత లీటరుకు 1-25 పైసలు ధర పెరిగింది. దానివల్ల ట్రూవీలర్స్‌కు, స్కూటీలర్స్‌కు చాలా ఇబ్బందికరంగా ఉంది. లీటరు పెట్రోలు ధర 11-93 పైసలు ఉంది. అయిల్ ధరతో కలిపి 12-50 పైసలు ఉంది. దీనితో సామాన్య ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. అందుచేత దానిమీద అమ్మకం పన్ను తగ్గిస్తే బాగుంటుందని నేను మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. భారతదేశం మొత్తంలో ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకం పన్ను చాలా అధికంగా ఉంది. దానిని తగ్గిస్తే అందరికీ మేలు కలుగుతుందని మనవిచేస్తున్నాను. సేల్స్ టాక్స్ తగ్గిస్తే అందరికి మేలు జరుగుతుంది. పెట్రోలు ధర పెరిగినందువల్ల దానికి సంబంధించిన అన్ని ప్రాడక్ట్స్ ధరలు పెరిగాయి. ఆటో చార్జెస్ కూడా పెరిగాయి. కాబట్టి సేల్స్ టాక్స్ తగ్గించాలని కోరుతున్నాను.

(1) పెట్రోలు ధర పెరుగుదల గురించి·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెటులో పెట్రోలు ధర విపరీతంగా పెంచినందువల్ల అందరికీ ఇబ్బందిగా ఉంది· ఈరోజు ఒక సామాన్య ఉద్యోగస్తుడు కూడా ఆఫీసుకు వెళ్ళాలంటే చిన్నచిన్న మోపెడ్స్ ఉపయోగిస్తున్నాడు పెట్రోలు పెద్దపెద్ద వారే ఉపయోగిస్తారనుకోవడం తప్పు· కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెంచిందో అర్థంకాదు – ఇందుకు నా నిరసన తెలుపుతున్నాను· పెట్రోలు ధర తగ్గించాలని కోరుతున్నాను· అమ్మకం పన్ను కూడా పెంచారు· పెట్రోలు లీటర్ రూ· 10·34 ఉన్నది రూ· 11·93 అయింది· కేంద్ర ప్రభుత్వం పెట్రోలు ధర పెంచితే రాష్ట్ర ప్రభుత్వం సేల్స్ టేక్స్ పెంచింది· కాబట్టి అమ్మకం పన్ను గత సంవత్సరం ఎంత ఉందో ఈ సంవత్సరం కూడా అంతే ఉంచాలని కోరుతున్నాను· దానివల్ల రాష్ట్రంలో పెట్రోలు ధర తగ్గే అవకాశం ఉంటుంది· కాబట్టి అమ్మకం పన్ను తగ్గించాలని కోరుతూ – కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పెట్రోలు ధర తగ్గించమని మీ ద్వారా కోరుతున్నాను· పెట్రోలును మిడిల్ క్లాస్ ప్రజలు కూడా వాడుతున్నారు· కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలు ధర తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎమ్· రవీంద్రనాథ్‌చౌదరి:– గౌరవసభ్యులు అడిగిన దానికి చాలా ఆలోచించవలసి ఉంది· కేంద్ర ప్రభుత్వం పెంచిన తరువాత ఏ రాష్ట్రంలోను ఈ సేల్స్ టేక్స్ తగ్గించడం అనేది జరగలేదు· మన రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఎట్లా ఉన్నది సభ్యులకు తెలుసు· ఆర్థికమంత్రి రోశయ్యగారు కమర్షియల్ టేక్సెస్ మీద చాలా ఆశతో ఉన్నారు· కాబట్టి తగ్గిస్తే ఇబ్బంది వస్తుంది·

మిష్టర్ స్పీకర్:– ఇతర రాష్ట్రాలలో ఉన్నది అన్నారే – కర్ణాటకలో లేదు·

శ్రీ ఎమ్· రవీంద్రనాథ్‌చౌదరి:– ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువ ఉంది· హైదరాబాదులో 11·93 విశాఖపట్నంలో 11·56 రూపాయలు ఉంది· మిగతా రాష్ట్రాలతో చూసుకుంటే మనదే ఎక్కువ ఉంది·

మిష్టర్ స్పీకర్:– సేల్స్ టేక్స్ ఇతర రాష్ట్రాలలో లేదు·

శ్రీ ఎమ్· రవీంద్రనాథ్‌చౌదరి:– కర్ణాటకతో చూస్తే మనకు వారికి ఇరవైపైసలు తేడా ఉంది·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– మంత్రి ఇచ్చిన రిటెన్ స్టేట్‌మెంట్‌లో చూస్తే – పెట్రోలు విల్లర ధర – మద్రాసులో రూ· 11·01, బెంగుళూరులో రూ· 11.21, కొచ్చిన్‌లో రూ· 10·86 విశాఖపట్నంలో రూ· 11·56, హైదరాబాదులో రూ· 11·93 ఉంది – అంటే అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో ఎక్కువ ఉంది· కనుక మనకు మంచి పేరు వస్తుంది, సేల్స్ టేక్స్ తగ్గించే విషయం పునరాలోచించండి·

Mr. Speaker:- He already said 'no'.

శ్రీ ఎస్· సంతోషిరెడ్డి (ఆర్మూరు):– విశాఖపట్నంలో రూ· 11·56 హైదరాబాదులో రూ· 11·93 అన్నారు – ఈ వ్యత్యాసం ఎందుకు ఉంది?

శ్రీ ఎమ్· రవీంద్రనాథ్‌చౌదరి:– ట్రాన్స్‌పోర్టుకు కంపెనీ వారు ఇచ్చే ప్రాయిస్‌ని బట్టి తేడా ఉంటుంది·

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:–పెట్రోలు ధర పెంపు మన రాష్ట్రి ఎకానమీని దెబ్బ తీస్తుంది– Because, we have to increase in transport. All essential commodities prices will go up. The agricultural products prices increase. ఈరోజు ఎజండాలో 74 రూల్ క్రింద వ్యవసాయానికి సంబంధించిన సబ్జక్టు ఉంది· పెట్రోలియం ప్రొడక్టుల ధరలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు కూడా పెరిగే పరిస్థితి ఉంది· ఫర్టిలైజర్స్, పెస్ట్ కంట్రోలు చేయడానికి స్ప్రే చేసే మందుల మీద కూడా డైరక్ట్ ఎఫెక్ట్ ఉంటుంది· మంత్రిగారు చాలా క్లియ ఇందులో తెలియపర్చారు· ముఖ్యంగా ఢిల్లీ విషయం వారు చెప్పాలి – He must mention about Delhi, where the price of Petrol is less than ten rupees. 50% of the revenue is going towards the excise of the Central Government. Rest is in the form of S.T. పెట్రోలు ధర తక్కువ అయినా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం విధించిన టేక్సుల ద్వారా ధర ఎక్కువ ఎక్కువ అయింది కనుక రాష్ట్రప్రభుత్వం వన్ పర్సంట్ అయినా టోకెన్ గెశ్చరీగా ఎస్సన్షియల్ కమోడిటీస్ ధర పెరగకుండా ఉండడానికి ···

Mr. Speaker:- You mean the psychological satisfaction.

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– సేల్స్ టేక్స్ మంత్రి ఇప్పుడే ఒక పాంట్ ఇచ్చారు – ఆర్థిక మంత్రి కమర్షియల్ టేక్స్ మీదే ఎక్కువ ఆశ పెట్టుకున్నారని· He is hoping more about commercial taxes. కాబట్టి ఇకముందు పెంచము అని అయినా హామీ ఇస్తే బాగుంటుంది·

శ్రీ ఎమ్· రవీంద్రనాథ్‌చౌదరి:– వన్ పర్సంట్ తగ్గించాలంటే లీటర్‌కు 16 పైసలు కొనుగోటుదారుకు కలిసివస్తుంది· ప్రభుత్వానికి మూడు కోట్ల ఇరవై అక్షల రూపాయలు తేడా వస్తుంది· దయచేసి సభ్యులకు చెపుతున్నాను – పెరచముగానే ఇలాగే ఉంచుతాము·

డా· ఎమ్·వి· మైసూరారెడ్డి:– పెట్రోలు ధర పెరిగింది, కాని సేల్స్ టేక్స్ పెంచినందువల్ల రాష్ట్రంలో రేటు పెరిగింది – రు· 11·93కు ధర పెరిగింది, ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువని తెలుస్తున్నది మంత్రిగారి స్టేట్‌మెంట్లు చూసినప్పుడు· ఇంతకు ముందు వేసిన సేల్స్ టేక్స్ ద్వారా ఇది పెరిగిందా? ఇంతకు ముందు ప్రభుత్వం పెట్రోలు ధర పెంచినప్పుడు, గత ముఖ్యమంత్రి ఆటోలోనో మారుతి కారులోనో వచ్చి···

Mr. Speaker:- Confine to the question only.

Dr. M.V. Mysoora Reddy:- Sir, I am confining to the question.

Mr. Speaker:- Do not disturb my House. You confine to the question.

(1) పెట్రోలు ధర పెరుగుదల గురించి·

Mr. M.V. Mysoora Reddy:- The previous Chief Minister --

Mr. Speaker:- Nothing will go on record. Put the question. If you talk in this way it is difficult for me to control this House. Confine to the question only.

Dr. M.V. Mysoora Reddy:- Sir, I am putting the question. ఎవరికో కోపం వస్తుందనీ నేను చాలించుకోవాలంటే కష్టం – నాకు సంబంధించిన సమస్య – హౌస్ ప్రొపర్‌గా రన్ అవ్వాలంటే – నేను ఏమీ అనపార్లమెంటరీ వాడటం లేదు – I am asking some clarification from the Minister. మీరు గత ప్రభుత్వం అంటేనే ఉలిక్కి పడి – మీరే మమ్మల్ని నిలుపుదల చేస్తామంటే చాలా కష్టం, సర్, ···

Mr. Speaker:- I am very sorry. It will not go on record. I will take action against you, if you comment on the Chair in this way. మీరు ఉలిక్కి పడి అనడం ఏమిటి? ఉలిక్కి పడే అవసరం లేదు, తొందర పడే అవసరం నాకు లేదు – ఇన్‌సెన్యుయేట్ చేసే అవసరం లేదు – సభను డిస్మర్స్ చేసే అధికారం మీకు లేదు· I will take a serious note of the comments on the Chair. It is unfair and uncharitable to make comments on the Chair.

డా· ఎమ్·వి· మైసూరారెడ్డి:- మీరు అనఫెయర్‌గా ఉన్నారు – మీరు అన్ ఫారిటబుల్‌గా ఉన్నారు నా మీద· నేను ఇన్‌సెన్యుయేట్ చేయడం లేదు ఎవర్ని – మిమ్మల్ని ఏమీ కామెంట్ చేయడం లేదు···

Mr. Speaker:- This is third time. I will take action against You. It will not go on record.

డా· ఎమ్·వి· మైసూరారెడ్డి:- కావాలంటే·రాజీనామా ఇచ్చి పోతాను – మీరు అంటే నేను మౌనంగా ఉండాలా? నేను ఏమీ మాట్లాడ వద్దు అని కండిషన్ పెడ్తాను అంటే, నేను ఇప్పుడే రాజీనామా ఇచ్చి ఇప్పుడు వెళ్లిపోతాను···

Mr. Speaker:- You do whatever you like. It is left to you. If you want, you take advice from me. You ask clarifications.

డా· ఎమ్·వి· మైసూరారెడ్డి:- నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను – నేను అన్‌పార్లమెంటరీ లాంగ్వేజీ ఉపయోగిస్తే···

మిస్టర్ స్పీకర్:- మీది అంతా పార్లమెంటరీ – మైదే అంతా అన్‌పార్లమెంటరీ···

డా· ఎమ్·వి· మైసూరారెడ్డి:- నేను మైదీ అన్‌పార్లమెంటరీ అవలేదు···

Mr. Speaker:- No further discussion. If you want to ask clarification I am permitting you. Confine to clarification.

డా· ఎం·వి·· మైసూరారెడ్డి:- గతములో పెట్రోలు ధరలు పెరిగినప్పుడు యిది ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి చెబుతున్నాను అప్పటి ముఖ్యమంత్రిగారు "నేను ఆటోలో వస్తాను" అని అన్ని పత్రికలలో ప్రకటన యిచ్చి ···

·· (Interruptions)

Mr. Speaker:- Please silence; please resume your seats.

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, తమరు పూర్తిగా విని అది రిలెవెంట్ కాకపోతే·····

Mr. Speaker:- I would not allow; it will not go on record.

శ్రీమతి ఎస్· ఉమా వెంకట్రామరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు· రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు లేనందుకు సేల్స్‌టాక్స్ తగ్గించలేమని చెబుతున్నారు· నేను కోరేదేమిటంటే రాష్ట్రంలో ఉన్న సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితి సరిగా లేదు· వారి పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని పెట్రోలు ధర తగ్గించాలి· పెట్రోలు ధర పెరిగింది కాబట్టి మంత్రి హనుమంతరావుగారు అనాడు రిక్షాలో రావడం జరిగింది· అందువల్ల అమ్మకం పన్ను తగ్గించాలని కోరుతున్నాను·

శ్రీ ఎం· రవీంద్రనాథ్ చౌదరి:- ఇప్పటికి పెంచినవి ఏమీ లేవు·

డా·ఎం·వి· మైసూరారెడ్డి:- ఇంటరప్షన్·

Mr. Speaker:- Let the mike be put off for Mr. Mysoora Reddy, unless I give permission.

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- నాకు మైకు ఇవ్వలేదు·

శ్రీ ఎం· రవీంద్రనాథ్ చౌదరి:- గౌరవసభ్యులు అడిగిన దానికి మేము యేమీ పెంచలేదు· కేంద్రప్రభుత్వం పెంచింది· 1-3-1985న ప్రీవియస్ గవర్నమెంటు యీ సేల్స్‌టాక్స్ పెంచింది· అప్పటి నుంచి యిప్పటివరకు పెంచలేదు·

శ్రీమతి ఎస్· ఉమావెంకట్రామరెడ్డి:- కేంద్రప్రభుత్వం ధర పెంచింది కనుకనే రాష్ట్రప్రభుత్వం సేల్స్‌టాక్స్ తగ్గిస్తే సామాన్య ప్రజలకు మేలు కలుగుతుంది·

Mr. Speaker:- Atleast from Hon'ble Lady Member, you consider it.

శ్రీ ఎం· రవీంద్రనాథ్ చౌదరి:- మన ఆర్థిక పరిస్థితులు యెట్లా ఉన్నాయో కొంత వారికి తెలియక అట్లా అడుగుతున్నారు· ఇప్పుడున్న పరిస్థితులలో యిదే కరక్ట్

(2) హైదరాబాదులో బాగ్‌అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి.

Mr. N.V. Krishnaiah (Siricilla):-(Stood up to speak).

Mr. Speaker:- I will call one by one. I saved time by not calling the names. There are number of names here.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, నేను ఓంకార్‌గారు కలిసి నోటీసు యిచ్చినాము. ఓంకార్‌గారి పేరు ఫైన ఉంది. నాది 19వ నెంబరులో ఉంది.

మిస్టర్ స్పీకర్:- మేము అన్నీ ఆర్డరులో వేసినాము. మాకు నోటీసు రిసీవ్ అయిన టైమును బట్టి తీసుకుంటాము. అందరికన్నా నోటీసు ముందు యిచ్చినవారి పేరు మొదట ఉంటుంది. కావాలంటే ఆఫీసుకు వచ్చి చూసుకోవచ్చును

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మార్చి 25న యీ బాగ్ అంబర్‌పేట సమీపములో ఉన్నటువంటి బతుకమ్మ కుంట ప్రాంతంలో కొన్ని వేలమంది గుడిసెలు తొలగించడం, వారి గుడిసెలు ధ్వంసం చేయడం జరిగినట్లు పత్రికలలో చూసినాము. తర్వాత ప్రభుత్వం వైపు నుంచి ప్రకటనలు కాని మున్సిపల్‌వారి నుంచి ప్రకటనలు కాని యితర రాజకీయ పార్టీల వారి నుంచి ప్రకటించినవి కాని చూస్తే రెండు విషయాలు స్పష్టం అవుతున్నాయి. గత రెండు నెలలనుంచీ 3000 గుడిసెలు అక్రమంగా వేసుకున్నారు కాబ్టి యీ దురాక్రమణలు తొలగించడానికి యిటువంటి చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ఒకవేళ యీ భూఆక్రమణ చేసినవారు ధీనిని మధ్యవారికి అమ్ముకునే దురుద్దేశ్యంతో చేస్తే అటువంటి వారిమీద యీ చర్య తీసుకుంటే అభ్యంతరం లేదు. ఒకవేళ పక్కా యిళ్ల నిర్మాణం లేక పోయినా 10, 15 సంవత్సరముల నుంచి ఉంటున్న వేదలను మొత్తం నిరాశ్రయులను చేయడం న్యాయం కాదు. మేము జీరో అవర్‌లో ప్రశ్నించినప్పుడు అర్హులైన వారికి పునరావాసం కల్పిస్తామని మంత్రిగారు ఒకమాట అన్నారు. రెండవది బియ్యం కాని ఆర్థిక సహాయం కాని అర్హులైన వారికి సహాయం చేస్తామని అన్నారు., ఇంతవరకు దానికి ఒక లిస్టుకూడా తయారు చేయలేదు. మాకు యిచ్చిన సమాధానంలో పునరావాసం కోసం అని కాని, ఆర్థిక సహాయం కాని యేమీ లేకుండా పరిస్థితి దారుణంగా ఉంది. జీవకారుల దృష్టితో, మానవతా దృష్టితో అర్హులైన వారికి భూవసతి కల్పించాలి. పునరావాసం కూడా కల్పించాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రభుత్వం యిచ్చిన జవాబు చూస్తే అసలు ఏమీ లేదు. వారిని వెళ్లగొట్టడం సమ్మతమే అనే పద్ధతిలో జవాబు యిచ్చినారు. ఒక విషయం చెప్పాలి. ఇటీవల క్రొత్తగా ఎన్నికయిన తర్వాత ప్రభుత్వం యీ పట్టణాలలో ఉండేటటువంటి వేదలకు పట్టాలు యివ్వకపోతే యిస్తామని అన్నారు. కాని యిక్కడ యేమో చెబుతున్నారు. రెండు మాసాలు అయింది వారు వచ్చి వారిని అందరిని వెళ్లగొడుతున్నాము అంటున్నారు. రెండు మాసాలు కాదు 5 సంవత్సరములు, 10 సంవత్సరములు. మీరు ప్రభుత్వానికి రాకముందు గుడిసెలు ఉన్నవారిని తొలగించకుండా ఉంచుతారా? మీరు అది విచారణ చేసినారు. మీరు కొత్తదలచుకున్నారు అది పిచ్చి కుక్క అన్నట్లు. మీరు వెళ్లగొట్టాలి అనుకున్నారు కనుక 2 మాసాలు అనే పద్ధతి పెడుతున్నారనేది యిక్కడ సమస్య. మేము

(2) హైదరాబాదులో బాగ్‌అంబర్‌పేట సమీపనగల బతుకమ్మకుంటనుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి·

చెబుతున్నది ఒక్కటే అక్కడ కొంతకాలం నివాసంగా ఉండేవారు యింకొక పట్టణంలో యిక్కడా యిల్లులేకుండా ఉన్నవారికి అక్కడ పట్టాయిచ్చి యిళ్లు కట్టించవలసి ఉంటే, వారికి అక్కడ ఉండడానికి లేకుండా యీ ప్రభుత్వం చేస్తున్న పని అది· అందువల్ల వీరు యిప్పుడు వీధులలోనికి కాపురాలకు పోతున్నారు· ఇంతకాలం నివసిస్తున్నవారికి ప్రత్యామ్నాయ వసతి చూపించలేదు· వారు ఎక్కడయినా ఉండనివ్వండి· వారికి ప్రత్యామ్నాయ వసతి కల్పించాలి·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– అధ్యక్షా, యీ బతుకమ్మ కుంట విషయంలో ప్రభుత్వం యిచ్చిన జవాబు సంతృప్తిగా లేదు· దాని చరిత్రను మనము ఆలోచిస్తే యీ భూమి మొత్తం సీలింగులో ఉంది· ఇది ప్రభుత్వ నెం· 100039/76 తేదీ 27–6–1989న ఆ 46 ఎకరముల భూమిని ప్రభుత్వం సీలింగు క్రింద డిక్లేర్ చేయడం జరిగింది· అంటే 88,424·13 స్క్వేర్ మీటరు ప్రభుత్వము స్వయంగా-సీలింగు క్రింద డిక్లేర్ చేసిన భూమిని సొస్నెటీకి అగ్రిమెంటు చేయడానికి వీలులేదు· ఈ భూమి పూర్వాపరాలు చూసుకుంటే శ్రీమతి ఇందిరాగాంధీ ఎమర్జన్సీ పెట్టిన తర్వాత కార్పొరేషన్‌లో ఉన్నటువంటి ఫ్లడ్ సర్కిల్‌కు పని లేకపోతే అనాడు 1970లో 21 సెప్టెంబరున ఫ్లడ్‌వల్ల హైదరాబాదు పట్టణం దెబ్బతింటే ఆ సర్కిల్‌ను నియమించడం జరిగింది దీనికి పని లేదని వాడ్కో స్కీముద్వారా హైదరాబాదు సిటీలో ఉన్న పేద ప్రజలకు ఎమ్·ఐ·జీ· ఎల్·ఇ·జీ· యిళ్లు కట్టించడానికి యీ భూమి ఎక్విజిషన్ పనికి తీసుకోవడం జరిగింది· 1975లో ఎక్విజిషన్ తీసుకుంటే దాదాపు 1982 వరకు పూర్తికాలేదు· ఎన్నో అటంకాలు వచ్చినాయి· అయితే 1982కు మాత్రం ఎక్విజిషను చేసుకుని దానిని స్వాధీనంలో పెట్టుకుని యీనాటివరకు ఉన్న యజమాని సయ్యద్ అలీ అజమ్ అనే వ్యక్తి తిరిగి హవుసింగు సొస్నెటీతో అగ్రిమెంటు చేయడం జరిగింది· ఈ కార్పొరేషన్‌వారు అనాడు ఉన్నటువంటి స్పెషల్ ఆఫీసరు కోర్టుకు వెళ్లడం జరిగింది· మరల యీ కార్పొరేషన్‌కు చెందిన లాండ్ అని సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది· అట్లాగే తులసీ కోఆపరేటివ్ సొస్నెటీ ఉంది· అంబర్‌పేట వెల్‌ఫేర్ సొస్నెటీ అనే పేరుపెన్న కార్పొరేషన్ యేదైతే ఉందో వారు ఎం·ఐ·జీ· ఎల్·ఐ·జీ· ఇళ్లు కట్టించే కార్యక్రమం ఉంది· ఈ రెండు సొస్నెటీలు కొట్టాడుకున్న తరుణం ఉంది· ఈ తరుణంలో ఉండడానికి నీడలేని వ్యక్తులు గుడిసెలు వేసుకున్నారు· వీరు పేద ప్రజలు· ఒకవైపు హవుసింగు స్కీము బేకప్ చేయకూడదని సుప్రీంకోర్టులో ఉన్నటువంటి తగాదా, మరొకవైపు కార్పొరేషన్ ఎక్విజిషన్‌లో ఉన్న దీనికి నేను యేమాత్రం యిబ్బందులు పెట్టదలచుకోలేదు·

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారి దగ్గర స్టేటుమెంటు ఉంది కదా· స్టేటుమెంటులో లేనిది చెప్పండి·

40 శ్రీ బి· బాల్‌రెడ్డి:– 46 యెకరాల భూమి విషయంలో 20 యకరాల 13 కుంటల భూమిని స్వాధీనము చేసుకోదలచినారు· మిగతా భూమి విషయం ఏమిటి? అక్కడ పేద ప్రజలు గుడిసెలు వేసుకుని బ్రతుకుతూ ఉంటే వారిని తొలగించడానికి పోలీసు బలాన్ని వినియోగించడం అన్నది చాలా తీవ్రమైన అన్యాయం అని నేను ఖండించడం జరిగింది· ఇపుడు వీరిని ఎక్కడ రీహాబిలిటేట్ చేస్తారు? మిగిలిన 25 యకరాలలో వీరిని రీహాబిలిటేట్

(2) హైదరాబాదులో బాగ్ అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

చేస్తారా? పేపర్లలో మీరు పట్టాలు పంచుతున్నట్లు వార్తలు వస్తున్నవి. ఒక ప్రక్కన వీరిని తొలగించుతున్నారు.

శ్రీ యం. నర్సింహులు (అలేరు):- బతుకమ్మకుంటవద్ద కొన్నివేల కుటుంబాలు పేదవారైన వీరు అనేక మృత్యులు చేసుకుని సాయంత్రము గుడిసెలు వేరుకునే వీరి గుడిసెలను తొలగించడమనేది చాలా అమానుషమైన విషయం. యావిధంగా ప్రభుత్వానికి ఆలోచన ఉన్నప్పుడు వీరికి మరొకచోట గుడిసెలు వేసుకునే అవకాశం కల్పించి ఉండాల్సిన పరిస్థితి ఉంది. వారిని దొంగలను తరిమినట్లుగా తరిమి వారి గుడిసెలు తీసివేసి వారిని రోడ్డునపడేలా తరమడం అనేది నాకు అర్థము కాని విషయం. ఉండడానికి గుడిసె లేక ఊరూరు తిరుగుతున్నారు. బస్సు షెల్టరు క్రింద ఉన్నామన్నా వారిని పోలీసులు తరుముతున్నారు. మొన్నకూడా వారిని పోలీసువారు తరుముతూ ఉంటే సుమారు మూడు నాలుగు వేలమందిని మీ దగ్గరకు తీసుకుని వచ్చి చూపించాను. వారికి ఎప్పటిలోగా పునరావాసం కల్పిస్తున్నారనే విషయం, ఏ తేదీలోగా వేస్తామనే విషయం ఇక్కడ ఖచ్చితంగా మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉందని, ఆ విధంగా మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. జనార్థన్ (చెన్నూరు):- బతుకమ్మకుంటలో రోజు కూలీ చేసుకుని బ్రతికే వీరిని ఈ ప్రభుత్వము అమానుషంగా పోలీసు బలగాన్ని ఉపయోగించి వారిని గుడిసెల నుంచి బయటకు వెల్లగొట్టడమనేది చాలా శోచనీయమైన విషయం. 10 నుంచి 15 సంవత్సరాలు నుంచి ఉంటూ వారు జీవనోపాధి చేసుకుంటే ఆ గుడిసెలలో ఉండి బ్రతుకుతూ ఉన్నవారిని వెళ్లగొట్టి ఆ భూమి కబ్జా చేసుకోవడం జరిగింది. గత 10, 15 సంవత్సరాలుగా ఉంటున్నవారికి పట్టాలు యిస్తామని ప్రభుత్వం పత్రికలలో ప్రకటనలు వేస్తున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే యిట్లాగు రోజుకూలీ చేసుకుని బ్రతికే వారికి ఎప్పటినుంచో ఉంటున్న వారికి పట్టాలు యివ్వకుండా వెళ్లగొట్టడం అనేది చాలా అన్యాయం. ఈ భూమి గురించి సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉంది. కాని వారిని దౌర్జన్యంగా గుడిసెలు నుంచి వెళ్లగొట్టడం జరిగింది. అందులో ఉంటున్న వారికి గతములో మా ప్రభుత్వము 61 కుటుంబాలకు పట్టాలు యివ్వడం జరిగింది. గత ప్రభుత్వము పట్టాలు యిచ్చినవారు ఎవరైతే ఉన్నారో వారికి ఈ సీలింగు భూమిలో తిరిగి పట్టాలిచ్చి వారికి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. చాలా గుడిసెలు కూలగొట్టారు. యిది రాజకీయ కక్షలో చేసినటువంటి పని అని ప్రభుత్వానికి తెలియచేస్తూ ప్రభుత్వానికి కమక నిజంగా చిత్తశుద్ధి ఉంటే రోజు కూలీ చేసుకుని బ్రతికే వీరికి పునరావాసం కల్పించాలని, అందుకు తగిన తక్షన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- మంత్రిగారు యిచ్చిన వివరణలో 3000 తాత్కాలిక గుడిసెలను తొలగించామన్నారు. రెండు, మూడు మాసాలుగా 3000 గుడిసెలు విషయంలో మునిసిపలు కార్పొరేషను ఏమి చేస్తున్నది. ఈ విధంగా రెండు మూడు మాసాల క్రిందటనే వర్షలు తీసుకోకుండా ఉన్నటువంటి మునిసిపలు అధికారులపైన మీరు ఏమి వర్షలు తీసుకుంటున్నారు? ప్రభుత్వము ఎన్నో వేసిన రియల్ ఎస్టేట్ స్పెషలీయర్స్‌కు పట్టాలు యిచ్చి వీకరు సెక్షన్‌కు హౌసింగ్ కాలనీ కట్టిస్తారా? ఉన్నటువంటి బెనిఫిషియర్స్‌కు పట్టాలు యిచ్చి హౌసింగు స్కీము గురించి ప్రభుత్వము పంకల్పిస్తుందా, అక్కడున్నటువంటి వారి

గురించి, 3000 మందికి రీహేబిలిటేట్ చేయడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ సి· నర్సిరెడ్డి:– కనీస ధర్మము – కూడు, గూడు, గుడ్డ – అనేవి కనీస అవసరాలు· వీటిని ప్రభుత్వాలు పాటించకపోతే ఎట్లాగు· వారికి కనీసావసరాలు అందించడం లేదు ప్రభుత్వాలు· ఉండడానికి వారికి అవకాశం కల్పించక యిక ఏమి చేసినా సార్థకము ఏమిటి? ఈ విషయం ఆలోచించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· వారు నివసించడానికి గుడిసెలు వేసుకుంటే – వారికి పునరావాసం కల్పించడానికి వేరే స్థలం చూపించకుండా వారి గుడిసెలు తొలగించడం న్యాయం కాదు· మీరు వేదవారికి గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు యిస్తామని చెబుతున్నారు· వారికి హక్కు ఉన్నదా లేదా అనే విషయంలోకి నేను పోవడంలేదు· మానవతా దృక్పథంతో ప్రభుత్వము ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను· ఆ బాధ్యత ప్రభుత్వంపైన ఉందని మనవి చేస్తున్నాను· ఆ బాధ్యతను ప్రభుత్వము గుర్తించి ఉంటే ఆ విధంగా వారికి పునరావాసం కల్పిస్తున్నామని ప్రభుత్వము చెప్పాలి· తొలగించినవోటనే పట్టాలు యిస్తారో లేదో చెప్పగలిగితే బాగుంటుంది·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– నేను పాయింట్ ఆఫ్ ఆర్డరు తీసుకుని రావలసి ఉంటుంది· నేను, ఓంకార్‌గారు నోటీసుమీద సంతకం పెట్టాము· ఓంకార్‌గారి పేరు మొట్టమొదట పెట్టారు· నా పేరు 19వది ఉంచారు· నేను నోటీసుమీద మొట్టమొదట పెట్టాను· నా పేరు మొదట రావాలి·

మిస్టర్ స్పీకర్:– చెక్ చేస్తాను· ఆర్డరు ప్రకారం యిక ముందు పెడతాము·

శ్రీ యస్·వి· కృష్ణయ్య:– బతుకమ్మకుంట విషయంలో చాలా అన్యాయం జరిగింది· అక్కడున్నటువంటి 3000 గుడిసెలు వీకి వేసారు· వారు సమాజంలో అట్టడుగున ఉన్నవారు· రోజు కూలి చేసుకునేవారు· పూసలు అమ్ముకునే వారు· పాచి పని చేసుకునే వారు నా అనేది ఏమీ లేనటువంటి వేదవారు· ఈ విషయం అందరికి తెలిసినదే· యీ అసెంబ్లీలో యింతకు ముందు ఎన్నోసార్లు చర్చకు వచ్చింది· అమ్మతా ఎస్టేబ్స్, బంజారా ఎస్టేబ్స్, షైనెన్ ఎస్టేబ్స్ మొదలైనవి లైసెన్సు లేకుండా ముందుగా అనుమతి లేకుండా పెద్ద పెద్ద బిల్డింగులు కట్టించడం జరిగింది· వాటి గురించి హౌస్ కమిటీలు వేస్తున్నారు· గూవాలు లేనివారు, నివాసాలు లేని వారు, నీడలేని పరిస్థితిలో గత 5, 6 సంవత్సరాల నుంచి 10, 15 గజాలు స్థలము తీసుకుని గుడిసె వేసుకుని అందులో తండ్రి, తల్లి, కొడుకు, కూతురు, కోడలు మొదలైనవారు అయిదుగురితో కలిసి ఉంటూ, వారు అనేక మైన కష్టనష్టాలు అనుభవిస్తూ ఉంటే వారిమీద ఏవిధమైన ఎంక్వైరీ లేకుండా, ఏవిధమైన టీమ్ను తయారుచేయకుండా ఏ పాకిస్థానుమీదనో, సిలోను మీదనో దాడికి వెళ్ళినట్లుగా పోలీసులు, మునిసిపలు అధికారులు వారి మీదకు వెళ్ళి మోహరించి ఎందుకు గుడిసెలు తొలగించారు అని అడుగుతున్నాము· ఆదివారం రోజునే ఎందుకు వెళ్ళారు? ఆ రోజున రుక్మిణి ఎస్టేబ్స్ సమావేశం లేదు కదా అనా? అట్టడుగున ఉన్నటువంటి వేద ప్రజానీకంమీద ప్రభుత్వం చేపట్టిన చర్యలు మోస్ట్ అనీమెయిన్‌కి, చాలా తీవ్రమైన

(2) హైదరాబాదులో బాగ్ అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

నిరంకుశమని నేను ఖండిస్తున్నాను. మీకు నీతి నిజాయితే ఉంటే చిత్తశుద్ధి ఉంటే వారికి వెంటనే పునరావాసం కల్పించండి. పెద్ద పెద్ద వారికి ముందుగా తొలగించమన్నామని నోటీసులు యిస్తారు, కమిటీలు వేస్తారు. లెనెన్సులు లేకుండా, పర్మిషను లేకుండా పెద్దవారు భవనాలు కడితే ముందుగా నోటీసులు యిస్తారు. అటువంటిది వీరికి ఏమీ నోటీసు లేకుండా వీరి గుడిసెలు షీకి వేసి రోడ్డున పడేశారు. వీరికి తిరిగి పునరావాసం కల్పించలేదు, వెనువెంటనే వారికి సదుపాయంగా యిళ్లుకట్టుకునేలాగ ఏర్పాట్లు చేయ వలసిందిగా ప్రభుత్వానికి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను హుడ్‌కో సహాయంతో గృహనిర్మాణ పథకాన్ని చేపట్టడానికిగాను బాగ్ అంబర్‌పేట సమీపంలోని బతకమ్మ కుంట వద్ద గల 20.33 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించడానికి భూమి సేకరణ ప్రొసీడింగులను ప్రారంభించింది. తదనుసారంగా, భూమి సేకరణ నిమిత్తం 1975 సంవత్సరంలో ప్రకటనను జారీచేయడమైనది. అవసరమైన విధానాలను పాటించిన తరువాత, ప్రస్తావనలోని భూమిని 12.2.1982 తేదీన స్వాధీన పరుచుకోవడమైనది. అప్పటి నుండి ఈ భూమి హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అధీనంలో ఉన్నది. అయితే, వ్యాజ్యాలు సప్రేంకోర్టులో పెండింగులో వున్నందున గృహనిర్మాణ పథకం చేపట్టడానికి వీలులేక పోయింది.

పైన వివరించిన భూమిలో గత రెండు మాసాలలో సుమారు 3000 తాత్కాలిక గుడిసెలు అనధికారికంగా నిర్మించారు. గృహనిర్మాణ పథకం చేపట్టే నిమిత్తం ఈ భూమి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను స్వాధీనంలో ఉంది. ఈ భూమిని సేకరించిన కార్యక్రమం కోసం వినియోగించుకోడానికి వీలుగా భూమిలోని తాత్కాలిక గుడిసెలను తొలగించి, ఆ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడవలసిన బాధ్యత మునిసిపల్ కార్పొరేషను పైన ఉంది. అందువల్ల, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలన్ని తీసుకొని, పోలీసుల సహాయంతో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను అధికారులు 25-3-1990 తేదీన 3000 తాత్కాలిక గుడిసెలను తొలగించారు. ఈ భూమి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు చెందినందున, ఆ భూమిలో అనధికారికంగా ఆక్రమించుకొని తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలను మాత్రమే తొలగించడమైనది. చట్టంలోని నిబంధనలననుసరించి, ముందుగా ఎటువంటి నోటీసును గాని, సహాయంగాని ఇవ్వాల్సిన అవసరం లేదు. గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు. దానికి నేమ వదివిన స్టేట్‌మెంట్‌లోనే వారు వేసిన ప్రశ్నలకు సమాధానముంది. రెండు మాసాలే అయిందని గౌరవ సభ్యులు ఓంకార్‌గారు చెప్పారు. రెండు మాసాలలో పది గుడిసెలు వేస్తే వున్నటువంటి పది రోజులకు ముందే 3 నెల గుడిసెలు వేయడం జరిగింది. అది మొదటి మండీ మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదు స్వాధీనములో వుంటూ - కొంతమంది ప్రయివేటు వ్యక్తులకు ప్రభుత్వానికి మధ్య సుప్రీం కోర్టులో కేసు నడుస్తూ వుంటే, - అక్కడ వారు కూడా చెప్పారు 'స్టేటస్కోమెయింటియన్ చేయమని చెప్పడం జరిగింది.' అంటే వారి అధీనంలో 'ఇంత వుండాలని డైరెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. వారు రాకీకి డైరెక్షన్ ఇస్తే,

ప్రభుత్వము రాజీకి ఒప్పుకోలేదు· ఇంతకు ముందున్న ప్రభుత్వము కూడా ఒప్పుకోలేదు· ఇది బలహీనవర్గాల కోసము, బడుగు వర్గాల కోసము ఇండ్లు కట్టించాలనే ఉద్దేశముతో భూమిని సేకరించి వారికి ప్రత్యేకించబడింది· వీరు ఎక్కడనుంచో వచ్చి కొంత మంది వ్యక్తులు వారి వెనుకనుండి ప్రోత్సాహము ఇచ్చి, కొంత డబ్బును వసూలు చేయడం – ఒక రాకెట్‌లాగా తయారైంది· ఆ రాకెట్‌వల్ల వీళ్లందరూ అక్కడ ఆక్రమించుకొని, గుడిసెలను వేశారు· వారికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా, వారిపై పోలీసు బొక్కము చేసుకోకుండా, శాంతియుతంగా అక్కడ నుండి వాళ్లను తొలగించడం జరిగింది· ఇటువంటి పరిస్థితిలో వారు వేరే అడిగారు· దానిని గురించి పరిశీలన చేయడం జరుగుతుంది· ఎవరి కోసమైతే ఈ భూమిని సేకరించడం జరిగిందో, వారి కోసము మాత్రమే ఇండ్లు కట్టడం జరుగుతుంది· వారు ఒకటి అడిగారు· ఎక్కడ నుండో వచ్చి గుడిసెలు వేసుకొన్నారు అని అన్నారు· చాలా మంది నాయకులకు భూములున్నాయి· అక్కడికి వెళ్లి ఇండ్లు వేసుకుంటే వారు వూరుకుంటారా? అది ఎం·సి·హెచ్·ప్రాపర్టీ· దానిలో ఎవరయినా అక్రమంగా ప్రవేశిస్తే, ఆ అక్రమణ నుండి తొలగించవలసిన బాధ్యత ఎం·సి·హెచ్·కు వుంది· వారు చట్టరీత్యా చేశారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– చాలా మంది నాయకులకు భూములున్నాయని మంత్రిగారు అన్నారు· డిటెయిల్డ్‌గా మంత్రిగారు ఆ లిస్టును సభ ముందు పెడితే బాగుంటుందని·····

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:– Please bear in mind that the land is meant for weaker sections housing.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కొంతమంది నాయకులకు భూములున్నాయని ఆ భూములలో ఇండ్లు ఎవరయినా వేస్తే వూరుకుంటారా అని మంత్రిగారు అన్నారు· అది వుంటే, బయట పెట్టమనండి అని అడుగుతున్నాను· గత శాసనసభలో ఇష్యూ వచ్చినప్పుడు గౌరవనీయ రెవిన్యూ మంత్రిగారు He went on record specifically stating that "we are preparing a list of the land users or persons who are evicted" అని స్పష్టంగా చెప్పారు· అందులో ఎలిజిబుల్ అయిన వారికి ఖచ్చితంగా భూములు ఇస్తామని శాసనసభలో చెప్పడం జరిగింది· దానికన్నా ముందుగా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు· ఎవరయినా గుడిసెలు వేసుకొని వుంటే, వాళ్లకు నల్లా తీసుకొని పోతాము, విద్యుచ్ఛక్తి తీసుకొని పోతాము – ప్రభుత్వము పక్కా ఇండ్లు కట్టిస్తుందని చెప్పింది· తమరికి చట్టము గురించి చెప్పవలసిన అవసరం లేదు· గుడిసెలు వీకెసే ముందు, నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదని మంత్రిగారు అన్నారు· అది ఏ పినిత్తమ్మైన ప్రోవిజనో నాకు తెలియదు· ఎం·సి·హెచ్· భూముల గురించి సుప్రీం కోర్టులో కేసు పెండింగులో వుంది, కాబట్టి, గృహ నిర్మాణాన్ని చేపట్టలేకపోయామని స్పష్టంగా చెబుతున్నారు· దీన్నిబట్టి చూస్తే, మంత్రిగారు ల్యాండ్ లార్డ్ ఎవరయితే వారికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో కేసు పెట్టారో ఏ విధంగానైనా అతనికి సహాయం

చేయడానికే వీళ్ళనందరిని ఎవిక్ట్ చేశారని స్పష్టంగా కనబడుతున్నది యాడ్‌పర్ అన్సర్. ఎనీ కామన్‌సెన్స్ ఏమంటే మూడుమాసాల ముందు నుండే వారు .....

(ఇంటరప్షన్)

వాళ్ళందరు మొత్తం పిల్లలతో సహా శాసనసభకు వచ్చారు. వారిపై ...

మిస్టర్ స్పీకర్:- రూలు 74 కూడా ఈ రోజు చేద్దాము. క్లుప్తంగా చెప్పండి. టైం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చేద్దాం. ఇది వేల మందికి సంబంధించిన ఇష్యూ. వారు ఏ విధంగా గుడిసెలను వేసుకున్నారు అనేది మానవతా దృష్టితో చూడాలి. 3 నెలల మందేనని ఎం.సి.హెచ్. వారు అన్నారు. ఎం.సి.హెచ్. ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా లక్షలు, కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినప్పటికీ బాధలేని వారు, ధ్యాసలేని వారు – వీరు రికార్డు మెయింటెయిన్ చేయలేదు. వాళ్ళను డిస్పోయిష్ చేయడానికి మూడుమాసాల ముందే అయినట్లుగా, దొంగ లెక్కలు చెప్పి ప్రభుత్వానికి ఇస్తున్నారు. What were the steps taken by your officials? Is there any record? Absolutely, there is no record. రికార్డు లేదు. ఈనాడు 11 మంది పోలీసులను తీసుకొని పోయి, నిర్దాక్షిణ్యంగా ఎవిక్షన్ – ఎలాంటి ఎవిక్షన్. అంటే ఎక్కడా నోటీసు లేకుండా రెవిన్యూ డిపార్టుమెంటు నుండి గాని; ఎం.సి.హెచ్. నుండి గాని పోలీసు ఎవిక్ట్ చేసే ముందు నోటీసు ఇవ్వాలి. వాళ్ళు చంటి బిడ్డలతో, పిల్లలతో బీపీస్తున్న శ్రమ జీవులు. కూలినాలి చేసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. నోటీసు లేకుండా వాళ్ళను నిర్దాక్షిణ్యంగా తొలగించడంలో ప్రభుత్వానికి ఎలాటి అధికారం లేదు. ఆ భూమిని ల్యాండ్ లార్డుకు ఇవ్వాలని అనుకొంటున్నారా లేక ల్యాండ్‌లార్డ్ కొమ్ముకాసి అతనికే ఇవ్వదలచుకొంటే ఇవ్వండి. దానికి ప్రక్కనే వున్న సర్వే నెంబర్సు వున్నాయి. గౌరవ రెవిన్యూ మంత్రిగారు చేసిన ఎస్యూరెన్స్‌ను దృష్టిలో పెట్టుకొని కనీసం ఆదయినా ఇవ్వండి. ఎస్యూరెన్స్ ప్రకారం లిస్టును తయారుచేయండి. సూత్రప్రాయంగా కొంత భూమిని ఇస్తామని అంగీకారాన్ని తెలియజేయండని మనవిచేస్తున్నాను. ఇంతలోపల, రిహాబిలిటేషన్ చేయడానికి వారు హామీ ఇచ్చారు. కొంతమందిని ఎలిజిబుల్ వారిని రిహాబిలిటేట్ చేస్తామని అన్నారు. ఇంతవరకు చేయలేదు. దానిని గురించి మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. జనార్ధన్:- గుడిసెలు పీకేయడానికి నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదని మంత్రిగారు అన్నారు. ముందు గుడిసెలు వేసుకొనేటప్పుడు మునిసిపల్ అధికారులకు ఇంటిమేషన్ వుందా లేదా? హైదరాబాదు మునిసిపల్ లొకేషన్‌లో ఎక్కడయినా పెద్ద వారు భూమిని ఆక్యుపై చేసి, హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసినవి వున్నాయి. వాళ్ళనందరిని ఈ విధంగానే నోటీసు ఇవ్వకుండా కట్టిన ఇండ్లను పీకేయిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. నరశింహులు:- జవాబులో మంత్రిగారు వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీమ్‌ని అక్కడ టేకప్ చేస్తామని చెప్పారు. వాళ్ళందరూ వీకర్ సెక్షన్ క్రిందకే వస్తారు.

(2) హైదరాబాదులో బాగ్‌అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంటనుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి·

వారికే పట్టాలు ఇచ్చి, ఇండ్లు కట్టించండి· తగాదా లేదు కదా? మంత్రిగారు బాధ్యతగల వారు ఏమయినా సరే· అక్కడకు వెళ్లి చూడమనండి· నేను అక్కడకు వెళ్లాను· వాళ్లు తపాళాలు, పళ్లరాళ్లు మొత్తం సామాన్లను నెత్తిన పెట్టుకొని గుడిసెలు పీకేయడంతో, రోడ్లమీద బ్రతుకుతున్నారు· ఎండలో ఎండి పిలల్లకు నీరు దొరకక ఎండలో వుంటున్నారు· దయచేసి వీకర్ సెక్షన్ హౌగ్గామువారికి పెట్టి ఎల్‌డిబుష్ వారికి ఇండ్లను కట్టించి ఇవ్వండి· అన్యాక్రాంతంలో వున్న వారికి ఎవరూ సహాంచరు· కాని ఇటువంటి వీకర్‌సెక్షన్ పీపుల్‌కు అలస్యము చేయకుండా ఇండ్లు కట్టించండి· ఇబ్బంది వుండదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- 3 నెలల క్రిందటనే మూడు వేల గుడిసెలు వేసినప్పుడు మునిసిపాలిటీ నిద్రపోతున్నదా; అధికారులమీద ఏమి చర్య తీసుకొన్నారు? ఏ అధికారిన్నైనా లేక ఏ సీనియర్ అధికారిన్నైనా (మునిసిపాలిటీ నుండి కాక) మరొక డిపార్టుమెంటు నుండి అక్కడకు పంపించి అక్కడున్న మట్టుప్పక్కల వారిని అడగమనండి· ఎంతకాలం నుండి వారు వుంటున్నారో ప్రజలే తెలుపుతారు· వారికి (మునిసిపాలిటీకి) ఏ సమాచారము పడితే ఆ సమాచారాన్ని వాళ్లు తీసుకొని, మోసుకొని వచ్చి ప్రభుత్వానికి ఇస్తే, దాన్ని ఇక్కడ చదివితే, మునిసిపల్ అధికారులకు వత్తాసు పలికినట్లే అవుతుంది· అది వాస్తవమైన సమాచారము కాదు· అక్కడకు వెళ్లి విచారణ చేయండి· వారు బలహీనవర్గాల వారు· కనీసం వారికి నీడ చూపించవలసిన బాధ్యత, మీరు చేసిన వాగ్దానము ప్రకారం ప్రభుత్వము మీద వుంది· ఆ విధంగా వారికి వెంటనే ఇండ్లు కట్టించి ఇవ్వాలని మనవి చేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఈ గుడిసె వాసులు అయిన వీకర్ సెక్షన్‌కి చెందినటువంటి పేదవాళ్ల సమస్య ముఖ్యమా, లేకపోతే ఆ భూమిని భూస్వామికి అప్పజెప్పడమో లేకపోతే మున్సిపాలిటీకి అప్పజెప్పడమో ముఖ్యమా అనేటటువంటి ముఖ్యమైన సమస్య· అదుగంటినటువంటివారిని వీకర్ సెక్షన్‌ని వాళ్లు ఉండడానికి లేదు అంటే వాళ్లని పెరికేసి ఎక్కడో పడేసి ఈ భూమిని మాత్రం వారికి ఆ కోర్టు సే ఉంది దాన్ని కాపాడు కోవాలి లేకపోతే మున్సిపాలిటీకి అప్పజెప్పాలి అని అంటే మరి ఈ పేదవాళ్లని గురించి మీకు ఏమీ ఆలోచన లేదు అన్నమాట ప్రభుత్వానికి· ఇదేనా మీ ఉద్దేశం· ఒకవేళ అదే అయితే చెప్పండి ఇక మేము అడిగే సమస్యనే ఏమీ ఉండదు· మనుషులు ముఖ్యమా, భూమి ముఖ్యమా? గురజాడగారు చెప్పారు· అధ్యక్షా, దేశమంటే భూమి కాదోయ్, మనుషులోయ్ అని ఇప్పుడైనా మీరు గుర్తించండి

శ్రీ సి· దాస్ (సత్యవేడు):- అధ్యక్షా, వీకర్ సెక్షన్‌కి సంబంధించింది· ఇది తీరని సమస్య అధ్యక్షా, దీనికి ప్రభుత్వము తగిన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది· పేద వాళ్లు ఎక్కడెక్కడ ఖాళీ జాగా ఉంటుందో, వాస్తవంగా వారు అక్కడికి పోయి గుడిసెలు వేసుకుంటారు· పట్టా భూమో, ప్రభుత్వ భూమో ఏదైనాగాని వేసుకుంటారు· దీనికి ఒకటే మార్గం ఉంది· తమిళనాడులో ప్రభుత్వ భూమిగాని మున్సిపల్ భూమిగాని ఉంటే ఎక్కువ జాగా ఆక్రమణ లేకుండా అక్కడ మల్టీ స్టోరీ బిల్డింగులు నాలుగు అంతస్తులు కట్టి వారికి స్వాధీనం చేయడం వారి దగ్గర నామినల్‌గా కొంత రెంటును వసూలు చేయడం జరుగుతోంది· గవర్నమెంటుకి కూడ లాభదాయకంగా ఉంటుంది· ఎక్కువ ఇళ్లు కట్టేదానికి అవకాశం ఉంటుంది· ఈ కొరతను తీర్చడానికి దీనికి ఏదైనా పథకము వేసుకుని ఇది సాల్వు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

(2) హైదరాబాదులో బాగ్ అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

శ్రీ ఎ. కోదండరెడ్డి:- జంటనగరాలలో ప్రభుత్వ భూములు గాని మిగుల భూములు గాని పేదలకు పంచిపెట్టాలి అనేది ప్రభుత్వ ధ్యేయము. బతకమ్మ కుంట. అదేవిధంగా మిగులుభూమి అని అందరికి తెలిసిన విషయమే. అయితే అధ్యక్షా, ఇక్కడ జంట నగరాలలో కొంతమంది ఒక ముఠాచేరి పేద ప్రజానీకాన్ని మోసముచేసి ప్రభుత్వము చేసే కార్యక్రమాలకు అడ్డుపడుతూ మరి పెద్ద పెద్ద నాయకుల పేర్లు పెట్టుకుని స్లమ్స్ ఏర్పాటు చేయడం మీకు తెలియనిదీ కాదు అధ్యక్షా, బతుకమ్మ కుంట విషయంలో నేను ప్రభుత్వంతో మనవి చేస్తున్నాను. ఆ భూమిని రక్షించి ఆ భూమిని కేవలం ఏ కార్యక్రమం గురించి అయితే కేటాయించినారో దానికే వినియోగించాలని కోరుతున్నాను. అదేవిధంగా నాచారంలో భూమి మార్పిడి చేసుకున్న గౌరవ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారి భూమి కూడ అదే విధంగా పేదలకు పంచి పెట్టాలని మనవి చేస్తున్నాను. భూమి మార్పిడి జరిగింది. జంట నగరాలలో మిగులు భూమి పేదలకు పంచిపెట్టాలని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ వదవండి. ఇక్కడ ఇష్యూ ఏమిటి; ఇక్కడ తేసేసిన వారికి-

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేనూ అదే మనవి చేస్తున్నాను. ఈ పేద ప్రజానీకానికి భూమి ఎక్కడ ఉన్నా కూడ-

శ్రీ మహమ్మద్ రజబలి(సుజాతనగర్):- నేను మనవి చేసేది ఏమిటంటే ఈ బీదసాదలు అయినటువంటి వారు ఆక్రమించుకున్నభూములను నేషనల్ అర్బన్‌లీగ తీసివేయడం జరిగింది. ఏదో దేశానికి పెద్ద ఉపద్రవం వచ్చినట్లుగా తీసివేయడం జరిగింది. దీనివల్ల నిర్వాసులు అయినటువంటి వారు వేలాదిమంది ఉన్నారు. హడ్కోవారికి కావాలి అంటే హైదరాబాదు నగరము చుట్టూ చాల భూములు ఉన్నాయి. కాబట్టి ఇది జాగ్రత్తగా పరిశీలించి న్యాయసమ్మతంగా ఎవరికి అయితే కొంపలు లేవో వారిని ఇక్కడనే ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంచిది అని నా అభిప్రాయము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది ఒక మంత్రిగారి కన్‌స్టిట్యుయన్సీ అధ్యక్షా, ఇంతవరకు మంత్రిగారు రిప్లికు కాలేదు. చాల విచారకరం. సుమారు మూడువేల మందిని--

మిస్టర్ స్పీకర్:- ఇన్‌స్టిట్యుకేషన్ వద్దు. విషయం చెప్పండి. మీరు సబ్జక్టుమీద అడగండి. పేపర్లలో కూడ కామెంట్లు వస్తున్నాయి. మీ సంతోషం కొరకు పదజాలం వాడకండి. నామీద కూడ కామెంట్లు వస్తున్నాయి. కామెంట్లే కాదు సరి అయిన సలహాలు కూడ పేపర్లో వచ్చినాయి. ఇంకా రెండు 74 నోటీసులు ఉన్నాయి. ఇప్పటికే 11-00 అయింది. ఈ ఎజెండా పూర్తి చేయకపోతే బాగుండదు. ఎజెండా ఇన్ కంప్లీట్ చేసినారు అనే కామెంటు కూడ ఉంది. కామెంట్లు ఎందుకు చేసినారు. మనలను అని పదివించాలని చేసినారు.

రూలు-304 క్రింద సభాధ్యక్షునికి తెచ్చిన విషయములు:
(2) హైదరాబాదులో బాగ్‌అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంటనుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి.

శ్రీ ఎన్. వంద్యబాబునాయుడు:- ఇది ఇప్పుడు సుప్రీముకోర్టులో ఉంది. అందులో క్లియరుగా అజాంకు మున్సిపల్ కార్పొరేషన్‌కు తగువు ఉంది. ఇది సుప్రీము కోర్టులో డెసిషన్ ఎట్లా వస్తుందో చెప్పలేము. నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే - అంతేకాకుండా చాలమంది హైదరాబాదులో కొన్నవందల ఎకరాలు పెద్ద పెద్దవాళ్లు అంతా కూడ దురాక్రమణ చేశారు. దానిపైన మున్సిపల్ కార్పొరేషను ఇంతవరకు ఏక్షన్ తీసుకోలేకపోయింది. నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే సుమారు మూడువేల మందిని ఉన్న పళంగా వాళ్లని అందరిని బయటికి పంపించడం జరిగింది. వాళ్లని రిహేబిలిటేట్ చేయవలసిన అవసరం ఉంది. అదీ కాకుండా వేకర్ సెక్షన్ను కోసము కేటాయించామని మంత్రిగారు చెప్పారు. అదే స్లేసులో అక్కడ ఎవరెవరైతే ఉన్నారో ఇన్యుయిన్‌గా ఉన్నవారికి మీరు బడెంటిఫై చేసి వారికి ఇళ్లు కట్టిస్తారా అని డిమాండు చేస్తున్నాను. అవసరమైతే హౌసు కమిటీ వేయండి. వారికి వెంటనే రిహాబిలిటేట్ చేయండి. అక్కడనే వారికి హౌసెస్ కట్టించడం కోసం మంత్రిగారు ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేశారు. మూడునేల మంది పోయి అక్కడ ఇంటి బాగాలు వేసుకుంటే వారికి అందరిని తొలగించారు అన్నారు.

మిస్టర్ స్పీకర్:- వారు అనేది ఏమిటంటే మీరు వేకర్ సెక్షన్సుకి అని అన్నారు కదా వేరిలో ఎలిజిబుల్ ఉన్నవారికి మీరు వేకర్ సెక్షన్సుకి కట్టబోయేది వీరి కూడ దీనిలో ఏమైనా రీహాబిలిటేట్ చేయగలుగుతారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతకుముందే దరఖాస్తులు పెట్టుకున్నవారు చాలమంది ఉన్నారు బలహీనవర్గాలు గాని ఆర్థికంగా బలహీనపడిన వారు దరఖాస్తులు పెట్టుకున్నారు. పది రోజులకు ముందువోయి హటాత్తుగా గుడిసెలు వేసి మాకు కావాలి అంటే ఎట్లా? కలెక్టరు ఆఫీసుకు వెళ్లి దరఖాస్తులు ఇవ్వమనండి. వాళ్లకే ఇవ్వాలి అనడంలో ధర్మం లేదు. అది ఎవరికి అయితే నిర్ణయించబడిందో వారికి దక్కుతుంది గాని వేరే వారికి అది దక్కదు. ఎం.సి.హెచ్. గాని గవర్నమెంటు గాని ఇప్పుడు ఎవరెవరైతే దరఖాస్తులు పెట్టి ఉన్నారో బలహీన వర్గాలు గాని ఆర్థికంగా వెనుకబడిన వారి కోసము అది కేటాయించబడినది. అందుకోసం స్పెషస్‌కో ఏంటి చేయమని సుప్రీమ్‌కోర్టు కూడ డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. మీగిలినవారిని కూడ ఆలోచన చేస్తాము. కాదని అనడం లేదు. దరఖాస్తులు పెట్టుకోమని చెప్పండి. పది రోజులముందు వేసుకునే వచ్చి ఈ రోజు పట్టాలు ఇవ్వమంటే అర్థము లేదు.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- నరసింహులుగారు కూర్చోండి. హనుమంతరావుగారి పేరు మెన్షన్ చేశారు. ఎట్రిబ్యూషన్ ఏమీ లేదు. కాని వారు చెప్పదలచుకొన్నారు. వినండి - వారి కానిస్టిట్యూయన్సీ విషయం.

శ్రీ వి. హనుమంతరావు:- వంద్యబాబునాయుడుగారు చెప్పినది వాస్తవం. వా కానిస్టిట్యూయన్సీ విషయం కాబట్టి లేచి నిలబడి మాట్లాడితే స్పీకర్‌గారు వద్దంటారేమోనని

ఊరుకున్నాను. వారు అడిగినది కరక్టే. నేను ఎలక్ట్ అయిన తరువాత మొట్టమొదటి సారిగా – గత 10, 15 ఏళ్ల నుంచి జరుగుతూ ఉంది. నా కంటే ముందు పాపం నరేంద్రగారు రెండుసార్లు ఎమ్.ఎల్.ఏ.గా ఉండేరి. అప్పుడు ఏ గుడిసె పడలేదు. ఇప్పుడు 10 రోజులముందే పడ్డాయి. చాలామంది పాపం శాసనసభ్యులు గుడిసెలు వేయించవచ్చు.

(ఇంటరప్షన్స్)

వారిదగ్గర డబ్బులు తీసుకున్నారు పాపం అనవసరంగా. అక్కడ అంబర్‌పేట వారు ఎవ్వరూ లేదు. ఎక్కడినుంచో తీసుకువచ్చి వేయిస్తున్నారు మీకు పక్కా ఇల్లు వస్తాయని చెప్పి. డబ్బు వసూలు చేస్తున్నారు. నాకు ఇబ్బంది పెడుతున్నారు. నేను వీకర్ సెక్షన్‌కి చెందిన వాడినే. ఇవి తేసేస్తే నా ఇంటిదగ్గర వచ్చి కూర్చుంటున్నారు ఇది అంతా మంత్రి మీదకి పోతుందని. రు. 500 నుంచి రు.1000 దాకా వసూలు చేశారు. ఇప్పుడు వీకర్ సెక్షన్‌కి ఇళ్లు అన్నారు. అక్కడ అంబర్‌పేట వారు ఎవరూ లేరు. ఓట్లన్నీ నీవు తీసుకున్నావు. మేము ఏమి కావాలని అంబర్‌పేట వాళ్లు అడుగుతున్నారు. బయట వారు వచ్చి వేసుకున్నారు. మాకు కావాలని వారు అడుగుతున్నారు. బద్దం బాల్‌రెడ్డిగారిని వేయించుకోమనండి నాకు అభ్యంతరం లేదు. నేను కూడా వీకర్ సెక్షన్ వాడినే. ఎక్కడయినా స్థలం ఉంటే నేనే మొదలు వేస్తాను.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– నా పేరు తీశారు. నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– సుహృద్భావంతో చెపితే ఏమీ లేదు. ప్రతి పదానికి అర్థాలు తీస్తే ఎట్లాగ? నీకు షోక్ ఉంటే నిన్ను వేయించుకోమన్నాడు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాధానం ఏ రకంగాను సంతృప్తికరంగా లేదు. రెండు మూడు నెలల క్రితం వేసుకున్నారని చెప్పి ఈ మొత్తం గుడిసెవాసులు ఎవరైతే ఉన్నారో వారిని యుద్ధ ప్రాతిపదిక మీద తొలగించారు. వీరందరి విషయములో న్యాయం జరుగుతుందనే హామీ మంత్రుల ఇద్దరి నుంచి కూడా రాలేదు. ఒకాయన ఏమో స్థానిక సమస్యలు తీసుకువస్తున్నాడు. ఇంకొకాయన చట్టం అంటున్నారు. ధనిక వర్గానికి వర్తించని ఈ చట్టం కేవలం పేదవారికే వర్తిస్తుందా? ప్రభుత్వం వాస్తవంగా బాధ్యత తీసుకొని తప్పనిసరిగా గుడిసెవాసులకు అనుమతి ఇస్తామని పోజిటివ్‌గా అన్సర్ చెప్పడం లేదు. ఇది చాలా తీవ్రమైన విషయం. ప్రభుత్వం దీనిని పునరాలోచించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. హమీద్ అన్సారీ:– జనాబ్ స్పీకర్ సాహబ్ బస్తీ కంటోన్‌మెంట్ జనరల్ సీట్ హై వహాం పర్ మెంబర్ సాహబ్ నే జవాబ్ దియా హై కి యే బల్దియా కీ జమీన్ హై. బల్దియా నే యే జమీన్ లీ హై. ఇస్ సే మేరా భీ సంబంధ్ రహా హై. అభీ మెంబర్ సాహబ్ నే కహా కి 10, 15 సాల్ కే అందర్ యహ్ జోంపడ్‌పట్టీయాం డాలీ గయీ హైం. ఇస్‌లియే ఇన్ జోంపడ్‌పట్టీయోం కో బర్‌ఖాస్త్ కర్ దియా గయా హై. అగర్ ఇన్ మేం ఏక్ సిక్యూరిటీ సే తాల్లుక్ రఖ్‌నే వాలే సంతరీ లోగ్ హైం తో ఉన్ కో జమీన్ అలాట్ కరనా చాహియే. యే ఝుగ్గీ కే అందర్ ఏక్ మొబైల్ ఆపరేటర్ హై జో గరీబ్ లోగోం సే పైసా వసూల్ కర్‌తే హైం ఔర్ ఝోంపడ్‌పట్టీయాం డలవాతే రహ్‌తే హైం. మైం మెంబర్ సాహబ్ సే దర్‌ఖాస్త్ కర్‌తా హూం కి ఐసే జో మొబైల్ రాకెట్ హైం ఉన్ లోగోం కే ఖిలాఫ్ సఖ్త్ సే సఖ్త్ కార్‌వాయీ కీ జాయే.

మిస్టర్ స్పీకర్:– మెంబర్ సాహబ్ కో సమ్‌ఝ్ మేం ఆగయా హై క్యోంకి ఉర్దూ సే తెలుగు మేం ట్రాన్స్‌లేషన్ హో రహా హై.

రూలు-304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయములు:
(2) హైదరాబాదులో బాగ్ అంబర్‌పేట సమీపనగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- సిటీలో మొబైల్ యూనిట్ గేంగ్ ఉంది. ఎక్కడ ఖాళీ భూములు ఉంటే అక్కడ అక్రమంగా కబ్జా చేస్తారు. వెరిఫై చేయండి. ఒక్కొక్క మనిషికి నాలుగుసార్లు పట్టాలు దొరుకుతున్నాయి. వారు మళ్లీ అమ్మేస్తారు. అమ్మేసి అప్పుడు భేదఖలు చేయిస్తారు. దీనిని సిబిసిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయించండి. అలాగే హరిజనులు, వీకర్ సెక్షన్స్ ఎవరైనా ఉంటే వారికి రీహాబిలిటేట్ చేయండి. వీకర్ సెక్షన్స్‌కి హడ్‌కో నుంచి లోన్స్ తీసుకొని ఇళ్లు కట్టిస్తారా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నా యొక్క విజ్ఞప్తి ఏమిటంటే - మంత్రిగారు చెప్పారు పబ్లిక్ స్థలం అవసరం అనేది అందరం గుర్తిస్తున్నాము. వారికి ఇంటరెస్ట్ లేదని నేను అనను. నా విజ్ఞప్తి ఏమిటంటే 10 రోజుల క్రితం చేయించారు అంటున్నారు. చాలా రోజుల నుంచి వారు అక్కడ ఉంటున్నారు. ప్రక్కన సర్‌ప్లస్ లాండ్ ఉంది. అందరికి ఇవ్వమని నా అభిప్రాయం కాదు. లిస్టు వెరిఫై చేయండి. దీర్ఘకాలికంగా ఉన్నవారికి కన్సిడర్ చేయడం న్యాయం.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- ఇంతకు ముందు ఆ కానిస్టిట్యుయన్సీ ఎమ్.ఎల్.ఏ - మంత్రిగారు మాట్లాడుతూ అక్కడ అంబర్‌పేట వారు ఎవరూ లేరు బయట నుంచి ఆ స్థలాలలోకి వచ్చారన్నారు... అక్కడి వారికే స్థలాలు లేవన్నారు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు ఏమంటున్నారు అన్నది కాదు. మీరు అడగదలచుకున్నది అడగండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- వీకర్ సెక్షన్స్ వారు ఎక్కడో విదేశాల నుంచి రాలేదు. హైదరాబాదు సిటీలో వేరే బోట ఉండి ఖాళీ స్థలం ఉంది అని అక్కడికి వెళ్లి ఉంటారు. అందుకని ఈ బాక్‌కన్వేషన్, మన కానిస్టిట్యుయన్సీ, ఈ విధానం కాకుండా వారికందరికి ఆశ్రయం కల్పించాలి. ఇప్పుడు చాలామంది ఎవిక్ట్ కావడంతో వారు నిరాశ్రయులయ్యారు. చాలామంది రాజకీయ నాయకుల ఇళ్లు తట్టుతున్నారు. కొంత మంది ప్రొసెషనుద్వారా వెళ్లి మంత్రిగారి ఇంటికివోయి మెమోరాండం ఇచ్చి ఉంటారు.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడికి కూడా వచ్చి స్పీకర్‌కి ఇచ్చారు.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అక్కడ 46 ఎకరాలు ఉంది. 21 ఎకరాలలో 3వేల గుడిసెలు ఉంటే ఎవిక్ట్ చేశారు. మిగతా 25 ఎకరాలకు సంబంధించి ఎటువంటి లిటిగేషన్ లేదు. వాజ్యాలలో లేదు. కార్పొరేషన హవుసెస్ కట్టడానికి నిర్ణయం తీసుకోలేదు. ఖాళీగా ఉంది. అందులో షిరికి స్థలం చూపించడానికి అభ్యంతరం ఏమిటి? మూడువేల గుడిసెలు రెండు నెలల్లో వేశారు అంటున్నారు. మూడువేల గుడిసెలు రెండునెలల్లో వేయడం పెద్ద ఏక్విపీటీ, కార్పొరేషన్ దృష్టిలో మూడువేల గుడిసెలు వేశారు అంటే వారికి తెలిసి ఉంటుంది. కాబట్టి కార్పొరేషన్ అధికారులు దీనికి బాధ్యత వహించవలసి ఉంటుంది. అందుకని అధికారులమీద ఎటువంటి వర్య తీసుకుంటారు?

మిస్టర్ స్పీకర్:- దీనిని ఇంతటితో ఆపడం మంచిది. మంత్రిగారు సమాధానం చెపుతారా?

(2) హైదరాబాదులోని బాగ్ అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- అర్బన్ లాండ్ సీలింగ్ వర్తించని బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు ఎవరైనా ఉంటే తప్పక వేరేచోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుంది. మన మిత్రులు అమానుల్లాఖాన్‌గారు చెప్పినట్లుగా దీనికి ఒక రేట్ ఉంది. 10, 15 రోజులలో మూడు వేల గుడిసెలు వేయడం జరిగింది. సి.బి.సి.ఐ.డి.ని గురించి ఆలోచిస్తాము. ప్రభుత్వ భూములలోగాని, ఎమ్.సి.హెచ్. భూములలోగాని దురాక్రమణ జరిపితే చర్య తీసుకోడానికి ఈ ప్రభుత్వం వెనుకాడదు. దానుగారు మ...డుతూ తమిళనాడులో కొన్ని ఇళ్ళు నో్టరీస్‌గా కట్టారని చెప్పారు. ఎక్కడయితే భూములు లేవో అక్కడ అంతస్తులుగా కట్టించేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(ఇంటరప్షన్స్)

Sri Ch. Vidyasagar Rao:- Mr. Speaker, Sir, My appeal to the Chair is....

(Interruptions)

Mr. Speaker:- Let us take up Calling Attention Matters. You have to cooperate with me.

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. పరిష్కారం ఇక్కడనే తేలాలంటే ఎట్లాగ?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మై హంబుల్ సబ్మిషన్. హనుమంతరావుగారు రాకెట్స్ ఉన్నాయి అని చెప్పారు. ఎంక్వయిరీ చేయించండి. బతకమ్మకుంట స్థలం కన్‌ఫ్యూజన్‌గా, లీగల్‌గా కాంప్లికేషన్‌తో ఉంది అన్నారు. దాని ప్రక్కనే డిక్లేర్ చేయబడిన సర్‌ప్లస్ లాండ్ ఉంది. అక్కడి వారి బాధ్యతా రహితంగా ఎవిక్ట్ చేయించారు. ఇప్పటికైనా వీరి విషయం ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు సమాధానం ఏమైనా చెపుతారా? మంత్రిగారూ, సర్‌ప్లస్ ల్యాండ్ గురించి ఏమైనా చెపుతారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ప్రక్కనే సర్‌ప్లస్ ల్యాండ్ వున్నట్టు నా దృష్టికి రాలేదు. అర్బన్ బలహీనవర్గాలవారు వుంటే వారిని రీహేబిలిటేట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

Sri Ch. Vidyasagara Rao:- Sir, I am very sorry to attribute this. It is a facility to the landlords to knock-away that land by illegal means. It has been declared as surplus.

రూలు-304 క్రింద సభాదృష్టికి తెచ్చిన విషయములు: (2) హైదరాబాదులో బాగ్ అంబర్‌పేట సమీపానగల బతుకమ్మకుంట నుండి తొలగించిన గుడిసెవాసులకు పునరావాసాన్ని గూర్చి:

Mr. Speaker:- He will findout that.

Sri Ch. Vidyasagar Rao:- Sir, My appeal to you is that there is a G.O. జీ·ఓ· ఉంది· ప్రభుత్వం ల్యాండ్ లార్డ్‌ను ప్రొటెక్ట్ చేయడానికే సమాధానం చెపుతున్నది· ప్రభుత్వం వేలాది మందిని ఎవిక్ట్ చేయించినందుకు, ఎవిక్ట్ చేయబడిన వారి వివరాలు తీసుకోనందుకు, వారి లిస్ట్ తయారుచేస్తాము· వారిని రిహాబిలిటేట్ చేస్తామని శాసనసభలో సమరసింహారెడ్డిగారు చెప్పినప్పటికీ ఈ సభముందు ఎలాంటి రికార్డ్ పెట్టలేదు· సంబంధిత అధికారుల మీద ఎలాంటి చర్య తీసుకొంటారో చెప్పడం లేదు· కాబట్టి అందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్‌చేస్తున్నది·

(బి·జె·పి· కి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)·

శ్రీ యం· నరసింహులు:- ఆ పేదవారికి ప్రక్కనే వున్న స్థలాన్ని కేటాయిస్తే బాగుంటుంది·

మిస్టర్ స్పీకర్:- మీరు వాకౌట్ చేయదలచి ప్రకటన చేయదలిస్తే తప్ప వేరే విషయం చెప్పకండి·

శ్రీ యం· నరసింహులు:- ప్రక్కనే ల్యాండు వుంటే వారికి ఇవ్వండి· నన్ను వాకౌట్ చేయమని చెపుతున్నారా?

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని వాకౌట్ చేయమని చెప్పడంలేదు· సభయొక్క టైం సేవ్ చేయాలని నా అభిమత·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా, ఈ విషయంలో ప్రభుత్వం చాలా అన్యాయంగా వ్యవహరిస్తోంది· తన వర్గ లక్షణాన్ని ప్రదర్శిస్తున్నది· ధనవంతులకు ఒక న్యాయం, పేదవారికి ఒక న్యాయంగా ఇక్కడ కనపడుతున్నది· బతుకమ్మకుంట ప్రాంతంనుంచి ఎవిక్ట్ చేయబడిన వారికి ఇళ్లస్థలాలు చూపించమని ఎన్నిమార్లు అడిగినా సమాధానం రాలేదు· అందువల్ల ప్రభుత్వంయొక్క నియంతృత్వమైన ఈ అభిప్రాయానికి నిరసనగా మేము సభనుంచి వాకౌట్ చేస్తున్నాం·

(సి·పి·ఎం·ఎల్· పార్టీకి చెందిన గౌరసభ్యులు వాకౌట్ చేశారు)·

మిస్టర్ స్పీకర్:- కాల్ ఎటెన్షన్ నోటీస్ నెం· 1 ను తీసుకొంటున్నాను·

(అంతరాయము)·

శ్రీ యం· రఘుమారెడ్డి:- బతుకమ్మ కుంట విషయంలో మా పార్టీ తరఫున చెప్పవలసింది వుంది· మాకు అవకాశం ఇవ్వండి·

Mr. Speaker:- There are certain things. Do not compel me to disclose them. మీరు దయచేసి కూర్చోండి. మీరు వాకౌట్ చేయదలచుకొంటే స్ట్రెయిట్‌గా చెప్పండి. దీనివిషయంలో మాత్రం నేను ఎలా చేయను. ఈ విషయాన్ని ప్రస్తావించాలనుకొన్న ముగ్గురు సభ్యులను మూడుసార్లు కూర్చోబెట్టాను.

(అంతరాయము)

శ్రీ యం. రఘుమారెడ్డి:- ప్రభుత్వ వైఖరికి మేము వ్యతిరేకం చేస్తున్నాం. మాకు చెప్పేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఇంతకంటే ఎక్కువ మంచిది కాదు. దయచేసి కూర్చోండి. అంత పట్టుదల అవసరం లేదు. చాలా తెలిపారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- నా పేరు వున్నా నాకు అవకాశం రాలేదు.

Mr. Speaker:- I am very sorry. Do not compel me to go further. నగరంలోని కొన్ని ప్రాంతాలలో మునిసిపల్ అధికారులు ఇంటిటాక్స్ ఎక్కువ వేశారట. దానిగురించి రూలు 74 క్రింద నోటీసు వచ్చింది. అది తీసుకొందాము.

ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు: హైదరాబాదు నగరపాలక సంస్థవారు ఆస్థిపన్ను పెంపుదలను గూర్చి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ఆస్థి పన్ను అంచనాలో విపరీతంగా పెరుగుదల వున్నదని దానికి నిరసనగా హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను సర్కిలు-3 ముందు 12-3-1990న 3 గంటలు డా. లక్ష్మణ్ నాయకత్వంలో బీ.జె.పి., బీ.జె.వై.ఎం.వారు ధర్నా చేసిన విషయం వాస్తవమే.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను కమీషనరు నాయకులతో చర్చలు జరిపేందుకు వెంటనే హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అదనపు కమీషనరును పంపించారు. అదే రోజున హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అధికారులతో నాయకులు జరిపిన చర్చలలో ప్రస్తుతమున్న రేట్లకంటే 40 రెట్లు వాల్యుయేషను అధికారులు పెంచినట్లు గాను, ఒకే రకమైన వసతివున్న ఒకే ప్రాంతంలోని అంచనాలలో తేడాలున్నట్లుగానూ, పట్టాన్ని తగిన విధంగా సవరించడం ద్వారా 10 శాతం తరుగుదలను 40 శాతానికి పెంచవలసిందిగానూ కోరారు. అందువల్ల సర్కిలు-3లో వెంటనే తిరిగి అంచనావేసే పనిని నిలుపుదల చేయవలసిందిగానూ, అంచనాలలో విపరీతంగా పెరిగిన వాటిని వివరంగా పరిశీలించేందుకు 'అన్ని పార్టీల సంఘం' నొకదానిని నియమించవలసిందిగాను కోరడం జరిగింది.

1955, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చట్టంలోని 226(3) విభాగంలోని నిబంధనల ప్రకారం, ప్రతి నాలుగు సంవత్సరాలకొకసారి ఆస్థిపన్నును వసూలు చేయడం కోసం అన్ని భవనాల పై పన్నులను సవరించి, కొత్త అంచనా పుస్తకాలను తయారు చేయడం హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను బాధ్యత, వాలుగు సంవత్సరాలకొకసారి జంటనగరాలలో మొత్తం తిరిగి అంచనావేసే పనిని చూస్తివేసేందుకు, ప్రతి సంవత్సరం ఒక కొనును ఎంచుకోవడంద్వారా, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను తిరిగి అంచనా వేసే

పనిని వేరుసక్రమంలో నిర్వహించాలని కార్యక్రమం రూపొందించింది· సర్కిలు-3కు గతంలో 1975నుండి 1977లో అంచనా వేయబడింది· 1980-81లో అంచనాపనిని చేపట్ట వలసివుంది· కాని ఆ పనిని 1983లో చేపట్టి ఆ తరువాత ప్రస్తుతమున్న వార్షిక అద్దెవిలువ విధానంపై కాకుండా, పింత ఏరియా విధానంపై ఆస్థిపన్నును అంచనావేసే పద్ధతికి మార్చే విషయంపై తీసుకొనే నిర్ణయం పెండింగులో వుండడంవల్ల అంచనాపనిని నిలుపుదల చేయడం జరిగింది· పై విధానాన్ని మార్చడానికి మరికొంత సమయం పడుతుంది కావున, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఆర్థికస్థితిని మెరుగు పరిచేందుకు మామూలుగా నియమావళిప్రకారం ఆస్థిపన్నును సవరించే పనిని చేపట్టవలసిందిగా 1988, జూలైలో ప్రభుత్వం హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనును ఆదేశించింది· అదేవిధంగా 3వ సర్కిలు అంచనాపనిని చేపట్టడం జరిగింది· 3వ సర్కిలులోని 1వ వార్డుకు సంబంధించిన పని పూర్తి కావస్తున్నది· 1955, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చట్టంలోని 212 విభాగంలోని నిబంధనల ప్రకారం వాల్యుయేషను అధికారులు, సహాయకమీషనర్లు అంచనాలను సవరించడం జరిగింది· తిరిగివేసిన అంచనాల ప్రకారం నిర్ణయించిన పన్నులను తెలియజేస్తూ ప్రత్యేక నోటీసులు అందిన మీదట, బాధితులైన పన్ను చెల్లింపుదారులు, ప్రత్యేక నోటీసులు అందిన నాటినుండి 15 రోజుల లోపల ఫిర్యాదు పిటీషన్లను దాఖలు చేసుకోవచ్చును· దానిని రివిజను అధికారులు పరిశీలించి, వారి ఇబ్బందులను పరిశీలిస్తారు· అప్పటికీ పన్ను చెల్లింపుదారులు సంతృప్తి చెందనట్లయితే, వారు సిటీ సివిలు కోర్టు జడ్జిగారికి అపీలు చేసుకోవచ్చును పన్ను చెల్లింపుదార్లకు వారి ఇబ్బందులను పరిష్కరించడానికి అన్ని అవకాశాలను కల్పించడమయింది·

ఆ విధంగా, చట్టంలోని సంబంధిత నిబంధనలను, ఆస్థిపన్నుపై తిరిగి అంచనా చేయడానికి సంబంధించిన చట్టంలోని నిబంధనలను, అప్పీలు చేసుకోవడం వంటి విషయాలను ధర్నాచేసిన నాయకులకు తెలియజేయడం జరిగింది· ఇంటినగరాలలోని ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంకోసం, కార్పొరేషను ఆదాయంలో పెద్ద వనరైన ఆస్థిపన్ను తిరిగి మదింపు చట్టనిబంధనలకు లోబడి అమలు పరచేటప్పుడు ఏవిధమైన ఆటంకాలను కల్పించరాదని వారిని కోరడం జరిగింది· ఇందుకు సంబంధించి 14-3-1990న హైదరాబాదు మునిసిపలుకార్పొరేషను ప్రెస్ నోటును కూడా ప్రకటించింది· అయితే, చట్ట నిబంధనల ప్రకారం మాత్రమే ఆస్థి పన్నును నిర్ధారించాలని, ఈ విషయంలో ప్రజలనుండి తీవ్ర విమర్శలకు ఎటువంటి అవకాశాన్ని ఇవ్వకుండా చూడాలని కూడ వాల్యుయేషను అధికార్లకు, సహాయకమీషనర్లకు ఆదేశాలు జారీ చేయవలసిందని హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను కమీషనరును ఆదేశించడమవుతున్నది·

శ్రీ బి· బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హౌజ్‌టాక్స్ ఎసెస్‌మెంట్ విషయం ఫస్ట్‌సారికి పేదవారికి అన్యాయం జరుగుతోంది· ఏ రకంగా జరుగుతోంది అంటే ఇదివరకు వంద రూపాయలు టాక్స్ కడుతున్నవారికి ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పెంచడం జరుగుతోంది· మునిసిపల్ అధికారులకు డబ్బు ఇవ్వనివారికి ఎసెస్‌మెంట్ సరిగా చేయడం లేదు·

మూడవజోన్‌లో అలా చేశాడు. అందువల్ల అక్కడ మా పార్టీ తరపున ధర్నా చేయడం జరిగింది. ఆ విషయం ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది....

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారి స్టేట్‌మెంట్ కాపీ మీ దగ్గర ఉంది. లీగల్ డెఫిడేసీ ఎవ్రిలబుల్‌గా ఉన్నాయని వారు చెప్పారు. కాబట్టి మీ ఫ్లోర్ లీడర విద్యాసాగర్‌రావు గారిని కన్సల్ట్‌చేసి ఎఫెక్ట్ అయినవారికి ఫ్రీ లీగల్ ఎయిడ్ అందజేయండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- భూ ఆక్రమణదారులు ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించుకొని ఇళ్లు కట్టడం జరుగుతున్నది. దానివల్ల కార్పొరేషన్‌కు రావలసిన ఆదాయం రాకుండా కార్పొరేషన్ దివాలా తీస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ ఒక్కవాక్యంలో అడగాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎసెస్‌మెంటు చేయాలని అంటున్నారు. ఎసెస్‌మెంటు చేయాలంటే ప్లింత్ ఏరియా అని చెప్పారు. కాని, ఎసెస్‌మెంటు చేసే వ్యక్తులు, అధికారులు ఎవరు అయితే ఉన్నారో అసలు 100 రూపాయలు ఉంటే వెయ్యి రూపాయలు వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- అవన్నీ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ అప్పుడు చెప్పండి? వారు ఇచ్చిన సమాధానంలో డౌట్ ఉంటే, ఎంబిగ్యూటీ ఉంటే, ఏదైనా ముభావము ఉంటే.....

శ్రీ బి. బాషీరెడ్డి:- ఇంతవరకు అలాంటి వ్యక్తులపై ఏమాత్రం కూడా చర్య తీసుకోలేదు. రెండవది - 1956లో ఏక్ట్ తయారు అయింది. మరమ్మత్తుల విషయంలో బిల్డింగు విషయంలో వచ్చినప్పుడు 10శాతం ఉండగా దీన్ని 40 శాతం పెంచాలని చెప్పడం జరిగింది. పెంచే విధానంలో చర్య తీసుకోలేదు. మూడవది - అక్రమంగా ఎన్నో ఇళ్లు కట్టుకోవడం జరిగింది. ప్రభుత్వస్థలాలు వదిలేసి ఎవరు అయితే పట్టా స్థలాలలో కడుతున్నారో వారికి ఎసెస్‌మెంటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా లేదా? దీనివల్ల ప్రభుతానికి కార్పొరేషన్‌కు తీరని నష్టం - కోట్లాది రూపాయలు నష్టం వస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వానికి ధైర్యంఉంటే, చిత్తశుద్ధి ఉంటే, డిమాలిష్ చేయండి? వారికి ఎసెస్‌మెంటు చేసి వసతి కల్పిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- హైదరాబాదులో ఒక పద్ధతి అంటూ లేదు. ఈ రెగ్యులరైజేషన కొరకు ఒక పద్ధతి అంటూ లేదు. మంత్రిగారు చెప్పారు. ప్లింత్‌ఏరియా మీరు తీసుకుంటున్నామని, ప్లింత్ ఏరియా నాకు ఉన్న అనుభవాన్ని బట్టి, నేను సుమారు 25 సంవత్సరాల నుండి హైదరాబాదులో ఉంటున్నాను, మనిషి ఇచ్చే డబ్బులను బట్టి ప్లింత ఏరియావారి రికార్డులోనే ఉంటుంది. ఇది వాస్తవంకాకపోతే హైదరాబాదులో ఉన్న బిల్డింగ్సుమీద వీరు పెట్టిన రేట్లు వసూలు చేస్తే కోట్లాది రూపాయలు మునిసిపల్ కార్పొరేషన్‌కు వస్తుంది. రేట్లు ఎక్కువ పెట్టవలసిన అవసరం లేదని అంటే.....

మిస్టర్ స్పీకర్:- వికారాబాద్‌లో, అశోక్‌నగర్‌లో టాక్సులు వేయవద్దని మెన్షన్ చేశారు. ఇప్పుడు ఏమో సలహాలు ఇస్తున్నారు. కన్‌ఫ్లేన్ టు ది సబ్జెక్ట్.....

 ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు: హైదరాబాదు నగరపాలక సంస్థవారు ఆస్థిపన్ను పెంచుటను గూర్చి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– దాని గురించి, చిక్కడపల్లి విషయం గాని, ఇంకేదైనా గాని ఒక సలహా ఇస్తున్నాను. మీరు ఎక్కువ పెంచారు, తగ్గించండని అంటే.....

మిస్టర్ స్పీకర్:– మీరు ఏమో ఇంకా పెంచండని సలహా ఇస్తున్నారు?.... ఇంకో సందర్భంలో చెప్పండి?....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– కాకపోతే, ఉన్న విషయంలో తగ్గించాలని మాత్రమే నా సలహా. యూనిఫామ్‌గా ఉండాలి. లంచాలు ఇచ్చిన వారికి ఒక రకంగా, లంచాలు ఇవ్వని వారికి ఇంకోరకంగా ఉండకూడదు. అందరికీ యూనిఫామ్‌గా ఎంతభూమి అంటే అంతే వెయ్యటానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఇంతకుముందు నా స్టేటుమెంటులో చెప్పడం జరిగింది. వారికి ఏమైనా అగ్రీవ్ అయితే – మళ్లీ వితిన్ 15 డేస్‌లో రివిజన్ ఆఫీసర్‌కు అప్పీల్ చేసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. ఇదేవిధంగా డిస్ట్రిక్ట్ జడ్జి లోకల్ మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేయవచ్చునని చెప్పాము. అవినీతిపరులు ఇక్కడ ఉన్నటువంటి ఎం.సి.హెచ్. అధికారుల్లో....

(ఇంటరప్షన్)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– వెయ్యి రూపాయలకు పదివేలు వేస్తున్నారు. ఎక్కడి న్యాయం? 10 సంవత్సరాల నుంచి కార్పొరేషన్ అవినీతిపాలు అయిపోయింది. అరికట్టే నాథుడు లేడా?

మిస్టర్ స్పీకర్:– తొందరపడితే లాభం లేదు. రివిజన్ ఉన్నది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– 20 సంవత్సరాలనుంచి ఉన్నది. టీతాలు సరిపోవడం లేదు.

మిస్టర్ స్పీకర్:– కోర్టుకు అంటే అప్పిలేట్ అథారిటీకి వెళ్లమని. అది హ్యావ్‌మెడ్ చేశారు అండి. దయచేసి కూర్చోండి. మీరు యీవిధంగా మాట్లాడడం భావ్యం కాదు. కూర్చోండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– 'ఇంటి దొంగను ఈశ్వరుడు పట్టలేడు' అన్నట్లుగా ఉంది....

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– శ్రీ రఘుమారెడ్డిగారు యూనిఫార్మ్‌గా లేదని చెప్పారు. ఎవరు అయితే ఎం.సి.హెచ్. అధికారులు చాలామంది అవినీతి పరులు ఎవరు అయితే యిష్టప్రకారం వేస్తున్నారని అన్నారో వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇంకేదైనా ఉంటే వారు అప్పీల్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఎన్యూమరేన్స్ ఇవ్వమనండి? (తనచేతిలో ఉన్న కాగితాలను చూపుతూ స్పీకర్‌కు సమర్పిస్తానని అంటారు).

. మిస్టర్ స్పీకర్:– దయచేసి మీరు కూర్చోండి. ఏదైనా ఉంటే పంపండి? గడియారం కాంటలు ఆపివేసి మీ విషయాలు వింటాను. అంతకంటే ముఖ్యమైన విషయం ఉన్నది. కాగితాలు పంపమన్నాను. ప్రక్కన ఫూన్ ఉన్నాడు. అతనికిస్తే నాకు ఇస్తాడు.

(2) మిర్చి, పొగాకు, వండ్లవంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు గురించి.

శ్రీ ఎన్. జనార్థన్‌రెడ్డి:– (వ్యవసాయశాఖ మంత్రి):– అధ్యక్షా, ఈ సంవత్సరంలో కూడా నైరుతి రుతుపవనాలు మీనవో రైతుకు అనుకూలంగా ఉండడంవల్ల పంటలు సంతృప్తికరంగానే పండాయి. కాని, కొన్ని జిల్లాలలో ప్రత్యేకంగా వెస్టు గోదావరి జిల్లాలో అకాలంగా కురిసిన వర్షాల వల్ల ధాన్యంలో మాయిష్టరు కంటెంటు ఉండడం వల్ల ఇంకా అర్నెవల్స్ రాలేదు. ప్రభుత్వం మాత్రం ఎఫ్‌సిఐ ద్వారా ఇప్పటికే 156 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. సివిల్‌సప్లయిస్ డిపార్టుమెంటు సన్నిహితంగా కోఆర్డినేట్ చేస్తున్నది. మరి, పత్తి, పొగాకు, మిర్చి, ధాన్యాల పంటలు కొంత మొదట్లో ధరలు సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ ఇప్పుడు పికప్ చేస్తున్నాయి. సెక్రటేరియట్‌లో ఎగ్రికల్చరు సెక్రటరీగారు ప్రతి మంగళవారము ఆయన మార్కుఫెడ్ అధికారులతో, డైరెక్టరు ఎగ్రికల్చరు, సివిల్‌సప్లయిస్‌వారితో, ఎఫ్.సి.ఐ. వారితో, కాటన్ కార్పొరేషన్ వారి ప్రతినిధులతో సమావేశమై ఎప్పటికప్పుడు ఏవిధమైనటువంటి గ్లట్ ఉందని తెలిసినా, ఆ ధాన్యాలు కొనుగోలు చేయడానికి తగు చర్య తీసుకోవడంవల్ల పరిస్థితిబాగానే ఉన్నదని తమకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, మంత్రిగారి నుంచి బహుశ: సరైన సమాధానం వచ్చింది అనుకోవడం లేదు. ఎందుకంటే నేను కూడా యీ ప్రాంతంలో తిరిగి వచ్చాను. లాస్టు ఇయర్ టొబాకో ఏవరేజ్ రు. 21 కె.జి.కి వచ్చింది. బిగినింగులో రు.25 ఉండేది. రు. 100క్వింటాల్స్‌కు వేశారు. ఈ సంవ్సరం కూడా ప్లాట్‌ఫామ్ ఓపెనింగు రోజున పోయాను. భద్రాచలం, బూర్గంపాడు ప్రాంతంలో 20తో ప్రారంభించి 30 రూపాయలకు కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలు మూతపడి ఉన్నాయి. నాకు తెలిసిన మేరకు మూతపడి ఉన్నాయి. వారం వారం లెక్కలు తెప్పిస్తాను అంటున్నారు. పోయిన వారం మీ లెక్కలు చెప్పండి? నాకు తెలిసినంతవరకు ఎక్కడా పర్చేజింగు జరగలేదు. నేను వెళ్లాను కాబట్టి చెబుతున్నాను. మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అట్లాగే గ్రేడ్లు తగ్గిస్తున్నారు. ఎఫ్ 1 రకం ఉంటే, ఎఫ్ 2 అని గ్రేడ్ తగ్గించి కొంటున్నారు. యుమస్టు టేక్ ఇన్‌టు ఎకౌంట్. దాన్ని ఆలోచించాలి. లాస్టు ఇయర్ అంటే తక్కువ పండింది. టొబాకోకు సంబంధించి సంతృప్తిగా ఏమీ పండలేదు. కావాలని స్కీర్స్ క్రియేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. 110 మిలియన్ వస్తుందని వెప్పి, యీ మధ్య 85 మిలియన్స్ వచ్చిందన్నారు. ఇది అంతా, టొబాకో గ్రోయర్స్, టొబాకో బోర్డువారు కుమ్మక్కు అయి తక్కువ అంటున్నారు అనే వాస్తవాన్ని గమనంలోకి తీసుకోవాలి. మిర్చి గురించి కూడా చెప్పారు. మొదట 350 నుంచి 100 వరకు కొంటున్నారు. ఆరు, ఏడు వందలవరకు పెరిగింది. నోటీసు ఇచ్చిన పరిస్థితి కాదు. కాని, బిఫోర్ లాస్టు ఇయర్ లాస్టు ఇయర్ రేట్లతో కంపేర్ చేస్తే పడిపోయింది. ఇన్‌ఫుట్స్ రేట్లు

ప్రభుత్వదృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు: (2) మిర్చి, పొగాకు, వండ్లవంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను గురించి.

పెరిగాయి కదా? పురుగుల మందు డబ్బా 1100 ఉంటే అది తగ్గలేదు. పంట బాగా పండలేదు. పెపెమ్మ వడగళ్ల వానకు కళ్లంలోనే మిర్చి తడిచిపోయింది. డిస్టెన్స్ సేల్స్ జరిగాయి. నానిపోయాయని తక్కువ రేటుకు కొనడంవల్ల ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి చాలా తక్కువ రేటుకు కొంటున్నారు. మంత్రిగారు చెప్పింది వాస్తవమే. వండ్లధర నేడు ఎఫ్‌సిఐ మార్కుఫెడ్ ప్రైస్‌కు కొంటున్నారు. కాని కొని డబ్బు ఇవ్వడం లేదు. ధర లాస్టు ఇయర్ రేటుకంటే చాలా తక్కువ. 75 కె.జి.ల బస్తాకు 200 ఇవ్వాలి. అక్కడ యీ సంవత్సరం 160కి కొంటున్నారు. ఎఫ్‌సిఐ. మార్కెట్ రేటు అని ఆలోచన లేకుండా కొంటున్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేదు. పోయిన సంవత్సరం కంటే చాలా తక్కువరేటుకు కొంటున్నారు. మంత్రిగారు దయచేసి, మరొకసారి పరిశీలన చేయాలని కోరుతున్నాను. యు కంపేర్ టు ది లాస్టు ఇయర్స్ ప్రైసెస్. ఇప్పుడు బిగిసింగులో ఎంత ఉన్నది? లాస్టు ఇయర్ ప్రైస్ ఏమిటి? యీ సంవత్సరం ప్రైస్ ఏమిటి? వెదర్ ఇట్ యీజ్ టొబాకో, ఆర్ చిల్లీస్, పొడి, మేము కాటన్ గురించి అడుగలేదు. ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. ఇవన్నీ లాస్టు ఇయర్ రేట్లను కంపేరెటివ్‌గా మూస్తే తగ్గాయి. పంట తగ్గింది. ఇన్‌పుట్స్ రేట్లు పెరిగాయి. రైతులు దివాళా తీసి, అప్పులు కట్టలేకుండా ఉన్నారు. మీరు అదుకుంటారని, కేంద్రప్రభుత్వం దగ్గరికి తీసుకెళతారని అనుకున్నాం. యు ఆర్ సొటిస్ఫైడ్ విత్‌ఇన్ ఇన్‌ఫర్‌మేషన్. మంచి రేట్లు వస్తున్నాయని, మంచి పంటలు పండాయనీ చెబుతూ ఉంటే, యింత తృప్తికరంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉంటే, రైతులను ఆదుకోవలసిన అవసరమే ఉండదు. కాని ఆ విధంగా లేదు. నేను ఈ విషయాలన్నీ వెళ్లిచూసి వచ్చి చెబుతున్నాను. మా ఆందోళనను గుర్తించి, మీరు వాస్తవ సమస్యలను గమనించవలసిందిగా కోరుతున్నాను. ఐ విల్ నాట్ గో బ్యాక్ ఆన్ మై ప్రామిస్. నేను వెళ్లి మరలా తిరిగి వచ్చి చెబుతున్నాను. పొగాకు విషయంలో, కేంద్రప్రభుత్వం దగ్గరకు ఆల్‌పార్టీ డెలిగేషన్ పోతుందట. గవర్నమెంట్ డెలిగేషన్ మాత్రం ఎందుకు పోగూడదు? టొబాకో బోర్డును కూడా ఒత్తిడి చేయవచ్చునుకదా. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రేట్స్ ఎందుకు తగ్గిస్తున్నారు? మిర్చి విషయంలో కూడా బోర్డు పెట్టడానికి ప్రయత్నం చేయవచ్చుకదా. లేకపోతే పంటను రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఇన్‌పుట్స్‌ను తక్కువ ధరకు యివ్వడానికి కూడా ప్రయత్నం చేయవచ్చు. సబ్సిడీ రేట్లకు పురుగుమందులు, ఎరువులు యిచ్చే ప్రయత్నం వేసి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మీ స్టేట్‌మెంట్ చాలా కాంప్రిహెన్సివ్‌గా వుంది. రైతులు మీమల్ని అపార్థం చేసుకుంటారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, రాష్ట్రంలో, దేశంలో యిన్‌ఫ్లేషన్ రేట్ తొమ్మిదిన్నర శాతం వున్నప్పుడు కనీసం గత సంవత్సరం వున్న రేట్లయినా వుంటాయని రైతులు ఆశిస్తారు. చిల్లీస్ విషయంలో చూసినట్లయితే క్వింటాల్‌కు గత సంవత్సరం రూ.1500 రేటు వుంటే, ఈ సంవత్సరం ఎరౌండ్ రూ. 600 నుండి రూ. 800 దాకా వుంది. గత సంవత్సరం రేటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. మిరపకాయల బిజినెస్ అంతా కొందరుకుమ్మొనోపొలైజ్ చేస్తున్నారు. కొందరిచేతిలో వుంది కనుక Why not the State Trading Corporation comes forward, purchases, with a view to stabilise the prices? అన్నది ప్రధానమైన అంశం అధ్యక్షా. అంతేకాకుండా చిల్లీస్ ఎక్స్‌పోర్టుకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఎందుకంటే సిలోన్ మొదల్నెనవోట్ల ఫిల్మ్లస్‌కు మంచి డిమాండ్ ఉంది కనుక ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ కల్పించి రైతులకు గిట్టుబాటు ధరలు యిప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వరి ధాన్యం విషయంలో గౌరవసభ్యులు శ్రీ నాగేశ్వరరావు చెప్పినట్లుగా గత సంవత్సరం 75 కిలోల బస్తా రూ. 150, రూ. 180 నుండి రూ. 200 దాకా వుండగా, ఈ సంవత్సరం రూ. 150 దాకా వుండి. ఒకవైపు ఇన్‌ఫ్లేషన్ రేటు తొమ్మిదిన్నర శాతం దాకా పెరుగుతూ ఉంటే, గత సంవత్సరం రేటు కూడా ఈ సంవత్సరం యివ్వలేక పోతున్నారు. ఇన్‌పుట్స్ రేట్స్ అంతా పెరిగినప్పుడు రెమ్యునరేటివ్ ప్రైస్ ఎందుకు పెంచలేక పోతున్నారనేది ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. టొబాకో విషయంలో కూడా సభ్యులు శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పినదానితో ఏకీభవిస్తూ, గ్రేడింగ్ విషయంలో కూడా ఏదో ఒక సంస్థ నేకరించిన దానికి గ్రేడింగ్‌కు ఎక్కువ రేటు ఇస్తూ, మిగతా వాటికి తక్కువ రేటు కేటాయించడం జరుగుతోంది. వీటన్నింటి విషయంలో రెమ్యునరేటివ్ ప్రైసెస్ యిప్పించడానికి మంత్రిగారు తగు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

* శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు. తోటి శాసనసభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తమద్వారా నేను ఒక విషయం మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. ఈనాడు వారు వెలిబుచ్చిన రేట్లు, వారు వెలిబుచ్చిన సంతృప్తి వాస్తవం కాదని తమద్వారా మంత్రిగారికి తెలుపుతున్నాను. ఉదాహరణకు ధాన్యం ధర నిర్ణయించిన రేటుకంటే తక్కువగా వుంది. వారేమో ఎక్కువ వుందని చెబుతున్నారు. కొన్ని సన్నరకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.205 దాకా ధర వుంటే, బయట రూ. 150 దాకానే ధర పడుతోంది. మార్కెట్‌లో రూ.130 నుండి రూ. 140 దాకా అంటే నిర్ణయించిన దానికంటే రూ. 10 తక్కువే పడుతోంది. 75 కిలోల ధాన్యం బస్తా ధర గురించి నేను చెబుతున్నాను. ఇది యథార్థ విషయం. ప్రత్తి రేటు విషయానికి వచ్చినప్పుడు రేటు ఒక మాదిరిగా ఉంది. ఇది కూడా చాలా అన్యాయం. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ వుంది. వారు మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ప్రైవేటు వ్యాపారస్థులతో మిలాకత్ అయి పురుగు వుందని, నల్లదనం వుందనీ చెప్పి, ధరలను తగ్గిస్తూ వుంటారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. మంత్రిగారు స్వయంగా రైతు. ఈ విషయం ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. ప్రత్తి విషయంలో రైతు దాదాపు రూ.3వేల దాకా ఖర్చు పెడతాడు. రూ. 900 నుండి రేట్లు మంత్రిగారు చెప్పారు. కానీ వారు చెప్పిన దాని కంటే రూ. 200, రూ. 300 తక్కువకే వ్యాపారస్థులు కొంటున్నారు. ఇది యదార్థం. ఈ విషయం మరొకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రత్తి విషయంలో అంతగా ప్రాఫిట్ లేకపోయినా టొబాకో విషయం, మిర్చి విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో మిర్చివేసే విషయంలో మంత్రిగారికి కూడా అనుభవం వుంది. కొన్ని బాగా పండించే జిల్లాలలో మిర్చి విషయంలో ఎకరానికి రూ.5వేల నుండి రూ. 10 వేలదాకా ఖర్చు చేయడం జరుగుతుంది. ఇది యదార్థ విషయం ఏవరేడిసి రూ. 8 వేల దాకా ఖర్చు పెడతారు. మిర్చి రేటు ఎంతో దారుణంగా వుంది. మిర్చి పండించే ఏరియా పెరిగినా, ఉత్పత్తి గతంలో కంటే తొక్కువగా వుందనేది యదార్థ విషయం. ప్రారంభంలో ధర రూ. 350 దాకా వుండి యిప్పుడు రూ.1,000 కి పెరిగిందని చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. రూ. 600, రూ. 700 క్వింటాలు రేటు పెట్టి ఎవరూ కొనడంలేదు. మిర్చి విషయంలో ప్రభుత్వం ఒక రేటు అంటూ నిర్ణయం చేయలేదు.

గిట్టుబాటు ధరను నిర్ణయించని మాట వాస్తవం· రాష్ట్రంలో రైతు ఎంత దయనీయ పరిస్థితిలో వున్నాడో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· రైతు అప్పుల పాలై, ఆత్మ హత్యలు చేసుకునే దశ, ప్రతి రైతులకే కాకుండా, మిర్చి పండించే రైతులకు కూడ ఏర్పడింది· గతసంవత్సరం కూడా మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు· బిఫోర్ లాస్ యియర్ మొదట్లో రేటు లేదు· చివరలో రూ· 5 వేల దాకా పోయింది· గత సంవత్సరం కూడా యిదే పరిస్థితి ఏర్పడినప్పుడు మార్కెట్ కమిటీల దగ్గర కొన్నిలక్షల రూపాయలు నీల్వ వున్నాయి· ఉదాహరణకు మిర్చి మార్కెట్ గుంటూరు, ఖమ్మం, వరంగల్, ఇక్కడ పెద్ద మార్కెట్లులు ఉన్నాయి· ఈ మార్కెటు యార్డులలో మేము కొంటాము· అప్పు యిస్తామని చెప్పిన తరువాత, కొంతకాలం అపు చేస్తే పెరిగింది· ఆ తరువాత తగ్గి పోయింది· నా విజ్ఞప్తి ఏమిటంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియాపైన ఒత్తిడి తీసుకు రావలసిన బాధ్యత మనరాష్ట్రప్రభుత్వంపైన ఉంది· దానితోబాటు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా రైతుల నుండి కొనవలసి వుంటుంది· రూ·10వేలు ఎకరాకు ఖర్చవు తుందని నేను చెప్పింది యదార్థ విషయం· 10 క్వింటాల్ను పండిస్తే అప్పులు కూడ తీరడం లేదు· రైతు అప్పులపాలు అవుతున్నాడు· పొగాకు విషయంలో గత సంవత్సరం ఏప్రిల్‌లో రూ· 21, రూ· 22 దాకా కేజీ ఒక్కంటికి ధర వుంటే ఈనాడు రూ· 13, రూ·14కి తగ్గిపోయింది· ఎవరూ కొనడం లేదు· ఇందులో కూడా రైతులనుండి అమ్ముడు పోయిన తరువాత మార్కెట్ వస్తుంది· ఈ మధ్య వచ్చిన రీసెంట్ ఆర్డర్‌ను దృష్టిలో వుంచుకొన్నప్పుడు, పొగాకు బోర్డు ఎందుకు మార్కెట్‌లోకి రాదు· పొగాకు బోర్డు ద్వారా ఒత్తిడి చేసి ఎందుకు కొనరు? దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరనుండి సమాధానం లేదంటారు· మనరాష్ట్రం భారతదేశంలోనే పొగాకు ఉత్పత్తి విషయంలో మొదటి స్థానంలో వుంది· భారతదేశం మొత్తంమీద పరిస్థితి ఒకేవిధంగా వుంది· కావలసినంత విదేశీ మారకద్రవ్యం సంపాదించి పెట్టే వాణిజ్య పంట యిది· అందువల్ల వారి ఖర్చుకు వారిని వదలకుండా, సోదరసభ్యుడు నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా, ఇతర ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి డెలిగేషన్‌గా పోతున్నప్పుడు, ప్రభుత్వం ఎందుకు చొరవ తీసుకోవడం లేదు? రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని కేంద్రప్రభుత్వం దగ్గర రిప్రజెంట్ చేయవల సిందిగా కోరుతున్నాను· స్టేట్‌ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా కూడా కొనాలి· మాయిశ్చర్ వుందనే కారణంగా ఎఫ్·సి·ఐ· రైతుల నుండి ధాన్యం కొనడం లేదు· సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా ఒత్తిడి తెచ్చి ఏదో చేస్తామని అన్నారు· ఈనాడు మాయిశ్చర్ పేరుతో మార్కెట్ రేటుకంటే తక్కువ రేటుకు ధాన్యంకొనే పరిస్థితి వుంది· ఇది యదార్థ విషయం· రైస్ ఫెడ్ ద్వారా అయినా సరే నిర్ణయించిన ధరకు కొనే పద్ధతి వుండే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను· కేంద్రప్రభుత్వం దగ్గర పొగాకు, మిర్చి, వీటి విషయంలో రాష్ట్రప్రభుత్వం రిప్రజెంట్ చేయడంకొరకు ఒక డెలిగేషన్ పంపవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ యన్· చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, చాలామంది సభ్యులు మిర్చి ఫ్యాడీ పొగాకో విషయం చెప్పారు· ఇందులో కొన్ని సమస్యలు ఉన్నాయి· ఈనాడు పొగాకో రేటు బాగా పడిపోయింది· రూ· 13 అలా వున్నా కొనేవారు లేరు· అంతేకాకుండా పొగాకో బోర్డుకు కొన్ని ఎక్స్‌పోర్టు ఆర్డర్లు వచ్చాయి· వారు పోటీ పడడం లేదు· ప్రైవేటుగా కొనేవారు కూడా కొనడం లేదు· దీనివల్ల రైతులు నష్టపడుతున్నారు· నేను మంత్రిగారిని

గల విషయములు: (2) మిర్చి, పొగాకు, వండ్లవంటి
వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను గురించి·

కోరేది ఏమంటే, సెంట్రల్ గవర్నమెంట్ మీద వత్తిడి తెచ్చి, టొబాకో బోర్డుద్వారా ఎక్స్‌పోర్టు చేస్తే ప్లాంటేటు ట్రేడర్స్ కూడా బిజినెస్‌కు వస్తారు· ఆ విధంగా రేటు కొంత వరకు స్టెబిలైజ్ అవుతుంది· ఇమీడియేట్‌గా బేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను· అదే విధంగా మిర్చి రేటుకూడా బాగా పడిపోయింది· మార్క్‌ఫెడ్ అంటున్నారు· ఎస్·బి·సి· అంటున్నారు· ఇంతవరకూ మార్క్‌ఫెడ్ కాని, ఎస్·బి·సి· కాని మార్కెట్‌లోకి రాలేదు· ఏమీ కొనలేదు· వెంటనే మిర్చి ధర స్టెబిలైజ్ చేయడానికి మార్క్‌ఫెడ్ ద్వారా కానీ, కొంత స్టాక్ పెట్టి, కొంత ఎక్సపోర్టు చేయాలి· అట్లా చేస్తేనే స్టెబిలైజ్ అవుతుంది· ధాన్యం విషయం: దీనిపై ఈనాడు ఇంటర్ డిసిప్లిక్ బ్యాన్ ఉంది· ఇది కూడా అన్ అఫీషియల్‌గా డీల్స్ కలెక్టరుల్ పెట్టారు· దాంతో రేట్లు పడిపోయాయి· దీనిని ఆలోచించి ఈ ఇంటర్ డిసిప్లిక్ బ్యాన్ లిఫ్ట్ చేయాలి· దీనిపై అగ్రికల్చర్ సెక్రటరీని, మిగతా అధికారులను అడిగాము· వారు కూడా ఒప్పుకున్నారు· వాస్తవం· కాబట్టి వెంటనే లిఫ్ట్ చేయాలి· దీంతో పాటు ఇంటర్ స్టేట్ బ్యాన్‌ను కూడా లిఫ్ట్ చేస్తే మంచిది· ఎక్కువ ఎక్స్‌పోర్ట్ పర్మిట్స్ ఇస్తే ధాన్యంకు గిట్టుబాటు ధర బాగా ఉంటుంది· దీనిపై చాలాసార్లు డిమాండ్ చేశాము· బయట, శాసనసభలోనూ చాలమందిమి రైతు కుటుంబాల వారం ఉన్నాము· 90శాతం రైతు కుటుంబాలనుంచి వచ్చినవారమే· అయినా మనందరం కూడా వారికి ఇన్‌జెస్టిస్ చేస్తున్నాము· రైతులకు మాత్రం మూవ్‌మెంట్ బ్యాన చేశారు· ప్యాకేర్‌మెంట్ పెట్టారు· ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, కావలసిన ఇన్‌పుట్స్ ఉన్నాయి· వాటికి కూడా బ్యాన్ పెడతారా? రైతులమీద ఈ విధంగా బ్యాన్ పెట్టడం సమంజసం కాదు· ఇంటర్ స్టేట్ బ్యాన్‌ను కూడా లిఫ్ట్ చేయాలి· దానికి ప్రభుత్వం సుముఖంగా ఉందా?

డా· ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ టొబాకో ప్రత్యేకంగా చార్మినార్ సిగరెట్స్ వాడతారు· దీనిని ఆలంపూర్, కాజీపేట, నంద్యాలలో పండిస్తున్నారు· కేవలం చార్మినార్ సిగరెట్స్‌కే వాడతారు· వజీర్‌సుల్తాన్ టొబాకో కంపెనీ రైతులకు డిమాండు ఇచ్చి, ప్రతి సంవత్సరమూ పర్చేజ్ చేస్తుంది· ఇది 34 సంవత్సరాలుగా వస్తున్నది· 1978వ సంవత్సరంలో ఒకసారి ఇట్లా జరిగింది· 1982వ సంవత్సరంలో ఒకసారి జరిగింది· మళ్లీ ఈ సంవత్సరం దారుణ పరిస్థితులు రైతులకు రాబోతున్నాయి· దురదృష్టమో, అదృష్టమో కానీ ఆ మధ్య రెండు వర్షాలు బాగా పడ్డాయి· రైతులకు అనుకున్న టార్గెట్ కంటే ఎక్కువగా పండింది· ఎకరానికి 250కేజీలు వచ్చేది 500 కేజీలు వచ్చింది· దీనివల్ల డిమాండ్‌కంటే ఎక్కువ అయినందున, రైతులకు మీగతా పొగాకు ఏం చేసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది· ఈ పరిస్థితి డి·ఎస్·టి· వారికి చెబితే వారు తాము కొనడానికి సిద్ధంగా ఉన్నట్లు, కానీ తమ బడ్జెటు 5·5 మిలియన్ కేజీలవరకేపని చెప్పారు· కాజీపేట, ఆలంపూర్, నంద్యాలలో ఈ రైతుల వద్ద అదనంగా 8 మిలియన్ కేజీలు ఎక్కువగా టొబాకో ఉంది దానిని కల్పేయడమో, భూమిలో త్రొక్కిపెట్టడమో చేయాలి· దాంతోవారు తక్కువధరకు అమ్మడానికి కూడా సిద్ధంగా ఉన్నారు· వి·యస్·బి· వారు తమకు కోఆపరేటివ్ బ్యాంకుల నుండి కొన్ని కమర్షియల్ బ్యాంకులనుండి కానీ లోన్స్ ఇప్పిస్తే కొంటామని, ఆ లోన్· వడ్డీలో సహా తీరుస్తామని అంటున్నారు· ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి, ప్రభుత్వంమీద ఇన్‌ఫ్లూయన్స్ చేసి, రుణం ఇప్పిస్తే 8మిలియన్స్ కేజీల సర్‌ప్లస్ కొంటామని అంటున్నారు· కనుక ఈ పరిస్థితులలో వ్యవసాయ శాఖ మంత్రిగారు చొరవ తీసుకుని వి·ఎస్·బి·కి కమర్షియల్ బ్యాంకుల నుంచో, కోఆపరేటివ్ బ్యాంకుల నుంచో లోన్స్ ఇప్పించాలి· మరొక విషయం· వి·ఎస్·బి·కే మొనాపలి ఇవ్వడం చేత, దానే

ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు: (2) మిర్చి, పొగాకు, వండ్లవంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను గురించి.

మీదనే ఆధారపడడంవల్ల, పరిస్థితి సరిగ్గా లేదు. ప్రతి సంవత్సరము వారు చెప్పినంతే పండించాలి అంటారు. టార్గెట్ ఫిక్స్ చేస్తారు. ఎక్కువ పండిస్తే 5 శాతం కూడా వారు కొనడానికి సిద్ధంగా లేరు. కనుక స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కానీ పొగాకో బోర్డు కానీ జోక్యం చేసుకోవాలి. వచ్చే సంవత్సరం నుంచయినా ప్రభుత్వం తరపున కొనడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, నాకు మూడు ప్రశ్నలకు క్లారిఫికేషన్ కావాలి. మొదటిది స్టేట్ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ బియ్యం సేకరించే పనిని మానుకున్న విషయం వాస్తవమేనా? రెండవది: దీనివల్ల మనం రంగంలో లేకపోవడంతో ధాన్యం ధరలు బాగా పడిపోయిన విషయం నిజమా? మూడవది: పొగాకుకు దేశంలో ఆర్డర్స్ ఇంకా ఎక్కువగా పెరిగిన మాట నిజమా? అయితే మనవద్ద అమ్మకాలు ఎక్కువగా ఉండాలి. కానీ ఎందుకు తగ్గుతున్నాయి? స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కానీ సివిల్ సప్లయిస్‌శాఖ కానీ రంగంలోకి వచ్చి రైతుల ఉత్పత్తులను కొనుగోలు విషయంలో రెస్ట్రిక్షన్స్ పెట్టారా? ఆ రెస్ట్రిక్షన్స్ వారి వద్ద డబ్బు లేకనా? ఇన్‌స్ట్రక్షన్స్ లేక కొనడం లేదా? ఎందుకు ఆగింది?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, చాలా మంది సభ్యులు రైతులకు రావలసిన ధరల విషయంలో ఆందోళన వెలిబుచ్చారు. తమకు మనవి చేస్తున్నాను. నాగేశ్వర రావుగారు ప్రత్యేకంగా 'గత సంవత్సరం ధరలు, గత సంవత్సరం ధరలు' అని అన్నారు. చిల్లీస్‌కు రూ. 60 కేజీకి ఉంది. చిల్లీస్ విషయంలో ప్రధానంగా సిలోన్ ఇంపోర్టింగ్ ఏజెన్సీ. వారు పోయిన సంవత్సరం ధర ఎందుకు పెంచారో, ఈ సంవత్సరం ఎందుకు తగ్గించారో నాకు తెలియదు. చిల్లీస్ గురించి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. దానికి సపోర్ట్ ప్రైస్ లేదు. చిల్లీస్‌కు గుంటూరులో నిన్నటి ధర రూ. 12 వందల నుంచి రూ. 15 వందల వరకూ క్వింటాలుకు ఉంది. క్వాలిటీని బట్టి ఉంటుంది. ఖమ్మంలో మిరపకాయకు నీరు చల్లుతారు. అక్కడ ధర తక్కువగా ఉంటుంది. మినిమం రూ. 400 ఉంది. పొగాకోకు క్వింటాలు ధర రూ. 17 వందల నుండి రూ. 18 వందల వరకూ ఉంది. కాటన్‌కు రూ. 850 నుంచి రూ. 900 వరకూ ఎం.సి.యు. 5 రకానికి, రూ. 650 నుంచి రూ. 700 వరకు మిక్స్‌డ్ రకానికి ఉంది. ఎస్.టి.సి. కొనుగోలు చేయాలని రాంభూపాల్ చౌదరి గారు, మార్క్‌ఫెడ్ ముందుకు రావాలని చంద్రబాబునాయుడుగారు అన్నారు. They purchased as against in import or export orders. వారు కాని స్టాక్ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మార్క్‌ఫెడ్‌ని అడిగితే 'కొంతాము కానీ వచ్చే నష్టాన్ని రాష్ట్రప్రభుత్వం భరించాలి' అన్నారు. నష్టం ఎన్ని కోట్లు ఉంటుందో ఆలోచించాలి. తృణీకరించడం లేదు. కానీ ఆలోచిస్తున్నాము. ఆల్ పార్టీ డెలిగేషన్ అన్నారు. పేపర్లలో మాశాము. ఆల్ పార్టీ డెలిగేషన్ అంటే మైనస్ కాంగ్రెస్ పార్టీ అని..

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– గవర్నమెంటుని లీడ్ చేయమని మేము రిక్వెస్ట్ చేశాము. మీ ద్వారానే కోరడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వారే జాయిన్ కాలేదు.

మిష్టర్ స్పీకర్:- పాయింట్స్ నోట్ చేసుకోండి. మధ్యలో డ్రెఫ్ చేయవద్దు. చివరకు మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- రైతుల పట్ల ఆందోళన వారి కంటే మాకు ఎక్కువే ఉంది. ఆవేశాలకు అస్కారం లేదు. మాకూ బాధ్యత ఉంది. ఆల్ పార్టీ డెలిగేషన్ ఇటీవల వెళ్లి వచ్చింది. మమ్మల్ని రమ్మని ఇప్పుడు నాగేశ్వరరావుగారు అడిగారు, వారు వెళ్లినప్పుడు ఎవరూ అడగలేదు.

(ఇంటరప్షన్స్)

Sri P. Nageswara Rao:- Sir, we are requesting the Govern-emnt to lead it.

Mr. Speaker:- Kindly note down the technical points, but don't raise in between time and again interrupting reply.

Sri P. Nageswara Rao:- Sir, they are leaving the course...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అనంతపూర్‌లో వ్యవసాయ సదస్సులో నేను కాల్ ఇచ్చాను. ఇటువంటి సదస్సులకు నన్ను కూడా పిలవండని చెప్పాను. అందరం కలిసి పరిష్కారం చేద్దామన్నాను. రాజకీయాలు వద్దు. రైతుల గురించి ఆందోళన వారొక్కరికే కాదు. మాకూ ఉందని బాధతో చెబుతున్నాను. బిల్లింస్ విషయంలో మార్కిఫెడ్‌కి కానీ, ఎస్.బి.సి.కి గానీ తెలుపుతాము. సభ్యుల అభిప్రాయాలు తెలిసాయి. అన్నిటినీ పరిశీలిస్తాము. బొబ్బాకో విషయంలో రవీంద్రనాథరెడ్డిగారు చెప్పారు. వి.ఎస్.టి.కి కోఆపరేటివ్ లోన్స్ కావాలంటే వారిని మంగళవారం సెక్రటేరియట్‌లో జరగబోయే సమావేశానికి రమ్మనండి. ప్రపోజల్ ఇవ్వమని చెప్పండి. ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుంది. ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్యాన్ ఉందని చంద్రబాబు చెప్పినాడు. గత ప్రభుత్వంలో ఏవిధమయిన బ్యాన్ ఉన్నదో దానినే కొనసాగిస్తున్నాము తప్ప క్రొత్త బ్యాన్ ఏమీ లేదు. రైతులు ఇంటర్ డిస్ట్రిక్ట్ తీసుకుపోవచ్చు. బిజినెస్ పీపుల్ ఇంటర్‌డిస్ట్రిక్ట్ తీసుకు పోయేటప్పుడు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఆయా కలక్టర్ల దగ్గరనుంచే నోఅబ్జక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాలి. అందువల్ల రైతులు తీసుకు పోయే ధాన్యం పైన ఎటువంటి ఆంక్షలూ లేవు. ఇంటర్‌స్టేట్ ది తీసివేయాలంటే అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ.

ఓంకార్‌గారు అన్నారు – సివిల్ సప్లయిస్ కొనడం మానేసింది అన్నారు. సివిల్ సప్లయిస్ ఏనాడూ ప్రొక్యూర్ చేయదు. ఎప్పుడూ ఎఫ్.సి.ఐ.నే చేస్తుంది. ఎఫ్.సి.ఐ. చేసిన ప్రొక్యూర్‌మెంట్‌లో వాళ్లకు కావలసింది ఎఫ్.సి.ఐ.వారు తీసుకొంటారు. ఈ సంవత్సరం ప్రత్యేకించి నెల్లూరు తదితర జిల్లాలలో పంటలూ, నెల్లూరు మొలకొలుకులు 6 నెలల పంట అయిన ధాన్యం కోర్స్‌నెస్ క్రింద ట్రీట్ చేసి లోయస్ట్ గ్రేడ్ పైసలు రు.185లు ఎఫ్.సి.ఐ. ఈ రోజు డిస్ట్రిక్ట్ సేల్ రు. 176 లు కూడా ఉంది క్వింటాల్ ధర. ఇక్కడ రైసీఫెడ్ ఒక ఏజెంట్ మాదిరిగా వర్కుచేసి ఎఫ్.సి.ఐ.కి ధాన్యం తీసుకువచ్చి అందించి కొనేట్లు చేస్తున్నారు. ఇంకా కూడా ఆలోచిస్తున్నాము. వెస్ట్ గోదావరి జిల్లాలో

దీనిలో రాజుగారు చెప్పారు – చాలా ఆందోళన· ఆ మేరకు ఎఫ్·సి·ఐ· ఛైర్మన్ గారితో మాట్లాడడం జరిగింది· ఇక్కడ కొంచెం రంగు మారిన, లేకపోతే బియ్యం బాగా లేకపోయినా, క్వాలిటీ తక్కువ అయినా మీరు కొనండి అని ఎఫ్·సి·ఐ ఛైర్మన్ గారితో సి·ఎం·గారూ, సివిల్ సప్లయిస్ మినిస్టరుగారూ కూడా మాట్లాడడం జరిగింది· వారు అన్నారు· మేము కొంటాము కానీ కొన్న ధాన్యాన్ని మీరే తీసుకోవాలి అని అంటే ఆ విషయం కూడా ఆలోచిస్తున్నాము·

అదేవిధంగా టొబాకో ఆర్డర్సు తగ్గాయా అన్నారు· నేను గతంలో అశోకగజపతి రాజుగారు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాను· స్మోకింగ్ తగ్గింది· ప్రత్యేకించి మన దగ్గర నుంచీ ఎక్కువ టుబాకో కొనేటువంటి రష్యా దేశంనుంచీ ఆర్డర్సు తగ్గాయి· ఆర్డర్స్ ఎక్కువ అయ్యి ఎస్·టి·సి· దాచి పెట్టిందేమీ లేదు· ఎస్·టి·సి· నా కంట్రోలు కాదు· ఈ విషయంలో అందరమూ సహకరించి, ఏజెన్సీలు పర్చేజ్ చేసేవాటిమీద పెషర్నెజ్ చేసి, సానుభూతితో పరిశీలన చేసి రైతుకు మంచి ధర రావడానికి ప్రయత్నం చేయడంలో, కృషి చేయడంలో ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్ష, టుబాకో రు·17 లు రు· 18 లు అని మంత్రిగారు చెబుతున్నారు· నేను కంటెస్ట్ చేస్తున్నాను· ఇటీజ్ నాట్ కరక్టు·– ఒక డెలిగేషన్‌ను ఇక్కడ నుంచీ పంపించండి దయచేసి· ఎందుకంటే అబద్ధం ఆడవలసిన అవసరం లేదు· నేను వెళ్లి వచ్చాను· నిన్న ఆదివారం మార్కెటీ లేదు· ఇవ్వాళ వ్యాదున్న కూడా భద్రాచలం నుంచీ కొంతమంది వచ్చారు· ఖమ్మంజిల్లా పెద్దపంట – గుంటూరు, ప్రకాశం జిల్లా తరువాత· రు· 13, 14లకు కొంటున్నారు· ఇది శనివారం నాడు ఉన్న మార్కెటు· ఇది వాస్తవం· ఒకవేళ కాదూ అంటారా రు· 17 లు రు· 18 లు అంటారా – నేను రు·20 అడిగాను· మంత్రిగారు అన్నట్లు నిజంగా రు· 17 లు, రు· 18 లు ఉంటే నాకు కొంతయినా సాటిస్‌ఫేక్షన్· కంటెస్ట్ చేస్తున్నాను· దయచేసి ఒక డెలిగేషన్ పంపించండి·

అట్లాగే చిల్లీస్ – ఏదో ఖమ్మం జిల్లాలో నీళ్లు కొడతారని ఒకమాట అన్నారు మా మీద·

మిస్టర్ స్పీకర్:– ప్రతి జిల్లాలోనూ కొడతారూ! నీరు కొట్టిన దానికి ధర తక్కువ ఉంటుంది అన్నారు వారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఏమీ కాదు· నీళ్లు కొట్టరు· ఒకవేళ వర్షాలు వచ్చి తడిస్తే చెప్పలేము· ఎవరయినా కావాలని పదును చేస్తే రంగుపోతుంది· గుంటూరు మార్కెటులో ఎక్కువ భాగం ఖమ్మంజిల్లా నుంచీ పోతుంది· భద్రాచలం ఏరియా నుంచీ, చెర్లనుంచీ జి–2 రకం, అసలు టాప్ మోస్ట్ ప్రయారిటీ ఇచ్చి కొనేటువంటి వాస్తవం బహుశా మంత్రిగారికి తెలుసో తెలియదో నాకు తెలియదు· 'లెట్ హిమ టెరిఫై'· నాకు తెలిసినంత వరకూ రు·700, రు· 800 యావరేజ్ పడుతుంది· ఆఫ్‌సెట్ ప్రైస్ తాలూకు పడవచ్చు – ఒక 100 మంది రైతులు మిర్చి తీసుకువెళ్లితే రు· 1200ఇవ్వవచ్చు· 'వాటీజ్ ది మార్కెట్

వాల్యూ? లెట్ హిమ్ వెరిఫై". డెలిగేషన్ పంపించి వెరిఫై చేసి మళ్లీ మాకు యదార్థం చెపితే మాకు సంతోషం. అదర్వైజ్ మంత్రిగారు అధికారులూ తప్పుదోవ పట్టించినట్లుగా భావించవలసి ఉంటుంది. పొగాకు రు. 2 వేలు, మిర్చికి రు. 1500 మినిమమ్ ప్రైస్, ప్యాడీకి రు. 200 వచ్చేటట్లుగా పత్తికి చేయడానికి ప్రయత్నం చేయాలి. మేము ఢిల్లీ డెలిగేషన్ వెళ్లలేదు. 4, 5 వ తేదీలలో వెళ్లాలి అనుకొంటున్నాము. మీరు లీడ్ చేయాలి. We will be very happy if you lead the Delegation - or somebody from Congress-I, for which I will be very happy. ఇప్పటికయినా దయచేసి ఒప్పుకుంటే మాకు చాలా సంతోషం.

Mr. Speaker:- Now, Mr. Sivaramaraju please.....
(No response from Sri D. Sivarama Raju)

We are going on record. Because inspite of my calling, Mr.Sivarama Raju, you are not answering.

శ్రీ డి. శివరామరాజు:- మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడగాలి. వెస్ట్ గోదావరిలో వర్షాల వల్ల పాడైపోయిన ధాన్యం గురించి మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. ఇప్పుడు అక్కడి నుంచి మాకు టెలిఫోన్సు వస్తున్నాయి. అదే ఈ రు. 2/-ల కేజీ బియ్యం విషయంలో సివిల్ సప్లయిస్ కొనేట్లయితేనే అవి మేము తీసుకోవడానికి అవకాశం ఉంది తప్ప, లేకపోతే కొనమూ అని స్పెసిఫిక్‌గా రెఫ్యూజ్ చేస్తున్నాయి అక్కడి కేంద్రాలు. కాబట్టి సివిల్ సప్లయిస్ మంత్రిగారు ఆ వ్యవహారం చూస్తామంటే కనుక కొంతమంది రైతులకు కొంచెం రిలీఫ్ పొందడానికి అవకాశం ఉంటుంది. ఆ రంగు మారిన ధాన్యాన్ని వారు తీసుకొంటానంటే మేము పర్చేజ్ చేస్తామని వీరు కండిషన్ పెట్టారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మా జిల్లామీద పెద్ద ఆరోపణ చేసారు మంత్రిగారు. అది సరయినది కాదు. వాస్తవం కాదు. ఈ సంవత్సరం వర్షాలు విపరీతంగా పడ్డాయి. కళ్లాలమీద, వాములమీద పడి తడిసిపోయాయి. ఎక్కువ మార్కెటు గుంటూరుకు పోతుంది. ధాన్యానికి సంబంధించినంతవరకూ మాయిశ్చర్ పేరుతో చాలా అన్యాయం జరుగుతోంది. అది వాస్తవం కాదు. పొగాకు విషయంలో కూడా గౌరవసభ్యులు చెప్పారు. వారు చెప్పిందానికి మళ్లీ నేను చెప్పనక్కరలేదు. అధికారులు సరయిన రిపోర్టు ఇవ్వడం లేదన్నది మా బలమయిన అభిప్రాయం. ఒక కమీషన్ వేసి విచారించండి. మీరు చెప్పిన విషయం యదార్థం కాదు. ఇకపోతే మీరు చెప్పిన విషయం. గత ప్రభుత్వం తప్పు చేస్తే ఈ ప్రభుత్వం చేయాలని ఎక్కడా లేదు. ఇంటర్‌స్టేట్ ధాన్యాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. కానీ ఇంటర్ డిస్ట్రిక్ట్ విషయంలో మీరు నిషేధం తొలగించడం సరయినదని చెప్పినా అభిప్రాయం. దానిని మంత్రిగారు ఆలోచిస్తారా?

డాక్టర్ డి.ఎన్. రవీంద్రనాథ్‌రెడ్డి (మైదుకూరు):- మంత్రిగారు రేపు సెక్రటేరియట్‌లో వచ్చి కలుసుకోమని చెప్పారు. రైతులు అప్లికేషన్స్ పెట్టుకోవాలా, లేకపోతే పర్చేజింగ్ ఏజెన్సీస్ అప్లికేషన్స్ పెట్టుకోవాలో క్లారిఫై చేయాలి. భవిష్యత్తులో ఇప్పుడున్న మోనాపలీ బ్రేక్ చేయాలి. వి.ఎస్.టి. 30 సంవత్సరాల నుంచీ కొంటున్నారు.

వాళ్ల మొనాపలీ బ్రేక్ చేయాలి· ఎస్·టి·సి· వారు కానీ టొబాకో బోర్డువారు కానీ, ఇన్‌వాల్వ్ అయి ఫ్యూచర్‌లో కొనడానికి ఏమయినా ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ జి· అచ్యుతకుమార్ (కొండపి):– అధ్యక్ష, టొబాకోకు సంబంధించినంత వరకు ప్రకాశంజిల్లా నెల్లూరు జిల్లాలో కొంత ప్లాంటం ఎక్కువగా పండిస్తున్నారు· కానీ అక్కడున్న రైతులకు టొబాకో బోర్డువారు 5 ఎకరాలలో పెట్టుకోమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు· కానీ కొంతమంది రైతులు చెప్పిన ప్రకారం వేయకుండా ఎక్కువగా వేసినందున ప్రాబ్లమ్స్ వచ్చాయి· అదేగాకుండా 15 ఎక్స్‌పోర్టుబ్రోడ్ కంపెనీలే ఈ రోజు టొబాకోను పర్చేజ్ చేస్తున్నాయి· అదేరకంగా ఐ·డి·సి·, జి·పి·ఐ· అనే రెండు కంపెనీల మీద ఆధార పడవలసి వస్తున్నది· గతంలో దాదాపు 50, 60, 70 కంపెనీలు ఈ టొబాకోను కొనేవి· ఇప్పుడు 15 కంపెనీలే కొంటున్నాయి· అదేగాక ఎక్స్‌పోర్టు బ్రోడ్ ఎక్కువగా క్వాలిటీ మనకు రావడం లేదు కాబట్టి ఈ ప్రాబ్లమ్స్ క్రియేట్ అవుతున్నవి· కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్‌కు రెఫర్ చేసి, అక్కడి నుంచి ఒత్తిడి తీసుకువస్తే చాలా బాగుంటుంది· ఎక్కువ రష్యా ఆర్డర్స్ వస్తే ఏదో లిమిటెడ్‌గా 5, 6 కంపెనీలకు ఒక్కొక్కరికి రు· 4 వేలు, రు· రు· 5 వేలు ఇచ్చి అంతవరకే చేస్తున్నారు కానీ అందరికీ సమానంగా పంచి మొత్తానికి ఉపయోగిస్తే ఇంకా ఎక్కువ ఎక్స్‌పోర్ట్ కావడానికి అవకాశం ఉంటుంది· రష్యా ఆర్డర్స్ మీదనే ఎక్కువగా ఆధారపడుతున్నాము· వేరే కంట్రీస్‌కు ఇస్తే ఒక 1000, 1500లో అలా ఆర్డర్స్ ఇస్తున్నారు కాబట్టి ఎక్కువ ఆర్డర్స్ తేవడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి వ్యాయాలి· నేను కూడా టొబాకో బోర్డ్ మెంబర్‌లలో ఒకడిని·

శ్రీ ఎస్· చంద్రబాబునాయుడు:– మార్క్‌ఫెడ్ ద్వారా కొనే ప్రతిపాదన మాత్రమే వున్నదని, ఎంత నష్టం వస్తున్నది ఇంకా ఫైనలైజ్ చేయలేదని ఇంతకుమునుపు మంత్రిగారు అన్నారు· నేను మంత్రిగారిని కోరేది రు· 4, 5 కోట్లు కానీ, లేక రు·2,3 కోట్లు కానీ నష్టానికి ప్రిపేర్ అయి ఇమీడియట్‌గా బిల్లీస్ మార్కెట్‌లోకి వస్తే సెటిల్‌మెంట్ అవుతుంది· ఆ విధంగా చేయమని నేను డిమాండ్ చేస్తున్నాను· ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్యాన్ పెట్టింది వాస్తవం అని మంత్రిగారు చెప్పడం జరిగింది· కానీ దీనివలన రేట్లు బాగా పడిపోయాయి· ఇప్పుడు రెండు రూపాయలకు కేజీ బియ్యం పథకానికి కావలసిన రైస్ కూడా ప్రొక్యూర్‌మెంట్ అయిపోయింది· ఇంకా సర్‌ప్లస్‌గా కూడా వచ్చిందని స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఇమీడియట్‌గా ఇంటర్ డిస్ట్రిక్ట్ బ్యాన్‌ను లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను· మూడం విషయం రైతు కార్యాచరణ సమితి గురించి మంత్రిగారు రెఫర్ చేయడం జరిగింది· రైతు కార్యాచరణ సమితిని రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకుల మందరము కలిసి ఫారమ్ చేశాము· అందులో నేను మెంబర్‌ను· సుమారు 10 మంది – తెలుగుదేశం, బి·జె·పి· జనతాదళ్, సి·పి·ఐ· సి·పి·ఎం· పార్టీలవారు ఉన్నారు· రఘుమారెడ్డిగారు, నర్సిరెడ్డిగారు కూడా ఇందులో మెంబర్లే· అదేవిధంగా కాంగ్రెస్ వారిని కూడా చేరమని మేము అనేకసార్లు ఇన్‌వెయిట్ చేశాము· అక్కడినుంచి రెస్పాన్స్ రాలేదు· 4, 5 తారీఖుల్లో ఢిల్లీకి మేమందరం పెడుతున్నాము· రైతు సమస్యలన్నీ కూడా రిప్రజెంట్ చేస్తాము· మంత్రిగారిని కూడా డిమాండ్ చేస్తున్నాను· వారు కూడా వుంటే రైతులకు సంబంధించిన విషయాలను కేంద్రానికి రిప్రజెంట్ చేయవచ్చు· పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేద్దాము· అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం దగ్గరవున్న సమస్యలను అందరము కలసి రిప్రజెంట్ చేద్దాము· రాష్ట్రప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో వున్న ఇష్యూస్

గల విషయములు: (2) మిర్చి, పొగాకు, వండ్లవంటి
వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను గురించి:

విషయంలో కూడా ఒక మీటింగ్ పెట్టండి. మేము వారికి రిప్రజెంట్ చేస్తాము. అవన్నీ పరిష్కరించవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– మేము త్వరలోనే ఢిల్లీకి వెడుతున్నాము. ముందు నేను వెళ్ళి మాట్లాడిన తరువాత, సభ్యులతో మాట్లాడి డెలిగేషన్ తీసుకువెడతాను. చంద్రబాబు నాయుడుగారు కాంగ్రెస్ పార్టీవాళ్లను ఇక్కడ కాదు పిలవాల్సింది. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వుంది. దానికొక పార్టీపెద్ద వున్నారు. వారికి వ్యాసినట్లుగా వుండాలి. ఆ పని చేయరు. రవీంద్రనాథ్‌రెడ్డిగారు ఇప్పుడు ఇచ్చిన సలహాలను కాగితం రూపంలో వ్యాసి నాకు ఇస్తే దానిని ప్యాసెస్ చేస్తాను. ఇకపోతే నాగేశ్వరరావుగారు ఏదో ఛాలెంజ్ చేశారు. నేను చెబుతున్నాను – ఇప్పుడు నేను మంత్రిగా ఇక్కడ నిలబడినా, నా అధికారుల మీదనే ఆధారపడాలి. వారు వచ్చి నిలబడినా ఆ అధికారులమీదనే ఆధారపడాలి. అధికారులు తప్పుత్రోవ పట్టించవలసిన అవసరం లేదు. నేను వారిని వెనకవేసుకొని రావడం లేదు. కానీ నేను తిరిగి మరల వెరిఫై చేయిస్తానని మనవిచేస్తున్నాను. నేను చిత్తశుద్ధితో చేయగలిగింది చేస్తాను కానీ రెమ్యూనరేటీ ప్రయిజ్ పోయిన సంవత్సరం వుండిన దానిలో కొంచెము మనం కాంప్రమైజ్ కావాలి. రైతులు దెబ్బతినకుండా వుండే ప్రయిజుకోసం ప్రయత్నం చేయాలనే మాటగా మనం అందరం ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్:– టీ విరామం కోసం సభను 15 నిమిషములు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 12-14 P.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-32 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు).

సభా సమక్షములో వుంచిన పత్రములు.

Mr. Speaker:- All the papers included in the agenda are deemed to have been laid on the Table.

1. re: Annual Report of A.P. Industrial Infrastructure Corporation Ltd.,

A copy of the 15th Annual Report of M/s. Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 1987-88 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India, thereon, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. re: A.P. General Sales Tax Rules - Amendment.

A copy of the Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G.O.Ms.No. 91, Revenue(Ct.II)

dt. 7.2.1990, as required under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

ప్రభుత్వ బిల్లులు

1990 ఆంధ్రప్రదేశ్ కుష్ఠువ్యాధి (రద్దు) బిల్లు

Sri Nall

Sri Nallapareddi Sreenivasulu Reddy:- Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Leprosy (Repeal) Bill, 1990."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Leprosy (Repeal) Bill, 1990."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

2· 1990 ఆంధ్రప్రదేశ్ సార్వజనిక గ్రంథాలయాల (సవరణ) బిల్లు

Sri D.K. Samarasimha Reddy (Deputising the Minister for Technical Education):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1990."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1990."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ప్రకటన

సమావేశపు గణాంక వివరములు

Mr. Speaker:- I am to announce to the House that in continuation of the announcement made by me on 28-3-1990 the

following Business was transacted in the Andhra Pradesh Legislative Assembly from 28th to 30th March, 1990.

During the 3 days, the Assembly sat for 22 hours and 10 minutes.

On the Sixth and Last day (28-3-1990) of the General Discussion on Budget (1990-91) the following members participated:-

1. Sri V. Rambhupal Chowdary (Congress-I)
2. Sri K. Chandrasekhar Rao (T.D.P.)

Sri K. Rosaiah, Minister for Finance replied to the Debate.

The Budget (Vote-on-Account) for 1990-91 and the Supplementary Estimates of Expenditure for 1989-90 were voted.

Amenities Committee was constituted with the Speaker as Chairman.

The following Ministers made Statements:-

1. The Minister for Women and Child Welfare made a Statement regarding seating arrangements in S.S.C. Examination held in March, 1990 at Wanaparthy Centre.

2. The Minister for Roads and Buildings made a Statement about the treatment to the poorer and weaker sections in Nizam's Institute of Medical Sciences and Other Government/ Private Hospitals.

3. The Minister for Roads and Buildings made a Statement regarding the damage of old bridge across river Vamsadhara on National Highway in Srikakulam District.

4. The Chief Minister made a Statement on the situation at Tadipatri.

Two Government Bills namely the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 1990 and the Andhra Pradesh Appropriation Bill, 1990 were passed.

Three Government Motions were moved and adopted for the Constitution of Financial Committees.

The Minister for Social Welfare and the Minister for Women and Child Welfare moved the following Demands for Grants for 1990-91:-

1. XXIV - Social Welfare.
2. XXV - Tribal Welfare.
3. XXVI - Tribal Sub-plan.
4. XXVII - Women and Child Welfare.

The particulars regarding questions, matters under Rule 304 and 74 etc., are given overleaf.

STATEMENT SHOWING THE PARTY-WISE NUMBER OF STARRED; UNSTARRED; SNQs; NOTICES UNDER RULE 70 (HALF-AN-HOUR DISCUSSIONS) RULE 74 (CALLING ATTENTION NOTICES); AND RULE 304 (MATTER OF PUBLIC IMPORTANCE) LISTED IN THE AGENDA AND ANSWERED/STATEMENTS MADE BY THE MINISTERS DURING THE PERIOD FROM 28-3-1990 TO 30-3-1990.

Sl. No.	Name of the Party	Starred Questions			No. of Written answers placed on the Table of the House (Unstarred)	S.N.Qs. answered	Half-an-hour discussions (Rule 70)	Calling Attentions discussed (Rule 74)	Notices under Rule 304 Raised
		Listed in the Agenda	Answered	Postponed					
1.	I.N.C. - I	15	11	4	9	--	--	3	1
2.	T.D.P.	9	7	2	5	1	--	--	1
3.	C.P.I.	1	1	--	--	--	--	--	1
4.	C.P.M.	3	2	1	--	--	--	--	1
5.	B.J.P.	3	2	1	--	--	--	--	1
6.	M.I.M.	--	--	--	--	--	--	--	--
7.	JANATADAL	3	3	--	--	--	--	--	--
8.	M.C.P.I.	--	--	--	--	--	--	1	--
9.	P.D.F.	3	2	1	6	--	--	--	--

1990–91 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

అభ్యర్థన నెం. xxiv – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం. xxv – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. xxvi – గిరిజన ఉప ప్రణాళిక
అభ్యర్థన నెం. xxvii – మహిళ, శిశు సంక్షేమంపై చర్చ

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, సాంఘిక సంక్షేమం క్రింద, హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులకు, మహిళలకు, అదే విధంగా బడుగు వర్గాల సంక్షేమం కొరకు పెట్టే బడ్జెటు ఎలొకేషన్సు చూస్తే సంతృప్తికరంగా లేవు. చాలా వరకు తగ్గినట్లుగా వున్నవి. అందుకని మా పార్టీ తరఫున సవరణ చేయడం లేదని తెలియజేస్తున్నాను. అయితే ప్రభుత్వానికి కొన్ని సూచనలు యివ్వదలచుకున్నాను. మొట్టమొదట విద్య గురించి మాట్లాడుతాను. మనము ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ యిస్తున్నాము. వారి కొరకు సంవత్సర ఆదాయము 12,000 రూపాయలు అని లిమిట్ పెట్టాము. ఎప్పటి నుండియో వున్న ఆ యిన్కం లిమిట్ అట్లాగే వుంది. ఈనాడు ఎవరండరు వుద్యోగము చేసేవారు కూడ 700, 900 రూపాయల జీతము తీసుకుంటున్నారు. వేయి రూపాయల పిల్లర కూడ తీసుకోవడం జరుగుతోంది. అలాంటప్పుడు వారి పిల్లలు ఎలిజిబుల్ కాని పరిస్థితి వుంది. కాబట్టి అలాంటి వారికి స్కాలర్‌షిప్స్ రావడానికిగాను, యిన్కం లిమిట్‌ను సంవత్సరానికి 12,000 రూపాయల నుండి సంవత్సరానికి 24,000 రూపాయలకు పెంచాలని గౌరవనీయ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా డేస్ స్కాలర్స్‌కు – థర్డ్ నుండి యైత్ స్టాండర్డ్ వరకు – 45 రూపాయల చొప్పున, 9 నుండి 10 వరకు 85 రూపాయల చొప్పున ఇస్తున్నాము. అది చాలా తక్కువ. దానిని ఎన్‌హాన్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. 3 నుండి 8 వరకు ప్రస్తుతం యిస్తున్న 45 రూపాయలను 100 రూపాయలకు, 9 నుండి 10 వరకు యిస్తున్న 85 రూపాయలను 200 రూపాయలకు పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మంత్రివర్యులకు తెలుపుతున్నాను. ఫస్ట్ క్లాసు, సెకండ్ క్లాసు పిల్లలకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్స్ అని 30 రూపాయల చొప్పున యిస్తున్నారు. దానిని, పలకల కొరకు, పుస్తకాల కొరకు అనుకున్నాము, తరువాత దానిని మార్చి బట్టలు యివ్వాలని అన్నారు. 30 రూపాయలతో రెండు డ్రెస్సులు యివ్వాలన్నారు. కాని ఆ డబ్బుతో ఒక డ్రెస్సు కూడ వస్తుందా అని అడుగుతున్నాను. దానికి కూడా ఆ అమౌంటు పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఇక హాస్టల్సు గురించి చెప్పవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కాస్ట్ వారి హాస్టల్సు 2,210 ఉన్నాయి. వాటిలో 2,26,390 మంది బోర్డర్సు ఉన్నారు. ఈ హాస్టల్సులో విద్యార్థులు ఎవరైతే ఉంటున్నారో వారికి బట్టల కోసం 200 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ 200 రూపాయలు చాలా తక్కువ. అది పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. మెడికల్ ఫెసిలిటీస్ కోసం 200 రూపాయలు ఒక్కొక్క హాస్టలుకు ఇస్తున్నాము, అది ఈ సంవత్సరం మంజూరు చేసామని మంత్రిగారు ఈ డిమాండులో చెప్పారు. 2,210 హాస్టల్సు ఉన్నాయి. ఒక్కొక్క హాస్టలుకు సంవత్సరానికి 200 రూపాయలు ఇస్తున్నారు. ఒక్కొక్క హాస్టలులో 100 మంది బోర్డర్సు ఉంటారు. 2,26,390 మంది ఉన్నటువంటి బోర్డర్సుకు సగటుగా

చూస్తే ఒక విద్యార్థికి 2 రూపాయలు అవుతుందన్న మాట· సంవత్సరానికి 200 రూపాయలు మెడికల్ ఫెసిలిటీస్‌కోసం శాంక్షను చేస్తున్నారంటే సంవత్సరానికి ఒక్కొక్క విద్యార్థికి 2 రూపాయలు చొప్పున ఇస్తున్నారన్నమాట· సంవత్సరం అంతా జబ్బు పడినా రెండు రూపాయలు మందులకు వాడాలి· బెరాల్గన్ టాబ్లెట్ 25 పైసలు ఉంటుంది· మంత్రిగారు డాక్టరు కూడా· వారికి నేను చెప్పవలసిన అవసరం లేదు· మందులకు ఎంత ఖర్చు అవుతుందో మంత్రిగారికి తెలుసు· ఒక హాస్టలుకు సంవత్సరానికి 200 రూపాయలు శాంక్షను చేస్తే అది ఏవిధంగా సరిపోతుందని అడుగుతున్నాను· అది సరిపోదు· అది కంటి తుడుపుగా ఇచ్చినట్టుగా ఉంటుంది కాని అది ఇచ్చినట్టు కాదని మనవిచేస్తున్నాను· ఈ హాస్టల్సులో ఉన్నటువంటి బోర్డరుస కోసం 200 రూపాయలు ఒక్కొక్క హాస్టలుకు ఇచ్చేదానికన్నా మీరు డాక్టరున్ను ఏర్పాటు చేయండి· ప్రతి డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో గవర్నమెంటు డాక్టరు ఉంటారు· ప్రయివేటు హెల్త్ సెంటర్సు ఉన్నాయి· అక్కడికి వారానికి ఒకసారి అయినా డాక్టరున్ను వెళ్లి విద్యార్థులను చూడమని చెప్పండి· వారం వారం వారికి మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది· మీరు వాటికి అయ్యే ఖర్చు కూడా భరించవలసిన బాధ్యత ఉంటుంది· అందుకోసం పూర్తిగా డాక్టర్ను ప్రతివారం కాకపోయినా 15 రోజులకు ఒకసారి అయినా వెళ్లి చూడవలసిన అవసరం, బాధ్యత ఉంది· మీరు ఆవిధంగా ఏర్పాటు చేయాలి· మెడికల్ ఫెసిలిటీస్ వారికి కలుగజేసి జబ్బులు జడినప్పుడు వారికి కావలసిన డైట్ కూడా ప్రత్యేకంగా ఇవ్వవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం మీద ఉంది· ఇది ఏమాత్రం సరిపోదని మనవిచేస్తున్నాను· ఈ సంవత్సరం 23 క్రొత్త హాస్టల్సు మంజూరు చేస్తున్నామని చెప్పారు· హాస్టల్సులో ప్రభుత్వం ఆశించినటువంటి ఫలితాలు సక్రమంగా కనిపించడం లేదు· భోజన విషయంలో కాని, ఎడ్యుకేషను విషయంలో కాని సక్రమమైన ఫలితాలు కనిపించడం లేదు అనే ఉద్దేశంతో ఈ హాస్టల్సుకు బదులుగా 1983-84వ సంవత్సరంలో రెసిడెన్షియల్ స్కూల్సు అనేటటువంటివి ఏర్పాటు చేయడం జరిగింది· ఆ సంవత్సరం ప్రతి జిల్లాలకు రెండు రెసిడెన్షియల్ స్కూల్సు చొప్పున ఇవ్వడం జరిగింది· ఒకటి బాలురకు, ఒకటి బాలికలకు చొప్పున 46 రెసిడెన్షియల్ స్కూల్సు ఇవ్వడం జరిగింది· ఆ తరువాత మళ్లీ రెండు సంవత్సరాల తరువాత 50 హాస్టల్సు మంజూరు అయితే హాస్టల్సుకు బదులుగా మళ్లీ ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూలు ఇచ్చాము గత ప్రభుత్వంలో· ఆవిధంగా 68 రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి రాష్ట్రంలో· మనం వారికి అందించాలనేటటువంటి ఎడ్యుకేషను సక్రమమైన రీతిలో అందుతుందనే ఉద్దేశంతో రెసిడెన్షియల్ స్కూల్సు ఏర్పాటు చేసాము· మీరు ఇప్పుడు 23 హాస్టల్సు ఏవైతే మంజూరు చేసారో వాటికి బదులుగా జిల్లాకు ఒక రెసిడెన్షియల్ స్కూలు చొప్పున మంజూరుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను· దానికి కొంత డబ్బు అదనంగా ఖర్చు అవుతుంది· అయినా వారికి ఇచ్చే విద్య సక్రమంగా వారికి అందాలంటే హాస్టల్సుకు బదులుగా ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూలు ఇవ్వడం మంచిదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఈ సందర్భంలో నేను హాస్టలు బిల్డింగ్సు గురించి కూడా చెప్పవలసిన అవసరం ఉంది· ఈ సంవత్సరం బాయిస్‌కు 200 లక్షలు, గరల్సుకు 300 లక్షలు ఇచ్చారు· అందులో 150 లక్షలు మాచింగు గ్రాంటు క్రింద్ర సెంట్రల్ గవర్నమెంటు నుంచి వస్తుంది· గరల్సు హాస్టల్సుకు అయితే ఒక కోటి 50 లక్షలు అంటే మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత ఫండు ఇస్తే అంత సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనకు గ్రాంటుగా వస్తుంది· ఆ విధంగా 3 కోట్ల రూపాయలు గరల్సు హాస్టల్సుకు, 2 కోట్ల రూపాయలు బాయిస్ హాస్టల్సుకు

ఉంటారు· మంచిదే, సంతోషమే కాని నేను ఒకటి తెలియజేస్తున్నాను· 1982వ సంవత్సరానికి – తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు 1604 హాస్టల్సు ఉంటే తెలుగుదేశం ప్రభుత్వంలో 2210 హాస్టల్సుకు మంజూరు చేసారు· హాస్టలు బిల్డింగ్సు గురించి ఆలోచిస్తే ఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని తెలుగుదేశం ప్రభుత్వానికి ముందు ఉన్న గవర్నమెంటు చేయలేకపోవడం విచారకరం· ఎప్పుడైతే మనం హాస్టల్సు 20 కాని 30. కాని, 100 కాని శాంక్షను చేసామో ఆ వెంటనే హాస్టలు బిల్డింగ్సుకు కూడా డబ్బు శాంక్షనుచేసి ఉంటే ఈ రోజున హాస్టలు బిల్డింగ్సు సమస్య ఇంత ఎక్కువగా ఉండే పరిస్థితికి లేకపోయి ఉండేది· హాస్టలు బిల్డింగ్సుకోసం అంతకుముందు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఖర్చు చేయనటువంటి పరిస్థితి ఉంది· వాటికి వారు బడ్జెటు ఎలోకేషన్సు ఎక్కువగా ఏర్పాటు చేయలేదు కనుక అప్పుడు బిల్డింగ్సు కనస్ట్రక్షను లేకుండా పోయింది· హాస్టలు బిల్డింగ్సు లేకపోవడంవల్ల వాటిని ప్రయివేటు బిల్డింగ్సులో ఏర్పాటు చేయడం జరిగింది· హైస్కూలు ఎక్కడ ఉంటే అక్కడ హాస్టలు బిల్డింగ్సు కూడా మంజూరు చేస్తే హాస్టలు బిల్డింగ్సు ఉంటాయి· ఆ హాస్టల్సుకు ప్రయివేటు బిల్డింగ్సు అద్దెకు తీసుకోవాలంటే దొరకని పరిస్థితి కూడా ఉండేది· మంచి బిల్డింగ్సు దొరకకపోవడంవల్ల ఆ విద్యార్థుల ఆరోగ్యం కూడా బాగుండదు· మనం ఎన్నో కేసులు చూశాము· అదే బిల్డింగ్సులో ఉండడంవల్ల అక్కడున్నటువంటి విద్యార్థులకు అన్ని ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయినటువంటి పరిస్థితి ఉంది· కృష్ణా జిల్లాలో తిరువూరు గ్రామంలో అప్పుడు ఒకసారి హాస్టలు అద్దె బిల్డింగులో ఉండడంవల్ల వారికి ఆ భోజనంలో ఫుడ్ పాయిజనింగు అనేది జరిగింది· గవర్నమెంటు తరఫున బిల్డింగ్సు కనస్ట్రక్షను చేసుకుంటే ఒక పద్ధతి ప్రకారం ఉంటాయి, బాగుంటాయి· అద్దె బిల్డింగ్సు తీసుకుంటే హ్యాబిట్సు ఉంటాయనే ఉద్దేశంతో నేను తెలియజేస్తున్నాను కాని నేను ఎవరినీ విమర్శించే ఉద్దేశంతో చెప్పడం లేదు· ఇప్పుడు 5 కోట్లు మంజూరు చేసారు· ఒక విషయం మంత్రిగారికి తెలియజేస్తాను· 1983-84, 1984-85, 1985-86 సంవత్సరాలలో ప్రతిసంవత్సరం 5 కోట్ల రూపాయల చొప్పున గత ప్రభుత్వంలో మంజూరుచేసి బిల్డింగ్సు కనస్ట్రక్షను చేయడం జరిగింది· ఈ సంవత్సరం ఇప్పుడు మీరు 5 కోట్లు ఇచ్చారు· అది ఇంకా ఎక్కువ ఇస్తే బాగుండేదని మనవిచేస్తున్నాను· రెసిడెన్షియల్ స్కూల్సు గురించి నేను ఇంతకుముందే చెప్పాను· మనరాష్ట్రంలో ఈ రెసిడెన్షియల్ స్కూల్సు 68 ఉన్నాయి· ఇప్పుడు కొత్తగా శాంక్షను చేసిన హాస్టల్సుకు బదులుగా ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూలు ఇస్తే బాగుంటుందని మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను· అలాగ కాదు· ఒక్కొక్క జిల్లాకు రెండేసి హాస్టల్సు చొప్పున ఇస్తామని అంటే నాకు అభ్యంతరం లేదు· తప్పకుండా ఇవ్వండి· ఒకటి గరల్సుకు, ఒకటి బాయిస్‌కు ఇస్తామని అంటే తప్పకుండా ఇవ్వండి· ఎడ్యుకేషను సక్రమంగా జరగాలని రెసిడెన్షియల్ స్కూల్సును ఏర్పాటు చేసాము· అలాగే జరుగుతున్నాయి· లేనిపోని అనుమానాలు సృష్టించడం లేదు నేను· నేను నిందించడం లేదు· ఇప్పుడు సభలో శ్రీకాకుళం శాసనసభ్యులు ఉన్నారు· మొన్న 10వ తరగతి ఎగ్జామినేషన్స్ జరుగుతూ ఉంటే అక్కడున్నటువంటి రెసిడెన్షియల్ స్కూలు స్టాఫ్ పర్సంటేజీ ఎక్కువ ఉండాలని, పాస్ అయ్యేటటువంటి విద్యార్థులు శాతం ఎక్కువ ఉండాలని విద్యార్థులకు కాపలు వారే అందించారట· స్కూల్సు వెళితే స్మెల్సు, స్మెల్సు అని అనేవారట· విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్ళినప్పుడు మీరెందుకు వచ్చి డిస్టర్బు చేస్తారు· వారు ఏదో ఎగ్జామినేషన్సు వ్రాసుకొంటున్నారని అన్నారట·

శ్రీమతి పి. శమంతకమణి:– అధ్యక్షా, ఈ సంవత్సరం ఇంతవరకు జరిగిన ఎస్.ఎస్.సి. ఎగ్జామినేషన్సులో క్వశ్చన్ పేపర్సు లీక్ అవుట్ కాకుండా, ఏవిధమైన కాపీలు జరుగకుండా, ఎటువంటి అభ్యంతరాలు లేకుండా సాఫీగా జరుగుతున్నాయని అందరూ అనుకొంటున్నారు. డిపార్టుమెంటువారు కాపీలు అందించారని చెప్పడం విద్యాశాఖను అవమానపరచినట్లుగా నేను అనుకొంటున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– గౌరవనీయులైన మంత్రిగారు చాలా ఆందోళన పడుతున్నారు. సంతోషమే. వారి ఆందోళనను అందరూ అర్థం చేసుకుంటారు కాని నేను అందుకే ముందే చెప్పాను. శ్రీకాకుళం శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారని చెప్పాను. సిన్నగాక మొన్న జరిగినటువంటి జనరల్ బాడీ సమావేశంలో డీప్ డిస్కషన్సు జరిగాయి. కలెక్టరుగారు ఒప్పుకున్నారు. ఆ రిపోర్టు మంత్రిగారు తెప్పించుకుంటే బాగుంటుందని నేను ఈ సందర్భంగా వారికి ఎడ్వయిజు ఇస్తున్నాను. వారి ఆందోళన అందరం అర్థం చేసుకున్నాం. కలెక్టర్ నుంచి రిపోర్టు తెప్పించుకోండి. కలక్టరేట్‌కు కంప్లయింట్స్ అందాయా లేదా రిపోర్టు తెప్పించుకోండి, బాగుంటుందని మనవి చేస్తున్నాను. దుప్పల వలస రెసిడెన్షియల్ స్కూల్, షేర్‌మహ్మద్‌పురం, ఎచ్చర్ల పరీక్షా కేంద్రాల్లో కాపీలు అందుతున్నాయనే కంప్లయింట్స్ వచ్చాయి. మంత్రి కలక్టర్ నుంచి రిపోర్టు తెప్పించుకుంటే బాగుంటుంది. లా గ్రాడ్యుయేట్స్‌కు తెలుగుదేశం ప్రభుత్వం స్థాయిఫండ్ మంజూరు చేసింది. ఆ సంఖ్యను ఎస్.సి.లకు 50 మందికి, బి.సి.లకు 50 మందికి, ఎస్.టి.లకు 10 మందికి పెంచాలని కోరుతున్నాను. ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ వారికి 20 మందికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. మొదటి సంవత్సరం రు. 300, రెండవ సంవత్సరం రు. 350, మూడవ సంవత్సరం రు. 400 లు ఇస్తున్నారు. ఎస్టాబ్లిష్‌మెంట్ ఛీజు, బుక్స్‌కు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. దానిని రు. 5000కు అయినా పెంచాలి. అట్లాగే మొదటి సంవత్సరం రు. 400, రెండవ సంవత్సరం రు. 450, మూడవ సంవత్సరం రు. 500లకు పెంచాలని కోరుతున్నాను. ఇళ్లస్థలాలకు 11 కోట్ల రూపాయలు ఇచ్చారు. సంతోషం. అప్పు చూసుకుంటే 20కోట్ల రూపాయల పెండింగులకు ఉంది. ఈ డబ్బులో అప్పు తీరుస్తారా, కొత్తవి ఇస్తారా మంత్రి చెప్పాలి. ఓల్డ్ ఏజ్ పెన్షన్ను క్రింద గత సంవత్సరం ఇచ్చినంతే ఈ సంవత్సరం కూడా ఇచ్చారు. ఎగ్రికల్చరల్ పెన్షన్ను క్రింద 1988–89లో 1648.99 లక్షలు, 1989–90లో 1700.00 లక్షలు ఇస్తే, 1990–91లో రు. 1300.00 లక్షలు ఇస్తున్నారు. అంటే కొత్తగా ఏమీ ఇవ్వడం లేదు. విడోస్ పెన్షన్ క్రింద 1988–89లో రు. 317.12 లక్షలు, 1989–90లో 325.00 లక్షలు ఇస్తే, ఈ సంవత్సరం కూడా రు. 325.00 లక్షలే ఇస్తున్నారు అంటే ఏమీ పెంచడం లేదు. విడోస్‌కు కూడా 65 సంవత్సరాల పై వారికిఇస్తాము, వేకెన్సీస్ ఉంటే ఇస్తాము అంటే ఎలా? 25 సంవత్సరాలకు, 30 సంవత్సరాలకు కూడా విడోస్ అయిన వారు ఉంటారు. వారికి కేటాయింపు పెంచకపోతే ఎలా? తప్పకుండా పెంచాలి. సంచార న్యాయస్థానాలు 17 ఉన్నాయి. ఎక్కడైనా కేసెస్ ఎక్కువ ఉంటే పెంచుతాము అన్నారు. వాటికి స్టాఫ్ తక్కువ ఉంది. మిగిలిన జిల్లాలలో కూడా సంచార న్యాయస్థానాలు పెట్టాలి. రిజర్వేషన్సు సక్రమంగా అమలు జరిగేట్లు చూడాలి. రిజర్వేషన్సు ఎవరికొరకైతే పెట్టామో వారికి సక్రమంగా ఇచ్చేట్లు చూడాలి. బోగస్ సర్టిఫికేట్స్ చాలా వస్తున్నాయి. వారిలో పెద్ద పెద్ద ఉద్యోగస్తులు కూడా ఉన్నారు. మంత్రి దృష్టికి కూడా ఆ కేసెస్ వెళ్ళి ఉంటాయి. వారిపైన ఏక్షన్ తీసుకోవాలి. వెంకటేశ్వర యూనివర్శిటీ, మహిళా యూనివర్శిటీలలో రిజర్వేషన్సు సక్రమంగా అమలు జరగలేదని డా. సుబ్బయ్యగారి అధ్యక్షతన వేసిన లెజిస్లేచర్ కమిటీ

రిపోర్టు ఇవ్వడం జరిగింది· వారిపైన మంత్రి ఏమీ చర్య తీసుకున్నారు చెప్పాలి· హౌసింగ్ విషయంలో – 1983 సంవత్సరానికి ముందు ఒక లక్షా 17 వేల, 762 ఇళ్లు మంజూరు అయితే ఒక లక్షా, 16 వేల 700 ఇళ్లు నిర్మించారు· 1983-84 నుంచి గత ప్రభుత్వంలో 9 లక్షల 58 వేల 943ఇళ్లు నిర్మించడం జరిగింది· అవి వందకి, వెయ్యికి కట్టిన ఇళ్లు కాదు – పక్కా ఇళ్లు కట్టించాము· అయిదు వేల రూపాయలతో, ఆరువేల రూపాయలతో కట్టించాము· ఒక లక్షా 16 వేల 700 ఇళ్లు 1983కి ముందు కట్టిన ఇళ్లుగాక మంజూర్నె కట్టనివి బ్యాక్ లాగ్ ఉంటే అవి తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించడం జరిగింది· అట్లాగే ఇప్పుడు మంజూరు అయిన వాటిలో బ్యాక్‌లాగ్ ఇళ్లు నిర్మించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉంది· ఈ సంవత్సరం కేవలం 75 వేల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు· అందులో సెమి పర్మెనెంట్, పర్మెనెంట్ ఎన్ని లీసు చెప్పారు· మేము చిత్తశుద్ధితో 1983లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బ్యాక్‌లాగ్ పూర్తి చేశాము· కొత్త ఇళ్లు నిర్మించాము· మీరు కూడా చిత్తశుద్ధి చూపించి బ్యాక్‌లాగ్ పూర్తిచేసి, కొత్త ఇళ్లు నిర్మిస్తారా? ఇది మీకు మీకు సంబంధించిన ఘర్షణ· సంఘర్షణ కాబట్టి జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను· వారు బ్యాంకులలో డబ్బు కట్టియున్నారు· బడుగు వర్గాల ప్రజల సంక్షేమంకోసం మీకు చిత్తశుద్ధి ఉంటే ముందు ఆ బ్యాక్‌లాగ్ పూర్తిచేసి కొత్త ఇళ్లు నిర్మించాలని కోరుతున్నాను· వికలాంగులకు ఆశ్రమ పాఠశాలలకొరకు 1989-90లో 31 లక్షల రూపాయలు మంజూరు చేస్తే ఈ సంవత్సరం 12 లక్షల రూపాయలు మాత్రమే మంజూరు చేశారు· వికలాంగుల అభివృద్ధికోసం వికలాంగుల ఆర్థికసంస్థకు 1989-90లో రు· 25 లక్షలు మంజూరు చేస్తే ఈ సంవత్సరం ఏమీ ఇవ్వలేదు· 1983లో వీరికొరకు ప్రత్యేకంగా ఒక డిపార్టుమెంటు ఏర్పాటుచేసి గోపాలశాస్త్రిగారిని డైరెక్టర్‌గా నియమించడం జరిగింది· మీరు దీనికి ఫండ్స్ కేటాయించకపోవడం వల్ల దీనిని వైండప్ చేయబోతున్నారా అనే అనుమానం నాకు వస్తున్నది· కనుక ఈ విషయం వివరించాల్సిందిగా మంత్రిని కోరుతున్నాను· ప్రతిచోట కేటాయింపులు తక్కువ చేసిన పరిస్థితి ఉంది· అందువల్ల మాకు చాలా అనుమానాలు వస్తున్నాయి· అవి లేకుండా చేయవలసిన బాధ్యత మీకు ఉంది· అంతేకాకుండా ఎస్·టి·,ల గురించి చెబితే అక్కడ అన్ని గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ కావాలి· ఎస్·టి· ఏరియాలో ఎలక్ట్రిపికేషన్ యెట్లా ఉన్నది వేరే చెప్పవలసిన అవసరం లేదు· అక్కడ ఊర్లోనే కాదు· ఆశ్రమ పాఠశాలల్లో కూడా ఎలక్ట్రిఫికేషన్ యివ్వవలసిన అవసరం ఉంది· ఎస్·టి·లకు కాని, ఎస్·సి·లకు కాని యింకా యెవరికయినా కాని తరచు యెక్కడయితే హాస్టింగ్ కాలనీలు నిర్మిస్తున్నామో ఆ విధంగా నిర్మించిన ప్రతిచోటా ఎలక్ట్రిఫికేషన్ యివ్వాలి· ఇక రెసిడెన్షియల్ స్కూల్స్ విషయానికి వస్తే వీటిని అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కాలేజెస్ యేర్పాటు చేసినారు· ఆ విధంగా చేస్తే ఎడ్యుకేషన్ సిస్టమ్ బాగా వుంటుంది· మహిళా సంక్షేమం గురించి చెబితే, మంత్రివర్యులు యీ సంక్షేమం గురించి ఆందోళన చెందుతున్నారు· వీరికి సంక్షేమం చేయాలనే అనుకుంటున్నారు· సంతోషమే· మేము కూడా చేయాలనే చెబుతున్నాము· కాని మహిళా సంక్షేమానికి ఫండ్స్ తక్కువ యిచ్చి సంక్షేమం యే విధంగా చేస్తారో అర్థం కావడం లేదు· ఈ మొబైల్ క్రెషెస్ గత ప్రభుత్వం 1985-86లో మంజూరు చేసింది· అప్పుడు వీటిని 16 స్టార్ట్ చేసినారు· ఇప్పటివరకు వాటిని 44 చేశారు· ఎక్కడయితే లేడీస్ వర్కర్స్ ఉంటారో అక్కడ వీటిని అధికంగా మంజూరు చేయాలి· ఆంధ్రప్రదేశ్ జాతీయ బాలల నిధి ఒకటి ఉంది· దీనిలో ప్రతి విద్యార్థి దగ్గర ఒక్కొక్క

రూపాయి చొప్పున 1979లో వసూలు చేసినారు· ఆ డబ్బు రూ· 60,97,220 లు ఉంది· దానిలో కొంత డబ్బు ఆగష్టు 15న కాని రిపబ్లిక్ డే న కాని పిల్లలకు పిప్పర్‌మెంట్లు పంచి పెట్టడానికి ఖర్చు చేయడం జరుగుతూ ఉండేది· దానికి అయిన ఖర్చు యెంత, మిగిలినది దేనికి ఖర్చు చేస్తున్నారు తెలియని పరిస్థితి ఉంది· ఈ బాలల సదనాలు ఉన్నాయి· వీటికి పక్కా యిళ్లు నిర్మానం చేయాలని 1984లో· ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది· ఆ బాలల నిధి యేడ్నెతే ఉందో దీనినుంచి వీటికి యెన్ని టిల్డింగ్స్ కట్టించినారు? ఎంత ఖర్చు అయింది? ఇంకా యెంత మిగిలింది తెలియజేయాలి· తర్వాత బోగస్స్ గురించి సర్వే చేయడం జరిగింది· తమరు ప్రతిసారీ అసంబ్లీలో ఉండడం జరిగింది· ఈ బిల్లుకు అమెండుమెంటు తీసుకోవడం జరిగింది· 1988-89లో మనరాష్ట్రంలో 16,887 దాకా బోగస్స్ ఉన్నారని సర్వేలో తేలింది· దీనికి 1988-89లో రూ· 50 లక్షలు మంజూరు చేసినాము· అట్లాగే 1989-90లో రూ· 50 లక్షలు మంజూరు చేసినాము· వుమెన్ వెల్‌ఫేర్‌కు మంజూరు చేసిన డబ్బు సోషల్‌వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఖర్చు చేయడానికి ఏర్పాటు చేసినాము· ఈ సంవత్సరం దానిని రూ· 36·8 లక్షలకు తగ్గించడం జరిగింది· అసలు బోగస్స్ పునరావాసం కోసం వారు రావాసంకోసం వారికి కట్టిన యిండ్లలో వారు ఉండడానికి యిష్టపడని పరిస్థితులలో మంజూరు చేసింది తక్కువ ఖర్చు చేస్తే వారి ఆర్థికాభివృద్ధి యే విధంగా చేస్తాము; కనుక ఆర్థికాభివృద్ధికి యింత డబ్బు మంజూరు చేసి ఫలానా ప్రోగ్రామ్ టేకప్ చేస్తామని చెబితే బాగుంటుంది· ఒక విషయం చెప్పాలి· ఈనాడు రాష్ట్రంలో మహిళలపైన, హరిజనులపైన, గిరిజనులపైన అత్యాచారాలు విపరీతంగా జరుగుతున్నాయి· మనము వెల్‌ఫేర్ స్కీమ్స్‌యేమో చేస్తున్నామని, చేయ బోతున్నామని చెబుతున్నారు· వీరికి రక్షణ లేకుండా ఉంది· వారికి రక్షణ కల్పించాలి· సిన్న మొన్న జరిగిన సంఘటన బడాయిగడ్డ కాని నీరుకొండ కాని ఆదిలాబాద్ జిల్లాలో చూస్తే స్త్రీ యేవిధంగా హింసకు గురి కాబడినదో చెబుతున్నాను· వీన్ని ఆత్మకూరులో కాని నగరిలో కాని అక్కడ ఎటువంటి సంఘటనలు జరిగినాయో అటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత యీ ప్రభుత్వంమీద ఉంది· ఇటువంటి సంఘటనలు జరిగితే గత ప్రభుత్వంలో అక్కడ ఏమి జరిగినది చూడడానికి అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులు, హరిజన శాసనసభ్యులు వెళ్లడం జరిగింది· ఈనాడు ఎక్కడ యిటువంటి సంఘటన జరిగినా దీనిని మేము ఖండిస్తున్నాము· ముఖ్యమంత్రి వెళ్లరు, మంత్రులు వెళ్లరు, ఆ శాఖకు చెందిన మంత్రులు వెళ్లరు· ఇటువంటి పరిస్థితి ఉండి యిక్కడ అసెంబ్లీలో డబాయించి మాట్లాడితే ఎట్లా ఉంటుందో అర్థం కాని పరిస్థితి ఉంది· పార్టీకి అతీతంగా ఉండి బాధ్యతా యుతంగా మేము చేసిన సూచనలు అమలుచేయాలని కోరుతున్నాను·

* శ్రీ డి· కిరణ్‌కుమార్ (అచ్చంపేట):- అధ్యక్షా, 1990-1991 బడ్జెటులో అంతర్భాగం అయిన సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మహిళా సంక్షేమం డిమాండ్సు యేవ్నెతే ప్రవేశపెట్టినారో అది ప్రజలకు అవసరం అయిన అభ్యుదయకరమ్నెన ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పెట్టడం జరిగింది· ఇంకా ఉదాత్తమ్నెన ప్రజాసంక్షేమం ముఖ్యంగా తరతరాలుగా యీ సమాజానికి దూరంగా విసరి వేయబడిన ఒక మనిసి బడ్జెటును తేవలసిన అవసరం ఉంది· చెడిపోయిన సంస్కారం వేతికి వచ్చినందువల్ల కావలసినంత డబ్బు వెచ్చించకపోవడం చూస్తూ ఉంటే కొంతబాధగా ఉంది· ముఖ్యంగా హాస్టల్స్ గురించి యింతకుముందు మంత్రిగా ఉన్న గౌరవమంత్రులు చెబుతూ యిపి అప్పుడు 16 ఉంటే వీటిని 2000లు దాకా చేసినామని చెప్పినారు· ఆ పరిస్థితి

తలమకుంటే ఈనాడు లెక్కలు ఉన్నాయి· ఇందులో యీ 7 సంవత్సరములలో 60 వేలమంది విద్యార్థులకు హాస్టల్స్‌లో సీటు దొరకని దురదృష్టకర పరిస్థితి కలిగించింది· ఇప్పుడు వీరికి యిస్తున్న రూ· 120 లను యీ ప్రభుత్వం పెంచడానికి ప్రయత్నం చేసింది· అది సరిపోదు· ఇంకా దీనిని పెంచవలసిన అవసరం ఉంది ఈ రూ· 120 లు మీద రూ· 30, 40లు పెంచడానికి యేడ్నెతే ప్రయత్నం చేస్తున్నదో అది సరిపోదు· ఈ కాలేజీ విద్యార్థులకు యిప్పుడు ధరల పెరుగుదలకు అనుగుణ్యంగా యింకా ఎక్కువ పెంచాలి· ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా కొంత యిబ్బంది అయినా అనవసరమైన ఖర్చులు చేసి మిగిలిన వాటికి తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది· అట్లా కాకుండా యిక ముందు దానిని కొంత పెంచడానికి అవకాశం ఉండాలని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను· యికపోతే, ఇంజనీరింగు కోర్సుకు, డాక్టరు కోర్సుకు సంబంధించిన హరిజన, గిరిజన విద్యార్థులకు పుస్తకాలు నిమిత్తం డబ్బు యిస్తున్నారు· ప్రస్తుతం యిస్తున్నటువంటి డబ్బు 1500 రూపాయలు చాలడం లేదు· ఈ రోజున కాగితం ధర పెరిగింది· పుస్తకాలు ధర దానిని బట్టి ధర పెరిగింది· ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వారికిచ్చే డబ్బు 5000 రూపాయలు వరకు పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· దీనిని గురించి ఈ ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచన చేయవలసిందిగా సూచిస్తున్నాను· హాస్టలు నిర్వహణ విషయంలోమాత్రం చాలా లోపభూయిష్టంగా ఉంది అనీ యింతకు ముందు మాట్లాడిన గౌరవసభ్యురాలు మాజీమంత్రి శ్రీమతి కె· ప్రతిభా భారతిగారు చెప్పారు· సరియైన వసతులు లేవని, నానా యిబ్బందులు పడుతున్నారని, కరెంటు సరిగా ఉండడము లేదని, నానా దుర్భర పరిస్థితులు పడుతున్నారని నేను కూడా యీ సందర్భంగా గుర్తుచేస్తున్నాను· ఆ హాస్టల్స్, నిర్వహణ విషయంలో ఆ హాస్టల్స్ ఈ ప్రభుత్వం బాగు చేయడానికి ప్రయత్నం చేయాలని, దానిగురించి శ్రద్ధాసక్తులు, అనురక్తి పెంచుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను· .యిది వరకటి ప్రభుత్వం పక్కా యిళ్ళు నిర్మాణము చాలా యిండ్ల నిర్మాణము చేసినామని చెబుతున్నారు· కాని ఒక పద్ధతి అంటూ లేకుండా, ఒక నియమం అంటూ లేకుండా పప్పు చొక్కాలేసుకున్నవారికి ప్రయారిటీ యిచ్చి ఒకటి నుంచి 11 ఉంటే దానిని ఫాలో కాకుండా పప్పు చొక్కా వారి గురించి 10వ వారికి ప్రయారిటీ ఇచ్చిన కేసులు ఎన్నో ఉన్నాయి· హౌసింగు కాలనీలు ఒక దాని తరువాత ఒకటి కట్టవలసి ఉంటే ఆ విధంగా ఫాలో కాకుండా, అశ్రితపక్షపాతం, బంధుప్రీతి చూపించుకుంటూ పప్పు చొక్కావారికే కంట్రాక్టు యిస్తూ, హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు యిండ్ల నిర్మాణము విషయంలో చాలా అన్యాయం చేసినారు కాబట్టి ఉద్యోగాలలో ఏవిధంగా బాక్‌లాగ్ ఉంటే సరిచేస్తున్నారో ఆ విధంగా యిండ్ల నిర్మాణములో కూడా వీరందరికి ఉన్నటువంటి బ్యాక్‌లాగ్ ప్రకారం మరల వీరికి యిండ్లు కట్టించవలసిన అవసరం ఉంది· కేంద్రప్రభుత్వం పెట్టినటువంటి 18,000 రూపాయలు ఆదాయం పరిమితి మన రాష్ట్రప్రభుత్వం కూడా విధిస్తే బాగుంటుంది· కాని రాష్ట్రప్రభుత్వం ఆదాయ పరిమితి 9,000 రూపాయలే ఉంచింది· యిది చాలా లోపభూయిష్టంగా ఉంది· యింతకు ముందున్నటువంటి ముఖ్యమంత్రిగారు కేంద్రము మిథ్య అని చెబుతూ ఉండేవారు· అందువలనే వారు ఆ విధంగా 9000 రూపాయలు ఏమో· యిప్పటి ప్రభుత్వం కేంద్రప్రభుత్వం పెట్టిన 18,000 రూపాయలు లిమిట్ రాష్ట్రప్రభుత్వం కూడా పెట్టాలని కోరుతున్నాను· హరిజనులపైన, గిరిజనులపైన, స్త్రీల పైన అత్యాచారాలు జరుగుతున్నాయి· ఈ మధ్యన ఈ అత్యాచారాలు ఇంకా పెరిగినవి· దీనిమీద ముఖ్యమంత్రిగారు కఠినమైన చర్యలు తీసుకుంటామని అసెంబ్లీలో చెప్పడం

జరిగింది. ఈవాళ మొదలు కాలేదు. గత అయిదు సంవత్సరాల క్రితము అసెంబ్లీ క్వార్టర్సులోనే ఈ అత్యాచారము మొదలు అయినది. దీనికి మొదటి అక్కడ ప్రారంభోత్సవము జరిగింది. ఆ రోజున గౌరవనీయులైన శాసనసభ్యులు దీనికి ప్రారంభోత్సవం చేశారో తలుచుకుంటే అది ఎంత సిగ్గుచేటు పనో ఆలోచించాలని కోరుతున్నాను. దానిపై అప్పటి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? కదిరికుప్పం, నీరుకొండ, కారంచేడు మొదలైన సంఘటన పట్ల విచారణ సంఘాలను వేశారు అప్పట్లో. ఈ రోజుకు కూడా ఆ విచారణ సంఘాలు యిచ్చిన రిపోర్టులు వెలుగు చూడలేదు. భావితరాల వారు చదువుకోవడానికి వాటిని అట్లాగే మహానాడు ఉత్సవాల సందర్భంలో దీనిని మరుగుపరిచినారు. యిట్లాంటివి వెలుగు చూడనివి యింకా ఎన్నో ఉన్నాయి. కుగ్రామాలలో యింకా యిప్పటికీ అనేక దాడులు జరుగుతూనే ఉన్నవి. సివిల్ రైట్స్ ఏక్టు చాలా లోపభూయిష్టంగా ఉండడము వలన దోషులు శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు కాబట్టి ఆ చట్టాన్ని సరిచేసి దోషులకు శిక్ష పడేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. గిరిజనులు పరిస్థితి చూస్తే – అక్కడ గ్రామాలలో ఎక్సైజు అధికారులు, ఫారెస్టు అధికారులు అంతా కలిసి వారిని దోచుకుంటున్న సంగతి మనకందరికీ తెలుసు. వారిని ఎక్స్‌ప్లాయిటేషను చేయడం వలన రాష్ట్రములో ఏజన్సీ ఏరియాలో, గిరిజన ప్రాంతములో రాడికల్స్ ప్రాబల్యము ఎక్కువ అయినదని యీ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. వారిని గత అయిదారు సంవత్సరాలుగా అధికారులు ఎక్స్‌ప్లాయిటేషను చేస్తున్న సంగతి యీ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గిరిజన కార్పొరేషను నుంచి ఒకేసారి బియ్యం, చింతపండు, పప్పులు కొనేయడం జరిగింది. 10 నెలలకు సరిపడ్డ సరుకు కొన్నటువంటిది ఎక్కడ దాచడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయి. అందువలన బియ్యం పుచ్చిపోయి, పప్పులు పాడైపోయి, చింతపండు చెడిపోవడం జరుగుతున్నది. చెడిపోయిన ఆహారపదార్థాలు తిని హాస్టలు విద్యార్థులు అనారోగ్యమునకు గురి అవుతున్నారు. ఈ విధముగా గత ప్రభుత్వము చేసిన పొరపాటు వలన బియ్యం చెడిపోకుండా, చింతపండు, పప్పులు మురుగు పోకుండా జాగ్రత్తగా కాపాడవలసిన బాధ్యత, ప్రయత్నం ఈ ప్రభుత్వము తీసుకోవాలని కోరుతున్నాను. హాస్టల్సుకు మంచి సరుకు సరఫరా చేస్తామన్నారు కాని యింతవరకు రెండు నెలలైనా కొత్త సరుకు రాలేదు. దయచేసి విద్యార్థుల సంక్షేమం కోర్నైనా పాడైపోయిన బియ్యము వాడకుండా, పురుగులు పట్టిన పప్పులు వాడకుండా, చెడిపోయిన చింతపండు వాడకుండా వాటిని మార్చి వేసి వేరే మంచి సరుకును ఈ ప్రభుత్వము వెంటనే సప్లయి చేయవలసిందిగా, ఆ విధమైన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము అన్ని విధాలా హరిజన, గిరిజన, వీకరు సెక్షను పట్ల శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది. దామాషా రీత్యా చూసినట్లయితే యింకా ఫండ్సు పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వీరి మీద ఎట్రాసిటీస్ యింకా కొనసాగుతూనే ఉన్నాయి. హరిజనులపైన, గిరిజనులపైన, స్త్రీలపైన అత్యాచారాలు యింకా కొనసాగుతూనే ఉన్నాయి. కొల్లాపూరు మండలం అయ్యవారిపల్లె గ్రామంలో హరిజనుల మీద దాడి జరిగినది ఈ మధ్యనే. వారిమీద దాడులు గురించి కేసులు పెట్టినా – యింతవరకు వారు యఫ్.ఐ.ఆర్. కూడా దాఖలు చేయలేదు అంటే పోలీసుల అలసత్వము చూసినట్లయితే ఎంతో బాధ కలుగుతుంది. గత అయిదారు సంవత్సరాలుగా హరిజనులు, గిరిజనుల ఉద్యోగాల నియామకాలు సరిగా జరుగలేదు. కమ్యూనల్ జి.ఓ. సరిగా అమలు చేయడం లేదు. ఆర్.బి.సి.లో రేజనల్ మేనేజరు కావలసిన వ్యక్తి – దాదాపు అతనికి జనరల్‌లో ప్రమోషను రావాలి. దురుద్దేశపూర్వకంగా అతనికి ప్రమోషను యివ్వకుండా వేరే వ్యక్తికి

ఒ·సి·కి చెందినటువంటి వానికి ప్రమోషను యివ్వడం జరిగింది· అతను ట్రిబ్యునల్‌కు వెళ్ళాడు· ఆర్·బి·సి·సి కౌంటరు వేయమని అడిగారు ట్రిబ్యునల్ వారు· వారు చెప్పినది ఫలానా వ్యక్తికి కొన్ని పరిస్థితులలో ప్రమోషను యివ్వలేదు అని కౌంటరులో చెప్పారు· అది యిప్పటికే రెక్టిఫై కాలేదు· కోటేశ్వరరావుకు యిప్పటికి ప్రమోషను యివ్వలేదు· వీకరు సెక్షన్ను మీద ఉత్తినే కక్ష సాధించే యీ విధానాలను రద్దు చేయాలి· బోగస్ సర్టిఫికేట్స్ తీసుకుని చాలామంది హరిజనులు, గిరిజనులు ఉద్యోగాలు సంపాదించుతున్నారు· కొండారెడ్డి, కొండకాపు అని, హరిజనుల పేరు మీద వేరే సర్టిఫికేట్స్ పుట్టించి బోగస్ సర్టిఫికేట్స్‌తో ఉద్యోగాలు సంపాదించుతున్నారు· బోగస్ సర్టిఫికేట్స్ వ్యవహారం అరికట్ట వలసిన అగత్యము ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను· యిక స్త్రీల సంక్షేమానికి వెళ్ళితే గత ఆరు సంవత్సరాలుగా ఏవేవో కార్యక్రమాలు తీసుకున్నామని చెప్పడం తప్ప, ముఖ్యంగా స్త్రీల సంక్షేమం గురించి తెలుగు ప్రాంగణాలు తప్ప మరేమీ కార్యక్రమాలు చేయలేదు· మండల స్థాయిలో స్త్రీల గురించి ఉన్నటువంటి అనేక కార్యక్రమాలు రద్దు చేసిన విషయం ఎంతో దురదృష్టకరమైన విషయం యీ సందర్భంగా గుర్తు చేస్తున్నాను· ఐ·సి·యస్· ప్రాజెక్టులు ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వము కొన్ని ప్రాజెక్టులు మంజూరు చేస్తూ వోకూ ఉంటే – రాష్ట్ర ప్రభుత్వము కొంత వాటా యివ్వాలి· రెండూ కలిపి చేయాలి· అటువంటిది పెంచినప్పుడల్లా గత ప్రాజెక్టులోని సిబ్బందిలోని ఒకరిద్దరు సిబ్బందిని కొత్త చోటకు తరలించి కార్యక్రమాలు నడిపిస్తున్నారు· ముఖ్యంగా ఇమ్యునైజేషన్ చేయటానికి, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడడానికి మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకుంటే, అసలు దానిలో తిరుపతిలో మంగలి వారు అక్కడక్కడ కొంచెము చేసి వదలి పెట్టినట్లుగా, అక్కడక్కడ ఈ కార్యక్రమాలను పెట్టి, మూసివేయకుండా, తాళాలు వేసి, ఆ కార్యక్రమాన్ని నడిపిస్తూ వున్నారంటే ఈ విషయంలో మహిళా సంక్షేమానికి సంబంధించి గత ప్రభుత్వానికి ఎంత ఇది వుందో దయచేసి – ఈ సందర్భంగా ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే, ఐ·సి·డి·ఎస్· ప్రాజెక్టులను సక్రమంగా నడపడానికి సక్రమమైన కార్యక్రమాన్ని తీసుకోవలెనని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎం·బి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా, నాకంటే ముందుగా మాట్లాడిన మాజీ పెసిడెంట్ వారు విమర్శించినటువంటి అలాంటి డిస్‌ఫ్యూట్స్‌లోకి నేను దిగను· ఈ రాష్ట్రములో వున్న హరిజన, గిరిజన వర్గాల యొక్క దౌర్భాగ్య పరిస్థితిని వివరిస్తూ, దానిని సెట్‌రైట్ చేయడానికి ప్రభుత్వమే ఇంప్లిమెంట్ చేయడానికి కావలసిన సలహాలను ఇవ్వదలచాను·

ఈ బడ్జెటులో సాంఘిక సంక్షేమ శాఖకు, గిరిజన సంక్షేమ శాఖకు పెనుకబడిన వర్గాలకు, అట్లాగే స్త్రీ సంక్షేమ శాఖకు కేటాయించిన కేటాయింపులు ఎట్లా వున్నాయంటే, చెప్పడమేమో బ్రహ్మాండంగా వున్నాయి· 'పిట్ట కొంచెము కూత ఘనం' అన్నట్లుగా, ఏదో ఒక సబ్జక్ట్ ఏరియాలో మాత్రం కాస్త ఎక్కువగా ఇచ్చారు· మిగతా అన్ని కేటాయింపులు తక్కువగా కేటాయించి, మాకిచ్చిన డిమాండ్సు బుక్‌లో బ్రహ్మాండంగా కోతలు, కూతలు వున్నాయి; అవి నేను మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను· దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన నాటి నుండి, హరిజన, గిరిజన వెనుక వర్గాల వారు వొంటిమీద మంచి బట్ట కట్టుకునే పరిస్థితి లేకుండా వింపిరి గోచి పెట్టుకొనే దౌర్భాగ్య పరిస్థితిలో వున్న వారికి అట్లాగే పట్టణాలలో అనేక వేల కూలి చేసుకొని రోడ్ల పైన కాపురాలు చేసే ప్రజానీకానికి

ఉపయోగకరంగా వుండేట్లు ఈ బడ్జెటు లేదని మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను· ఈ విధంగా ఏదో కాస్త కేటాయింపు చేసి, బ్రిహ్మాండంగా చెప్పినందుకు నా పార్టీ తరపున బలపరిచినా, బలపరచకపోయినా మీకు మెజారిటీ వుంది· పాస్ చేసుకొంటారు· ఏదో లేనత్త కంటే గుడ్డి అత్త నయం అన్నట్లుగా నేను బలపరచవలసిన పరిస్థితి వచ్చింది·

బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాల కేటాయింపు చూస్తే, గత ప్రభుత్వము బ్యాన్ చేసింది, ఆ బ్యాన్‌ని మేము రద్దు చేశామని చెప్పి, వచ్చీ రాగానే రద్దు చేశారు· పత్రికా ముఖంగా మా పార్టీ హర్షించింది· ఈ ప్రభుత్వానికి ఈ సభ ద్వారా అభినందన తెలియ జేస్తున్నాను· కానీ ఇచ్చిన ఇండ్ల స్థలాల కేటాయింపులు పాత బాకీ 20 కోట్ల పైగా వున్న దాన్ని తీర్చే పరిస్థితి లేకుండా, సగము బాకీనే మీరు తీర్చుతున్నారు· అది ఇండ్ల స్థలాల పరిస్థితి· హరిజనులకు ఒక్క బెత్తెడు లేదా గజం కూడా స్థలం ఇప్పించలేరని ఈ బడ్జెటు ద్వారా తేలతెల్లమవుతున్నది· ఇండ్ల స్థలాల గురించి ఆర్థిక శాఖ మంత్రిగారు బ్రిహ్మాండంగా ఇందులో చెప్పారు· ఈ డిమాండులో కూడా వుంది గతములో కట్టని వాళ్ళు వాపసు ఇస్తే తప్ప, ఇండ్లు కేటాయించలేమని అన్నారు· ఇది ఇండ్లకు సంబంధించిన పరిస్థితి·

సాంఘిక భద్రత, పెన్షన్ దీనిలో ఎట్లా వుందంటే, అనాధలైన వృద్ధులకు వేద పితంతువులకు అలాగే 60 సంవత్సరాలు నిండిన భూమిలేని వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ముందుగా వృద్ధుల గురించి ఒక మాట చెబుతాను· కానో, కూనో నడవగలిగి ఫోటోస్ తీసి, ఎం·ఆర్·ఓ· ఆఫీసుకు అప్లయి చేస్తే, అతను కాటికి వేదవరకు మీ పెన్షన్ రాదు· వంద రూపాయలు కడితే పది రూపాయలు రావడం లేదు· పది రూపాయలు కడితే రూపాయ రావడం లేదు· ఈ విధంగా బ్రిహ్మాండంగా వేస్తున్నామని చెప్పి, వృద్ధాప్య పెన్షన్ 89-90లో 732 లక్షలు కేటాయిస్తే మీరు ఇస్తే 734 లక్షలు అంటే 2 లక్షలు మాత్రమే పెంచి, బ్రిహ్మాండంగా చేశామని అన్నారు· వితంతువుల పెన్షన్ గత బడ్జెటులో 89-90లో 54,500 మంది వేద వితంతువులకు 325 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరము మక్కీకి మక్కి ఆ ప్రభుత్వము ఎట్లా చేసిందో మీరు అట్లాగే చేశారు· ఒక్క పైసా కూడా వితంతువులకు పెంచలేదు· అంటే రాష్ట్రములో సంవత్సర కాలములో వితంతువులు కాలేదనియా? మేము నమ్మాలా? మీ బడ్జెటులో భూమిలేని వ్యవసాయ కూలీల గతి కూడా అదేవిధంగా వుంది· 89-90 బడ్జెటులో 64,400 మందికి 1,733 లక్షలు కేటాయిస్తే, 90-91 నుంచి సోషల్ వెల్‌ఫేర్ డిమాండు నుండి పిల్లి గవ్వ కూడా పెంచలేదు· ఇది హరిజన గిరిజనుల కేటాయింపులు·

శ్రీ కె· రోశయ్య:- గౌరవ సభ్యులకు ఒక మాట మనవి చేయాలి· వితంతువులకు ఒక్క రూపాయి కూడా పెంచకపోవడంలో ప్రధాన ఉద్దేశము వితంతువుల సంఖ్య పెరగ కూడదని, సాధ్యమైనంతవరకు తగ్గాలనేది మా కోరిక· పునిస్త్రీలుగానే వుండాలనేదే మా కోరిక·

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఆశ వేరు, ఆచరణ వేరు·····

శ్రీ ఎం·బి· చౌహాన్:- మీరు ఇచ్చింది 30-50 రూపాయలే ఇస్తున్నారు· ఈనాటి మార్కెటు రేట్లు ఎట్లా వున్నాయి? వున్న మార్కెట్ రేటును బట్టి అయినా రూ· 30లను

60 రూపాయలకు పెంచడానికి – కాస్త మీరు అనుభవజ్ఞులు అందువల్ల నా ప్రశ్నకు సమాధానాలు చెప్పారు· ఆర్థిక శాఖ మంత్రిగారు ఈ సభకు ప్రవేశపెట్టిన బడ్జెటు డిమాండ్సులో ఈ బుక్‌లెట్‌లో చూపిన మెదక్ జిల్లాలోని అతినూరు అనే చోట ఒక పారిశ్రామిక శిక్షణా సంస్థను మంజూరు చేయడం జరిగిందని, 89–90లో మంజూరు చేసిన దానికి 2 కోట్ల రూపాయలు కేటాయించామని ఆర్థిక శాఖ మంత్రిగారు అన్నారు· సంబర పడ్డాము· అయితే ఈ సోషల్ వెల్‌ఫేర్ బుక్‌లెట్‌లో చూస్తే, దాన్ని 150 లక్షలకు కుదించారు· మరి ఎలా కత్తిరించారో ఏమో అది అర్థం కావడం లేదు· లేక ప్రింటింగ్ తప్పు వుందా? ఒక వేల మొన్న మార్చి 16న పెట్టిన ఈ బడ్జెటులో 2 కోట్ల రూపాయలని చెప్పి, ఈవాళ పెట్టే సోషల్ వెల్‌ఫేర్ డిమాండులో 50 లక్షలు కత్తిరించారు· కత్తిరించారా లేక గల్లంతు అయ్యాయా? పాపం, సోషల్ వెల్‌ఫేర్ మంత్రి వారేమో డాక్టరమ్మ గారు, వారు కొత్త· ఫయినాన్స్ మినిస్టరుగారు వారిచ్చిన కేటాయింపును సక్రమంగా ఈ బుక్‌లెట్‌లోకి ఎక్కిందా లేదా వారు మాచారో లేదో – నేను ఆరోపణ చేయటం కాదు మన శాఖకు 50 లక్షలు ఆర్థిక శాఖ మంత్రివర్యులు కట్ చేశారు కాబట్టి దాన్ని మీరు సాధించి ఇస్తారా అని? లేదా సమాధానము చెప్పేటప్పుడు చెప్పాలని కోరుతున్నాను·

హాస్టల్సు గురించి నాకంటే ముందు మాట్లాడిన వక్తలు చెప్పారు· నేను ఎక్కువగా చెప్పను· రెండు మాటలు చెబుతాను· 1990–91లో హాస్టల్సు నిర్వహణ కోసము 51·84 కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు· ఈ కేటాయింపులు హాస్టల్సుకు బూడిదలో పోసిన పన్నీరులాగా అవుతున్నదని మనవి చేస్తున్నాను· ఎందుకంటే డిప్యూటీ డైరెక్టరు నుంచి మొదలుకొంటే, వంటవాడు దాకా మొత్తం హాస్టలు నిధులను మొత్తం మ్రింగేసి పిల్లల నోటిలో మట్టి కొడుతున్నారు· పనికిమాలిన వారు పోసి పెడుతున్నారు· ప్రయివేటు బిల్డింగులకు బ్రహ్మాండమైన కిరాయి ఇస్తున్నారు· మా నల్గొండలో హైదరాబాదులో కూడ లేనటువంటి ఇంటి కిరాయి చెల్లిస్తున్నారు· ఈవిధంగా హాస్టలు నిధులను దుర్వినియోగం చేస్తున్నారు కాబట్టి నేను ప్రభుత్వానికి ఉపయోగపడి మీ పేరు ప్రతిష్టలు వచ్చే ఒక సూచన చేయదలచాను· నాకంటే ముందు మాట్లాడిన వారు చెప్పారు· మీరు తెలుసు ఈవేళ రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి· ఆశ్రమ పాఠశాలు అని ఉన్నాయి· వీటిలో 88–89 సెంటు పర్సంటు రిజల్టు వచ్చింది· అందుకోసం, ఈ హాస్టల్సు అన్నిటికి చాలవరకు బిల్డింగులు ఉన్నాయి· వార్డెన్సు బి·ఏ· బి·యి·డి·, టి·టి·సి· చేసిన వారు ఉన్నారు· ఈవేళ 25వేల నిరుద్యోగులు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు· కాబట్టి దయచేసి మీరు పరిశీలించండి· ఇది కొత్త విధానం· ఇది చేస్తే మీకు పేరు ప్రతిష్టలు వస్తాయి తప్ప ఎందుకు వచ్చిందని ఎవరూ అడగరు అని నేను భావిస్తున్నాను· వీటన్నిటిని ఆశ్రమ స్కూల్సుగా పెట్టండి· ఈ వార్డెనులు రోడ్డులమీద తిరిగి, పిల్లలయొక్క చదువు సంధ్యలు మాడరు· దీనిని గురించి ఒక సూచన చేయదలచాను· ఈ వార్డెన్స కుంభకోణం నుంచి ఈ విధంగా జాగ్రత్త ఏమి ఉండదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మధ్యాహ్నం కంటిన్యూ చేయండి· తిరిగి మధ్యాహ్నం 4–00 గంటలకు సమావేశమగుటకు సభను వాయిదా వేస్తున్నాను·

(The House then adjourned at 1-31 P.M.
to meet again at 4.00 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమ్మెంది.
(ఉప సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు).

1990-91 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెటు)

అభ్యర్థన నెం. xxiv – సాంఘిక సంక్షేమం.
అభ్యర్థన నెం. xxv – గిరిజన సంక్షేమం.
అభ్యర్థన నెం. xxvi – గిరిజన ఉప ప్రణాళిక
అభ్యర్థన నెం. xxvii – మహిళ, శిశు సంక్షేమంపై చర్చ.

శ్రీ ఎమ్.బి. చౌహాన్:– అధ్యక్షా, ఇంకా ట్రయబల్ వెల్‌ఫేర్ సబ్ ప్లాన్, అట్లాగే బి.సి. వెల్‌ఫేర్, శిశు సంక్షేమ శాఖ – నాలుగు ఉన్నాయి. ఈ గిరిజన సంక్షేమ శాఖ డిమాండ్‌లో ఏమి చెప్పారు అంటే "విద్యా సౌకర్యాలు ముఖ్యంగా ఉపకార వేతనాలు, హాస్టళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది". అని చెప్పారు. చాలా సంతోషం ఇచ్చినందుకు. కాని క్రింది కి వెళ్ళి – జీల్లాలకు వెళ్ళినాక ఈ ఉపకార వేతనాలు, స్కాలర్‌షిప్స్ ఎవరికెత్తే అందులో వారికి అందకుండా మధ్యన ఉన్న సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, హెడ్‌మాస్టర్స్ గొడ్డుకాసే వారిని చదువుకుంటున్నట్లుగా చిత్రీకరించి, వేరే కులం వారిని ట్రయిబల్స్‌గా చిత్రీకరించి ఏడు లక్షలు గుంటూరు, పట్టాభిపురం హైస్కూలులో కుంభకోణం జరిగింది. నేను ఇది మీ ద్వారా మంత్రివర్యులకు పంపుతున్నాను.

(కొన్ని కాగితములు డెప్యూటీ స్పీకరుగారికి పంపించారు).

ఇక గిరిజన సంక్షేమశాఖకు సంబంధించినంతవరకు కానో కూనో భూమి ఉంటే వ్యవసాయం చేసుకుందామన్నా ఆర్థికంగా వారి దగ్గర నోమత లేక వారికి ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న 'మాడా' క్రింద షెడ్యూల్డ్ ఏరియాలు కాకుండా షెయిన్ ఏరియాస్‌లో ఉన్నవారికి 'మాడా' నుండి బావులు, ఇన్‌వెల్ బోర్స్, దుకాణాలు, స్మాల్ స్కేల్ టాక్సీలు ఇస్తున్నారు. కాని దీనికి ఈ పద్ధు క్రింద కేటాయించిన చాలా తక్కువ అయితే ఈ శాఖకు సంబంధించిన 'మాడా' అధికారులు, బ్యాంకులవారు అంతా కలిసి షెయిన్ ఏరియాస్ వారికి గిరిజనుల యొక్క మాడాలను గుండువారికి గిరిజనులకు మాడా నిధులు ఇవ్వనివ్వకుండా చేస్తున్నారు. మీద్వారా నేను మంత్రివర్యుల దృష్టికి, సభ దృష్టికి తెస్తున్నాను. ఈ షెయిన్ ఏరియాస్‌లో 52 శాతం గిరిజనులు ఉంటే 40 శాతానికి ఉపయోగపడే నిధులు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇక సబ్ ప్లాన్ ఏరియాలకు ఈసారి కాస్త ఫండ్స్ ఇచ్చినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇక్కడ ఒక రెండు మంచి పదాలు పెట్టారు ఇక్కడ ఏమన్నారు అంటే "ఒక డిమాండు క్రింద మూపాలనీ తీసుకున్న నిర్ణయం అతి ముఖ్యమైన నిర్ణయం' అతి ముఖ్యమైన ఈ నిర్ణయం అచరణలో పెట్టే మహత్తర చర్యగా రుజువు అవడంవల్ల అభివృద్ధి వ్యయం ఉన్నతస్థాయికి చేరుకున్నది" అన్నారు. అసలు మీరు తీసుకున్నది నిధులు నేరుగా ఇవ్వాలనీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. అచరణలో ఇంకా పెట్టలేదు. కానీ మీరు ఒకేసారి ఏమన్నారు – అభివృద్ధి వ్యయం ఉన్నత స్థాయికి చేరుకున్నదన్నారు. ఇక అసలైన విషయాలు చెపుతాను. పాపం ఈ సబ్ ప్లాన్ ఏరియాస్‌లో గుట్టల మీద, కొండల మీద గోచీలు పెట్టుకొని ఉండేటటువంటి అమాయకులైన గిరిజన ప్రజానీకాన్ని సబ్ ప్లాన్ ఏరియాస్‌లో ఉండేటటువంటి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్, రెవెన్యూ వారు అక్కడికి వెళ్ళి – సోషల్ వెల్ఫేర్, ట్రయిబల్ వెల్ఫేర్ ఆఫీసర్సే కాకుండా, ఎమ్.ఆర్.ఓస్, దీని ఆదిపత్యం వహించే

ఐ·టి·డి·ఎ· అధికారులు ఏమి చేస్తున్నారు అంటే అసలు ఎక్కడేతే గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరగాలో అక్కడ అభివృద్ధి జరగలేదు· ఖమ్మం జిల్లాలో కంప్లీట్‌గా గిరిజన భూములకు ఉపయోగపడే రెండు ప్రాజెక్టుల యొక్క కథ చెపుతాను· మంత్రిగారు కాస్త వినాలని మీద్వారా మనవి చేస్తున్నాను· ఖమ్మం జిల్లాలో వెంకటాపురం మండలములో గుండ్లవాగు అనే ప్రాజక్టు కట్టారు· కోట్లు ఖర్చు పెట్టాము ప్రభుత్వం నుంచి కాని ఒక చుక్క నీరయినా ఒక ఎకరానికి కూడా అందించలేక పోతున్నాము· దాని కథ ఏమిటో మీరు పరిశీలించాలి· అలాగే చెర్ల మండలంతో తాడిపేరు ప్రాజక్టు కట్టారు· ర్నెట్ కెనాల్ నీరు ఇస్తామని ప్లాన్ చేశారు కాని గిరినులకు వ్యవసాయానికి, సేద్యానికి భూమికి పనికివచ్చే వీలు లేకుండా జరుగుతోంది· ఇది ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ది కదా ఇక్కడ ఎందుకు చెపుతున్నారని గౌరవసభ్యులు అడగవచ్చు· ఇది సబ్‌ప్లాన్ ఏరియాస్ పండ్స్‌తో కట్టవలసింది· ఈ రకంగా ఇక వరంగల్లు జిల్లాలో సబ్‌ప్లాన ఏరియాలో బెంగుళూరు టెల్స్‌తో ఇళ్లు కట్టమని అక్కడ డి·టి·డబ్ల్యు,ఓ· అండ్ ఎ·వి·ఓ· శ్రీ వి·ఎన్·వి·కె· శాస్త్రి గార్కి చెపితే ఆయన థర్డ్‌క్లాస్ పెంకులు ఇచ్చి ఫస్ట్‌క్లాస్ బెంగుళూరు టెల్స్ అని బిల్లులు డ్రా చేస్తే దానిమీద కమిటీ వేసి టి·సి·ఆర్· ఐ· డైరెక్టర్ మోహన్‌రావుగారిని ఎంక్వయిరీ చేయమని వేస్తే ఆయనకు భయం ఏమంటే ఈ పి·ఎన్·వి·కె· శాస్త్రి వెనకాల ఎమ్·వి·పి·సి·శాస్త్రి ఉన్నారు· గతములో ఈయన డైరక్టర్· టి·డబ్ల్యు·ప్రస్తుతం మేనేజింగు డైరక్టర్, ఎస్·సి· ఫైనాన్స్ కార్పొరేషన్, ఈయన ఐదవ మెట్టులో ఉన్నాడు· ఎప్పుడు రెండవ మెట్టులోకి దిగి నన్ను ఏమి చేస్తాడోనని ఆయన ఎంక్వయిరీ చేయడం లేదు· ఈ రకంగా ట్రయిబల్ వెల్ఫేర్ నిధులు లక్షలు కోట్ల డబ్బు కుంభకోణాలు జరిగాయి· దీనిగురించి మంత్రిగారు ఓపికతో విని దీనిని పరిశీలన చేయాలని కోరుతున్నాను· ఈ ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి, సబ్ ప్లానీ అండ్ ట్రయిబల్ వెల్ఫేర్‌కి రెండింటికి గత ప్రభుత్వాలు – 35 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్‌వారు, తరువాత ఏడేళ్లు పాలించిన వారి కంటే మీరు ఎక్కువ నిధులు కేటాయించారు· నేను దీనిని హర్షిస్తున్నాను· కాని డైరక్టరేట్ నుంచి కలక్టరేట్ నుంచి వెళ్లిన ఫైళ్లు సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ దగ్గరికి వచ్చేసరికి – ఆ సోషల్ వెల్ఫేర్ వారు రారాజుల మాదిరిగా ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ఫైల్సనన్నింటిని తొక్కిపెట్టి అలాగే ఉంచుతున్నారు· గతములో ఇది ప్లాన్ చేయబడ్డది· కాని గత ప్రభుత్వం ప్రభుత్వానికి ఎక్కువ ఆర్థికభారం పడుతుందని ట్రయిబల్ వెల్ఫేర్‌ను సోషల్ వెల్ఫేర్‌ను మిక్స్ చేసారు· దయచేసి మీక్స్ చేయకుండా సెక్రటేరియట్ స్థాయినుంచి జిల్లా స్థాయివరకు ట్రయిబల్ వెల్ఫేర్‌ను వేరు చేయవలసిందిగా, దీనిని ఆచరణలో పెట్టాలని మంత్రిగారికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను· ఇక ఈ 'మాడా' ఏరియాస్‌ను గతములో గుర్తించారు· ఎప్పుడో 1978లో గుర్తించారు· ట్రయిబల్ జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను వసతులు కల్పించడానికి గుర్తించారు· కాని ఈ 12 ఏళ్లలో జనాభా బ్రహ్మాండముగా పెరిగింది· కాబట్టి దీని దృష్ట్యా ఆ ప్రాంతాలను 'మాడా' పాకెట్స్‌గా గుర్తించాలని దీనిని ఈ ప్రభుత్వం ఆచరణలోకి తేసుకోవాలని నేను కోరుతున్నాను· ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు ఇచ్చే మార్జిన్ మనీని రు· 5 వేలకు కుదించారు· ఈవేళ అన్నీ పెరిగిన దృష్ట్యా ఏ స్కీముక్కైనా కూడా రు· 5 వేల మార్జిన్ మనీ మీరు ఇస్తే వారు సబ్సిడీ రు· 5 వేలు ఇస్తే రు· 10 వేలతో ఏదీ కాదు కాబట్టి ఈ మార్జిన్ మనీ పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలని నేను మనవిచేస్తున్నాను· అధ్యక్షా, ఇక సబ్ ప్లాన్ ఏరియాలో ఏమన్నారు అంటే 1989-90

అధ్యక్షా, ఇక సబ్-ప్లాన్ ఏరియాలో ఏమన్నారు అంటే 1989-90 బడ్జెట్‌లో సెమీ పర్మినెంట్ హౌజెస్ 1,200 ఇచ్చామని చెప్పారు· కాని ఈ సంవత్సరం ఒక్క కొత్త ఇల్లు కూడా ఇవ్వినట్టు చెప్పలేదు·

ఇకపోతే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారంగా ఎస్·సి·, ఎస్·టి·లకు రిజర్వేషన్ కల్పించబడింది· కాని మన రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా బోగస్ కాస్ట్ సర్టిఫికేట్స్ వున్నాయి· రెడ్లంతా కొండ రెడ్లు, కాపులంతా కొండ కాపుల పేర్లలో సర్టిఫికేట్లు తీసుకొంటున్నారు· నా దగ్గర కొన్ని వివరాలు వున్నాయి· ఆర్·కె· రాగాల అనే డి·ఐ·జి· ప్రమోషన్‌మీద స్పెషల్ డి·ఐ·జి·గా వున్నారు· ఆయన కాపు· కాని ట్రైబ్‌గా సర్టిఫికేట్ తీసుకొన్నాడు· ఈ విషయం గురించి జిల్లా కలెక్టరుగారు ఎంక్వయిరీ చేసి అతను షెడ్యూల్ ట్రైబ్ కాదని నిర్ధారించినా సెక్రెటేరియట్ లెవల్లో ఐ·ఏ·ఎస్· ఆఫీసర్స్ వుండి పోలీస్ వారితో ఎంక్వయిరీ చేయించి ఆయనకు అనుకూలంగా వ్రాయించారు· మెదక్ జిల్లాలోని వీరసేనారెడ్డి అనే రెడ్డి కులస్థుడు కొండారెడ్డి పేర కులం సర్టిఫికేట్ తీసుకొని డాక్టర్ అయ్యారు· సుశీల అనే కాకినాడ కాపు, కొండకాపు అని సర్టిఫికేట్ సంపాదించింది· ఇలా చాలమంది వున్నారు· రామచంద్రరాజు అనే యం·ఆర్·ఓ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారికి రిప్రజెంట్ చేయండి·

శ్రీ ఎం·బి· చౌహాన్:– ఆయన యం·ఆర్·ఓ· ఆయన కాపు కులస్థుడు· ఆయన కొడుకు ట్రైబలు· ఇకపోతే మూడు సంవత్సరాలపాటు ఎస్·సి·, ఎస్·టి·లకు కేటాయించిన ఉద్యోగాలు భర్తీకాకపోతే ఆ ఉద్యోగాలలో ఓ·సి·లను నియమించవచ్చునని జి·ఓ·యంయస్·నెం· 244, డేటెడ్ 22·2·1990 ఇష్యూ చేశారు· ముఖ్యమంత్రిగారికి ఈ ఫైలు విషయం తెలియకపోవచ్చు· ఈవిధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను మింగివేశారు· ఇక షెడ్యూల్డ్ ఏరియాల విషయం చెప్పాలి· దీని గురించి అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు అంతా మాట్లాడుతున్నారు· మనకు స్వాతంత్ర్యం రాకముందు ఇక్కడ నిజాం నవాబు వుండేవాడు· 1956లో షెడ్యూల్డ్ ఏరియాలను గుర్తించారు· పూర్వం నిజాం కాలంలో వరంగల్ జిల్లాలో తుంబాల కృష్ణశాస్త్రి అనే వ్యక్తి 30 వేల ఎకరాలకు పట్టాదారు· ఆయన నుంచి ఒక నాన్ ట్రైబల్ 2 ఎకరాలో, 5 ఎకరాలో భూమి కొన్నాడు· భూమిని కొన్న వ్యక్తి ఆ భూమిని తన బిడ్డకు ఇవ్వదలచుకొన్నాడు· అయితే ఇది పురుష రాజ్యం కాబట్టి, స్త్రీ రాజ్యం కాదు కాబట్టి బిడ్డ పేరుమీద ఆ భూమిని ట్రాన్స్‌ఫర్ చేయలేదు కాబట్టి, తన అల్లుడి పేర మార్చాడనుకోండి· అప్పుడు ఇంటిపేరు మారుతుంది· మామ ఇంటి పేరు తాటికాయల అయితే అల్లుడి ఇంటి పేరు వంకాయల అనుకోండి· తాటికాయల టు వంకాయల భూమిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు· ఈవిధంగా భూమిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలులేకుండా రూల్ 1070 వచ్చింది· గిరిజన ప్రాంతాలలో గిరిజనుల భూమిని గిరిజనేతరుడు కొన్నట్లయితే ఆయన ఎంత పెద్దవాడైనప్పటికీ ఈ చట్టం క్రింద గోళ్లూడగొట్టి ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు· అలాంటి సందర్భంలో ఆయనకు నష్టపరిహారం ఇవ్వండి· కాని భూమిని మాత్రం గిరిజనుడికి అప్పగించండి· ఆక్ట్ 1070 రాకముందు గిరిజనుల దగ్గర గిరిజనులు కొన్న భూమిని ట్రాన్స్‌ఫర్ చేసుకొనే అవకాశం వారికి ఇవ్వకపోతే వారు సెకండ్ క్లాస్ సిటిజన్స్ అవుతారు, ఇది మరో పంజాబ్ అవుతుంది, రక్తపాతం జరుగుతుందని మనవిచేస్తున్నాను· కాబట్టి దీనిని గురించి ఆలోచించాలి·

ఇక వ్యవసాయ కార్మికులైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు 1990–91లో లక్షలలో బిచ్చం వేసినట్టు వేశారు· ప్రణాళికేతర కేటాయింపు 79 లక్షలు అయితే ప్రణాళికా కేటాయింపు 13 లక్షలు· ఈ రకంగా కేటాయింపులు చాలా దారుణంగా చేయడమే కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలు అమలులోకి వచ్చేసరికి పరిస్థితి ఎలా వుంటుందంటే· అంగన్‌వాడి, బాల్‌వాడీలలో పిల్లవాళ్లు తినలేకుండా వుండే ఆహారాన్ని, బర్లకు, గొర్లకు పెట్టేటటువంటి ఆహారాన్ని పెడుతున్నారు· వారికి చెనిగెలు, పల్లీల లాంటివి ఇవ్వాలంటే ఇవి సెంట్రల్ ఫండ్స్ కాబట్టి అట్లా పెట్టడానికి వీలులేదని గతంలో చెప్పారు· ఈ విషయంలో మీరు ఏమి చెపుతారో చెప్పాలని కోరుతున్నాను· ఇక విద్య గురించి ఒక విషయం చెప్పాలి· ట్రైబల్ వెల్‌ఫేర్‌లో 1989–90లో ఆనాటి కేటాయింపు 6 కోట్ల 87 లక్షల 31 వేల రూపాయలు అయితే, అతి ఘోరంగా దానిని కుదించారంటే 1990–91 బడ్జెట్‌లో 1 కోటి 1 లక్షా 70 వేలు మాత్రం ఇచ్చారు· ఈవిధంగా విద్యారంగంలోగాని, వ్యవసాయాభివృద్ధికి గాని, మాడా క్రింద గాని, ఇతరత్రా పనులకు కాని గిరిజనాభివృద్ధికి తగిన కేటాయింపులు చేయలేదు· కాబట్టి గిరిజనాభివృద్ధికి స్పష్టాన్స్‌లో తగిన కేటాయింపులు చేయాలని మనవి చేస్తున్నాను· ఇక దారిద్ర్య రేఖ క్రింద వున్న 35,560 గిరిజన కుటుంబాలను దారిద్ర్య రేఖ పైకి తీసుకురావడానికి సహాయం అందజేయాలనుకొన్నారట· కాని వానికి కేటాయింపులు మాత్రం మాటలలో చెప్పినట్టుగా చేతలలో లేదని మనవిచేస్తున్నాను· గత ఏడేళ్లలో గత ప్రభుత్వం చేసినట్టుగా కార్యక్రమాలు చేస్తామని కాకుండా ఇది కొత్త ప్రభుత్వం కాబట్టి కొత్త పోకడలు పోయి హరిజనులు, గిరిజనులకు న్యాయం చేసింది అని అనిపించుకోండి· సంక్షేమ కార్యక్రమాల అమలులో మా తోడ్పాటు ఇక్కడా, బయటా, కమిటీలలోనూ వుంటుందని మనవిచేస్తున్నాను· ట్రైబల్ సంక్షేమ కార్యక్రమాల అమలులో శ్రద్ధ వహించవలసి వుంది· సోషల్ వెల్‌ఫేర్ శాఖను నిర్వహిస్తున్న డాక్టర్‌గారికి ఈ గిరిజన సంక్షేమ శాఖ బాధ్యతను కూడా అప్పగించి ఆమెపై అదనపు భారం వెయ్యకుండా సెక్రెటేరియట్ లెవెల్లో సోషల్ వెల్‌ఫేర్ శాఖ నుంచి గిరిజన సంక్షేమ శాఖను వేరు చేయండి, అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖకు గిరిజన మంత్రిని నియమించండి అని చివరిగా సూచనచేస్తూ ఈ సందర్భంలో నేను ఇచ్చిన సూచనలను విమర్శలుగా భావింపక సూచనలుగా భావించి ఆచరణలో పెట్టాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

డాక్టర్ జి· కుతూహలమ్మ:– అధ్యక్షా, ఈరోజు అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన డిమాండ్స్‌ను బలపరుస్తున్నాను· కాకపోతే ఇంతకు ముందు మాట్లాడిన సోదర శాసన సభ్యులుగాని, సోదరిమణి ప్రతిభా భారతిగాని చెప్పిన విషయాల జోలికి పోకుండా కొన్ని సూచనలు మాత్రం చేయదలచుకొన్నాను· ఈ సమయంలో మనందరం రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ అంబేద్కర్‌గారిని గుర్తుచేసుకోక తప్పదు· వారికి బడుగు వర్గాలకు చెందినవారు ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది· ఇకపోతే హరిజనులకు, తదితర బలహీన వర్గాలకు సంబంధించిన సంక్షేమ కమిటీలు వివిధ జిల్లాలలో పర్యటించడం జరుగుతుంటుంది· ఈ కేటాయింపుల ద్వారా చేసే అభివృద్ధి పనులు కాకుండా అసలు సాంఘికంగా జరిగే కార్యక్రమాలు, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుకోవడానికిగాని, శాంతి భద్రతల విషయంలోగాని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలోగాని, దానిని అమలు చేసే విషయంలో గాని చాలా అవకతవకలు జరుగుతున్నాయి· స్థానిక అధికారులుగాని, సంబంధిత ఉద్యోగస్థులుగాని వారు సక్రమంగా పాటించడం లేదు· దానివల్ల వారికి కేటాయించిన సాంఘిక సభకాలు, ఉద్యోగ నియామకాలు, నీటి కేటాయింపులు సరిగా జరగనందువల్ల

యీ అన్యాయం జరుగుతుందని గుర్తించడంజరిగింది. అప్పటి కమిటిలో కూడా సూచనలు కూడా చేశాము. అవి ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాము. సభముందు కూడా చేశాము. ఆ సూచనలు అమలు చేయాలని కోరుతున్నాము. ఆర్డీవో లకు కుల సర్టిఫికేట్ ఇవ్వడానికి అధికారం ఇచ్చారు. ఆ కుల సర్టిఫికేట్ కొరకు మారుమూల గ్రామాలనుంచి హెడ్ క్వార్టర్‌కు రావడం వల్ల జాప్యం జరుగుతుంది. ఏదో ఒక చిన్న అనుమానం వస్తే – ఏ కులానికి సంబంధించిన వారని మళ్లీ పంపించడంజరిగుతున్నది. స్థానికంగాపోయి, పంచాయతి లెవెల్‌లో, గ్రామ లెవెల్‌లో పోయి, తెమ్మనుకునే లోపల నిర్ణయించిన ఇంటర్వ్యూలో టైమ్‌గాని, ఎడ్మిషన్ టైమ్‌గాని అయిపోవడం జరుగుతున్నది. అందువల్ల దాన్ని యీ ఆర్డీవోల స్థాయి నుంచి ముందులాగా, మండలాధ్యక్షులకు, ప్రజాపరిషత్తు అధ్యక్షులకు, ఎంఎల్ఏలకు, ఎంపిలకు ఇవ్వండని కోరడంలేదు. ఆర్డీవో లను తప్పించి స్థానికంగా ఎంఆర్వోలకు ఇస్తే బాగుంటుంది. అందుకు అనువైన ఆదేశాలు ఇవ్వాలని కూడా నేను సూచిస్తున్నాను. ఇంతకుముందు 1981-82, 1982-83 లో ఉన్న విధంగా, ఈ షెడ్యూలు కాస్టు వారికి ఒక స్పెషల్ ఎంప్లాయిమెంటు స్కీమ్ పెట్టాలి. అప్పుడు మేము ఎస్టీలను జిల్లాపరిషత్తుద్వారా ఉద్యోగ నియామకాలు చేయడం వారిని ఎంచెలంచెలుగా ట్రయినింగులకు పంపించి అబ్‌సార్బు చేయడం, రెగ్యులర్మైజ్ చేయడం జరిగేది. అటువంటి పథకాన్ని ప్రవేశపెట్టాలి. అర్హతలేదని రిజర్వేషన్లను పాటించకుండా, నాన్ అవెలిటీలిటీ అను సర్టిఫికేట్ పెట్టుకుని అదర్ క్యాండిడేట్స్‌ను తీసుకోవడం, లేదా ఉద్యోగాలను బాక్‌లాగ్ చూపించడం జరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్ అనే పథకాన్ని మళ్లీ పెట్టి ఎస్సి క్యాండిడేట్స్‌ను 10 క్లాసు కాని, ఇంటర్‌మీడియేట్‌గాని పాసు అయిన వారికి ప్రభుత్వ ఖర్చుతో ట్రయినింగు ఇచ్చి వారికి ఉద్యోగాలు ఇవ్వాలి. కొన్ని టెక్నికల్ ఉద్యోగాలలో కూడా ఎస్సి. ఎస్టీ లకు సంబంధించినబేడీ క్యాండిడేట్స్ లేరని కొంత జాప్యం జరుగుతున్నది. అందువల్ల వాటికి కూడా స్పెషల్ ట్రయినింగు ఇచ్చి ఆ ఉద్యోగాలలో వారిని అబ్‌సార్బు చేసుకోవాలని మనవిచేస్తున్నాను. వృత్తి విద్యా కేంద్రాలను స్థాపించడంలో కుంటినడక నడుస్తున్నది. వాటిని ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. ముందు చెప్పినవారు హాస్టల్స్, స్కాలర్‌షిప్పుల విషయాలు చెప్పారు. దాన్ని నేను కూడా బలపరుస్తున్నాను. ఇంకొకటి – యీ కాలేజీ హాస్టల్ విద్యార్థులకు డబ్బు రూపంలో ఇస్తున్నారు. వారికి హాస్టల్స్ లేవు. ఆ డబ్బులతో వారు బజారులో సినిమాలు, విలాసాలకు ఖర్చుచేయడం జరుగుతున్నది. చదువు మీద దృష్టి ఎక్కువగా లేకుండా ఏదో హాఫ్ నాలెడ్జితో డిగ్రీలు తీసుకుని దేనికి కూడా అంటే సంఘానికి పనికి రాకుండా తయారవుతున్నారు. ఇంటోవారికి కూడా భారంగా తయారు అవుతున్నారు. నిరుద్యోగాన్ని పెంచుతున్నాముగాని విద్యార్థులను విద్యావంతులుగా మాడలేకపోతున్నాము. అందువల్ల హాస్టళ్లను ప్రభుత్వ ఖర్చుతో రన్ చేసి వారికి డబ్బు ఇవ్వకుండా ఉండాలని సూచిస్తున్నాను. హరిజనులకు, గిరిజనులకు గృహ నిర్మాణ పథకాలకు స్థలసేకరణ చేయడానికి రు. 11 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం వనరులను బట్టి చేశామని ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పారు. వచ్చే సంవత్సరం ఎక్కువ కేటాయించి, ఆ స్థలాన్ని ఊరికి దూరంగా ఉండకుండా ఊరికి సంబంధం ఉండేటట్లు, వీరి సంస్కృతి వారు నేర్చుకునేటట్లు, సాంఘిక మార్పు వారిలో కలిగేటట్లు స్థల సేకరణ చేయాలని కూడా సూచిస్తున్నాను. పట్టాల రూపంలోకాకుండా, సామాజిక చైతన్యం కావాలని నేను మనవి చేస్తున్నాను. సంక్షేమ పథకాలు కూడా పెట్టి వాటిని సంక్షోభంలో వడేస్తున్నాము.

వీటివల్ల పూర్తిగా బాగుపడకుండా ఉన్నారు· రెండురూపాయలకు కిలో బియ్యం అది కూడా పూర్తిగా ఆ కుంటుంబానికి సరిపోవడం లేదు· జీవనానికి సరిపడ ఆరురూపాయలకు కిలో బియ్యాన్ని కోరుక్కుంటున్నారు· ఇలా సంక్షోభంలో పడిపోతున్నారు· ఎక్కువ కూలీ చేసుకునేవారుగాని, వేతనాలు తీసుకునేవారు కొంత మంది తక్కువ ఆదాయం గలవారు గ్రీన్ కార్డు బియ్యం వాడుతున్నారు· ప్రభుత్వ రేషన్ షాపుల మీద ఆధారపడడం జరుగుతున్నది· ఇప్పుడు ఇచ్చే 25 కిలోలు కాకుండా ఎక్కువ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు· స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఆలోచన ఉన్నాకుడా వర్షాభావం వల్ల కొద్దికొద్దిగా భూమి ఉన్నవారు పండించుకోలేకపోతున్నారు· వెనుకబడిన తరగతుల వారికి సి·ఐ· వెల్స్ ఎక్కువ మంజూరు చేసి, త్వర్వుకోవడానికి డబ్బు ఏర్పాటు చేయాలని సక్రమంగా అమలు పరచాలని యీ సందర్భంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· స్వయం ఉపాధి పథకాల ద్వారా చిన్నచిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి రుణాలను మంజూరు చేస్తున్నారు· ఉదాహరణకు రైస్ మిల్లులు, ఆయిల్ రోటరీలు ఉంటాయి; వాటికి కరెంటు ఇవ్వడంలో కూడా కొంచెం జాప్యం జరుగుతున్నది· కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నందువల్ల పరిశ్రమలు మూత పడడం జరుగుతోంది· తీరా చూస్తే, అప్పు మీగులుతుంది తప్ప దానివల్ల ఆర్థికంగా బాగుపడింది ఏమీ కనిపించదు· అయితే స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే రుణాలు కాకుండా సబ్సిడీ ఇస్తున్నారు· ఎలక్ట్రిసిటీ, స్థలసేకరణ, ఫ్యాక్టరీ భవనాలు తదితర వనరులు అందుబాటులో లేనందువల్ల సక్రమంగా వారు రుణాన్ని ఉపయోగించుకోలేని పరిస్థితులు ఉన్నాయి· వాటికి రిలాక్షేషన్ ఇవ్వాలని కోరుతున్నాను· గిరిజన సంక్షేమం అంతా రోజూ కూడా పేపర్లో చూస్తున్నాము· వారి భూములు వారు అనుభవించకుండా వేరే వారు ఉన్నారు· ఇంకొక చిన్న విషయం – ఇవాళ గిరిజన కుటుంబాలు, హరిజన కుటుంబాలు, వెనుకబడిన తరగతుల వారు ప్రతిభతో ఎంతో పైకి వచ్చినా వారిని ప్రభుత్వం గుర్తించడం లేదు· వారి సేవలను కూడా సంఘానికి ఉపయోగపడే విధంగా చేయాలని కోరుతున్నాను· ఉదాహరణకు చెప్పుతున్నాను – శ్రీమతి సుశీల అనే ఒక డాక్టరు–గిరిజన యువతి – లంబాడ స్త్రీ – ప్రపంచంలోనే మొదటి గిరిజన స్త్రీ – వైద్య వృత్తి తీసుకుని చేసింది· అది అందరు కూడా పేపరులో చూసి ఉంటారు· అటువంటి డాక్టరు కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలు ప్రథమంగా ఖమ్మంజిల్లాకు సంబంధించిన హాస్పిటల్‌లో వర్కు చేస్తున్నారు· ఆమెకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంటుగాని, డిల్లా వైద్యశాఖాధికారిగాని 1985లో ప్రభుత్వానికి లేఖ వ్రాశారు· మళ్ళీ 1987లో కూడా రిమైండర్ లెటర్ వ్రాశారు· కాని, ఇంతవరకు ఆ సౌకర్యాలు అందించలేదు ప్రభుత్వం అంటే, వెనుకబడిన వర్గాలలో ఉండే ప్రతిభకు గుర్తింపులేదని అనుమానించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అధ్యక్షా·

స్త్రీలపై జరిగే అత్యాచారాలకు సంబంధించిన వార్తలు లేకుండా ఏ పేపర్లూ, ఏ దిన పత్రికలూ వుండడంలేదు· నేటి మన సమాజంలో స్త్రీలపై జరిగే అనేక అత్యాచారాలకు సంబంధించిన వార్తలను మనం వింటున్నాము· అటువంటప్పుడు, ఇటువంటి అత్యాచారాలను అరికట్టడానికి, వారి చావులను, ఆత్మహత్యలను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకోవాలనే విషయానికి వచ్చినప్పుడు కేవలం వుమెన్ వెల్‌ఫేర్ వారు మాత్రమే ఆలోచన చేస్తే చాలదు· హోం శాఖకు చెందిన వారు కూడా ఆలోచించవలసిన అవసరం వుంది· ఏదో ఆలోచించాము, మాట్లాడుతున్నాము అనేది కాకుండా, సామాజిక చైతన్యం వచ్చే విధంగా కూడా

చేయవలసి వుంది· ఆ విధంగా కూడా చట్టాలను చేయవలసి వుంది· సెంకడరీ ఎడ్యుకేషన్ స్థాయి నుండి స్త్రీని ఏ విధంగా గౌరవించాలనేది నేర్పిస్తే, చిన్న వయసు నుండి స్త్రీ అంటే గౌరవభావం పెంపొందే అవకాశం వుంటుంది· పూర్వం స్త్రీని గౌరవించిన దేశాలు, రాజ్యాలు బాగుపడ్డట్లుగా ఉదాహరణకు కూడా వున్నాయి· స్త్రీని గౌరవించే సంస్కృతి వున్న మన సమాజంలో, స్త్రీని తప్పనిసరిగా గౌరవించడం నేర్పించాలి· ఈ మధ్య జరుగుతున్న సంఘటనలను మీరందరూ గుర్తించే వుంటారు· పట్టపగలు వస్త్రాపహరణం, కిడ్నాప్స్, పంచాయతీ ఆఫీసులో గిరిజన యువతి మానభంగం, సారా డిపోలో స్త్రీ మానభంగం, ఈ విధమైనటువంటి హెడ్ లైన్స్‌తో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను గురించి దినపత్రికల్లో వార్తలు మనం చదువుతున్నాం· వీధిలో తిరిగే స్త్రీలకే కాకుండా ఇంటిలో వుండే స్త్రీలకు కూడా రక్షణ లేని పరిస్థితి నేడు ఏర్పడింది· బాబాల సెంటిమెంట్స్‌ను ఉపయోగించుకొని విభూది, మంత్రించిన కుంకుమ యివ్వడం, ఆ విధంగా కూడా స్త్రీలను మోసగించే పరిస్థితి ఈనాడు సమాజంలో వుంది· అటువంటి వాటిని ఏ విధంగా అరికట్టాలనేది కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· చట్టాలు చేయడమే కాకుండా, ప్రజలను చైతన్యవంతులుగా కూడా చేయవలసిందిగా కోరుతున్నాను·

(బెల్)

అధ్యక్షా, మీరు సమయం యివ్వకపోవడం వల్ల త్వరగా ముగించవలసి వస్తోంది·

గౌరవసభ్యురాలు శ్రీమతి ప్రతిభాభారతి మాట్లాడుతూ, ఇండ్ల విషయంలో బ్యాక్‌లాగ్‌ను పూర్తి చేయాలని, బలహీనవర్గాల ఇండ్లను నిర్మించాలనే కోరారు· వారు ఉద్యోగాలలో రిజర్వేషన్స్ గురించి ప్రస్తావించవలసిందిగా ఆ విషయం ప్రస్తావించవలసి వున్నాను· యస్·సి·, యస్·టి·, లకు కేటాయించబడిన ఉద్యోగాల విషయంలో బ్యాక్ లాగ్ వుంది· ఇతరులతో ఫిలప్ చేయకుండా యస్·సి·, యస్·టి·, లతోనే ఫిలప్ చేయవలసిందిగా కోరుతున్నాను·

హాస్పిటల్స్ నిర్వహణ విషయంలో కొన్ని చోట్ల విష ప్రయోగాలు, ఫుడ్ పాయిజనింగ్ మొదలైనవి జరుగుతున్నందున, వాటిని అరికట్టవలసిందిగా కోరుతున్నాను·

స్త్రీలకు సంబంధించిన ఒక విషయం చెప్పి నా ఉపన్యాసం ముగిస్తాను· మండల హెడ్ క్వార్టర్స్‌లో హాస్పటల్స్ ఓపెన్ చేస్తున్నారు· అక్కడ ముగ్గురు డాక్టర్స్ వుండవలసి వుండగా డాక్టర్స్ లేకపోవడం వల్ల కాంపౌండర్, హెడ్ నర్స్ హాస్పిటల్స్ నడుపుతున్న సమాచారం కూడా మాకు అందుతోంది· మగ డాక్టరు వున్నా లేకపోయినా, ప్రతి హాస్పిటల్‌లో లేడీ డాక్టర్లను నియామకం చేయవలసిందిగా నేను కోరుతున్నాను· ఆ విధంగా నియామకం చేయలేని పక్షంలో ప్రతి సబ్‌సెంటర్‌లో, ఒక మెటర్నిటీ అసిస్టెంటును స్టాఫ్ నర్స్ స్థాయిలో వుండే వారిని నియమించవలసిందిగా కోరుతున్నాను· ప్రసూతి కేంద్రాలను, స్త్రీ శిశు సంక్షేమ కేంద్రాలను చాలినన్ని ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను· మహిళా ప్రాంగణాల విషయం కూడా చెప్పారు· అవి కూడా సక్రమంగా మనం అనుకున్న విధంగా పనులు నిర్వర్తించలేని పరిస్థితి వుంది·

(బెల్)

వీటన్నింటి విషయంలో, ఆలోచించి ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను తెలుపుకుంటూ ఇంతటితో ముగిస్తున్నాను·

శ్రీ డి· రాజగోపాల్:- అధ్యక్ష, ఇప్పుడు 4·35 గంటలు కావస్తూ వుంది· కనీసం ఒక అరగంట అయినా మాట్లాడడానికి సమయం కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇనిషియేట్ చేయడానికి అరగంట సమయం యిచ్చాము· మిగతావారికి 15 నిముషాలు యిస్తాము·

శ్రీ డి· రాజగోపాల్:- అధ్యక్ష, కొన్ని ముఖ్యమైన యిస్యూస్ సభ ముందు వుంచుతున్నాను· సోషల్‌వెల్‌ఫేర్ డిమాండ్ మీద చర్చించే ముందు ఒక విషయం చెప్ప దలచుకున్నాను· ఏ బడ్జెట్ అయినా సరే, ఏ ప్రభుత్వ విధానం అయినా సరే, ప్రజలు ఏమనుకుంటారంటే, బడ్జెట్ కేటాయింపును బట్టి, ఆ వర్గం ప్రయోజనాలు ఏ మేరకు తీరతాయనేది ఆలోచిస్తారు· ఆ విధంగా చూసినప్పుడు సాంఘికసంక్షేమానికి సంబంధించిన బడ్జెట్ ఎలాట్‌మెంట్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొద్ది శాతంతో ఎక్కువ వున్నప్పటికీ వాస్తవంగా 1989-90 సంవత్సరానికి రూ· 259·35 కోట్ల కేటాయింపు వుండగా, 1990-91 సంవత్సరపు కేటాయింపు రూ· 296-97 కోట్ల సాంఘిక సంక్షేమ బడ్జెట్ కేటాయింపు ఎక్కువగా కేటాయించినట్లు కనబడుతోంది· సంతోషమే· ఇదే సందర్భంలో ఇప్పటి ధరలు, జీవన పరిస్థితులను బట్టి మాస్తే, గత సంవత్సరం కేటాయింపు కంటే ఈ సంవత్సరం కేటాయింపు ఈ శాఖకు ఎక్కువగా కనబడినప్పటికీ వాస్తవంగా ఈ బడ్జెట్ సంక్షేమ కార్యక్రమాలు సంక్షోభంలో పడవేయడానికే తప్ప· సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలుపరచడానికి సరిపోదు· కొన్ని తరాలుగా, హరిజనులు, గిరిజనులు బడుగువర్గాల ప్రజలు, అట్టడుగున వున్నవారు, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి కాకపోవడం వల్ల రాజ్యాంగ నిర్మాతలు ఇండియన్ కాన్‌స్టిట్యూషన్‌లో Article 46 and 38 of the Indian Constitution are clear about the reservation for SCs and STs. హరిజన, గిరిజన, బడుగు వర్గాల వారి ఆర్థిక, సాంఘికాభివృద్ధి లక్ష్యంతో రాజ్యాంగ నిర్మాతలు ఈ రిజర్వేషన్ విధానాన్ని పెట్టారు· ఆ లక్ష్యంతో చూసినప్పుడు, నేటి జీవన పరిస్థితుల దృష్ట్యా ఈ కేటాయింపు ఏమాత్రం సరిపోదు· సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా సాగడానికి ఈ బడ్జెట్ కేటాయింపు సరిపోదని మనవిచేస్తున్నాను·

ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్, స్కాలర్‌షిప్స్ విషయం చూద్దాం· యస్·సి·, యస్·టి·, బి·సి·, విద్యార్థులకు ఎకడమిక్ యియర్‌లో కాకుండా, ఆ తరువాత స్కాలర్‌షిప్స్ అందడం, బకాయిలు వుండడం జరుగుతోంది· ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు పలకలు, బట్టలు, పుస్తకాలు, వీటికోసం రూ· 30 వున్న దాని రూ· 50 చేయడానికి ప్రతిపాదించడం జరిగింది· ఈ ప్రభుత్వం ఆ ప్రతిపాదన చేసింది· ఒకటి, రెండు తరగతుల వాటికి రూ· 30 నుండి రూ· 50 కి పెంచినందుకు సంతోషం· వాస్తవంగా పుస్తకాలు,

పలకలు, బట్టలకు రూ· 50 ఏమాత్రం సరిపోనందున రూ· 100 కు పెంచడానికి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· మూడు నుండి పది తరగతుల విద్యార్థి వేతనాల పెంపెదలను గురించి తెలిపారు· 3 నుండి 5వ తరగతి వరకు వున్న విద్యార్థులకు రూ· 100 (సంవత్సరానికి) 6, 7 తరగతుల వారికి రూ· 125, 8 నుండి 10వ తరగతుల వరకు గల వారికి రూ· 150 యిచ్చే విధంగా విద్యార్థి వేతనాలను పెంచడం జరిగింది· పెరుగుతున్న ధరలను బట్టి విద్యార్థులకు ఈ డబ్బు సరిపోదు· డబ్బు సరిపోనందున కొన్ని హాస్టల్స్‌లో విద్యార్థులకు రాళ్ళు, రప్పలు, పురుగులతో కూడిన ఆహారం పెడుతున్నారు· పెంచడం కొంచెం కష్టం అయినప్పటికీ విద్యార్థి వేతనాలు పెంచవలసిందిగా కోరుతున్నాను· ఐ·టి·ఐ· విద్యార్థులకు రూ· 70 మాత్రమే ఉపకార వేతనం యిస్తున్నారు· ఇది చాలా ఘోరం· 10వ తరగతి విద్యార్థులకు రూ· 150 విద్యార్థి వేతనం యిస్తూ, 10వ తరగతి ప్యాసు అయిన తరువాత చేసే ఐ·టి·ఐ· కోర్సు వారికి రూ· 70 యివ్వడం సమంజసం కాదు· ఐ·టి·ఐ· విద్యార్థుల వేతనం కనీసం రూ· 150 చేయాలని కోరుతున్నాను· ఐ·టి·ఐ· విద్యార్థికి రూ· 150 అయినా చెల్లించక పోతే చదువుకోలేని పరిస్థితి వుంది·

హాస్టల్స్ సమస్య:· రెండు రకాల్నెన హాస్టల్స్ ఉన్నాయి· హైస్కూల్ లెవెల్‌లో, ఇంటర్‌మీడియెట్· డిగ్రీ కాలేజీల లెవెల్‌లో హాస్టల్స్ ఉన్నాయి· ఈనాడు సమాజంలో ఎక్కడ చూసినా, ఏ జిల్లాల్లో చూసినా ఈ హాస్టల్స్ అవినీతికి నిలయాలుగా ఉన్నాయి· సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో మరీ ముఖ్యంగా ఈ అవినీతి, అక్రమాలు ఎక్కువగా ఉంటున్నాయి· 2,210 వరకూ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయి· 1989-90 సంవత్సరానికి రు· 49·3 కోట్లు వీటి నిర్వహణకు ఇస్తే, 1990-91 సంవత్సరానికి రు· 51·84 కోట్లు కేటాయించారు· కొద్దిగా ఎక్కువగానే కేటాయింపు ఉన్నా, హాస్టల్స్ సంఖ్య పెరిగింది· విద్యార్థుల సంఖ్య పెరిగింది· 923 హాస్టల్స్‌కు స్వంత భవనాలున్నాయి· 2,210 హాస్టల్స్‌లో 923కి మాత్రమే స్వంత భవనాలున్నాయంటే, సగానికి పైగా హాస్టల్స్‌కు స్వంత భవనాలు లేనట్లే· ఆచంట మండలంలో 13 హాస్టల్స్‌కు గాను రెండు హాస్టల్స్‌కు మాత్రమే స్వంత భవనాలున్నాయి· మిగతా 11 హాస్టల్స్‌కు అద్దె భవనాలలో వసతి ఉంది· ఎక్కువ రెంటే చెల్లిస్తూండడం చేత ప్రభుత్వానికి ఏ మాత్రం లాభదాయకంగా లేవు· నష్టం వస్తున్నది· ప్రస్తుతం కేటాయించిన నిధులు హాస్టల్స్ భవనాల కోసం కేటాయించలేదు· కేవలం వాటి నిర్వహణకు మాత్రమే కేటాయించారు· భవనాలు లేని హాస్టల్స్‌కు సెపరేట్ గ్రాంట్స్ ఇవ్వకపోవడం చాలా అన్యాయం· స్వంత భవనాలు లేకుండా నెలకు రు· 1,000 లేదా రు· 2,000 అద్దె చెల్లించడం చేత ప్రభుత్వానికి ఆదాయంలో నష్టం వస్తున్నది· దీనిని గురించి జాగ్రత్తగా ఆలోచించాలి· ఈ అద్దె రూపంగా ఇచ్చే డబ్బులో సంవత్సరానికి 100 లేదా 200 భవనాల నిర్మాణ కార్యక్రమం చేపడితే, 5 సంవత్సరాల కాలంలో ఉన్న హాస్టల్స్‌కు స్వంత భవనాలు ఏర్పడే అవకాశం ఉంటుంది· అట్లాగే కాలేజీ స్థాయిలో చాలా బోయింగ్ హాస్టల్స్ లేవు· ఎస్·సి·, బి·సి·, ఎస్·టి·లకు ఇబ్బందిగా ఉంది· స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్ ఉన్నాయి· వార్డెన్ సగానికి సగం స్వాహా చేస్తాడు· సగం డబ్బుతో సరిగా విద్యార్థులకు తిండి కూడా పెట్టకుండా, మీనిమం ఎమినిటీస్ కూడా కల్పించకుండా వారిని నానా ఇబ్బందులు పెడుతున్నారు· ప్రతి కాలేజీకి గవర్నమెంట్ ఎయిడ్ ఉంది కనుక గ్రాంట్-ఇన్-ఎయిడ్ వచ్చే కాలేజీలన్నిటికి ఖచ్చితంగా హాస్టల్

మేనేజిమెంటు ఉండాలనే ప్రతిపాదన పెట్టాలి· అప్పుడే స్కాలర్‌షిప్స్ డబ్బు స్వాహా కాకుండా ఉంటుంది· విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది·

నిర్బంధ విద్య:· 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ నిర్బంధ విద్య అమలు చేస్తామన్నారు· చాలా సంతోషం· దీనిని నేను బలపరుస్తున్నాను· అయితే పుస్తకాలు, బట్టలు సరఫరా చేయకుండా, కేవలం కాగితాల మీదనే ఈ పథకం పెట్టి, వారిని ఉద్ధరిస్తున్నామని కబుర్లు చెప్పడం వల్ల ఆచరణ సాధ్యం కాదు· ఈ నిర్బంధ విద్య అమలులోకి వచ్చేలా చెయ్యాలి· అదే సందర్భంగా మెడికల్ ఫెసిలిటీస్, పుస్తకాలు, బట్టలు, పలకలు ఖచ్చితంగా అందించి, అమలు చేయాలి· గ్రామాలలో వ్యవసాయదారుల పిల్లలు, పేదలు, వారు ఇంట్లో చాలా ఇబ్బందులు పడుతూంటారు· ఈ పథకం సక్సెస్ కావాలంటే, మధ్యాహ్న భోజన పథకం కూడా అమలులోకి తేవాలి· దీని వల్ల ప్రతి బాలిక, బాలుడు స్కూలుకు వచ్చే అవకాశం ఉంటుంది· కనీసం సంతకం చేయడం, చదవడం అనేవయినా నేర్చుకుంటారు, గత ప్రభుత్వం కొంత కాలం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది· ఈ ప్రభుత్వం యొక్క బడ్జెటులో అసలు ప్రపోజల్ కూడా లేదు· కనుక మధ్యాహ్న భోజన పథకంలో పాటు, ఉచిత పుస్తకాలు, ఉచితంగా బట్టలు మొదలైనవి అందచేస్తే, ఈ పథనం సక్సెస్ అవుతుంది· కేవలం కాగితాల మీద ఉంటే, ప్రయోజనం ఉండదు·

రోడ్లు:· హరిజన వాడలలో రోడ్లు వేస్తామని అన్నారు· బడ్జెటులో రు· 50 లక్షలు కేటాయించారు· ఎంత విచిత్రం? హరిజన కాలనీలలో మరుగుదొడ్లు లేక ఇబ్బందిగా ఉంది· రోడ్లు సరిగా ఉండవు· వర్షాకాలం వస్తే గజంలోతు నీళ్లలో నడవవలసి వస్తుంది· దీనికిగాను కేవలం రు· 50 లక్షలు కేటాయించడం అంటే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతోంది· ఖచ్చితంగా హరిజన కాలనీలలో, వెనుకబడిన తరగతుల వారి కాలనీలలో రోడ్లు వేయాలి· కేటాయింపులు సరిగ్గా లేవు మరొకసారి ఆలోచించి, కేటాయింపులు పెంచాలి·

ఇళ్ల స్థలాలకు భూసేకరణ చాలా ప్రసిద్ధి చెందినది· గత ప్రభుత్వం వారి అవకాశాల మేరకు కొన్ని కార్యక్రమాలను చేపట్టారు· 1960 నుండి 1990 వరకు దీని కోసం రు· 123·70 కోట్లు కేటాయించారు· 1990 వరకూ రు· 26·33 కోట్లు బకాయిలున్నాయి· గత ప్రభుత్వ కాలంలో రు· 26·33 కోట్లు బాకీలున్నాయి· భూసేకరణకు రు·11 కోట్లు 1990–91 సంవత్సరానికి గాను కేటాయించారు· ఇది పాత అప్పులు తీర్చడానికా? లేక క్రొత్తగా భూసేకరణకా? ఆ బాకీ గురించి ఏం చేస్తారో చెప్పకుండా, కేవలం రు· 11 కోట్లు కేటాయించి ఊరుకున్నారు· చాలా గ్రామాలలో హరిజన భూములను ఎక్విరీ చేసి, పట్టాలు ఇవ్వకుండా, లెవెలింగ్ చెయ్యకుండా, పక్కా బిల్డింగ్స్ నిర్మించకుండా ఉన్నాయి· చాలా తెలివిగా పత్రికలలో బ్యాన్ తొలగించామన్నారు· దేనికి తొలగించారు? రామారావుగారి ప్రభుత్వంలో బిల్డింగ్స్ కట్టడానికి కల మెటీరియల్‌ని తొలగించడానికా? క్రొత్తగా భూసేకరణకు బ్యాన్ తొలగించారా? బ్యాన్ దేనిపై తొలగించారో చెప్పలేదు· హరిజనులకు భూసేకరణ విషయంలో అన్యాయం జరిగింది· కేటాయించిన రు· 11 కోట్లు చాలవు· చాలా గ్రామాలలో భూమి లెవెలింగ్ అయింది· ఉదాహరణకు

అచంట మండలం, వేమవరం, పడమటపాలెంలో రు· 87 వేలు ఖర్చు చేసి లెవెలింగ్ చేస్తూ, పక్కా టిల్లింగ్స్ కట్టారు· కానీ ఆ డబ్బు ఇంత వరకూ ఆ కంట్రాక్టరుకు చెల్లించలేదు· సెంట్రల్ గవర్నమెంటు ఎన్·ఆర్·ఇ·పి· నిధులు ఇవ్వడం మానేసింది కనుక చెల్లించడానికి డబ్బు లేదంటున్నారు· గ్రాంట్లు వచ్చిన తరువాత ఇస్తామంటున్నారు· ఇది ఎంత దారుణం? ఈ విధంగా చాలా గ్రామాలలో ఉంది· భూసేకరణ విషయంలో పెద్ద కబుర్లు చెప్పడమే కానీ ఆచరణలో హరిజనులకు అర్హులైన వారందరికీ కనీసం రావలసింది కూడా వచ్చే అవకాశం బడ్జెటు ప్రకారం కనిపించడం లేదు· దీనిని నేను నిరసిస్తున్నాను·

బాలసదనాలు 1989-90 సంవత్సరంలో 6 భవనాలకు రు·50 లక్షలు కేటాయించారు 1990-91 సంవత్సరంలో కూడా రు· 50 లక్షలు కేటాయించారు· నిర్వహణకు 1989-90 సంవత్సరానికి రు· 129 లక్షలు కేటాయిస్తే, 1990-91 సంవత్సరానికి రు·122·60 లక్షలు కేటాయించారు· బాలసదనాలు, పిల్లల ఉపయోగంకోసం కేటాయించిన బడ్జెటు గతంలో కంటే తగ్గించారు· ఇది సరైన పద్ధతి కాదు· దీని వల్ల సర్వేపల్లి కాదు· బడ్జెట్ కేటాయింపు పెరగాలి·

వృద్ధాప్య పెన్షన్లు: పిట్టారి వీరమ్మ, ఎల్లమల్లి గోపమ్మ అనే ఇద్దరు వృద్ధులకు పోడూరు మండలం, పండిత పిట్టారు గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లాలో వృద్ధాప్య పెన్షన్స్ శాంక్షన్ అయితే, ఎవరైనా ముందు వారు పనిపోతేనే వీరికి ఇస్తామని అన్నారు· ఎవరైనా ఆ మండలంలో ఒకరు పెన్షను తీసుకుంటూ, పనిపోతేనే, తరువాతి వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు· ఎంత దారుణంగా ఉంది ఈ నిబంధన? చాలాకాలంగా పిల్లలు లేక, తోడు లేక, తిండి లేక బాధపడే వారికి, ఎవరో పనిపోతేనే ఇస్తాము, ఎవరూ పోలేదు కనుక ఇవ్వము అంటే ఎట్లా? కాబట్టి అర్హులైన వృద్ధులందరికీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను·

వ్యవసాయ కూలీలకు వచ్చే పెన్షను విషయం కూడా చాలా విచిత్రంగా ఉంది· పోడూరు మండలం, పండితవల్లూరు గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి – అళ్ల అమ్మన్న, పట్టికూటి పాటయ్య అనే ఇద్దరికి రెండు సంవత్సరాల క్రితం, వారు అప్లయి చేయగా ఇద్దరు పనిపోయారని అధికారులు వ్యవసాయ కూలీలకు వచ్చే పెన్షన్ మంజూరు చేశారు· తీరా మాస్తే, వారు పనిపోలేదని, పెన్షను తీసుకుంటూనే ఉన్నారని చెప్పి, వీరికి ఇవ్వడం లేదు· ఇటువంటి అవకతవకలు చాలా ఉన్నాయి· 28 లక్షల మంది నిరుద్యోగులున్నారు· వ్యవసాయ కూలీల మీద చాలా తీపి కబుర్లు చెప్పి, ఆచరణలో మాత్రం అనేక అడ్డంకులు పెడుతున్నారు· కనుక వృద్ధులైన అందరు వ్యవసాయ కూలీలకు అర్హులైన వారందరికీ రు· 100 పెన్షను వచ్చేలా చేయాలి· అట్లాగే దేవబ్రాతుల నారాయుడు, అచంట మండలం, అచంట వేమవరం, పశ్చిమ గోదావరి జిల్లా – ఇతడికి కూడా రావలసి ఉంది· ఖచ్చితంగా అర్హత కలిగిన వారందరికీ పెన్షను అందచేస్తే, ప్రభుత్వ సహాయం తాము పొందగలుగుతున్నామనే తృప్తి వారు ఫీల్ అవుతారు· సక్రమంగా చెయ్యకుండా, బడ్జెటు కేటాయింపులు సరిగ్గా లేకుండా, పేపర్లలో అంకెలు వేస్తే ప్రయోజనం ఉండదు· ప్రజలు చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు· అన్నీ గ్రామాలలో అర్హులైన వారందరికీ ఇవ్వాలని కోరుతున్నాను·

నిరుద్యోగ భృతి విషయం:· నిరుద్యోగులు రోశయ్యగారి లెక్కల ప్రకారం 25 లక్షల మంది ఉన్నారు· ఈ నిరుద్యోగులలో మనం బుక్ చూసినప్పుడు సగానికి సగం ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· లు ఎం·బి·ఏలు, బి·ఏలు· ఇంటర్‌మీడియట్, ఇంజనీరింగు చదివి ఉద్యోగాలు లేక రోడ్లు వెంబడి పడి తిరగడం చూస్తున్నాము· ఎస్·సి· రిజర్వేషన్లలో బి·సి·లు ఈక్వలెంట్ ఓ·సి· లతో కాంపిటిటివ్ ఎగ్జామినేషన్స్‌లో రావడం, ఫీలప్ కావడం మనం చూస్తున్నాము· పశ్చిమ బెంగాల్ కేరళ, త్రిపుర రాష్ట్రాలలో ఎంప్లాయ్‌మెంటు ఎక్సేంజీలలో ఎవరయితే పేర్లు నమోదు చేయించుకొని నిరుద్యోగులుగా ఉన్నారో వారికి నిరుద్యోగ భృతి ఇస్తున్నారు· వామపక్ష ప్రభుత్వం వున్న రాష్ట్రాల్లోనే ఇస్తున్నారు· మీరు ఈ విధమయిన నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వకూడదు? నిజంగా మీ పార్టీకి కనుక, మీ ప్రభుత్వానికి గనుక మీ విధానాలలో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· లకు సంక్షేమ కార్యక్రమాలు చేయాలనీ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగ భృతి ఇవ్వాలి· అందరికీ ఇవ్వమని అడగడం లేదు· కనీసం ఎంప్లాయ్‌మెంటు ఎక్సేంజీలలో ఎవరయితే పేర్లు నమోదు చేసుకొని ఉన్న ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు కొద్ది మేరకయినా ఈ విషయం అమలు పరచండి· మన దేశంలోనే 4, 5 రాష్ట్రాలు నిరుద్యోగ భృతి ఇస్తున్నాయి· దానిని ఆసరాగా తీసుకొని అమలు జరిపినట్లయితే ఖచ్చితంగా మీ పార్టీ పేరు పెరుగుతుంది· మీ ప్రభుత్వం పేరు పెరుగుతుంది· ఆ విధంగా కాకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి బడ్జెట్‌లో గతంలో కంటే ఎక్కువ కేటాయించినామని మాయ మాటలు, కాకమ్మ కబుర్లు చెప్పి, పేపర్లమీద అంకెలు వేసుకొన్నట్లయితే ప్రజలు నమ్మరు· అందుచేత నేను డిమాండు చేసేది ఏమంటే – ఎవరయితే నిరుద్యోగ ఎస్·సి·, ఎస్·టి·, బి·సి లు ఎంప్లాయ్‌మెంటు ఎక్సేంజీలలో నమోదు చేయించుకున్న దాని ప్రకారం నిరుద్యోగ భృతిని నెలకు రు· 30, 40, 50 లు కేటాయించండి· అందరికీ కాకపోయినా కొంతమందికయినా నిరుద్యోగ భృతినివ్వాలని మా పార్టీ తరఫున డిమాండు చేస్తున్నాను·

బి·సి· వెల్ఫేర్‌లో మత్స్యకారులూ, చేనేత వారూ, గీత కార్మికులకూ వ్యవసాయ కూలీలకూ, మినిమమ్ వేజెస్ యాక్ట్ పెట్టి అమలు చేయమని మేము చెప్పాము· కనీస వేతన చట్టం అమలు జరిపితే ఈనాడు సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరుగుతాయి· ఈనాడు మీరు అనేక కబుర్లు అసెంబ్లీలోనూ బయట కానీ చెబుతున్నారు· వాస్తవంగా కనీస వేతన చట్టం లేకుండా ఉండడం వల్ల 12 నెలల్లో కనీసం 3 నెలలు కూడా పని లేకుండా ఉన్నారు· బ్రతికే పరిస్థితి లేక జీవనాధారం లేక బాధపడుతున్నారు· పశ్చిమ గోదావరి జిల్లాలో వ్యవసాయ కార్మికులూ, బి·సి·లు, మత్స్యకార్మికులూ, రజకులూ, గీత కార్మికులూ ఎంతో మంది ఉన్నారు· మాకు పని ఇప్పించండి, మేము పని చేస్తామూ అంటే సంవత్సరానికి రెండు నెలలు కూడా పని లేని పరిస్థితి ఉంది· కనుక చట్టం అమలు పరచండి· కొద్దిమేరకయినా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి· అధికారులను సపరేట్‌గా నియమించి వారిని యాక్టివ్ చేయండి· చట్టం అమలుజరిపేలా చూడాలని డిమాండు చేస్తున్నాను·

ట్రైబల్ వెల్ఫేర్: అధ్యక్షా, గిరిజన సంక్షేమం విషయం ఎంత ఘోరం అంటే ఈనాడు మిత్రులు చెప్పారు· వన్ ఆఫ్ 70 యాక్ట్ గురించి· నాన్ ట్రైబల్స్, ట్రైబల్స్ యొక్క భూములను ఆక్యుపై చేసుకోవడం కానీ, కొనడం గానీ వీలులేకుండా ఈ యాక్ట్

పెట్టారు. గిరిజన సంక్షేమం అన్నారు కానీ ఎక్కడా ఈ యాక్ట్ గురించి ఎత్తలేదు. ఎంత దారుణం? ఒక ప్రక్కన సంక్షేమం అభివృద్ధి చేద్దామూ అంటారు. బడ్జెటు పెంచామూ అంటున్నారు. గిరిజన సంక్షేమంలో 1 ఆఫ్ 70 యాక్ట్ అన్నది పొందుపరచకుండా, ఆ ప్రస్తావన లేకుండా, చేస్తామూ అంటే మాత్రం బి.సి.లు ఎస్.సి.లు ఎస్.టి లకు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. ఈ వన్ ఆఫ్ 70 యాక్ట్ అమలు జరపండి. ఈనాడు విశాఖపట్నం జిల్లా కానీ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కానీ నాన్ ట్రైబల్స్ భూములను ఆక్యుపై చేసుకొని ఉన్నందువల్ల – ఎవరయితే ట్రైబ్ ఉన్నాడో, వాడు పెడకళ్లు ఎత్తుకుంటూ, గోచీ పెట్టుకొని కొండ ఎక్కి చెట్లు కొట్టుకొనే పరిస్థితి ఉంది. కుంకుళ్లు, చింతపండు అమ్ముకుని జీవించే పరిస్థితి ఉంది. ఈ చట్టం అమలు చేయకపోవడం వల్ల నాన్ ట్రైబల్స్ ట్రైబల్ భూములను ఆక్యుపై చేసుకొని ఆ భూమిని సాగుచేసుకుంటున్నారు. స్టేట్ మొత్తం ఎంక్వయిరీ వేయండి. ఎవరయితే ల్యాండ్ ఆక్యుపై చేసుకొని ఉన్నారో, ఆ ల్యాండ్‌ను వెనుకకు తీసుకొని దానిని ట్రైబల్స్‌కు ఇప్పించండి. గిరిజన కార్పొరేషన్‌లో చాలా అవినీతికి నిలయమై ఉంది. ఎందుకంటే ఈ గిరిజన కార్పొరేషన్‌లో తేనె రు. 5 లకు అమ్ముతున్నారు. చిల్ల గింజలూ, పుష్ప గింజలూ, కరక్కాయ, పిక్క తీసిన చింతపండు 2.50 లు పిక్క తీయనిది రు. 2/– తుంగ చాప రు. 4 లు, చీపురు రు. 1/– అమ్ముతున్నారు. బయట చూస్తే చీపురు రు. 10/– లు, చింతపండు రు. 15/–లు. ఈ గిరిజన కార్పొరేషన్ వారు గిరిజనుల దగ్గర రు. 3 లకు తీసుకొని అదే కార్పొరేషన్ బయట రు. 15/– లకు అమ్ముతుంటే దారుణమయిన పబ్లిక్ ఎక్స్‌ప్లాయిటేషనో చూడండి. గిరిజన సంక్షేమం పేరు చెప్పి, గిరిజన కార్పొరేషన్ పేరు చెప్పి చింతపండు, తుంగచాప తప్ప జీగురు మొదలైనవన్నీ కూడా – గిరిజనులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఐ.ఏ.ఎస్. అధికారులూ, గిరిజన కార్పొరేషన్ వారూ కుమ్మక్కై గిరిజనులను అన్యాయం చెస్తున్నారు. గిరిజన కార్పొరేషన్ సిస్టమ్యాటిక్‌గా పని చేయడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకొంటుంది? గిరిజన కార్పొరేషన్ బయట ఎంత ధరకు అమ్ముతుందో – తుంగ చాప కానీ, తేనె కానీ, చింతపండు కానీ ఆ ధరలో కనీసం ఒకటి, రెండు రూపాయల తేడాతో కొనండి. అప్పుడే గిరిజన కార్పొరేషన్ వల్ల గిరిజనులకు ఉపయోగం ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు వాస్తవానికి అమలు జరగడం లేదు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను: గిరిజన సంక్షేమం చేయాలంటే వన్ ఆఫ్ 70 యాక్ట్ అయలు పరచండి. గిరిజన కార్పొరేషన్ అధికారుల మీద యాక్షన్ తీసుకోండి. వ్హైదరాబాదులో ఎంత మార్కెట్ రేటు ఉందో దానిలో 1,2 రూపాయలు తగ్గించి గిరిజనుల వద్ద కొనండి. స్వతంత్రం వచ్చి 40 ఏళ్లు గడిచినా ట్రైబల్స్ గోచీ పెట్టుకొని కొండ పైకి 10 కి.మీ ఎక్కి చెట్టు కొట్టి కుంకుళ్లు తీసుకువచ్చి, బుట్ట చింతపండు రు. 2.50 లకు అమ్ముకునే స్థితిలోనే ఉన్నాడు. పాడేరు బజారులో, అరకులోయలో, ఎంత అన్యాయం? ఎంత ఘోరం? చట్టాన్ని సాధ్యమయినంతవరకూ అమలు చేయండి. అన్ని చర్యలూ తీసుకోండి.

మెటర్నిటీ, శిశు సంక్షేమం: అనేక గ్రామాలలో అనేక మంది పిల్లలు మెడికల్ ఫెసిలిటీస్ లేక అనేక రోగాలతో చనిపోతున్నారు. తగిన కేటాయింపులు లేవు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లేని గ్రామాల్లో వీటిని స్టార్ట్ చేసి మెటర్నిటీ, శిశు సంక్షేమం చేయాలని కోరుతున్నాను.

ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు క్యాస్ట్ సర్టిఫికేట్లు ఇస్తున్నారు. ఒక విద్యార్థి క్యాస్ట్ సర్టిఫికేటు కావాలంటే ఎం.ఆర్.ఓ. నాన ఇబ్బందులూ పెడుతున్నాడు. తండ్రి పేరు ఏసురత్నం ఉంటే క్రిస్టియన్ పేరనీ, తల్లి పేరు మరియమ్మ ఉంటే క్రిస్టియన్ అని సరిఫికేట్లు ఇవ్వడం లేదు. ఆచంట, కోడూరు, పాలకొల్లు మండలాల్లో క్యాస్ట్ సర్టిఫికేట్ల కొరకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దాని వల్ల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ రావడం లేదు. అంతకు మందు తహశీల్దారు సరిఫికేట్లు ఇచ్చేవాడు. తండ్రి ఏమతం అయినా, ఏ దేవుడ్ని పూజించుకొన్నా అతను ఎస్.సి. అయితే సర్టిఫికేట్ ఇవ్వడం జరిగేది. గ్రామపంచాయతీలలో మునసబులూ, కరణాలు ఉండేవారు. వారికి అతను ఎస్.సి అవునో కాదో తెలిసేది. ఇప్పుడు సేర్లను బట్టి సర్టిఫికేట్లు ఇస్తున్నారు. ప్రభుత్వం వారు వెంటనే చర్య తీసుకొని ఒక ఆర్డర్ ఇస్యూచేసి ఎస్.సి., ఎస్.టి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. సంక్షేమ కార్యక్రమాలు సక్సెస్ కావాలంటే గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను తీసుకోండి. కనీసం కొద్ది మేరకయినా అమలు చేయండి. గత ప్రభుత్వం కంటే ఎక్కువ చేస్తారని అనుకోవడం లేదు. ఎందుచేతనంటే బడ్జెటు ఎలాట్‌మెంట్ తక్కువ. ధరలను బట్టి ఎక్కువ చేసినా, పెంకి అంకెలు చెప్పినా ఆచరణలో సాధ్యం కాదు. బడ్జెటు తక్కువ కేటాయించినందుకు మా పార్టీ తరఫున నిరసన తెలియ జేస్తున్నాను. మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- యువ మిత్రులు రాజగోపాల్‌గారు నిరుద్యోగ భృతి గురించి గట్టిగా చెప్పారు. వారు మొదటి వరకూ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వంతో మంచి స్నేహ సంబంధాలు ఉన్నటువంటి వారు. మా పార్టీ అధికారంలోకి రాకముందు నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేసిన మాట గుర్తు ఉండి ఉంటుంది. ఈ సలహా వారికి చెబితే వినలేదా? మీరు సలహా ఇచ్చినా వినకుండా ఉన్నందువల్ల సలహా ఇవ్వడం మానివేసారా?

శ్రీ డి. రాజగోపాల్:- అప్పుడే మా పార్టీ కోరింది. గత ప్రభుత్వం తప్పు చేస్తే, ఈ ప్రభుత్వంకూడా తప్పు చేయాలని లేదు కదా. వాళ్లు యివ్వకపోతే, మీరు ఇవ్వండి రోశయ్యగారు.

శ్రీ కె. రోశయ్య:- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అడిగాను. నేను నా గ్రెడెన్స్ కోసం అడిగాను. ఇదివరలో ప్రభుత్వానికి వారు సలహా ఇచ్చినా వినకుండా మొండిగా వ్యవహరించారా లేకపోతే సలహాయే ఇవ్వలేదా? అది కూడా తెలిస్తే ముందు ఎలా, ఏమిటి అనేది ఆలోచించడానికి దోహద పడుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము వారి పట్ల, వీరి పట్ల క్రిటికల్‌గా వున్నామే తప్ప అన్నిటికి 'తానా తందానా' అనడానికి లేము అనేది దయచేసి ఈ ప్రభుత్వం గుర్తు వుంచుకోవాలని కోరుతున్నాను. వారు నిరుద్యోగ భృతి పెట్టలేదు కాబట్టి వీరు కూడా పెట్టరా? చట్టం చేయమని కోరుతున్నాము. మంచి పని చేయండని కోరుతున్నాము. ఆ ప్రభుత్వం మిత్రపక్షమనే పద్ధతిలో మాట్లాడడం సరైనది కాదు. దయచేసి ఆర్థికశాఖ మాత్యులుగారు చట్టాన్ని తీసుకురావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నిరుద్యోగ భృతి కోసం తెలుగుదేశ ప్రభుత్వం మీద మేము ఎన్నోసార్లు ఒత్తిడి తెచ్చినప్పటికి కూడా వారు సక్రమమైన బిల్లును తీసుకురాలేదు.

వాళ్లు చేయని కారణాన రూరల్ ఎంప్లాయీమెంట్ గ్యారెంటీ స్కీము బిల్లును ప్రవేశ పెట్టాము. బహుశ అది రోశయ్యగారికి తెలియదేమో. అప్పుడు శాసనసభ సమావేశాలు ముగిసాయి కాబట్టి ఆ బిల్లు వీగిపోయింది. మరల మేము ఇంట్రడ్యూస్ చేశాము. బి.జె.పి. పార్టీ తరఫున, మార్క్సిస్ట్ పార్టీ తరఫున ఆ బిల్లును మేము ఇంట్రడ్యూస్ చేశాము. వారి దగ్గర వున్నాయి. వారికి దమ్ములు వుంటే, సత్తా వుంటే ఒప్పుకోమని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- తప్పకుండా ఆలోచిస్తాము. భారతీయ జనతాపార్టీ, మార్క్సిస్ట్ పార్టీ కలిసి నడవడం మంచి సూచనే.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- రెండు పార్టీల తరఫున పెట్టామని చెప్పాము.

Smt. Mary Ravindranath (Secunderabad):- Mr. Deputy Speaker, Sir, at the outset, I thank you for giving me this opportunity, the maiden opportunity, to speak in this August House.

To speak very frankly, the budget allocation under the Social Welfare Demand to the people of Andhra Pradesh is very satisfactory. The basic thing that I want to make out in this House is that though the allocation is good and the allocation of funds to various fields is satisfactory, these funds should reach the proper people at proper time. Allocations have also been made for the educational facilities and incentives to the S.C. Students. Here, I would like to state that the amount of Rs. 30/- per annum for every SC student for two pairs of dress is very less and it should be enhanced to Rs. 50/-, which I feel will help solve the problem. I am sure, the Government will make a note of this suggestion.

Similarly, the amount of scholarships given to SC students should be increased. It was previously Rs. 45/- per annum. Now we have increased to Rs. 100 to Rs. 125/-. A little more increase will solve the problems of students.

Sir, you are aware, the stipends given to ITI students was not satisfactory previously. If it is increased at least now, it will benefit the students of ITI.

During the past seven years, on account of populous schemes of the previous Government, the budget that was allocated could not be utilised and there was diversion of funds. There was no money even to pay the salaries of some of the teachers and the staff. On account of this, the various welfare schemes taken up for the people of Andhra Pradesh were not properly implemented. The hostels were in a very bad shape. I think it was two years back the students started a hunger strike because they were not given proper food. The food that we given was sub-standard. The quality should be improved at least this time. The mess charges to the students is now increased from Rs. 170/- to Rs. 245/- plus some pocket money. It should be seen that they get the mess charges in

proper time. The hostel buildings are not constructed in time. Though we have a few hostels, the hostels are not sufficient as a result of which most of the students are staying in private hostels. This is not only costing them more, but, at the same time, giving an opportunity to the private hostel people to make more money. This should be made note of. The amenities in the hostels should be improved. In some of the girls hostels there are no proper facilities. Proper latrines are not provided and there are no water facilities. Though books and clothes are given, the money that is given to buy books and clothes is ont sufficient. If the amount is increased hereafter, it will help solve the problem.

The information that is given in the note shows that there will be better civic facilities to the people. The budget allocation of rupees fifty lakhs for 1990-91 is good but if it is increased it will be better. The civic amentities in the harijan wadas is not satisfactory. Since our Government has come to power and if these facilities are given to the proper people at the proper time, it will help the people. As you are aware, the drainage problems and the drinking water problem is acute in the harijan-wadas. These people are neglected. Even in some Harijanwadas, electricity is not provided. This should be made a note of. Unless we see that basic amenities are provided to these people, it will not serve the purpose. For the economic support of harijans, cottage industries and small scale industries should be established. More attention should be paid to this aspect. Vocational training should be imparted to the SC students irrespective of the sex. This will benefit them. Most of the girls, who are not properly educated, are finding it very difficult because they have to depend on casual labour. Unless scholarships are given in proper time, girls will not be able to continue their education. For the students staying in hostels, in addition to the mess charges other amenities should be provided at the starting of the course itself. As they start their academic year, the students should be provided with all the amenities like clothes, books and other cosmetic items. If they are given after the academic year, they will have to face the problems meanwhile. Since all these years, they have not been given. It should be done in time. If this is done in the beginning of the year, the students will benefit in toto. Our Government has alsc decided to give 10 Kgs for each SC students for eight months to help them cope up with the nutritional problems. This facility is there for the green card holders. It is a welcome sign. I would like to submit that along with the boys, girls should also be given more encouragement not only in jobs but also where nutritional values are concerned.

Mr. Deputy Speaker:- Please conclude within two or three minutes.

Smt. Mary Ravindranath:- I am speaking for the first time. Why do you want me to conclude within two minutes?

Regarding House site pattas distributed to the SCs, more care should be taken to see that it is not transferred

on other's names. Most of the uneducated are deprived of their pattas and people of other forward classes are there to knock away their pattas. There is in my constituency. I see that most of the harijans and girijans, though they have pattas in their names, they are not able to construct their houses. They are not given a chance to construct and they are forced to sell away their house sites to others. Whatever may be allocation, there is no use unless it reaches the proper people. Some control should be there. Something has to be done to see that the deserving people are helped.

As far as the women are concerned, especially women belonging to SC and ST, number of cottage industries should be started because most of them are sitting idly at home. In the city itself, I find that a lot of women are idle. In the villages they may be going for field work, but in the cities there is lot of unemployment problem. Number of women come to me saying that they are in need of proper employment. There is a ban on the recruitment. Even in the municipalities, where these people can find some employment, they are not coming forward for want of more money. Since we are making budget allocation not only for the municipalities but also the Social Welfare Department, the Social Welfare Department should see that these people are given employment.

Previously, the residential schools in the district were two in number. Now we have three. They have number of problems. The Warden of the Hostel has to go to the city to buy provisions and other requirements of the hostel like ration and vegetables. If the Wardens in the SC hostels are provided refrigerators, it will serve the purpose for preservation of vegetables and also to retain their nutritious value. The Wardens should be made more responsible to maintain the health of the students but also to maintain the nutritious value of the food items they give to the students.

Mr. Deputy Speaker:- You have covered so many points. Please conclude.

Smt. Mary Ravindranath:- Mr. Deputy Speaker, Sir, for the past several years, these sections of people were bearing the brunt by trying to adjust with what is provided and laid before them. I feel that this should not be allowed to continue. They should no longer be neglected because in the long run it will reflect on the health of the country. What I would like to say is that our country is reflected through them. Thank you for giving me this opportunity.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ డిమాండుపైన చర్చలో పాల్గొనే ముందు, వాటికి చేసిన ఎలొకేషన్ను చాలా తక్కువగా వున్నవి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ రోశయ్యగారికి అంత హృదయస్పందన లేకపోయినా యీ వర్గాలమీద, యిద్దరు మహిళా మంత్రులు గీతారెడ్డిగారు శమంతకమణిగారు కనీసం యిప్పటికైనా వారు చేసే ప్రయత్నాలు చేసి ఎలొకేషన్ను స్థాయిని కొద్దిగా యింక్రీజ్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు మీకు తెలుసు – గత ఏడు సంవత్సరాలుగా – బడుగువర్గాలు హరిజనులు, గిరిజనులు, మధ్యులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వము పైన

కొన్ని ఆశలు పెట్టుకున్నారు – అతిగా కాకపోయినా – కొన్ని స్కాలర్‌షిప్స్, పింఛనులు గత ప్రభుత్వం యిచ్చిన సంగతి మీకు తెలుసు· తెలుగుదేశము ప్రభుత్వము రాకముందు కూడ కాంగ్రెస్ ప్రభుత్వము బడుగువర్గాల అభ్యున్నతికి ప్రయత్నాలు చేయడం మనకు తెలిసిందే· శ్రీమతి ఇందిరాగాంధీగారు విప్లవాత్మకమైనటువంటి చట్టాలు రూపొందించిన సంగతి మనకు తెలుసు· అయితే యీనాడు శాసనసభ్యుడు ఒక గ్రామానికి పోతే, వుద్యోగులు, వితంతువులు, వికలాంగులు వచ్చి మూకుమ్మడిగా పేరితే ఆ శాసనసభ్యుడు బయటకు రాగలిగే ప్రసక్తి లేదు· గతములో యిచ్చిన పింఛన్లకు సంబంధించి ఎంక్వయిరీ చేసి వారికి అర్హులు వున్నవని, గత అయిదు సంవత్సరాలుగా యిస్తున్నవి అని చేయడం జరిగింది· తిరిగి కొత్తగా పింఛన్లు యివ్వడం లేదు· ఉన్న వుద్యోగులు, వితంతువులు చనిపోతే తప్ప మళ్ళీ కొత్త పింఛన్లు యిచ్చే స్థితి లేదు· ఏ గ్రామానికి అయిన శాసనసభ్యుడు వెళ్ళితే వికలాంగుడు అయ్యే పరిస్థితి వుంది· దానిని అధిగమించాలంటే దాని మీద సమగ్ర విచారణ చేయాలి· ఎందుకు ఆపుజేసింది, ఎన్ని రోజుల క్రింద ఆపుజేసింది, ఎప్పుడు యివ్వబోతున్నారనేది స్పష్టం చేయాలి· షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ తెగలవారి విషయము – ఆంధ్రదేశంలోనే కాదు, జాతీయ జీవన స్రవంతిలో, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో వారి కంట్రిబ్యూషను ఎంతో వుంది· భారతదేశ సమగ్రతను కాపాడడానికి వారు ఎంతో ప్రయత్నం చేశారు· కాని వారికి – హాఫ్‌హార్టెడ్‌గా – ఏ ప్రభుత్వం వున్నా కూడ – బడ్జెటు ఎలొకేషన్ వుంది· ఈనాడు హరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నాయి· కారంచేడులో గాని ధేచవరం, బడాయిగడ్డలో గాని నగరిలో గాని వారి మీద ఎన్నో అత్యాచారాలు జరిగాయి· అవన్నీ జరిగినప్పటికీ వాటిని సమర్థవంతంగా మనం ఎదుర్కోలేని పరిస్థితులలో ఉన్నాము· ఏ పార్టీ కాని దానికి సంబంధం లేదు, ప్రభుత్వాలకు సంబంధం లేదు· కారంచేడులో అత్యాచారం జరిగినప్పుడు అన్ని పార్టీలకు చెందినవారం అక్కడికి పోయాము· శ్రీ బాగారెడ్డిగారి నాయకత్వంలో పోయాము· బడాయిగడ్డకు పోయాము· పోయినప్పుడు వారిని మేము పిసిగించిన సంఘటనలు జరిగాయి· జరిగిన సంఘటనలు తెలుసుకొనడానికి – ఏ విధంగా అత్యాచారాలు జరిగాయి, ఎంతమందిని భంపారు, దీనికి పూర్వాపరాలు ఏమిటని వారిని ఎంతో పిసిగించాము· వారి నుంచి సమాచారం రాబట్టడానికి, ఆ జరిగిన సంఘటన తెలుసుకొనడానికి ఎంతో పిసిగించాము· నేను నిజంగా చెబుతున్నాను· శ్రీ బాగారెడ్డిగారు అక్కడ ఉన్నారు· కారంచేడులో మేము హాస్పటలులో స్త్రీలతో మాట్లాడుతూ ఉంటే ఒక స్త్రీ మా దగ్గరకు వచ్చి ఏమండీ, మీరు ఎన్నోసార్లు అడుగుతున్నారు, ఏమేమో అడుగుతున్నారు, కనీసం మాకు ఏమైనా డబ్బు ఇచ్చి పోవడం లేదు, పిందుతులను అరెస్టు చేయడం లేదు, వారు చేసిన అత్యాచారాలు ఏమో కాని మీ నాయకులందరూ మామీద చేస్తున్న అత్యాచారాలు ఎక్కువై పోయాయని ఆమె చెప్పడం జరిగింది· ఈ విధంగా వారు పిసిగిపోతున్నారు· బడాయిగడ్డ సంఘటనలో కూడా అలాగ జరిగింది· వీటికి సరైన చట్టాలు లేకపోవడంవల్ల వీటిని సరిగా అమలు చేయలేని కారణంవల్ల ఇటువంటి అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయి· ఉద్యోగావకాశాలు కాని లేకపోతే పాఠశాలలో అడ్మిషన్లు కాని – ఈ అవకాశాలన్నీ హరిజనులు, గిరిజనులు కోల్పోతున్నారు· వారికి చట్టబద్ధంగా రావలసిన ఉద్యోగాలు వారికి దొరకడం లేదు· వారి స్థానంలో అగ్రవర్ణాల వారు అప్పాయింటు అవుతున్నారు· దానికి సమర్థవంతంగా నిలిపే ధైర్యం కాని చట్టం కాని మనకు లేదని మనవిచేస్తున్నాను· ఈనాడు ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్సు యాక్టు, 1955 సంగతి మీకు తెలుసు· ఆంధ్రప్రదేశ్‌లో అది అమలు అవుతుంది· ఒక్క జిల్లాలో

కాని ఫలానా వ్యక్తిమీద కాని మేము చర్య తీసుకున్నామని ధైర్యంగా చెప్పే పరిస్థితి లేదు. కలెక్టర్లు కాని ఆ జిల్లాలకు సంబంధించిన ఎస్.పి.లు కాని తరచుగా సమావేశాలు చేసి హరిజనులమీద అంటరానితనం నేరం క్రింద ఏమైనా కేసులు బుక్ చేసారా? మీగిలిన కేసుల గురించి కాని వారిమీద జరిగిన అన్యాయాలను కాని ఎలాగ అరికడుతున్నామని సమీక్షించడం లేదు. అది సమీక్షించడం ఎంతైనా అవసరమని మనవిచేస్తున్నాను. సర్వేసెన్సులోను, ఎడ్యుకేషనల్ ఇనిసిట్యూషన్సులోను రూల్ ఆఫ్ రిజర్వేషనును వయొలేట్ చేస్తున్నారు. శాసనసభలో ఈ డిమాండ్సు ప్రవేశపెట్టక ముందు 3 రిపోర్టులు సభ ముందు పెట్టడం జరిగింది. షెడ్యూల్డ్ కాస్ట్ వెల్ఫేరు కమిటీ వారు 7వ, 8వ, 9వ రిపోర్టులను సభముందు పెట్టడం జరిగిండి. 1985-87 సంవత్సరాలలో ఈ వెల్ఫేరు కమిటీ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు తీసుకున్నారు. శాంపుల్‌గా మహబూబ్‌నగర్, నిజామాబాద్, అలాగే మరికొన్ని జిల్లాలు తీసుకున్నారు. అందులో వారు రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించిన సందర్భాలు ఒక్కటి కూడా లేదు. ఈ మూడు రిపోర్టులలో కేవలం కొన్ని సందర్భాలు మాత్రమే మీకు మనవిచేస్తాను. నిజామాబాద్ జిల్లా ప్రజా పరిషత్తుకు ఈ కమిటీవారు వెళ్ళారు. అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషను పాటిస్తున్నారా, లేదా, హరిజనులకు చట్టబద్ధంగా రావలసిన శాతం ఇస్తున్నారా లేదా, రోస్టర్ సిస్టం పాటిస్తున్నారా, లేదా అని పరిశీలిస్తే స్కూలు అసిస్టెంట్సు – సెంకడరీ గ్రేడ్ పోస్టులలో 28 బ్యాక్‌లాగ్ ఉన్నాయి. ఆ విధంగానే ఎస్‌జిబిటిలో 17 పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. రికార్డు అసిస్టెంటు 1, పిఇటిలో 2 పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. ఈ కమిటీవారు ఇది మూసి రూల్ ఆఫ్ రిజర్వేషను ఖచ్చితంగా అమలు చేయాలని ఒక మాట చెప్పి వచ్చారు. ఆ కమిటీ రిపోర్టు సభముందు ఉంచారు. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కనీసం సంబంధిత అధికారులు కాని మంత్రికాని ప్రభుత్వం కాని ఒక క్షణం కూడా ఆలోచించలేదు. ఇంత దారుణంగా రిజర్వేషన్సు పాటించబడడం లేదు. దానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో ఒక్క మాట కూడా చెప్పలేదు. ఎటువంటి రిపోర్టు వారు ఇవ్వలేదు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లోని డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఆఫీసును కమిటీవారు విజిట్ చేసారు. కమిటీవారు ఆ బ్యాక్‌లాగ్ వెకెన్సీల వివరాలు చెప్పారు. స్కూల్ అసిస్టెంటు గ్రేడ్–2 లో 5 పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి, గ్రేడ్–2 హిందీ పండిట్సు 1 పోస్టు, స్పెషల్ టీచర్సు 2 పోస్టులు, జూనియర్ అసిస్టెంటు 1 పోస్టు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. ఈ మూడు పుస్తకాలలో – సెవెంత్ రిపోర్టు, ఎయిత్ రిపోర్టు, నైంత్ రిపోర్టులలో స్పష్టంగా బ్యాక్‌లాగ్ కనుక్కొని వివరించి చెప్పారు. హరిజనులకు చట్టబద్ధంగా రావలసిన ఈ పోస్టులు ఫిలప్ చేయలేదు. దీనిమీద ఎటువంటి యాక్షను లేదు. దీనికి సుప్రీం కోర్టు ఒక అబ్జర్వేషను చేసింది. దానిలో వారు స్పష్టంగా ఏమి చెప్పారంటే – "Obviously, Art. 16(4) of the Constitution was not designed to get more harijans in the Government as scavengers and sweepers, but as officers and bosses so that the administrative power may become the common property of high and low, homogenised and integrated into one country." ఈనాడు కొంతమంది హ్యూన్ పోస్టులలో లేకపోతే స్కావెంజరు పోస్టులలో ఫిలప్ చేసారు కాని మిగిలిన పెద్దపెద్ద పోస్టులలో హరిజనులకు, మిగిలినవారికి స్థానం లేదు. ఉద్యోగావకాశాలు పొందడానికి అర్హులు లేరా అంటే ఎంతోమంది ఎడ్యుకేటెడ్ యూత్ ముందు ఉన్నారు. అయినా వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ఒక కాన్ఫిగ్రీ

జరుగుతున్నది· ఈనాడు మన రాష్ట్రంలో రూల్ ఆఫ్ రిజర్వేషను అమలు జరగడం లేదు కనుక చట్టబద్ధంగా అమలు చేయడానికి ఒక చట్టం తీసుకొనిరండి· మీరు ఒక చట్టం తీసుకొని వస్తే – రాజ్యాంగబద్ధంగా ఉన్న అర్టికల్సులో డైరక్టివ్ ప్రిన్సిపుల్సు ఆఫ్ స్టేట్ పాలసీస్‌లో ఇవన్నీ చెప్పబడ్డాయి· మనం చట్టం తీసుకొని రావచ్చు· కొన్ని రాష్ట్రాలలో ప్రయత్నాలు జరిగాయి· వారు పీనల్ ప్రొవిజను పెట్టలేదు· మీరు వెంటనే ఒక చట్టం తీసుకొని రండి· ఈ శాసనసభలో కాకపోతే వచ్చే శాసనసభలో ప్రవేశపెట్టండి· దానిలో ఒక పీనల్ ప్రొవిజను పెట్టండి· ఏ అధికారి అయినా కాని – సెక్రటేరియట్‌లో కాని ఎక్కడైనా కాని మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించకపోతే అయనను జైలులో పెట్టే ప్రొవిజను మీరు పెట్టండి· పెడితే ఈ రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించడం జరుగుతుంది· అప్పుడే ఎంతోమంది హరిజనులకు, గిరిజనులకు చట్టబద్ధంగా ఉద్యోగాలు దొరికే అవకాశం కలుగుతుంది· 1981 సెన్సెస్ ప్రకారంగా చూస్తే దాదాపు 66 శాతం ఉన్నటువంటి హరిజనులు, గిరిజనులలో ఎంతోమంది బాండెడ్ లేబరుగా ఉన్నారు· ఇంతకుముందే శ్రీ రోశయ్యగారు చెప్పారు· వారికి అనుగుణంగా ఒక చట్టం తీసుకొని రావాలని చెబుతున్నాను· సోషల్ వెల్ఫేరు డిమాండులో మీరు కొన్ని కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేసినంత మాత్రాన వారిని శాటిస్ఫై చేయలేరు· ఈనాడు హరిజనులు, గిరిజనులు ఎంతోమంది విదేశాలకు పోతున్నారు· ఆ దేశాలవారు అక్కడ వారి శ్రమను ఉపయోగించుకొంటున్నారు· ఆ దేశాలు అభివృద్ధి చెందుతున్నాయి· వారు డబ్బులు సంపాదిస్తున్నారు· ఆ శ్రమ వారు ఇక్కడ కూడా చేయవచ్చు· ఆ లక్షలాది హరిజనుల గిరిజనుల శ్రమను ఇక్కడ ఉపయోగించుకొని ఎన్నో చెక్‌డామ్సు నిర్మాణం చేయవచ్చు, చెరువుల నిర్మాణం చేయవచ్చు, కుంటలు నిర్మాణం చేయవచ్చు· ప్రణాళికాబద్ధమైన ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు· అది చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· లిటరసీ లెవెల్ చూస్తే కేవలం 21·38 ఉంది· ఆల్ ఇండియా యావరేజి 41·30 ఉంది· ఎస్·సిలకు చెందిన స్త్రీల శాతం అతిదారుణంగా ఉంది· 10·93 శాతం మాత్రమే ఉంది· ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని మండలాలలో ఒక శాతం కూడా చదువుకున్నటువంటి స్త్రీలు లేనటువంటి దుస్థితి మనకు ఉంది· ఎడ్యుకేషను ఫెసిలిటీస్‌లో సమగ్రమైనటువంటి ప్రణాళికా రచన లేనట్లుగా స్పష్టంగా ఈ డీమాండులో కనిసిస్తున్నది· గత 7 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేసింది· తెలుగు బాల మహిళా ప్రాంగణం, మహిళా బజార్ ప్రదేశం మొదలైన కార్యక్రమాలు చేసింది· తెలుగు బాల మహిళా ప్రాంగణం, మీగతా వాటికొరకు తెలుగుదేశం ప్రభుత్వంలో కొన్ని కార్యక్రమాలు చేశారు· తెలుగుదేశం ప్రభుత్వం ఈ సోషల్ వెల్ఫేర్‌లో ఎంతో సాధించింది అని నేను అనడం లేదు· ప్రాథమికంగా డెస్టిట్యూట్, డిజర్టెడ్ స్త్రీలను ఒక దగ్గిర పెట్టి, వారిని బాగుపర్చడానికి కొన్ని స్కీమ్సు వారు చేపట్టారు· వారి మీద మొదటి సంవత్సరం దాదాపు 55 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు, తరువాతి సంవత్సరం రు· 2·20 కోట్లు కూడా ఖర్చు పెట్టారు· అనాథస్త్రీలను, వారి పిల్లలను ఒకచోట పెట్టడం, వారిని చదివించడం జరిగింది· అటువంటి ఆలోచన మీరు ఏమి చేస్తున్నారు తెలపమని కోరుతున్నాను· బజార్‌భూమి ప్రదేశం కోసం స్త్రీలు ఎంతో అవస్థపడుతున్నారు· అమెరికాలాంటి ఫారిన్ కంట్రీస్‌లో భారతీయులకు స్నేట్‌సాయిల్ ఎలా డిస్‌పోజ్ చేయాలో తెలియదు, అది చేయనంత వరకు దేశం బాగుపడదు అంటారు· అలాంటి విషయంలో మీరు ఏమీ ఆలోచన చేయలేదు· క్విపుల్స్ పిల్లలు పుట్టినట్టయితే ఆ తల్లి ఎటెన్షన్ అంతా ఆ పిల్ల మీదే ఉంటుంది· ఆ పిల్ల నవ్వుల పాలు కావద్దని ఆ కుటుంబం మొత్తం ఎటెన్షన్ ఆ పిల్ల మీదే ఉంటుంది·

మన దగ్గర వికలాంగులు ఎందరు ఉన్నారో ప్రభుత్వం లెక్కలు చెప్పలేదు· వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం ప్రతి పది మందికి ఒకరు వికలాంగులు· ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 65 లక్షల మంది ఉన్నారు· 1983లో డైరెక్టరేట్ ఆఫ్ ఫిజికల్లీ హాండీకేప్డ్ స్థాపించడం జరిగింది· వారు చక్కగా పని చేస్తున్నారు· దాని బడ్జెటు 1983-84లో రు·125·61 లక్షలు ఉండేది· 1984-85లో రు· 192·61 లక్షలు, 1985-86లో రు· 200·00 లక్షలు, 1986-87లో రు· 264·00 లక్షలు, 1987-88లో రు· 290·00 లక్షలు, 1988-89లో రు· 300·00 లక్షలు, 1989-90లో రు· 300·00 లక్షలు ఉండి· 1990-91కి రు· 160·00 లక్షలకు తగ్గించింది ఈ ప్రభుత్వం· 1983లో ఫిజికల్లీ హాండీకప్డ్‌కు ప్రత్యేకమైన డైరెక్టరేట్ ప్రారంభించిన తరువాత వికలాంగులు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు· వారికి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టుకొన్నారు· మీరు ఈ బడ్జెటులో తిరోగమనం చేస్తే ఈ ప్రభుత్వానికి ఫిజికల్లీ హాండీకేప్డ్ మీద ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తున్నది· మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే – వికలాంగుల లెక్కలు మనకు తెలియదు, అందుకని ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పరిచి మొత్తం వికలాంగులు ఎంతమంది ఉన్నారు సర్వే చేయించి తెలుసుకోండి· వారి సంక్షేమం కోసం పథకాలు తయారు చేసి అమలు చేయండి· వారికి రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించండి· సాంఘిక సంక్షేమం విషయంలో – ఎన్నో అవసరాలు ఉన్నా – గత అయిదు సంవత్సరాలలో దొభీ ఘాట్స్ నిర్మించారు – ఈ మంత్రిగారికి ఆ విషయం తెలుసో తెలియదో· అప్పటి ముఖ్యమంత్రి చాలా సందర్భాలలో దొభీ ఘాట్స్‌కు విద్యుచ్ఛక్తి నామమాత్రపు రేటు మీద ఇస్తామని చెప్పారు· దొభీ ఘాట్స్ చాలా నిర్మాణమై విద్యుచ్ఛక్తి కనెక్షన్ లేనందున ఖాళీగా పడి వున్నాయి· ఎలక్ట్రిసిటీ బోర్డు వారు వాటిని మీనే ఇండస్ట్రీగా ట్రీట్ చేస్తాము, సుమారు పది వేల రూపాయల డిపాజిట్ చేయమని అంటున్నారు· కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డుతో సంప్రదించి రైతులకు ఇస్తున్నట్లుగా స్లాబ్ రేట్ పద్ధతిలో ఈ దొభీ ఘాట్స్‌కు కూడా కరంటు ఇవ్వాలని కోరుతున్నాను· ఆ విధంగా ఒక జి·ఓ· గానీ సర్క్యులర్ గానీ జారీ చేస్తే రాష్ట్రంలో ఉన్న దొభీ ఘాట్స్‌కు ఎంతో ఉపయోగంగా ఉండే అవకాశం ఉంటుంది· స్త్రీల మీద ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి· అబ్‌డక్షన్ ఆఫ్ మోడస్టీ, రేప్స్, మర్డర్స్ జరిగితే ప్రభుత్వం కొన్ని రేట్స్ నిర్ణయించింది – ఎక్స్‌గ్రేషియా విషయంలో· హృదయ విదారకమైన సంఘటనలు జరుగుతుంటే డబ్బు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు· హరిజనుల మీద దౌర్జన్యకర సంఘటనలు జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల విషయంలో వారికి సంతృప్తి కలగడం లేదు· ప్రభుత్వం మీద, ప్రభుత్వంలో ఉన్న నాయకుల మీద, మంత్రుల మీద, అధికారుల మీద వారికి నమ్మకం లేకుండాపోతున్నది· అందువల్ల ప్రతి జిల్లాకు ఒక హరిజన సెల్ ఏర్పాటు చేయండి – దానికి అధ్యక్షుడిగా ఒక హరిజనుడిని పెట్టండి – అందులో అధికారులను, అనధికారులను పెట్టండి – దానికి చట్టబద్ధమైన అధికారాలు ఇవ్వండి – ఆ జిల్లాలో ఏ సంఘటన జరిగినా, వారు రిపోర్టు ఇస్తే, దానికి ఎఫ్·ఐ·ఆర్· గా ట్రీట్ చేసి ఏక్షన్ తీసుకోండి· అప్పుడే హరిజనులకు, గిరిజనులకు మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది· రిజర్వేషన్లు అమలును రెవ్యూ చేయడానికి కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కొన్ని కమిటీస్ పెట్టారు· వారు రిజర్వేషన్లు సరిగ్గా అమలుజరిగాయా లేదా అని చూస్తున్నారు· మీరు చట్టం తెచ్చే ముందు, మీరు కూడా ఇది మన రాష్ట్రంలో అమలుజరపాలని కోరుతున్నాను· ఎక్స్ వన్ ఆఫ్ 1970 ప్రకారం, ఆ ట్రియబిల్ రెగ్యులేషన్ ఏక్ట్ క్రింద

నాన్‌ట్రయిబల్‌కు ట్రయిబల్‌కు మధ్య కూడా ట్రాన్స్‌ఫర్స్ నిషేధించబడ్డాయి· దానికోసం స్పష్టమైన ప్రకటన అప్పటి ప్రభుత్వం చేయలేదు – ఈ ప్రభుత్వమూ చేయడం లేదు· దానివల్ల గిరిజనులు అందోళనకు గురవుతున్నారు· గత ప్రభుత్వం ఒక రికమండేషన్ చేసింది – ఏక్ట్ వన్ ఆఫ్ 1970 క్రింద నాన్‌ట్రయిబల్స్ భూములు అమ్ముకోవచ్చని· ట్రయిబల్ ఏరియాలో ఉన్న భూములు అక్కడ ఉన్న ట్రయిబల్స్‌కే ఇవ్వబడతాయని, అక్కడ ఉన్న ఉద్యోగాలు అన్నీ గిరిజనులకే ఇవ్వాలని ఈ ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నాను· సి·ఆర్·పి·సి·లో ఏంటిసిపేటరీబెల్‌కు ఒక ప్రొవిజో ఉంది· The court can direct the concerned police that in the event of the being arrested, he should be released on bail. ఈనాడు షెడ్యూల్డ్ యేరియాలో యీ ప్రొవిజన్ లేదు· The Cr.P.C. is not extending to those tribal areas. అక్కడ ప్రొట్రాక్టెడ్ ట్రయల్స్ ఉన్నాయి· కమిటెల్ ప్రొసీడింగ్స్ ఉన్నాయి· చిన్న చిన్న నేరాల మీద సంవత్సరాల కొలది అక్కడ ట్రయిల్స్ మీద ట్రయల్స్ జరుగుతున్నాయి· కాబట్టి మీరు తలచుకుంటే ఒక నోట్‌తో Government can extend this Cr.P.C. to that area also. యిన్నిసార్లు చెప్పినా యే అధికారులకు అర్థం కావడం లేదు· మంత్రిగారికి చెప్పినాము· ముఖ్యమంత్రిగారికి చెప్పినాము· ఆలోచిస్తారే కాని ఒక్క రోజులో చేసే పని యింతవరకు చేయడం లేదు· మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఈ న్యూ సి·ఆర్·పి·సి· ఆక్టును రాష్ట్రంలో ఉన్నటువంటి షెడ్యూలు యేరియాకు ఎక్సెండ్ చేసే విధంగా మీరు గవర్నరుగారితో ఆర్డరు తీసుకోవాలని కోరుతున్నాను· రోజ్‌గార్ యోజన్ ఉంది· ఎస్·ఆర్·ఇ·పి· ఆర్·ఎల్·ఇ·జి·పి· లో హరిజనులకు ప్రత్యేకంగా కోటా యిచ్చినాము· కాని యీనాడు రూరల్ ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము తీసుకుని రావడం లేదు· ఈ రోజ్‌గార్ యోజనలో 50 పర్సంటు ఆఫ్ ది ఎమౌంటు హరిజనులకు ఉండేటట్లు చూడాలి· ఇంతకు ముందు కొన్ని చట్టాలు చేసినాము· వాటిలో యీ రాష్ట్రంలో ఉన్న హరిజనులకు, గిరిజనులకు సంబంధించిన చట్టాలు అమలులోనికి తీసుకుని వచ్చి వారికి నమ్మకం కల్గించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాము·

శ్రీ టి· వెంకయ్య (తాడికొండ):– ఈ రోజు యీ సంక్షేమం మీద ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటులో అనుకున్నంత ఎలొకేషన్ లేకపోయినా కాని పోయిన ప్రభుత్వం కంటే హెచ్చుగా ఎలొకేషన్ చేసినారనేది సందేహం లేదు· ముఖ్యంగా పోయిన ప్రభుత్వంలో హరిజన సంక్షేమం కోసం 11·3 పర్సంటు కేటాయిస్తే యీ ప్రభుత్వం దాదాపు 17·5 పర్సంటు కేటాయించినట్లు యీ లెక్కల ద్వారా మాస్తున్నాము· ఏదో కొంత మెరుగు మాపిందనేది సందేహం లేదు· అయితే 1981 జనాభా లెక్కల ప్రకారం ఎస్·సి·లకు కేటాయింపు చేసింది సరియైనది కాదు· 1990 లో రేపు, ఎల్లుండి జనాభా లెక్కల ప్రకారం యింకా యెక్కువ 82 లక్షల జనాభా పెరిగే అవకాశం ఉంది· ఈ హరిజన, గిరిజన జనాభా ప్రాతిపదిక మీద యీ బడ్జెటు ఎలొకేషన్ చేస్తే బాగుంటుంది· ఇంకొక విషయం యేమంటే యీ సంక్షేమ కార్యక్రమాల విషయం వచ్చేప్పటికి దీనికి డబ్బు లేదు· ఎలొకేషన్ చాలడం లేదని ప్రభుత్వాలు చెబుతూ ఉంటాయి· కాని వీటిలో పెచ్చు భాగం అర్థికంగా వ్యర్థం చేసే కార్యక్రమాలు ఉన్నాయి· మీరేమీ అనుకోకపోతే ఒక మాట చెప్పాలి· గత ప్రభుత్వం, యీ ప్రభుత్వం ఖర్చు చేసినవి దీనిలో ఒక చిన్న ఉదాహరణ యెక్కువ ఎక్స్‌ప్లనేషన్ లేకుండా ఒక పద్యం చదువుతాను·

బొమ్మలు పెండ్లి చేయుటకు వందలు, వేలు
వేయింకు కొని దు:ఖిత మధువైన పేదల పకీరుల
బొచ్చెలన్ మెతుకు విదల్పుడీ యీ భరత మేదినిని
33 కోట్ల దేవతల ఎగబడ్డ దేశమును ఆర్తుల క్షుత్తులారెనె

అని జాషువా కవిగారు అన్నారు· ఈ పద్యం చెప్పడంలో ఉద్దేశ్యం యేమిటంటే యీ సెంటిమెంటు అర్థం చేసుకోవాలని· తర్వాత యీ ఎలొకేషన్ లేకేజస్ ఫ్లగ్ చేసి వీటన్నింటిని చేస్తే మంచి సదుపాయాలు కలుగజేయవచ్చును· అంతేగాకుండా యీనాడు ప్రభుత్వం రూ· 291·1 కోట్లు కేటాయిస్తే యింతకు ముందు ప్రభుత్వం దాదాపు రూ· 30 కోట్లు తక్కువ కేటాయించడం జరిగింది· అందువల్ల యీ ఎలొకేషన్ చేసేటప్పుడు ముఖ్యంగా యీనాడు యీ సంక్షేమం దృష్టిలో పెట్టుకుని చేయాలి· ఒక విషయం చెప్పాలి· ఈనాడు చెన్నారెడ్డిగారు ఉదారంగా యింతకు ముందు ప్రభుత్వం పెట్టిన అంక్షలను రద్దు చేసి యిళ్ల స్థలాలు కొనేదానికి ఒక జి·ఓ· యివ్వడం జరిగింది· దీనికి రూ· 11 కోట్లు ఎలొకేషన్ చేయడం జరిగింది· ఇది దాదాపు పెద్ద భాగం పాత అప్పులకేపోతే మిగిలినది క్రొత్తగా కొనడానికి సాధ్యం కాదు· అందువల్ల డిల్లాకు ఒక రూ· 1 కోటి సమకూర్చ గల్గితే కొన్ని అప్పులు తీర్చుకుని మిగిలిన దానిని యిళ్ల స్థలాలు సేకరించడానికి అవకాశం ఉంటుంది· ముఖ్యంగా దేవస్థానం భూములు ఉన్నాయి· పార్క్ అండ్ పార్సెల్ ఆఫ్ ది గవర్నమెంటు తప్ప యిండిపెండెంటు బాడీ కాబట్టి గ్రామాలలో, పట్టణాలలో అనువైన స్థలాలు ఉంటే వాటిని ప్రభుత్వం సేకరించి ఎక్వైర్ చేసి వాటిని పేదవారికి హరిజనులకు, గిరిజనులకు వెనుకబడిన తరగతులకు యిళ్ల స్థలాలు యివ్వడం భావ్యంగా ఉంటుంది· ఆర్థిక యిబ్బందులలో ఉన్నటువంటి ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం అని మనవి చేస్తున్నాను· అదేకాకుండా ముఖ్యంగా మా సూచన యేమిటంటే యీ లబ్ధిదారు యిళ్ల స్థలాలు తీసుకోవడం, వారు దీనిని 4, 5 రోజులు ఉంచుకుని తర్వాత డిస్పొజోఫ్ చేసే అవకాశం ఉంది· వారు అమ్ముకుంటున్నారు· వారు ప్రభుత్వానికి తిరిగి యివ్వవలసిన అవసరం ఉంది· కనుక వారు దీనిని అమ్ముకునే అవకాశం లేకుండా తగిన శాసనం తీసుకుని వచ్చి వారి పిల్లలు దానిని అనుభవించేటట్లు చేయాలి· యిళ్ల స్థలాల కొరకు రూ· 11 కోట్లు నుంచి రూ· 26 కోట్లకు పెంచాలి· మొట్టమొదట బడ్జెటులో కేటాయింపు చేసేటప్పుడు దీనికి సంబంధించిన మంత్రివర్యులు దీనికి యెక్కువ కేటాయింపు చేయాలని డిమాండు చేయాలి· ఎందుచేతనంటే మనము అడిగితే కాని అమ్మ అయినా పెట్టదని శాస్త్రం ప్రకారం ఆ విధంగా అడిగితే కేటాయింపు యెక్కువ చేసే అవకాశం ఉంది· ఇక శాశ్వత గృహ నిర్మాణం విషయంలో మనకు ఉన్న అనుభవంలో డెల్టా యేరియాలో మీకు తెలుసు రూ· 8000 లకు యిళ్లు కట్టలేని పరిస్థితి ఉంది· ప్రభుత్వానికి ఆర్థికపరమైన యిబ్బంది ఉంది· చాలా కేటాయించాలి· అయితే అర్బన్ యేరియాలో రూ· 12000 లు యిస్తామన్నారు· రూరల్ ఏరియాలో కనీసం రూ· 12,000 లు యిస్తే యీ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారు యీ శాశ్వత గృహ నిర్మాణం చేసుకోవడానికి వీలవుతుంది· నేను సమితి ప్రశిడెంటుగా ఉన్న అనుభవంలో చూస్తే యిప్పటికీ బి·సి·లే యిటువంటి సదుపాయాన్ని వాడుకోవడానికి ముందుకు వస్తున్నారు కాని ఎస్·సి·లు ఎస్·టి·లు యీ సదుపాయాన్ని తీసుకొనని పరిస్థితి ఉంది· ఈ ప్రభుత్వం పాలనీ ప్రకారం మొదట వారు రూ· 4,000 లు రూ· 5,000 లు పెట్టుబడి పెట్టి పునాదులు తీసుకోవలసిన అవసరం ఉంది· వారు రూ· 100, రూ· 200 లు పెట్టుకుంటారు కాని, ఒకేసారి

మీరు రూ· 5,000 లు ఖర్చు పెట్టుకోండి తర్వాత రూ· 8,000 లు యిస్తామంటే వారెవరు ముందుకు రావడం లేదు· వారు పునాదులు తీసుకోవడానికి, యిళ్ళు కట్టుకోవడానికి సిమెంటు ఐరెన్‌కు అడ్వాన్స్ చేయకపోతే హరిజనులు, గిరిజనులు యిళ్ళు కట్టుకోగలిగే పరిస్థితి లేదు· సెంట్రల్ గవర్నమెంటులో షెడ్యూల్డ్ కేస్ట్ కమీషన్ అని ఒకటి ఉంది· హరిజనుల డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేయడానికే యీ కమీషను ఉంది· అదేవిధంగా మన స్టేటులో కూడా ఎస్·సి·· వెల్ఫేర్ కమీషన్ ఒకదానికి యేర్పాటు చేసి హరిజనులకు, గిరిజనులకు డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేయాలి· కేవలం యీ ప్రభుత్వం, సెక్రటరీలు యీ కార్యక్రమాలు చేస్తారనే వారికి నమ్మకం లేదు· హరిజనులు, గిరిజనులు వీరికి సేవ చేయాలనే జీత్ ఉన్న ఆఫీసర్స్ వేస్తారు తప్ప కేవలం డ్యూటీ చేస్తామనే వారు వేసేది కాదు యిది· కాబట్టి ఒక కమీషను యేర్పాటు చేసి దానిలో పేపుల్స్ రిప్రజంటేటివ్స్‌ను చేర్చవలసిన అవసరం ఉంది· అట్లాగే యీ రిజర్వేషను గురించి ఒక మాట చెప్పాలి· ఈ రిజర్వేషను బాబా సాహేబ్ అంబేడ్కర్ యేర్పాటు చేసిన సందర్భంలో కేవలం ఆర్థికపరమైనటువంటి దానిమీద కాకుండా సాంఘికంగా వెనుకబడి ఉండడమే ఒక కారణంగా తీసుకుని, తరతరాలుగా యీ జనం వెనుకబడినతనంగా ఉన్నారు కాబట్టి యీ సాంఘికంగా ఉన్న దానిని బేస్‌గా తీసుకుని యీ రిజర్వేషను చేశారు· అగ్రవర్ణాలలో గాని, పెద్దలలో గాని వీరికి రిజర్వేషన్సు యివ్వడం వలన స్థాండర్డ్సు పడిపోయాయనే ఆలోచన ఉంది· రిజర్వేషన్సు అనేది చాలా బర్నింగ్ ప్రాబ్లెం లాగ ఉంది· వీరికి సాంఘికపరమైన న్యాయం చేకూర్చాలి అని వీరికి రిజర్వేషన్సు ఏర్పాటు చేశారు· విద్యార్థులకు పుస్తకాలు యిస్తే బాగుంటుంది, దుప్పట్లు యిస్తే బాగుంటుంది, కళ్లజోళ్ళు యిస్తే బాగుంటుంది అ విధంగా చేస్తే సరిపోతుందని కొంతమంది పెద్దలు చెప్పారు· సాంఘికంగా వెనుకబడిన వారికి చదువు సంధ్యలు నేర్పితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో బాబాసాహేబ్ అంబేద్కర్ పెట్టారు· అంతేగాని రిజర్వేషన్సు అనేవి ఆర్థికపరంగా పెట్టినవి కావని మనవిచేస్తున్నాను· రిజర్వేషన్సు విషయం వచ్చేటప్పటికి మా విద్యార్థులే చాలా హామిలియేట్ అవుతున్నారు· ఏదో వారికి ఊరికే దానము చేస్తున్నారనే ఆలోచన భావము కొంతమందిలో ఉండడము వలన వీరు చాలా బాధపడుతున్నారు· అందరిలో ఆ భావము ఉందని నేను చెప్పడం లేదు· హాస్టల్సులో చదువుకునే మా పిల్లలు మా దగ్గరకు ఆ విధంగా బాధపడుతున్నారు· రిజర్వేషన్సు లేకపోయినా బాగుంటుందనే భావము హాస్టల్సులో ఉండి చదువుకునే పిల్లలకు కలుగుతున్నది· ఒక కవిత చెబుతాను ···

నా కవితా వధూటి వదనంబు నెగాదిగ మూసి
భళీయన్నవారిదే కులమని అన్న ప్రశ్న వెలయించి
శివారున లేచి పోవుచో బాకున క్రిమ్మనట్లగున్
పార్థివే చంద్ర వచింపదన్ ··· అని చెప్పి ఉన్నారు·

యింకా దీని గురించి భావము చెప్పవలసిన పని లేదు· ఈ పద్యాన్ని మహాకవి శ్రీ జాషువాగారు బాధతో ఆవేదనతో ఈ భావము వెలిబుచ్చారు· అస్పృశ్యత పాటించడం మంచిది కాదన్నప్పుడు అటువంటి భావము వారిలో కలిగించాలని మనవిచేస్తూ, రాజకీయపరమైన అధికారం కావాలి, అప్పుడే మన వాణిని ప్రస్ఫుటముగా చెప్పడానికి అవకాశం ఉంటుందని బాబాసాహేబ్ యున్నెట్, ఆర్గనైజ్, ఎసిడేట్ – అని బడుగువర్గాల వారిని సంఘటన పరిచి, వారికి

కావలసిన హక్కులు కొరకు పోరాడేందుకు మమ్ములిందరిని సమాయత్తం చేసి సంఘంలో అవగాహన చేసుకున్న మహానుభావుడు· ఈ రోజున ఆయనను స్మరించుకోవాలి· శ్రీ రాజీవ్‌గాంధీ రోజ్‌గార్ పథకాన్ని ప్రవేశపెట్టారు· గ్రామాలలో ప్రాధాన్యత యిచ్చి డబ్బు ఖర్చు పెడుతున్నారు· I request the Hon'ble Social Welfare Minister to note this point. అట్లాగే అంబేడ్కర్ రోజ్‌గార్ అనే పథకము ప్రవేశ పెట్టి గ్రామాలలో ప్రత్యేకముగా హరిజనుల అభివృద్ధి గురించి ఆ ఫండ్సు ఖర్చు పెట్టాలి· ఆ విధముగా అంబేడ్కర్ రోజ్‌గార్ పథకానికి కొన్ని ఫండ్సు యివ్వాలని సభాముఖంగా కోరుకుంటున్నాను· హాస్టల్సు విషయం గురించి కొంతమంది మిత్రులు, డాక్టరు కుతువాలంగారు చెప్పారు· హాస్టల్సు పోయి చూస్తే అక్కడ పరిస్థితులు చాలా హృదయవిదారకంగా ఉంటున్నవి· నిన్ననే నేను తాడికొండలో ఒక హాస్టలుకు వెళ్ళడం జరిగింది· అక్కడున్న పిల్లలకు మూడు సంవత్సరముల నుంచి రెండు దుప్పట్లు యిచ్చినారు· హాస్టల్సులో వారికి చాపలు లేని పరిస్థితులు ఉన్నాయి· నిన్ననే నేను స్వయంగా పోయి చూసి వచ్చాను· అక్కడ వార్డెన్ ఉండరు· వారిని ఎడ్యుకేట్ చేసే వారుండరు· హరిజన, గిరిజన హాస్టల్సు ఉన్నాయి· వాటిని నేను క్రిటిసిజం చేస్తున్నాను అని కాదు· I suggest to the Hon'ble Minister to go to the Hostels and find out as to what are the facilities they are enjoying; are they enjoying the funds which are allocated for them? అనేటటువంటి ఆలోచన గౌరవనీయులైన మంత్రిగారు వారి సమాధానంలో చెప్పాలి· హాస్టల్సు ఎటువంటి సదుపాయాలు కల్పించాలి అనే విషయంలో I suggest to the Hon'ble Minister to formulate one Amenities Committee for the welfare of the Harijan Hostels and Girijan Hostels and all those things. అందరి స్టాండర్డ్సు పడిపోతున్నాయని చెప్పారు· హరిజన హాస్టల్సులో విద్యార్థులు 5 పర్సంటు కూడా పాసు కారు· వారు తిండి, బట్ట చూసుకుంటారా? వారు హాస్టలు విషయమే చూసుకుంటారా? ట్యూషన్సు చెప్పేందుకు టీచర్సు ఉండరు· ఏదో 100 రూపాయలు యిచ్చి ఒక రిటైర్డ్ టీచరును పెడతారు· అట్లా చేయడం కరెక్టు కాదు· వారికి మంచి ట్యూషను యిచ్చి స్టాండర్డ్సు పెంచి అభివృద్ధిలోనికి తేసుకుని రావాలి· పారిశుద్ధ్యం విషయంలో పాకీ వారు ఉన్నారు· వారు కార్యక్రమాలు చేస్తారు· వారు చేసే హీనమైన, నీచమైన వృత్తి దేశంలో యిక ఏదీ లేదు· వీరికి ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలి· నాకు తెలిసినంత వరకు నేను మునిసిపల్ చైర్మనుగా ఉన్నప్పుడు 450 రూపాయలకు యన్·యం·ఆర్‌గా పని చేస్తూ ఉండేవారు· నేను వారిని పర్మనెంట్ చేస్తానని కౌన్సిలర్సును అడిగాను· అగ్రవర్ణాల కౌన్సిలర్సు చెప్పారు· వారికి ఎక్కువ జీతాలు యిస్తే పని చేయరు, వారిని పర్మనెంట్ చేయవద్దు అని చెప్పారు· గ్రామాలలో యిటువంటి కార్యాలు చేసే పాకీ వారిని ఇమిడియేట్‌గా పర్మనెంట్ చేసి వారికి అవసరమైన జీతాలు యివ్వాలి· ఒక దేవాలయంలో స్వీపరు పోస్టు ఉంటే పూజారిగా ఉన్న బ్రాహ్మణునినే ఆ పనికి నియమించారు· ఆ ప్లేస్ ఫిల్ అప్ చేయాలి· హాస్టల్సు విషయంలో ఎమినిటీస్ విషయంలో మేడమ్ శ్రద్ధ వహించి హాస్టల్సు నిర్వహణ తీరుతెన్నులను మెరుగుపరచాలి· స్పెషల్ మెడికల్ ట్రీట్‌మెంట్ గురించి చెప్పాలి· సూపర్ స్పెషాలిటీస్ విషయంలో – హరిజనులు, గిరిజనులు 50 వేలు రూపాయలో, 60 వేల రూపాయలో చెల్లించి వార్డులో వాల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంటు చేయించుకోవాలంటే చేయించుకోలేరు· వారికి ఆ ఆర్థికసోమత లేదు· కాబట్టి హరిజనులకు వేరే ఫండ్సు

ఎలోకేట్ నిజాం ఆర్థోపెడికల్ హాస్పిటల్‌లో ఏడ్నెనా వైద్యము కావలసి ఉంటే ఆ ఫండ్సుతో వైద్యము చేయించే సౌకర్యము ఏర్పాటు చేయాలి· శ్రీ చెన్నారెడ్డిగారి హయాములో హరిజనుల అభ్యున్నతికి పాటుపడుతున్నారు కాబట్టి ఫండ్సు ఎలోకేషనుకు ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేయాలని వారికి మనవి చేస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ జి· శ్యాంసుందర శివాజి:– అధ్యక్ష, సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన ఉప ప్రణాళిక మరియు స్త్రీ సంక్షేమశాఖకు సంబంధించి ప్రవేశపెట్టిన ఈ పద్దులకు సంబంధించి మీ ద్వారా వారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను· ఈ సందర్భంగా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను· సభలో చేసే ఈ సూచనలు ఆర్థిక పరంగా సంబంధం లేని మంచి సూచనలను తీసుకుని తప్పనిసరిగా వాటి అమలుకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను· మొట్టమొదటగా ఈ పద్దు కేటాయింపు తగినంతగా లేనందువల్ల నా అసంతృప్తిని తెలియజేస్తున్నాను· అయితే ఇదే పరిస్థితులలో, ఏవయితే కేటాయింపులు జరిగాయో, అవి సద్వినియోగం అయివుంటే, నేను ఇంకా తప్పని సరిగా నా వాదాన్ని తెలియజేస్తాను· ఎందుకు చెబుతున్నానంటే, అధ్యక్షుల వారికి బాగా తెలుసు· సమాజంలో 50 శాతంకు పైగా వున్న హరిజన, గిరిజన, వెనుకబడిన జనాభాకు కలిగిస్తున్న సదుపాయాలు ఎంతవరకు చెరుతున్నాయో చూచినట్లయితే, వాస్తవాలు ఇక్కడ నాకు, మీకు, సోదర సభ్యులకు తెలుసు· ఈ శాఖల ద్వారా జరుగుచున్న కేటాయింపులు పూర్తిగా సద్వినియోగం అయ్యేట్లు తగిన చర్యలు తప్పనిసరిగా మంత్రి వర్యులు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

వసతి గృహాల విషయం గురించి – ఇప్పుడే సోదర సభ్యులు వాటి పరిస్థితి గురించి చెప్పారు· నేను వాటి వివరాల్లోకి పోకుండా, ఒక విషయం చెప్పదలచుకొన్నాను· మంత్రివర్యులు సచివాలయంలో ఫయిల్స్‌కు పరిమితం కాకుండా, వసతి గృహాలు సక్రమమైన పద్ధతులలో జరిగేట్లు తప్పనిసరిగా చూడవలసిందిగా కోరుతున్నాను· వసతి గృహాలలో వున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, ఇందుకు ఎటువంటి సంఘటనలు జరుగుచున్నాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· అటువంటి దురదృష్టకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా, తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం బాధ్యత మనందరికి వుంది· రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి, పబ్లిక్ పాఠశాలు ఏవయితే నడుపబడుతున్నాయో, వాటికి దీటుగా నడపవలసిన అవసరం ఎంతయినా వుంది· గురుకుల పాఠశాలను పెంచవలసిన అవశ్యకత వుంది· ప్రతి జిల్లాలో బాలబాలికలకు సంబంధించి పాఠశాలలు వాటిని ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేయవలసిందిగా మంత్రివర్యులను సభాముఖంగా కోరుతున్నాను· దీన్ని గురించి సుదీర్ఘంగా ఆలోచించవలసిన పరిస్థితి కూడా వుంది·

పెన్షన్ విషయంలో ఏ విధంగా అమలు జరుగుచున్నాయి? అందులో కొంత దుర్వినియోగం జరుగుచున్నది· ఇది వాస్తవం· అదే పరిస్థితిలో జిల్లాలకు కేటాయింపులు జరుగుచున్నాయి· కేటాయింపులు జిల్లా యంత్రాంగము యొక్క చేతగానితనం వల్ల,

నిధులు తిరిగి రాష్ట్రానికి జమకట్టబడుతూ వుంటే, ఉదాహరణకి వెనుకబడిన మా శ్రీకాకుళం జిల్లా కేటాయించిన నిధులు, అంతకు ముందు కేటాయించిన నిధులు సక్రమంగా డిస్బ్రిబ్యూట్ కావడంలేదని ప్లానింగ్ బోర్డు మీటింగులో వర్ణించినప్పటికీ, నిధులు సక్రమంగా డిస్బ్రిబ్యూట్ కాకుండా, వెనక్కి వస్తున్నాయి· ఈ విధంగా నిధులు వెనక్కి రావడంవల్ల, మరుసటి సంవత్సరంలో కేటాయించే నిధులు కూడా తగ్గిపోతున్నాయి· తగ్గించి కేటాయింపులు చేస్తున్నారు· ఈ విధంగా నిధులు తిరిగి ప్రభుత్వానికి జమకట్టకుండా వుండేట్లు, చూడాలని, ఇదే గనుక తిరిగి జరిగితే, ఇది అధికారుల చేతగానితనం క్రింద తీవ్రంగా పరిగణించి, అప్పుడు అధికారులపైన తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది· పెన్షన్ పెంచవలసిన అవసరం ఎంతయినా వుంది· నా ముందు మాట్లాడిన కొంత మంది సభ్యులు తెలియజేశారు· ఏమంటే, ఉద్యోగ విషయాల్లో రూలాఫ్ రిజరేషన్ ఏ విధంగా పాటిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు· దీనికి సంబంధించి శాసనసభ కమిటీలు వున్నాయి· ఆ కమిటీలు వివిధ జిల్లాలు పర్యటిస్తూ, ఎన్నో జిల్లాలో రోస్టరును చూడగా, ఎన్నో అవకతవకలతో, వాటిని సక్రమంగా మెయింటెయిన్ చేయక పోవడంవంటి విషయాల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· కమిటీల పర్యటనకుగాను లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు· ఆ కమిటీలు తిరిగి ప్రతి సంవత్సరం రిపోర్టులు కూడా ఇస్తున్నవి· ఆ రిపోర్టులను రొటీన్‌గా సభ ముందు పెడుతున్నారు· ఆ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వము ఎంతవరకు చర్యలు తీసుకొన్నదో తెలియజేయవలసిన అవశ్యకత ఎంతయినా వుంది· పెన్షన్ విషయంలో పెన్షనర్‌రాకపోవడంతో అనేక మంది సభ్యుల మట్టూ తిరిగుతున్నారు· అధికారులు తప్పులు పట్టిన సంఘటనలు ఎన్నో వున్నాయి· అధికారుల తప్పులను తెలుసుకొని, కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే పెన్షన్ సక్రమంగా అందరికి అందుతుంది·

గృహ నిర్మాణం విషయంలో మరింత నిధులు కేటాయించవలసిన అవశ్యకత వుంది· గత ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వమని కాదు ఏ ప్రభుత్వమైనా నిధుల గురించి ఎక్కువ కేటాయించవలసిన అవశ్యకత వుంది·

గిరిజనులకు ప్రభుత్వము కేటాయిస్తున్న నిధులు ఎంతవరకు దుర్వినియోగం అవుతున్నాయో నేను కొన్ని ఉదాహరణలు ఇస్తున్నాను· దయచేసి సంబంధించిన వివరాలను తెప్పించుకోవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను· శ్రీకాకుళం జిల్లాలోని నా నియోజకవర్గములో సబ్‌ప్లాన్ ఏరియా వుంది· ఆ సబ్‌ప్లాన్ ఏరియాలో కోట్ల రూపాయల ఖర్చు మొదలు పెడితే, గిరిజనుల క్రింద వారి పేరు మీద దుర్వినియోగం అవుతూ వుంటే నేను కొన్ని ప్రశ్నలు వేయడానికి సబ్‌ప్లాన్‌కు సంబంధించి ఐ·టి·డి·ఎ· ఏర్పాటు చేసిన సమావేశానికి శాసనసభ్యుడనైన నన్ను ఎందుకు పిలువడం లేదని ప్రశ్న వేస్తే, పిలువ వలసిన అవసరం లేదని అధికారుల నుండి నాకు సమాధానము వచ్చింది· నా నియోజక వర్గములో సబ్ ప్లాన్ వుంది· దాని క్రింద కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ, దుర్వినియోగం అవుతూ వుంటే, ఆ మీటింగునకు నేను వచ్చే అవకాశం లేకుండా చేసిన పరిస్థితి వుంది· ప్రాజెక్టు ఆఫీసరు, ఐ·టి·ఎ· ను సవరించవలసిన బాధ్యత మంత్రిగారి మీదుంది· అక్కడ జరుగుచున్న దుర్వినియోగాన్ని అరికట్టవలసిన బాధ్యత వుంది· ఉదాహరణకు నా నియోజకవర్గములోనే చాపరాయిదాసింగ్ అనే చెప్పి ఒక రోడ్డు మనసా మండల్‌లో

1985-86లో 10 లక్షల రూపాయలు మంజూరు అయింది· మరుసటి సంవత్సరం 9 లక్షలు డ్రా చేశారు· పని జరగలేదు· దాని విషయమ్మీ నవంబరులో ప్లానింగ్ బోర్డులో నేను క్వశ్చన్ వేస్తే, అధికారులు వ్రాత మూలకంగా సమాధానమిస్తూ ఆరు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు· కాని పూర్తి చేయలేదు· మరల ఎన్నికలు వచ్చాయి· మరల ఎం·ఎల్·ఎ·గా ఎన్నికయ్యాను· మరల జెడ్·పి·పి·లో జనరల్ బాడీలో మరల క్వశ్చన్ వేశాను· మరల అదే సమాధానము ఆరు నెలల్లో పూర్తి చేస్తామని వచ్చింది· డ్రా చేసిన 9 లక్షల రూపాయలు ఖర్చు అయినాయి· పలానా మండల్‌లో అదేవిధంగా జరిగింది· 9 లక్షలకు సంబంధించిన ఒక రోడ్డు పరిస్థితి కూడా అంతే· 1988 నవంబరులో సమాధానము ఇచ్చారు· గత నెలలో జరిగిన సమావేశంలో సమాధానము అదేవిధంగా ఇచ్చారు· దీని విషయంలో మంత్రివర్యులు చాలా తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఎంతయినా వుంది· గిరిజనుల గురించి ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితి వుంది·

గిరిజన పిల్లలకు స్కూలు బిల్డింగు నిమిత్తం కట్టిన బిల్డింగ్ పడిపోయింది· నా నియోజకవర్గములో అందులో ఇద్దరు పిల్లలు చనిపోయారు· దానిని గురించి ఎంక్వయిరీ జరిగి, 3 సంవత్సరాలయింది· ఎంక్వయిరీలో అతీగతి లేదు· ఈ విధంగా మన విచారణా పద్ధతులు ప్రభుత్వపరంగా, జరుగుచున్న విషయాన్ని మీ ద్వారా మంత్రివర్యుల దృష్టికి తెస్తున్నాను·

మహిళా సంక్షేమం గురించి – మనకున్న జనాభాలో సగం జనాభాకంటె ఎక్కువ మంది మహిళలున్నారు· మహిళల విషయంలో ఏ విధంగా వారి సంక్షేమం విషయంలో మనము చర్యలు తీసుకుంటున్నామనే విషయం ఆలోచన చేస్తే దానిని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· ఈ సందర్భంగా ఒక్క విషయం మాత్రం మీ దృష్టికి తీసుకురాదలచాను· గత ప్రభుత్వం మహిళా సంక్షేమం గురించి ఒక కార్యక్రమం తీసుకున్నది, చట్టము ద్వారా కూడ ఒక పద్ధతి తెచ్చింది· ఏమిటంటే ఉద్యోగాలలో 30 శాతము మహిళలకు కల్పించడం గురించి· మేమంతా యువ శాసనసభ్యులము ఎంతో సంతోషించాము· అయితే ఏ విధంగా తెచ్చారో ఆ లెజిస్లేషన్ అన్నది అది కేవలం ప్రచారానికి పరిమితం అయింది తప్పించి అది పూర్తిగా విఫలము అయ్యారు అది అమలు చేయడంలో· ఈ విషయంలో మంత్రుకు, దీనికి సంబంధించిన శాఖకి ఇప్పుడు మంత్రివర్యులు మహిళగారు ఉన్నారు· గతంలో మాత్రం పురుషులు ఉన్నారు· అది వేరే విషయం· మరి ఈ మహిళా మంత్రిణి మంత్రుకు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ 30 పర్సంటు అమలు చేయగలిగితే దీనివల్ల సమాజపరంగా చాలా మార్పులు వస్తాయి· ఎందుకంటే ఇప్పుడు వరకట్న చావులు కానివ్వండి ఏ విధంగా వస్తున్నాయో మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు· ఇవి అన్ని ఎంతైనా తగ్గే అవకాశం ఉంటుంది· ఈ 30 పర్సంటు రిజర్వేషను మంత్రుకి మరి అన్ని డిపార్ట్‌మెంటులలో ప్రభుత్వపరంగా అమలు చేయవలసిందిగా నేను కోరుతున్నాను· ఇక అత్యాచారాలు· అత్యాచారాల గురించి నేను ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు· నాకన్న ముందు చెప్పారు· అయితే ఈ సందర్భంగా మంత్రివర్యులకు ఒక విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను· ఈ అత్యాచారాలు జరిగినప్పుడు మంత్రుకు సంబంధించిన అమాత్యవర్యులు మంత్రుకు తప్పనిసరిగా ఆ ప్రాంతాలు సందర్శించి అక్కడ బాధితులను పరామర్శించి వారికి ధైర్యము చెప్పవలసిన అవసరం మంత్రుకు ఎంతైనా ఉన్నది అని చెప్పి

సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను· ఇక బీ·సి· జాబితాలో ఉన్న కులాలకు సంబంధించి, ఇది ప్రధానమైన విషయం· బీ·సి· రిజర్వేషన్స్ పూర్తి అయ్యే సమయం దగ్గర పడుతున్నది· ఈ విషయంలో ప్రభుత్వం తాలూకు వైఖరి ఖచ్చితముగా చెప్పవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది· దీన్ని పొడిగించే విషయం మీద ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది అన్నది తప్పనిసరిగా మంత్రిగారు తమ సమాధానంలో చెబుతారని చెప్పి నేను ఆశిస్తున్నాను· అదే విధంగా మురళీధర్ కమీషన్ సిఫార్సు విషయం మీద కూడ మొన్న ప్రశ్న వచ్చి వాయిదా పడింది· ఆ సందర్భంగా కూడ మంత్రివర్యులు ప్రభుత్వం యొక్క వైఖరి స్పష్టంగా తెలియజేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని నేను చెబుతూ ఉన్నాను· ఇక గ్రామాలలో ఈ ఎస్·సి·, ఎస్·టీ·లకు సంబంధించి సర్టిఫికేట్లు ఇచ్చే విషయంలో ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్న విషయం కూడ మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను· ఒక మండలంలో ఎం·ఆర్·ఓ· ఇస్తుంటే ప్రక్క మండలంలో ఎం·ఆర్·ఓ· ఇవ్వడంలేదు· ఆ ఎం·ఆర్·ఓ· ఎందుకు ఇవ్వడం లేదో నాకు అర్థం కావడంలేదు· ఆ విధంగా ఇవ్వని ఎం·ఆర్·ఓ·పై కఠిన చర్యలు తీసుకున్నప్పుడు అది తప్పనిసరిగా రెక్టిఫై అవుతుంది· అదే పరిస్థితులలో బోగస్ కుల పత్రాలు ఇచ్చిన అధికారుల మీద కూడ చర్య తీసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది· ఇంకొక విషయం అధ్యక్షా, ఇది మీకు పంపిస్తున్నాను· ఇది గిరిజనులు ఏవిధంగా వంచించబడుతున్నారో ఉదాహరణగా మీకు పంపుతున్నాను ఈ ఫోటోలు· ఇది సుమారు 85వ సంవత్సరంలో గిరిజనుల గురించి కట్టించిన కాలనీ· కాలనీ పూర్తి అయినట్టుగా అధికారులు డబ్బులు అయితే డ్రా చేశారు గాని, స్వాహా చేశారు గాని ఇంత వరకు – అది గిరిజనులు కోరుతున్నారు· ఇది నా కాన్స్టిట్యుయన్సీకి సంబంధించి కోరుతున్న వారికి ఏవిధమైన అవకాశం ఇవ్వకుండా నిధులు మాత్రం స్వాహాచేయడం జరిగింది· దీని మీద ఎంక్వయిరీ జరిపించవలసిందిగా నేను కోరుతున్నాను· (ఫోటోలు అధ్యక్షుల వారికి పంపారు) ఐ·టీ·డి·ఏ· సబ్-ప్లాను ద్వారా అమలు అవుతున్న దాని పర్యవేక్షణకి సంబంధించి శాసన సభ్యులకు మాత్రం అవకాశం తప్పకుండా ఇప్పించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదములు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను·

డాక్టర్ పి· శంకరరావు:– అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖకి ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను· హరిజనులు, గిరిజనులు, వెనుక బడిన వర్గాల వారికి మొదటి నుంచి మేలు చేస్తున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటే· శ్రీమతి ఇందిరా గాంధీగారు బ్యాంకులు జాతీయంచేసి తరువాత లాండు రిఫారమ్సు తీసుకు వచ్చి హరిజనులు, గిరిజనుల వారికి, వెనుకబడిన తరగతులవారికి ఎంతో మేలు చేసింది· తరువాత ప్రతిపక్ష పార్టీలు మాటలు చెప్పడమే గాని అవి బలహీన వర్గాల వారికి హరిజనులు గిరిజనులకి వారు చేసింది ఏమీ లేదు· మీకు బాగా తెలుసు కదా· 7 సంవత్సరాలలో·····

శ్రీ పి· నాగేశ్వరరావు:– మాకు అధికారం రాలేదు·

డాక్టర్ పి· శంకరరావు:– గత 7 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ పాలన చేసింది· మనకు తెలిసిన సంగతి· ఎన్·టీ· రామారావుగారు సమాజమే దేవాలయం, ప్రజలే మాకు సర్వం అనే డైలాగులతో ప్రభుత్వానికి వచ్చి అతను చేసిన మేలు ఏమిటో మీకు బాగా తెలుసు· అధ్యక్షా, మండలాలలో ఉద్యోగాలలో విద్యా సంస్థలలో రిజర్వేషనులు ఇస్తామని

కార్యక్రమం చేపట్టింది టి·డి·పి· ప్రభుత్వం· దానిని హైకోర్టు కొట్టివేస్తే కనీసం సుప్రీమ్ కోర్టులో కూడ అప్పీలు చేయలేదు· తరువాత వేరే ఒక కమీషన్ వేస్తామని చెప్పారు· కమీషన్ వేయకుండా ఊరుకున్నారు· దీనిని బట్టి చూస్తే వాళ్లకు బలహీన వర్గాలపైన వెనుకబడిన తరగతుల పైన ఎంత అభిమానం ఉన్నదో తెలుస్తున్నది· కనీసం ఈ ప్రభుత్వం అయినా ఈ వెనుకబడిన తరగతుల గురించి శ్రద్ధ తీసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· మురళీధర్ కమీషన్‌ను పూర్తిగా అమలు చేయాలని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ముఖ్యంగా ఎ·పి· స్టడీ సర్కిల్ అనేది హైదరాబాదులోనే ఉన్నది· కాని ఈ సర్కిల్‌లో ఎక్కువ మంది అనుకున్న అది మాత్రం మా విద్యార్థులకు చేకూరడంలేదు· అందుకొరకు అట్లాంటి ఏ·పి· స్టడీ సర్కిలు రాష్ట్రం యొక్క వేరే ప్రాంతాలలో తిరుపతిలో కానివ్వండి, విజయవాడలో కానివ్వండి, వరంగల్లులో కానివ్వండి, అట్లాంటి సంస్థలు తెరవాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను· ఇది 1990వ సంవత్సరం· బాబా సాహెబ్ అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల సంవత్సరం· ఈ సంవత్సరంలో నేను ముఖ్యంగా మన మంత్రిగారికి తరువాత మన ముఖ్యమంత్రిగారికి ప్రభుత్వానికి నేను ఒక మనవి చేయడం ఏమిటంటే కనీసం రిజర్వుడు కాన్‌స్టిట్యుయన్సీలు పార్లమెంటు కాన్‌స్టిట్యుయన్సీ కానివ్వండి, ఎసంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీలు కానివ్వండి, మండలాలలో కానివ్వండి, ఆ మహానుభావుని యొక్క జ్ఞాపకార్థము ఒక స్మారకాన్ని, ఒక అంబేద్కర్ భవనాన్ని ఏర్పరచుకోవాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· తరువాత ఇంకొకటి అధ్యక్షా, మీకు బాగా తెలుసు· హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల గురించి, షెడ్యూల్డ్ ట్రయిబ్స్ గురించి ఏవైతే రిజర్వేషన్స్ అంబేద్కర్ తెచ్చారో ఆ రిజర్వేషనులు విద్యా సంస్థలలో, ఉద్యోగాలలో వచ్చినాయి గాని అవి పేరుకు మాత్రమే వచ్చినాయి· ఎంతో మంది దొంగ సర్టిఫికెట్లు పెట్టి సర్టిఫికెట్లు తీసుకుని ఉద్యోగాలకు వచ్చి నిజమైన హరిజనులకు, గిరిజనులకు వాళ్ల అర్హతను, వారి యొక్క రెట్టుని రానీయకుండా హరించిన వారికి ఈ ఎసంబ్లీలో ఒక కఠినమైన బిల్లును తీసుకువచ్చి వాళ్ల మీద చర్య తీసుకోడానికి వీలుగా చేయాలి అది నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అన్నిటికంటే ముఖ్యమైనది గత ప్రభుత్వము ఇంటర్‌కాస్టు మేరేజస్ చేసుకున్నవారికి ప్రభుత్వము ఉద్యోగాలు ఇస్తున్నారు అని తరువాత వారికి రిమ్యునరేషన్ కూడ ఇస్తామన్నారు· నా నియోజక వర్గంలో సుమారుగా 37 మంది ఇంటర్‌కాస్టు మేరేజీ చేసుకుని మూడు సంవత్సరాలు అయింది· కాని ఇంతవరకు గవర్నమెంటు ఆఫీసుల చుట్టు కలెక్టరేటు చుట్టు, మంత్రుల చుట్టు తిరుగుతున్నారుగాని వారికి ఆర్డర్లు రాలేదు· కనీసం దీనిని ప్రభుత్వము త్వరగా కలెక్టర్లకుగాని సంబంధిత అధికారులకు గాని ఇమీడియేట్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి టైమ్ బౌండుగా వారికి ఉద్యోగాలు ఇచ్చే ఒక ప్రతిపాదన చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· అధ్యక్షా, ముఖ్యంగా మన రాష్ట్రంలో 50 వేలకు పైగా లంబాడా తండాలు గాని హరిజన కాలనీలుగాని ఉన్నాయి· అవి అసలు గ్రామాలకు ఎంతో దూరములో ఉంటున్నాయి· అక్కడ వారికి రోడ్డు సౌకర్యంగాని, మంచినీటి సౌకర్యం గాని తరువాత ఎటువంటి సౌకర్యంగాని, బడి సౌకర్యంగాని, కరెంటు సౌకర్యం గాని లేవు· దయచేసి సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ద్వారా స్పెషల్ ఫండ్సు శాంక్షన్ చేసి ప్రత్యేకంగా ఈ ప్రాంతాలలో నివసించే వారి గురించి కార్యక్రమాన్ని చేపట్టాలని, పథకాన్ని చేపట్టాలని దానికి ఒక జి·ఓ· గాని ఒక చట్టము గాని తీసుకువచ్చి దానిని అమలు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను· ఈ అవకాశం ఇచ్చినందుకు నేను మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, నేను కొన్ని ముఖ్యమైనటువంటి సూచనలను కొన్ని పాయింట్లను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మొదటి విషయం ఏమిటంటే పిల్లవాళ్లకి ఎస్.సి., బి.సి. హాస్టలులో మనం ఇస్తున్న పుస్తకాలు సకాలంలో వారికి అందేటట్లుగా చూడండి. అవి సంవత్సరాంతములో పరీక్షల ముందు అందుతున్నాయి. ఇది ఒకటి, ఈ విషయం చేయండి. మురళీధరరావు కమీషన్ రిపోర్టు కథ ఏమి అయింది? వెంకోర్టు వారు చెప్పినది ఏమిటంటే జనాభా నిష్పత్తి 44 శాతము కాదు 31 శాతము అన్నారు. పోనీ మీరు 30 శాతము ఆధారముగా మిగతా సూచనలు అన్నీ మురళీధరరావు కమీషన్‌లో చేయబడ్డ వాటిని అమలు జరుపుతారా? అమలు జరపమని మిమ్ములను కోరుతున్నాను. ఈ ఎస్.సి. రిజర్వేషనులకు వచ్చే సరికి అందులో ఇంకొక రకమైన సబ్ సెక్షన్ మాల, మాదిగ అటువంటి వారు అంతా ఏమంటున్నారంటే ఏ రకంగా బి.సి.లకు ఎ.బి.సి.డి. అని చేశారో అట్లాగే వారికి కూడ చేయడం మంచిదంటున్నారు. దీనిమీద ప్రభుత్వం వెంఖరి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఇళ్ల స్థలాల విషయమై ఒక దారుణమైన సంఘటన సాంఘిక సంక్షేమ శాఖ వారు జీ.వో.ఆర్.టి. 525, తేదీ 14 ఆగస్టు, 1989న జారీ చేశారు. ఇది వరంగల్లు జిల్లాలో నర్సింములుపేట మండలంలో ఉన్న బొజ్జన్నపేట, అండ్ పాలకుర్తి మండలములో ఉన్నటువంటి ఇప్పలకుంట తండా హేమ్‌లెట్ ఆఫ్ బొమ్మర గ్రామంలో సేకరించిన భూములకు డబ్బు ఇవ్వాలని ఈ జీ.వో. ఇచ్చారు. ఆ భూములు సేకరించి డబ్బు తీసుకొని వెంటనే అమలు జరపమని కలక్టర్‌కి ఇస్తే ఆ వరంగల్లు జిల్లా కలక్టర్‌గారు మొన్న 31వ తారీఖున ఈ డబ్బును గవర్నమెంటుకి రిటర్న్ చేశారు. ఆ భూములు తీసుకోలేదు, డబ్బు ఉపయోగించలేదు. ఇది కేవలం రాజకీయ పక్షపాతముతో చేసినటువంటిది. పోనీ అక్కడ ఎవరున్నారయ్యా అంటే బొజ్జన్నపేటలో మొత్తం అందరూ హరిజనులే - 81 హరిజన కుటుంబాలు. ఇప్పలకుంట తండాలో 60 మంది అచ్చం ఎస్.టీలే. ఈ రకంగా జరిగినందుకు దీని మీద ప్రభుత్వం వారు ఏమి చర్య తీసుకుంటారు? నేను ఏమి డిమాండ్ చేస్తున్నానంటే ఈ డబ్బును మళ్లీ వారికి ఇచ్చి వెంటనే ఒక నెల రోజులలో ఆ భూములు తీసుకొని వారికి ఇవ్వండని చెపుతున్నాను. ఈ రకంగా సరెండర్ చేసినందుకు బాధ్యతారహితంగా వ్యవహరించినందుకు జిల్లా కలక్టర్ మీద కఠినమైన చర్య తీసుకోవాలని మిమ్ములను కోరుతున్నాను. ఎస్.టీ.లకు సంబంధించినంత వరకు మీరు రూ. 65 కోట్లు అదనముగా ప్రొవైడ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి దానిని. వారికి నిజంగా లాభము కలగచేయాలంటే ముఖ్యమైన రెండు విషయాలు ఉన్నాయి. లంబాడీలను ఎస్.టీ.లుగా 1976లో చేర్చాము. వారిని ఎస్.టీలుగా గుర్తించండి. వారికి అన్ని సదుపాయాలు కలిగించండి. వారి కోసం వేరే డబ్బు కేటాయించండి. రిజర్వేషన్స్ జనాభా నిష్పత్తి ప్రకారంగా చేయండి. కాని షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఉన్నటువంటి ఆదిమజాతులతో కలపకండి. కోయలు, గోండ్లతో ఈ లంబాడీలను కలపకండి. ఇప్పుడు ఏమి అవుతున్నది అంటే లంబాడీలు షెడ్యూల్డ్ ఏరియాలకు పోతున్నారు. మొదటి నుంచి అక్కడ ఉన్నటువంటి గోండ్లు, కోయల భూములు వారు కొనేసి గూడెములకు బదులుగా లంబాడీ తండాలు వెలుస్తున్నాయి. ఇదే పరిస్థితి కొన సాగితే ఇంకో 5, 10 ఏండ్లలో ఆదిమ జాతివారు అక్కడి నుంచి మిగలకుండా వెళ్లిపోతారు. కాబట్టి వీరిని ఆ ప్రాంతాలలోకి పోకుండా నిషేధించండి. వీరిని భూములు కొనకుండా నిషేధించండి. వీరికి కావలసిన ఏర్పాట్లు వేరేగా చేయండి. ఎస్.టీ.లకు ఏదయితే ఉన్నదో షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఉన్న వారికి ఒక ప్రాంతీయ స్వపరిపాలన ఏర్పాటు

చేయండి· రాష్ట్ర ప్రభుత్వం క్రిందనే ఉంటుంది· భూమి అనేది వారికి ప్రధానమైన జీవనాధారం–ఆ భూమి ఏదయితే ఉందో దానిని గిరిజనేతరుల చేతిలో ఉండకుండా చూడండి· దీనికోసం ఒక స్పెషల్ సర్వే పార్టీ పెట్టి ఒక ఏడాది లోపల భూములను సర్వే చేయించండి· అందులో ప్రభుత్వ భూముల, నాన్ ట్రయిబల్స్ భూములు, ట్రయిబల్స్ భూములు ఇతరుల చేతిలో ఉన్నవి ఎన్ని అని ఆ వివరాలు సేకరించిన తరువాత వేరే నాన్ ట్రయిబల్స్ చేతిలో పడకుండా, నాన్ ట్రయిబల్స్ చేతిలో ఉన్నటువంటి భూములను తీసి ట్రయిబల్స్‌కి ఇచ్చేయండి· ఈ నాన్ ట్రయిబల్స్ దగ్గర తీసుకున్న భూములకు మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం అయినా ఇవ్వండి లేకపోతే వారికి సమానమైన భూమినయినా షెడ్యూలేతర ప్రాంతాలలో చూపండి· పోయిన ప్రభుత్వం రెండు తప్పులు చేసింది· ఒకటి, ఆక్ట్ 1 ఆఫ్ 1970 – దానిని రద్దు చేయమని దానిని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేశారు· ఆ సిఫార్సును ఉపసంహరించండి· రెండవది, ఎక్కడయితే 25 శాతం కన్నా తక్కువగా ట్రయిబల్స్ ఉన్నారో అటువంటి గ్రామాలను డీనోటిఫై చేయండని అన్నారు· ఇది కూడా రద్దు పరచండి· ఒక ట్రయిబల్ గ్రామాన్ని జనాభా తక్కువగా ఉన్నారనే నెపంతో డీనోటిఫై చేయడం న్యాయం కాదు· ట్రయిబల్స్‌ను తరిమేసి నాన్ ట్రయిబల్స్ ఆక్రమించుకుంటూ ఉండడం వల్ల ప్రస్తుత పరిస్థితి ఏర్పడింది· వెంటనే ఖమ్మం జిల్లాలోని పాల్వంచ సంస్థానము షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలి· కరీంనగర్ జిల్లాలోని మంతెన ప్రాంతములో ఉన్న ట్రయిబల్ గ్రామాలను అన్నిటినీ కూడా షెడ్యూల్డ్ ఏరియాస్‌లో చేర్చాలి· ఇదివరకు సరయినటువంటి అవగాహన లేక అలాంటి పొరపాట్లు జరిగాయి· వీటిని కూడా మార్చాలి· ఉద్యోగాల విషయములో ఆ ప్రాంతములో ఉన్నటువంటి గిరిజనులకు పూర్తయినటువంటి సదుపాయాలు కలగచేయండి· వయస్సు, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ నిమిత్తం లేకుండా చేయాలి· వరంగల్లు జిల్లాలో కొత్తగూడెం, చెలపాకలలో ఎస్·సి· రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు· రెండు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బు ఆపేసింది· మన రాష్ట్ర ప్రభుత్వం సర్దడానికి తిప్పలు పడుతోంది· ఆ స్కూల్స్ మూసివేస్తారా? అవి రెండూ హైస్కూల్స్· వాటిని ఉంచేటట్లు అయితే డబ్బు ప్రొవిజన్ ఎక్కడ ఉందో ఆ విషయం స్పష్టం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను· వరంగల్లు జిల్లాలో 1988–89వ సంవత్సరములో అప్పుడు సాంక్షన్ చేసిన ఇళ్లు – బలహీనవర్గాల గృహ నిర్మాణం క్రింద గ్రౌండ్ కానటువంటి వాటిని మీరు 770 ఇళ్లు ఆపేసారు, గ్రౌండ్ కాలేదన్న కారణం చేత· ఇప్పుడు వాటి గురించి ఏమిటి? మాకు రకరకాల వార్తలు వస్తున్నాయి· అవి లేవని ఒకరు అంటున్నారు, ఉన్నాయని ఒకరు అంటున్నారు· దీని [illegible] స్పష్టంగా చెప్పాలని మనవి చేస్తున్నాను· అట్లాగే వరంగల్లు జిల్లాలో [illegible] మండలాలను ట్రయిబల్ మండలాలుగా పెట్టారు· అంటే షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నటువంటి ట్రయిబల్ గ్రామాల గురించి రూల్స్ పూర్తిగా వర్తించవలసినదే· కాని నాన్ ట్రయిబల్ గ్రామాలు కూడా ఆ మండలాలలో ఉన్నాయి· మరి అటువంటప్పుడు నాన్ ట్రయిబల్ గ్రామాలలో సెమీ పక్కా హౌసింగ్ కాక పక్కా హౌసింగ్ స్కీమ్స్ తీసుకోడానికి అవకాశం లేదని అక్కడ చెపుతున్నారు· దాని గురించి మంత్రిగారు స్పష్టం చేయాలని నేను కోరుతున్నాను· ధన్యవాదాలు·

శ్రీ డి· రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, గిరిజనుల పరిస్థితి కనుక చూసినట్లయితే – గిరిజనులను ఆదివాసీలని కూడా అంటారు· ఆదివాసీలు ఎవరయితే ఉన్నారో వారి యొక్క పరిస్థితి, వారి యొక్క అభివృద్ధి కనక చూసినట్లయితే వారు అంతిమ

వాసులుగా ఉన్నారు తప్ప వారు పైకి రాలేదని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వములో, తెలుగు దేశం ప్రభుత్వములో వారికి గిరిజనుల మీద ప్రేమలేకపోవడం, వారి మీద సానుభూతి లేకపోవడం, డబ్బు కేటాయించి నప్పటికీ కూడా అది వాస్తవంగా ఖర్చు చేయడానికి శ్రద్ధ లేకపోవడం వల్ల ఈ గిరిజనులు అభివృద్ధి చెందలేదనేటటువంటి విషయం మీ ద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు ఏ దేశం అయినా సరే, ఏ కులం వారయినా సరే అభివృద్ధి చెందాలంటే విద్య అనేది ముఖ్యమైన విషయం. మరి గిరిజనులలో ఉన్నటువంటి అక్షరాస్యతను మనము తీసుకున్నట్లయితే ఎవరు ఎంత వెనుకబడి ఉన్నారో మనకు అర్థ మవుతుంది. భారత దేశములో అక్షరాస్యత శాతం 36 ఉంటే దేశ వ్యాప్తముగా గిరిజనుల అక్షరాస్యత శాతం 16 ఉంది. అదేవిధంగా మన రాష్ట్రి అక్షరాస్యత తీసుకుంటే 29 శాతం ఉంది. కాని గిరిజనుల అక్షరాస్యత మన రాష్ట్రములో తీసుకున్నట్లయితే 7.85 శాతం మాత్రమే ఉంది. దీనినిబట్టి అర్థం చేసుకోవచ్చు గిరిజనులు ఎంత అభివృద్ధి చెందారనేది. ఇంకొక విషయం – హరిజనులు కూడా వెనకబడే ఉన్నారు. వారికి కూడా తగినటువంటి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. హరిజన స్త్రీల అక్షరాస్యత తీసుకుంటే అంత కంటే తక్కువ గిరిజనులలో అక్షరాస్యత ఉందనేది మీకు మనవి చేయదలచుకొన్నాను. అందుకోసం మనం ఈరోజు గిరిజనులను అభివృద్ధికి తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉంది. గిరిజనులను అభివృద్ధి చేయాలంటే ముఖ్యముగా వ్యవస్థలో మార్పులు రావాలి. వ్యవస్థ అంటే పరిపాలనలో, అడ్మినిస్ట్రేషన్‌లో మార్పు రావాలి. ఈరోజు గిరిజన శాఖ సోషల్ వెల్ఫేర్‌తో కలిసి ఉండడం వల్ల వీరి మీద సవతి తల్లి ప్రేమ సాగుతూ ఉందని మీకు తెలియచేయదలచుకొన్నాను. ముఖ్యంగా ఐ.టి.డి.ఎ. లెవెల్ నుంచి ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటేరియట్ వరకు మార్పు రావలసిన అవసరం ఉంది. ఈరోజు ఐ.టి.డి.ఎ ఛైర్మన్‌గా జీల్లా కలక్టరు ఉన్నారు. ఆ స్థానములో గిరిజన ప్రజా ప్రతినిధిని లేకపోతే అనధికార వ్యక్తిని ఉంచినట్లయితే – నియమించినట్లయితే గిరిజనుల యొక్క కష్టసుఖాలు వారి జీవనపరిస్థితులు, వారి నడవడి, వారి సంస్కృతి తెలుసు కాబట్టి ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులు నేరుగా గిరిజనులకు అంది వారు పైకి వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా సెక్రటేరియట్‌లో ఈ శాఖకు సెపరేట్ సెక్రటరీని నియమించవలసిన అవసరం ఉంది. సబ్ ప్లాన్ కానివ్వండి, కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమీషన్ ఆమోదించిన డబ్బు కానివ్వండి, రాష్ట్రం కేటాయించిన డబ్బు కలుపుకొని రూ. 96 కోట్లు, రూ. 23 కోట్లు, రూ. 120 కోట్లుగా ఉన్న ఈ బడ్జెట్‌కు సెపరేట్ సెక్రటరీ లేకపోవడం శోచనీయం. ఎందుకు చెపు తున్నాను అంటే కల్చరల్ ఎఫయిర్స్‌కు రూ. 1.50 కోట్లు కేటాయించారు. దానికి సెపరేట్ సెక్రటరీ, సెపరేట్ వింగు ఉంది. మరి అటువంటప్పుడు ట్రయిబల్ వెల్ఫేర్‌కు వేరే ఉండ వలసిన అవసరం ఎంతయినా ఉంది.

అదేవిధంగా రాష్ట్రి గిరిజన పరిషత్‌ను ఏర్పాటుచేసి నాన్ అఫీషియల్స్‌ను నియమించ వలసిన అవసరం ఉంది. ఇక మన రాష్ట్రంలోని గిరిజనులను ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజనులుగానూ, మైదాన ప్రాంతాలకు చెందిన గిరిజనులుగానూ గుర్తించవచ్చు. ఏజెన్సీ ప్రాంతాలలో ఈనాటివరకూ ఏమాత్రం వ్యవసాయాభివృద్ధి జరగలేదు. ఈ విషయంలో గత ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. అక్కడ చెరువులుగాని, చెక్ డామ్‌లుగానీ నిర్మించలేదు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టలేదు. అక్కడ గిరిజనులకు ఉపయోగపడేవిధంగా అభివృద్ధి

కార్యక్రమాలను చేపట్టవలసిందిగా మనవిచేస్తున్నాను· గిరిజనుల అభివృద్ధి జరగలేదు, గిరిజనులకు ప్రభుత్వం మీద విశ్వాసం లేదని చెప్పడానికి ఈరోజు నక్సల్బెట్టి సమస్య తీసుకొంటే అర్థమవుతుంది· గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణివల్ల, గత ప్రభుత్వం గిరిజనులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోనందువల్ల గిరిజనులకు నక్సల్బెట్టి మీద సానుభూతి పెరిగి ఈరోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నక్సల్బెట్టి కార్యక్రమాలు జరుగుతున్నాయి· ఎందుకంటే గిరిజనులకు వ్యవసాయమే ముఖ్య ఆధారం· వారి ముఖ్య ఆహారం జొన్నలు· కరువు కాటకాలు వచ్చినప్పుడల్లా వారికి జొన్నలు అందుబాటులో వుండవు, తక్కువ ధరకు దొరకవు· వాళ్లకు జొన్నలు సరఫరా చేయాలన్న శ్రద్ధ ప్రభుత్వానికి లేకపోవడంవల్ల నక్సల్బెట్టి ఎవరో ఒక వ్యాపారస్థుడిని బెదిరించి లారీ జొన్నలు తీసుకొని గిరిజనులకు ఇవ్వడం జరుగుతుంటుంది· దానివల్ల గిరిజనులకు నక్సల్బెట్టిపై సానుభూతి పెరిగే అవకాశం ఉంది· అందువల్ల ప్రభుత్వం రూపాయికి కిలో చొప్పుననో లేదా మరేవిధంగానైనా గిరిజనులకు జొన్నలు అందిస్తే ప్రభుత్వంపై నమ్మకం పెరిగే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను· ఏజెన్సీ ఏరియాలలో గిరిజనులకు చెందిన సుమారు 2 లక్షల 50 వేల ఎకరాల భూమి ప్రభుత్వ లెక్కల ప్రకారం గిరిజనేతరుల ఖబ్జాలో ఉంది· అక్రమ ప్రకారం 82 వేల ఎకరాల భూమిని మాత్రం తిరిగి గిరిజనులకు ఒప్పజెప్పడం జరిగింది· మిగతా భూమి అంతా గిరిజనేతరుల చేతులలో ఉంది· ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, వరంగల్ మొదలైన జిల్లాలలో గిరిజనుల భూమి గిరిజనేతరుల చేతులలో ఉంది· గోదావరి డెల్టా ప్రాంతంలోని సారవంతమైన గిరిజనుల భూములలో గిరిజనేతరులు మిర్చి, పొగాకు వంటి పంటలు పండించుకొంటూ గిరిజనులకు కూలీవాళ్లుగా పెట్టుకొని పనిచేయించుకొంటున్నందువల్ల ప్రభుత్వంపై గిరిజనులకు విశ్వాసం లేకుండా పోవడం జరుగుతోంది·

అదేవిధంగా ఈరోజు విద్యా విషయానికి వస్తే హాస్టళ్లలో తగిన వసతులు లేవన్న విషయం అనేక మంది గౌరవ సభ్యులు తమ దృష్టికి తెచ్చారు· ఈనాడు విద్యా వ్యాప్తి ఎక్కువగా జరగవలసి వుంది· కాబట్టి ఈ హాస్టల్స్ కాకుండా గిరిజనులకు రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లాకు ఒకటి చొప్పున అయినా ఏర్పాటు చేసి గిరిజనులలో అక్షరాస్యతను పెంచవలసిన అవసరం ఉంది· మన ముఖ్యమంత్రిగారు పరిపాలనా అనుభవం గల వ్యక్తి కాబట్టి నేను వారిని కోరేది ఏమిటంటే అసలు గిరిజనులకు ఏ విధమైన సమస్యలు వున్నాయో తెలుసుకోవాలి· వారియొక్క ముఖ్య జీవనాధారం వ్యవసాయం· ఏజెన్సీ ప్రాంతాలలోగాని, మైదాన ప్రాంతాలలోగాని గిరిజనులు వున్న ప్రాంతాలకు రోడ్ల వసతి లేకపోవడంవల్ల అధికారులుగాని, అనధికారులుగాని అక్కడికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోలేకుండా వున్నారనే ఉద్దేశంతో, ఈనాడు ఆర్థిక సమస్యవల్ల నక్సల్బెట్టి సమస్య ఏర్పడిందన్న ఉద్దేశంతో అనుభవంగల మన ముఖ్యమంత్రిగారు ప్లానింగ్ కమీషన్‌ను ఒప్పించి రెండు సంవత్సరాల గిరిజన ఉప ప్రణాళికను 65 కోట్ల రూపాయలతో రూపొందించడం జరిగింది· ఈ సంవత్సరం 23 కోట్లతో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది· 9 కోట్ల రూపాయలు వ్యవసాయానికి, 7 కోట్ల రూపాయలు రోడ్లకు, మిగతా కార్యక్రమాలకు కొంత డబ్బు కేటాయించడం జరిగింది· దీనిని బట్టి ప్రభుత్వానికి గిరిజనుల మీద ఎంత ప్రేమ వుందో అర్థం చేసుకోవచ్చు· అదేవిధంగా మైదాన ప్రాంతాలలో వున్న గిరిజనుల గురించి చెపుతాను· 1981వ సంవత్సరపు లెక్కల ప్రకారం మనం రాష్ట్రంలో గిరిజనుల జనాభా 32 లక్షలు అయితే మైదాన ప్రాంతాలలో ఎరుకల, యానాది, లంబాడీ మొదలైన కులాలకు

చెందిన గిరిజన జనాభా 18 లక్షలు వుంది· వారి కొరకు ప్రభుత్వం 'మాడా' కార్యక్రమం చేపట్టింది· అలాగే కన్సర్వర్ ప్రాజెక్టును చేపట్టింది· మొత్తం 41 మాడా ప్రాజెక్టులు, 17 కన్సర్వర్ ప్రాజెక్టులవల్ల 4 లక్షల 60 వేల మంది జనాభాకు మాత్రం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుతుంది· మిగతా ట్రైబల్స్‌కు ఇంతవరకూ ఎలాంటి కార్యక్రమాలు లేవు· గ్రామాలలో నామమాత్రంగా డి·ఆర్·డి·ఏ· క్రింద ఒకరిద్దరు సహాయం పొందుతున్నారు తప్ప ఇతర కార్యక్రమాలు లేవు· గౌరవ సభ్యులు ఓంకార్‌గారి దృష్టి లంబాడీలపై ఎందుకు పడిందో· 1976లో శ్రీమతి ఇందిరాగాంధీగారు తెలంగాణా ప్రాంతంలో వున్న లంబాడీల దుస్థితిని చూసి వారిని షెడ్యూల్ ట్రైబ్స్ లిస్టులో చేర్చడం జరిగింది· అంతకు ముందు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడీలు మాత్రం షెడ్యూల్ ట్రైబ్స్ లిస్టులో వుండేవారు· ఈరోజు గిరిజనులలో ఎంత మంది పెద్ద కులస్థులు, ధనవంతులు వున్నా వారి మీద వారి (శ్రీ ఓంకార్‌గారి) దృష్టి పడకుండా లంబాడీల మీద ఎందుకు పడిందో, వారు కాంగ్రెసుకు ఇచ్చే మద్దతు దృష్ట్యానా, వారిపై ఎందుకు కోపం, వారు అలా అనకుండా వుండవలసింది·

(అంతరాయము)

ఏజెన్సీ ప్రాంతాలలో వున్న లక్షలాది మంది గిరిజనులకు రోడ్లు వసతి లేదు, పాఠశాలలు లేవు, విద్యా సౌకర్యాలు లేవు, ఇతర సౌకర్యాలు లేవు· అలాగే మైదాన ప్రాంతాలలో లంబాడీ, ఎరుకల, యానాది మొదలైన కులాలకు చెందిన గిరిజనులు గ్రామాలకు 3, 4 కిలో మీటర్ల దూరంలో హేమ్లెట్స్‌లో నివసిస్తున్నారు· వారికి రోడ్లు సదుపాయం లేదు, విద్యా సదుపాయాలు లేవు, ఇళ్ల స్థలాలు లేవు, వీధి లైట్లు లేవు, అడవులొక్కటే లేవు కానీ ఏజెన్సీ ప్రాంతాలలో వున్న గిరిజనులతో పోల్చినప్పుడు మైదాన ప్రాంతాలలోని గిరిజనుల జీవన పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు· పది సంవత్సరాల క్రితం వారి బావులకు కరెంటు కనెక్షన్లు ఇవ్వాలని సి-ఫారాలు పెట్టుకొన్నా సీనియారిటీ అడ్డు వస్తున్నదన్న సెపంతో వారి బావులకు కరెంటు కనెక్షన్లు ఇవ్వడంలేదు· దయచేసి విద్యుచ్ఛక్తి శాఖను కూడా సిర్వహిస్తున్న ఆర్థిక మంత్రిగారు ఈ విషయంలో నాకు పోమీ ఇవ్వాలని మనవిచేస్తున్నాను· జి·ఏ·డి· సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌వారు 22·1·1990న యు·ఓ· నోట్ నెం· 244/జి·ఏ· (సర్వీసెస్) డి/టి/89-5ను జారీచేశారు· గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలు మూడు సంవత్సరాల పాటు భర్తీ కాబడకుండా వుంటే ఆ ఖాళీలలో ఇతర అభ్యర్థులను నియమించవచ్చునని ఆ యు·ఓ· నోట్‌లో పేర్కొన్నారు· దీనివల్ల అధికారులు తగిన అర్హతులుగల అభ్యర్థులు లభించినా ఆ పోస్టులను భర్తీ చేయకుండా డిలే చేసి మూడు సంవత్సరాలు దాటాక ఇతర అభ్యర్థులకు ఇచ్చే ప్రమాదం వుంది కాబట్టి ప్రభుత్వం ఈ యు·ఓ· నోట్‌ను వెంటనే కాన్సిల్ చేయాలని మనవిచేస్తున్నాను· ఒకవేళ ఏ పోస్టుకైనా అర్హతగల అభ్యర్థి లభించినట్లయితే ముందు రిక్రూట్‌మెంట్ చేసుకొని వారికి తగిన ట్రెయినింగ్ 6 ఇవ్వండి· గ్రూప్-1 సర్వీసెస్ విషయానికి వస్తే ఇంతవరకు ఒక్క గిరిజన అభ్యర్థిని కూడా సెలక్ట్ చేయలేదు· నా నియోజక వర్గంలో ఎస్·టీ·లు – లంబాడీలు 80 వేల మంది ఉన్నారు· అక్కడ అసలు స్కూల్సు లేవు· రెసిడెన్షియల్స్ లేవు· దయతో మంత్రిగారికి మనవి చేస్తున్నాను· ఈ రోజు అబ్కారీ కాంట్రాక్టర్లు ఎంతో అన్యాయం చేస్తున్నారు· గిరిజన హేమ్లెట్లకు వెళ్లి తలుపులు పగులకొట్టి బీండెలు ఎత్తుకొస్తున్నారు· గిరిజనుల

చగ్గర వ్యాపారం చేయకుండా, గిరిజనుల ఏరియాలో పెట్టకుండా జీ·వో· లేసి బేస్ చేయడానికి ప్రయత్నం చేయాలి· ఎట్లాగూ వారే స్వయంగా తయారు చేస్తారు· కాబట్టి, సి·ఐ· వెల్స్ మాత్రమే·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి···· 5 నిముషాలు అంటే, 15 నిముషాలు అయింది· డ్రాగాన్ చేస్తే ఎట్లా?·····

శ్రీ రెడ్యానాయక్:– గిరిజనులకు జీవనాధారము వ్యవసాయము – కాబట్టి, మైనర్ ఇరిగేషన్ వసతి కల్పించాలి· ఎవరెవరికి అయితే 2, 3 ఎకరాలు ఉంటుందో వారికి సబ్సిడీతో ఒక బావి తవ్వుకుని మోటారు ఉన్నవారికి కరెంటు కనెక్షన్ ఇస్తే ఏమైనా బాగుపడి పైకి వచ్చే అవకాశం ఉన్నది· కాని, మాటలు చెప్పి అభివృద్ధి చేస్తాము అంటే లాభం లేదు· అందుకు ప్రభుత్వం 44 కోట్లు ఏది అయితే ప్లానింగు కమీషన్ ఒప్పుకున్నదో దానితో పిడ్యుచ్చక్తికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను· మైదాన ప్రాంతం, ఏజెన్సీ ప్రాంతం అని కాకుండా, పాపులేషన్ బేసిస్ మీద డబ్బు కేటాయించి అభివృద్ధి చేస్తేనే ఏమైనా కొద్దో గొప్పో పైకి వస్తారు· ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, లంబాడీలను బ్రిబల్స్‌గా చేసి వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము· వాటికి అభ్యంతరం లేదు· కాని లంబాడీలు యీ ఏజెన్సీ ఏరియా అంటే షెడ్యూల్ ఏరియాలోకి వెళ్లినప్పుడుకాని, భూములను కొన్నప్పుడుగాని, కోయలు, గోండులు భూములను కొనకుండా చూడాలి· కోయలకు, గోండులకు జీవనాధారం భూమి· లంబాడీలు, కోయలు, గోండులు, అదివాసీల కన్నా అభివృద్ధి చెందినవారు· నాన్ బ్రిబల్స్‌తో సమంగా తూగేవారు; వారిని మింగకుండా చూడాలి· వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నాను·

శ్రీ ఎం· నర్సిములు:– అధ్యక్షా, తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా దెబ్బ తిన్నటువంటి హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు సంబంధించినటువంటి సమస్య అధ్యక్షా· ముఖ్యంగా యీ డిపార్టుమెంటు అన్ని డిపార్టుమెంటుల కంటే ప్రాముఖ్యం కలదీ· ముఖ్యంగా ఈనాడు డాక్టర్ అంబేద్కర్‌గారిని – ఆయన పేరును ఉచ్చరించకుండా మాట్లాడలేను· ముఖ్యంగా హరిజనులకు సంబంధించి, సామాజికంగా, కులపరమైన విధానం పద్ధతి పోవాలంటే, హరిజనులకు, గిరిజనులు లిటరసీ అవసరం – చదువు అవసరం అనేది ముఖ్య ఉద్దేశ్యంతో పెట్టినటువంటి రిజర్వేషన్స్· ముఖ్యంగా యీ విద్యా విధానంలో రిజర్వేషన్స్ అనేది ఒక భాగంగా ఈనాడు ఉన్నది· దాంట్లో, ఈనాటి వరకు కూడా హరిజనుల లిటరసీ చూస్తే 17 శాతం ఉన్నది· ఎస్·టీ· 7·84 ఉన్నది· ఒక ప్రక్క రిజర్వేషన్స్ అవసరం లేదు; రిజర్వేషన్స్‌ను తీసివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి· తరతరాలుగా దెబ్బతిని, అణగదొక్కబడి, యీ సమాజానికి ఎంతో సేవచేసిన పేద హరిజన, గిరిజనుల యొక్క పరిస్థితి ఈనాటి వరకూ ఏవిధంగా ఉన్నదో మీకు తెలియనిది కాదు· అందుకని ఈనాడు ముఖ్యంగా వీరికి అన్ని విద్యా విధానాలు పెంచాలి· వీరిని సామాజికంగా చదివే విధంగా చేయాలంటే విద్య అందరికి వచ్చే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది· ఈనాడు హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన 5 వేల

హాస్టల్స్ ఉన్నాయి. 5 వేల హాస్టల్స్ పరిస్థితి చూస్తే అధ్యక్షా, నిజంగా, ఈ సమాజం ఎంత నికృష్ట పరిస్థితుల్లో ఉన్నదీ అర్థమవుతుంది. నేను కూడా దానికి మంత్రిగా ఉన్నాను. హాస్టల్ బోర్డర్‌గా నేను ఉన్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గమనించాలి. ఈ 5 వేల హాస్టల్స్ పరిస్థితి ఏమిటంటే, వారికి ఇచ్చేది రూ. 100 నేను మంత్రిగా ఉన్నప్పుడు, అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాన్ని – ముఖ్యమంత్రిగారిని రవీంద్రభారతిలోని మీటింగులో అర్థించడం జరిగింది. వీరికి పెంచకపోతే పరిస్థితులు మెరుగు పడవని చెప్పాను అప్పుడు. సుమారు రూ. 20 పెంచారు. ముఖ్యంగా కాంగ్రెసు పార్టీ ఇంతకు ముందు చెప్పినట్లుగా అనేక కార్యక్రమాలు, బ్యాంకుల జాతీయకరణ హరిజనుల కోసం శ్రీమతి ఇందిరాగాంధీ చేసింది. హరిజనుల వల్లనే కాంగ్రెసు పార్టీ బ్రతికింది. ఇది నిజం. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలవారు కూడా ఎన్నుకునే పరిస్థితుల్లో కూడా హరిజనులు కాంగ్రెసు పార్టీని నమ్మక ద్రోహం చేసేవారు కాదు. ఎవరు కాదన్నా, నిజంగా, అది కనుక, ఆ నమ్మక ద్రోహం చేయగలిగితే ఎవరు కూడా ఆపలేరు అనే విషయాన్ని కూడా మీ ద్వారా మనవి చేస్తున్నాను. 17 శాతం, 7 శాతం ఉన్నదాన్ని సరిదిద్దగలుగుతారా? ఏవిధంగా సరిదిద్దగలుగుతారు? కేవలం ఎలోకేషన్స్ చేస్తే సరిపోదు. మనవతా దృక్పథంతో అమలు చేయాలి. 120 రూపాయలు ఇస్తే ఏమాత్రం సరిపోదు; దానిని సుమారు 150 రూపాయలకు పెంచితే మేలు జరుగుతుందనే విషయం యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. రూ. 30 పెంచితే ప్రేమ, అభిమానం, కృతజ్ఞతగా విద్యార్థులు ఉంటారని మనవి చేస్తున్నాను. ఈనాడు పేదవారు, విద్యావంతులు, యువకులు ఆగ్రహిస్తే ఏ పార్టీ కూడా మనుగడ సాగించదని మనవి చేస్తున్నాను. పేదవారికి ఈనాడు చైతన్యం కావాలి. ఈనాడు అంటరానితనం అనేది అనుభవిస్తే తప్ప వారికి అర్థం కాదని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. అది పోవాలంటే, ముఖ్యంగా సమాజంలో కావలసినటువంటి మౌళికమైన విధానాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం గవర్నమెంటు వారు అప్పట్లో, 8 రెసిడెన్షియల్ స్కూల్సును పెట్టారు చాలా సంతోషకరమైన విషయం. ఈనాడు మీరు కూడా రెసిడెన్షియల్ స్కూల్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వాటివల్ల పిల్లలలో విద్యావిధానం పెరుగుతుంది. మెడికల్ కేర్ చూసే అవసరం ఉంటుంది. ఆ పరిస్థితుల్లో ఏర్పాటు చేయడానికి మీరు కూడా 68 పెడితే దానివల్ల నష్టం ఏమీలేదు. అదేవిధంగా చిన్న చిన్న హాస్టల్స్‌లో పెట్టి, తినడానికి తిండిలేక ఎవరూ మాడక దిక్కు తోచనిస్థితిలో ఉన్నారు. అట్లాడుగున ఉన్నటువంటి హరిజనులైన పేద ప్రజానీకానికి సహాయం చేయాలని ఒక హరిజనుడిగా ప్రార్థిస్తున్నాను. ఎవరి మీదా కోపం లేదు. నాకు కావలసిందల్లా యీ అంటరానితనం నుంచి బయట పడేందుకు నా ఆవేదన అంతా. ఈ సమాజంలోని నికృష్ట పరిస్థితుల నుంచిబయటపడాలని మాత్రమే నా యొక్క ఆవేదన అని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు కాలేజీ హాస్టల్స్ యొక్క పరిస్థితి చెప్పనక్కరలేదు. రూ. 170 ఇచ్చి హైదరాబాదులో వదువుకో మంటున్నారు అధ్యక్షా. ఈనాడు, హైదరాబాదులో వదువుకోమంటే, రూమ్ కిరాయి ఎంత? ఈ హైదరాబాదులో రూల్ కిరాయికి దొరుకుతుందా? ఒక వెయ్యి రూపాయలు ఉంటే తప్ప ఇళ్లు దొరికే పరిస్థితి లేదు. ముఖ్యంగా, హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలవారు అంతా కూడా హైదరాబాదులో వదువుకునేటటువంటి వసతి, పరిస్థితి ఉన్నదా? కాలేజీ హాస్టల్స్‌ను ఒక 60-70 కట్టి ఉన్నాయి; కనీసం వాటినీ అయినా, రెడీగా ఉన్న వాటిని ఓపెన్ చేయగలిగితే ఎంతో సంతోషిస్తారు హరిజనుల పిల్లలు అని యీ సందర్భంగా

మనవి చేస్తున్నాను· చిన్న చిన్న పూరి గుడిసెలలో ఉంటూ, ఈనాటి వరకు కూడా చదువు కునేటటువంటి దురదృష్టకర పరిస్థితి ఏనాడు తప్పుతుందో నాకు అర్థం కావడం లేదు· అందుకు మీరు ఒక మంచి పని చేశారు· పిల్లలకు నిర్బంధ విద్యావిధానం ప్రవేశపెట్టారు· వారికి కాపలసినటువంటి కాంపెన్సేషన్ ఇచ్చి, బర్మాకాడికి, గొర్రకాడికి పోకుండా చూడాలి· వారికి తిండి లేదు; తల్లి, తండ్రి కూడా కూలినాలి చేసుకోవాలి· మీరు కూడా వారి కూలీతో బ్రతకాలి· పిల్లలు కూడా ఎక్కడో పోయి జీతము ఉంటే తప్ప పరిస్థితి లేదు· మీరు ఒక మంచి పని చేశారు· నిర్బంధ విద్యావిధానం బాలికల కోసం ఏర్పాటు చేస్తున్నారు – నేను యీ సందర్భంగా అభినందిస్తున్నాను· చాలా మంచి పని చేశారు· హరిజనుల పక్షాన నేను ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలియజేస్తున్నాను· కానీ ఇంప్లిమెంట్ చేయడం మరచిపోవద్దని మంత్రిగారిని కోరుతున్నాను· రాష్ట్రంలో వున్న హరిజన, గిరిజనులకు సంబంధించిన పిల్లల చదువు విషయంలో ఏ మార్గం అవలంభిస్తే బాగుంటుందో ఆలోచించి ఆ విధానాన్ని ఎన్నుకోవలసిన అవసరం వున్నది· ముఖ్యంగా డిపార్ట్మెంట్స్లో కరప్షన్ పోవాలి· ఈ డిపార్ట్మెంట్స్లోని ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· ఆఫీసర్లు ముగ్గురు జిల్లాల్లో వుంటారు· తొందరగా పనులు చేయడానికి డివిజన్కు ఒకరిని పెడతారు· త్వరగా డబ్బులు మంజూరు చేయడానికి రెవిన్యూ డివిజన్స్ వున్నాయి· ఆ డివిజన్స్లో మూడు డిపార్ట్మెంట్ ఆఫీసర్లను మూడు డివిజన్స్లో పెట్టడం వల్ల డిప్యూటీ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ జిల్లాలో కలెక్టర్ అధీనంలో వుండి పని చేయడానికి అవకాశం వున్నది· అలాంటి పరిస్థితిని ప్రవేశ పెట్టాలని మనవిచేస్తున్నాను· బహుశ ఆర్డర్స్ కూడా వెళ్లి వుంటాయి, కానీ అమలు జరగడం లేదు· గతంలో కూడా ఈ విధానాన్ని పెట్టడం జరిగింది· అంతేకాదు· కాస్మటిక్ ఛార్జెస్ – పిల్లలకు ఇచ్చే విధానంలో కూడా చాలా జాప్యం జరుగుతూ వున్నది· ఇంతకు ముందు ఓంకార్ గారు చెప్పినట్లు పిల్లలకు ఇచ్చే పుస్తకాలు సరైన సమయంలో వారికి అందక, సంవత్సరం అయితేపోయే సమయంలో అందడం వలన వారు చదువుకొనే అవకాశమే లేదు కాబట్టి విద్య ఆరంభ దశలోనే వాళ్లకు పుస్తకాలు ఇచ్చే ఏర్పాటు చేయాలి·

రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయానికి వస్తే హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారి పరిస్థితి అధ్వాన్నంగా వున్నది· ఈనాడు సుమారు 12, 13 యూనివర్సిటీలలో చూస్తే ఒక్క హరిజన ప్రొఫెసర్ వున్న పరిస్థితి లేదు· ఇదే గొప్పతనం· ఈనాడు హరిజన, గిరిజన పిల్లలు ఎం·ఫిల్ చేసి ఉద్యోగాలు లేక రోడ్ల మీద తిరుగుతున్నారు· వారికి ఇంటర్వ్యూ కార్డులు లేటుగా పంపించడం వలన వాళ్లు ఇంటర్వ్యూ సమయానికి రాలేక లేటుగా వస్తే సమయం అయిపోయిందని చెప్పిన పరిస్థితులు ఎన్నో వున్నాయి· అవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఒక సంవత్సరం నేను సస్పెండ్ అయిన పరిస్థితి కలిగింది· రిజర్వేషన్స్ను ఫుల్ఫిల్ చేయాలనే ఆవేదనతో నేను మంత్రిగా వున్నప్పుడు స్వామి కమిటీని వేయడం జరిగింది· ఆ కమిటీలో మాజీ వైస్ ఛాన్సలర్ అధ్యక్షులుగా వున్నారు· వారు రిపోర్ట్ సబ్మిట్ చేశారు· కాబట్టి ఎన్ని పోస్ట్లు ఖాళీగా వున్నాయి, ఎంత మందికి రిజర్వేషన్ కోటాలో యివ్వాలనే విషయాన్ని వెంటనే పరిశీలించి దానిని అమలు చేయాలని మాత్రమే నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను·

అదేవిధంగా ఇండ్ల కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం· ఇది పేద ప్రజల కార్యక్రమం· ముఖ్యంగా దీని కోసం బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఇంకా అదనంగా కేటాయించి బడుగు వర్గాల వారిని ఆదుకోవలసిన అవసరం వున్నది· ప్రతి నియోజకవర్గంలోను

ప్రతి పేదవాడు ఇండ్లు కావాలని అడుగుతున్నారు. కాబట్టి ప్రతివాడి కోరిక తీర్చే విధంగా మాడాలని మనవిచేస్తున్నాను. ఏ గవర్నమెంట్ అయినా హరిజనుల మీద జరిగే అట్రాసిటీని నివారించే పద్ధతి ఏమయినా చేపడుతున్నారా అనేది ఒకసారి గమనిస్తే ఆ ప్రభుత్వం ఎక్కువ చేసింది, ఈ ప్రభుత్వం ఎక్కువ చేసింది అనేది తప్ప వాటిని శాశ్వతంగా నివారించే ఆలోచన లేదు. శాశ్వతంగా నివారించే వాతావరణాన్ని కల్పించకపోతే కష్టం. ఎవరు చేస్తే ఏమిటి? ఏ ప్రభుత్వం అయినా ఎవ్వరయినా ఇది శాశ్వత నివారణ కావడానికి చట్టపరంగా వారిని దండించడానికి కనీసం స్పెషల్ కోర్టులను పెట్టాలి. ముద్దాయిలను శిక్షించే అవకాశం కల్పించడానికి స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచిస్తున్నాను. దీని వలన ఎంతో ధైర్యం, మనోనిబ్బరం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా క్యాస్టిజం పోవాలంటే ఇంటర్ కాస్ట్ మ్యారేజెస్ జరగాలని డాక్టర్ అంబేద్కర్‌గారు చెప్పారు. ఇంటర్ క్యాస్ట్ వివాహాలు చేసుకొనే వారికి రూ. 10000ల నగదు సహాయం చేస్తారట. ఇది ఎందుకు సరిపోతుంది? కనీసం వాళ్లకు సరకులయినా వస్తాయా? రెండు గిన్నెలయినా వస్తాయా? ఈ 1000 రూపాయలకు ఏమీ రావు. ఇంటర్ క్యాస్ట్ వివాహాలు చేసుకొనే వారికి రెండో, మూడో పర్సంటేజ్ రిజర్వేషన్ పెట్టగలిగితే ఈనాడు యూనివర్సిటీలలో వున్న మేధావులంతా పెండ్లిల్లు చేసుకుంటారు. ఈ క్యాస్టిజం పోవాలన్న విధానంలో సహకరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని మరొకసారి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇక బోగస్ క్యాస్ట్ సర్టిఫికేట్స్ విషయంలో డ్రాస్టిక్ రూల్ గా వున్నది. బిల్లు ప్రవేశపెట్టాలి. బిల్లు ప్రవేశపెట్టి చట్టపరంగా బోగస్ క్యాస్ట్‌లను నివారించేందుకు ముందుకు రావాలని మనవిచేస్తున్నాను. దయచేసి ఈ బిల్లును సభలో ప్రవేశ పెట్టాలి. గత సంవత్సరం చిన్న పిల్లల బట్టల కోసం కోటి రూపాయలు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టారు. కానీ ఖర్చు కాలేదు. ఈ సంవత్సరం కూడా 1 కోటి 50 వేల రూపాయలు పెట్టారు. ఖర్చు అవుతుందా, లేదా? ఖర్చు అయ్యేటట్లు మాడాలనీ మాత్రం నేను మరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు చెప్పాలను కొన్నాను. అవి మంత్రిగారితో ఎప్పుడయినా కలిసి మాట్లాడవచ్చు. సమయం చాలనందున ఇచ్చిన అవకాశానికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. గణపతిరావు (నగరం): అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్‌ను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రమే వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముందు మాట్లాడిన గౌరవ శాసన సభ్యులు వారి ముందు చాలా విషయాలు వుంచడం జరిగింది. వాటిని మినహాయించి కొద్ది, కొద్దిగా మాత్రమే వారి ముందు వుంచుతున్నాను. మొదట క్యాస్ట్ సర్టిఫికేట్స్ గురించి కొందరు మాట్లాడారు. ఈ క్యాస్ట్ సర్టిఫికేట్స్ పొందడానికి గ్రామాలలో వున్న షెడ్యూల్డ్ కులాల వారు, వెనకబడిన తరగతులవారు, ట్రయిబల్స్ చాలా ఇబ్బందులు పడుతున్న విషయం గౌరవ శాసన సభ్యులు మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి ఏదో 20 నార్మ్స్‌ని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ 20 నార్మ్స్‌ను మామూలుగా విచారణ చేయడానికి మూడు నెలలు పడుతుంది. అందుచేత దీనిని వెంటనే రద్దు పరచి మరల ఇంతకుపూర్వం వలెనే ఎం.ఆర్.ఓ.లు ఆ సర్టిఫికేట్స్ ఇష్యూ చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇకపోతే ఎస్.సి. వారికి ఇన్‌కమ్ రూ. 9 వేలకు పైబడి వుంటే వారికి

ఇన్‌కమ్ సర్టిఫికేట్స్ జారీ చేయడం లేదు· వారికి సౌకర్యాలు కలుగజేసే అవకాశం లేదు· అందువేత కేంద్ర ప్రభుత్వంతో సమానమైన రీతిలో రూ· 9 వేలకు పైబడి వున్నా ఇన్‌కమ్ సర్టిఫికేట్స్ ఇచ్చే ఆలోచన చేయమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఎందుచేతనంటే ఈరోజున ఒక ఆఫీసులో పనిచేసే జవానుకు నెలకు 1000 రూపాయల నుండి 1100, 1200 రూపాయల వరకూ ఆదాయం ఉంటుంది· సంవత్సరానికి సుమారు 15 వేల రూపాయల వరకూ ఆదాయం ఉంటుంది· కాబట్టి జవాను కొడుకు ఈ అవకాశాన్ని పొందడానికి వీలు లేకుండా, ఈ ఆదాయ పరిమితి ఉంది· కనుక దీనిని కేంద్ర ప్రభుత్వంతో సరి సమానంగా పెంచాలి· ఈ విషయంలో గౌరవ మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను·

ఉద్యోగాల నియామకంలో రిజర్వేషన్ విధానం, అందుకు సంబంధించి జి·వో· ఉంది· దీనిలో కూడా అన్యాయాలు జరుగుతున్నాయి· రోస్టర్ సరిగ్గా గమనించడం లేదు· బ్యాక్‌లాగ్ ప్రకారంగా భర్తీ చేయవలసిన ఖాళీలను భర్తీ చేయడం లేదు· ఎస్·సి·లకు వచ్చే రిజర్వేషన్ కోటాలో ధనం గలవారికీ, ఉద్యోగార్హత, లబ్ధి పొందిన వారి కొడుకులకే అవకాశం వస్తున్నది కానీ, ప్రస్తుత విధానంలో సమాజంలో గల పేదలకు ఈ అవకాశం పొందడానికి వీలులేకుండా ఉంది· కనుక ప్రభుత్వం ఆలోచించి, ఈ రిజర్వేషన్ విధానం, ప్రభుత్వం ఇచ్చే ఉపకారం సమాజంలో గల పేదవారందరికీ లభ్యమయ్యేలాగా చూడాలని మనవి చేస్తున్నాను· ఎస్·సి·లలో ఉండే పేదవారికి అందాలి·

హాస్టల్స్ గురించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు· కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు హాస్టల్స్ అక్కడ ఉండడం లేదు· ఇంతకు ముందు కొన్ని ఉండేవి· అక్కడ ఒక చదువుకున్న వార్డెన్, ఒక కుక్, సేవకుడు ఉండేలా ఏర్పాటు చేసి, స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్ పెట్టారు· అదే గత ప్రభుత్వ హయాంలో తలా ఇంత అని స్కాలర్‌షిప్స్ ఇచ్చి, 'మీ బ్రతుకులు రోడ్డు మీదే' అన్నట్లు 'ఏం చేసుకుంటారో చేసుకోండి' అన్నారు· కాలేజీలలో విద్యార్థులు చాలా తక్కువ స్థాయిలో పాస్ అవుతున్నారు· కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు ఆ కాలేజీలలోనే హాస్టల్స్ కూడా పెట్టి, డబ్బు కాలేజీ వారే వారికి ఖర్చు చేసే విధానం చూడాలి·

కిలో రూ· 2 బియ్యం· ఇది అమలులో ఉన్నందుకు ధన్యవాదాలు· మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేస్తే, గ్రామాలలో గల పేదలు చదువుకోడానికి ఉపయోగ పడుతుంది· దీనిని రూ· 2 కిలో బియ్యం పథకంతో జోడించి అమలు చేయాలి·

హాస్టల్స్‌లో వార్డెన్స్ ఉంటారు· వీరికి తనిఖీ చేసే అవకాశాలు చాలా తక్కువ కారణం వారు కాపురం ఉండేది వేరే చోట· హాస్టల్ వేరే చోట· సాయంత్రం కాగానే హాస్టల్ వదలి, వారు కాపురం ఉండే చోటికి వెడతారు· విద్యార్థులు సినిమాలకు లేదా రోడ్ల మీద తిరగడానికి వెళ్లే అవకాశాలున్నాయి· కాబట్టి వార్డెన్స్‌కు కూడా కాలేజీ హాస్టల్‌లోనే వసతి ఏర్పాటు చేయాలి· లావెట్రీ కండీషన్స్ దృష్టిలో పెట్టుకుని, కమిటీ వేయాలి· సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ వారానికి ఒక రోజు, ఈ లావెట్రీ కండీషన్స్‌ను చూసి, సక్రమంగా ఉండేలా చర్య తీసుకోవాలి· ఈ మధ్య రాబ్బీలలో ఒక మండలాధ్యక్షుడు, ఎం·ఆర్·వో· వెళ్లి, హాస్టల్ తనిఖీ చేస్తే, మూడు హాస్టల్స్‌కు చెందిన వార్డెన్లు ఒక రూం తీసుకుని త్యాగి, తందనాలాడి హాస్టల్ విద్యార్థులను వారి ఉపయోగం కోసం వాడుకున్న వార్త పత్రికలలో చూశాము· ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని, వార్డెన్ల వ్యవహారాన్ని అరికట్టకపోతే ఏ ఉద్దేశంతో హాస్టల్స్ పెట్టామో ఆ ఉద్దేశం దెబ్బతింటుందని మనవి చేస్తున్నాను·

హౌసింగ్ ప్రాబ్లం: హరిజన, గిరిజనులకు, వెనుకబడిన వారికి గృహ నిర్మాణ పథకం పెట్టారు· రొటేషన్ ప్రాకారం కార్యక్రమాన్ని తీసుకున్నారు· చాలా సంతోషం· కానీ ఈ ల్యాండ్ ఎక్విజీషన్ సమస్య వల్ల హరిజనులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం జరుగుతోంది· బడ్జెటులో కేటాయించిన డబ్బును పరిశీలిస్తే, ఈ డబ్బు గత ప్రభుత్వం ఎక్వైర్ చేసిన భూములకే చాలదు· ఇప్పుడు కేటాయించిన డబ్బు ఎందుకూ చాలదని అర్థం అవుతోంది· కేటాయించిన డబ్బు బాకీలు చెల్లించడానికా? క్రొత్తగా భూములను సేకరించడానికా? ప్రభుత్వం ఈ విషయం పరిశీలించాలి· కంపల్సరీ ల్యాండ్ ఎక్విజీషన్ క్రింద కొత్త భూమి సేకరిస్తే తప్ప, కోర్టుల నుండి స్టే తేకుండా, భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేసే కార్యక్రమం ఉండదు·

హరాస్‌మెంట్ విషయం: హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన తరగతుల వారి మీద హరాస్‌మెంట్ జరిగితే, ప్రభుత్వం వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తుంది· 10 వేల రూపాయలో ఎంతో కొంత ఇస్తారు· అది కూడా కొట్టిన వాడి నుండి ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు· కనుక ప్రభుత్వమే ప్రత్యామ్నాయంగా నష్టపరిహారం ఇస్తుంది· ఎంత కాలం ఒకరి చేత కొట్టించుకుని, నష్టపరిహారం పొందుతారు? ఈ సందర్భంగా అంబేద్కర్ అన్న ఒక మాట చెబుతాను· మేకలను బలి ఇస్తారు తప్ప, పులులను బలి ఇవ్వరు అని వారన్నారు· మాకు పులులుగా బ్రతకాలని వుంది· మేకలుగా కాదు· మాకు ఎక్స్‌గ్రేషియా వద్దు· మా పైన ఈ రకంగా ప్రవర్తించిన వారిని శిక్షించాలి· వారిపై చర్య తీసుకోవాలి తప్ప ప్రభుత్వం ప్రకటించే ఎక్స్‌గ్రేషియాతో మాకు సంబంధం లేదని ముఖ్యంగా మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీమతి ఇ·సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను· గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం తక్కువ కేటాయింపు చేశారు· వెనుకబడిన తరగతుల వారంతా ఈ సంక్షేమ శాఖ క్రిందకు వస్తారు· గీత కార్మికులు, రజకులు, మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులు మొదలగు వెనుకబడిన వారంతా దీని క్రిందకు వస్తారు· వారికి చాలా తక్కువ కార్యక్రమాలు కేటాయించారు· మత్స్యకారులకు, నాయీ బ్రాహ్మణులకు, రజకులకు సహకార ఆర్థిక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం లభిస్తుంది· వారికి సహకార సమాఖ్యలున్నాయి· గీత కార్మికులకు ఈ సహకార సమాఖ్య లేదు· కనుక రాష్ట్రవ్యాప్తంగా వీరికి గాను సహకార సమాఖ్యను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను·

రాష్ట్రంలో సగభాగంగా గల స్త్రీలకు ఆర్థిక సహాయం అందాలంటే, వీరికి ఆర్థిక సహాయ సమాఖ్య కావాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ఇందాక ఆర్థిక శాఖ మంత్రిగారిని మా సోదరులు విడో పెన్షను విషయం అడుగుతూ తక్కువ కేటాయింపులు చేశారని అంటే, విడోస్ కాకుండా ఉండాలి కనుక ఈ పెన్షను మొత్తం పెంచలేదన్నారు· నేను వారికి మనవి చేస్తున్నాను· విడో పెన్షను పెంచలేదు కనుక 5 సంవత్సరాలలో విడోస్ కాకుండా బ్యాన్ పెట్టాలని కోరుతున్నాను· ఏ డిమాండులో చూసినా ప్రణాళికలో ఎక్కువ పద్దులు కనిపిస్తున్నాయి· ప్రణాళిక డబ్బు తక్కువగానూ, ప్రణాళికేతర మొత్తం తక్కువ గానూ ఉంది· ఎందుకో తెలియదు· గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండులో కూడా ఎక్కువగా ప్రణాళికలోనే మొత్తం చూపుతూ వచ్చారు· ఆర్థిక శాఖామాత్యుల వారు ఇక్కడే

ఉన్నారు కనుక ఒక విషయం మనవి చేస్తున్నాను· ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రణాళికేతర పద్దులను ఎక్కువ చూపిస్తున్నారు· వారు అలా చూపించడంలో వారి ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు· రూ· 196 కోట్లు లోటు బడ్జెటు అని చూపిస్తున్నారు దేని మీద ఏవిధంగా పన్నులు వేస్తారో నాకు తెలియకుండా ఉంది· అంటే మహిళా సంక్షేమ కార్యక్రమాలు తక్కువ చేసి మిగతా వాటి మీద ఎక్కువ పద్దులు పెట్టి, మహిళలకున్న కాస్త హక్కులనూ హరిస్తారా? వారి హక్కులను తీసి వేస్తారా? వారి సంక్షేమ కార్యక్రమాలకు తక్కువ చేస్తారా? మహిళలకు పెన్షన్స్ పెంచలేదని చెప్పి ఇక్కడున్న సభ్యులంతా చెబుతూ వచ్చారు· అంటే గత ప్రభుత్వంలో ఉన్న పెన్షన్స్ ఎలా ఉన్నాయో అలాగే ఉండడం జరిగింది· అలాగే కేటాయించడం జరిగింది· ఇంకా ఎక్కువ కేటాయించడం లేదు· మహిళా సంక్షేమం కోసం, వెనుకబడిన జాతులకోసం, వికలాంగులకూ, సకలాంగులకూ వివాహం జరగాలనీ ఈ మహిళా సంక్షేమంలో పొందుపరిచారు· ఈ వివాహం చేసుకొంటే రూ· 3 వేలు ఇస్తాము అంటున్నారు· ఇది ఎంత అన్యాయమో చూడండి· చదువుకొని, సంస్కారం కలిగి అన్ని అవయవాలూ అన్ని విషయాల్లో సక్రమంగా ఉన్న అమ్మాయిలకే ఈ రోజుల్లో వరకట్నం లక్షలాది రూపాయల్లో అడుగుతుంటే, వికలాంగులూ సకలాంగులూ వివాహం చేసుకొన్న వారికి 3 వేల రూపాయలు ఇస్తాము అంటూ మంత్రివర్యులు దీనిలో పొందు పరచారు· ఇది చాలా అన్యాయం అని చెప్పి మంత్రిగారికి ఈ సభా ముఖంగా మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్కువ అంటున్నారా? తక్కువ అంటున్నారా?

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– 3 వేల రూపాయలు అంటే తక్కువే· ఎక్కువ చేయాలి· అలాగే పెళ్లి చేసుకొన్న వారికి – వారు చదువుకొన్న వారయితే ఉద్యోగం కల్పించాలి· వ్యవసాయం చేసుకొనే వారయితే రెండు ఎకరాల భూమి ఉచితంగా ఇవ్వాలి· వారికి ఇళ్లు కేటాయించాలి· వ్యాపారం చేసుకొనే వారయితే వారికి 25 వేల రూపాయలు కేటాయించ వలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను· అదీ కాకుండా ఇంకొక విషయం చెప్పదలచు కొన్నాను· మనం ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్ చేసుకొన్న వారికి 3 వేల రూపాయలు ఇస్తామని ఈ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది· ఇది కూడా చాలా అన్యాయం· అగ్ర కులం వారూ తక్కువ కులం వారూ వివాహం చేసుకొంటే 3 వేల రూపాయలు ఇస్తామని మంత్రిగారు చెబుతున్నారు· ఇది కూడా చాలా అన్యాయం· వారికి కూడా ముందు వేను ఎలాంటి సౌకర్యాలు కావాలని మనవి చేసానో అలాంటి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను· చదువుకొన్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలనీ, వ్యాపారం చేసుకొనే వారికి 25 వేల రూపాయలు కేటాయించాలని కోరుతున్నాను· గత ప్రభుత్వ హయాములో మహిళా విశ్వ విద్యాలయమూ, మహిళా ప్రగతి ప్రాంగణాలూ కల్పించారు· మహిళలకు వర్కింగ్ వుమన్స్ హాస్టల్స్ ఇదివరకు ఒక్కో జిల్లాకు ఒక్క మహిళా వర్కింగ్ హాస్టల్ ఉంది· కాబట్టి మంత్రిగారిని మీ ద్వారా కోరేదేమంటే తాలూకాకు ఒక వర్కింగ్ వుమెన్ హాస్టల్ కేటాయించవలసిందిగా మనవి చేసుకొంటున్నాను· బడుగు వర్గాలకూ, బలహీన వర్గాల వారికీ వెనుకబడిన జాతులకూ మనం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చూపిస్తున్నాము· వారంతా చెప్పారు· రాష్ట్రం మొత్తం కూడా, కాంగ్రెసు పార్టీ వారు కూడా అదే చెబుతున్నారు· మా ఓట్లు అన్నీ కూడా వారి చేతులలోనే ఉన్నాయి అంటున్నారు· అలాంటి వారికి సంక్షేమ కార్యక్రమాలు ఎంత కేటాయించారు? వారి మహిళలకు కావలసిన

సౌకర్యాలు ఏమీ చేస్తున్నారు? గృహ నిర్మాణం విషయంలో మేరు 11 కోట్ల రూపాయలు భూ సేకరణకు ఇచ్చారు. 11 కోట్లు సరిపోవని చెప్పి మనవి చేస్తున్నాను. 20 కోట్ల రూపాయలు బకాయిలే ఉంటే 11 కోట్లు దేనికి ఉపయోగపడతాయి? 75 వేల ఇళ్లు కేటాయిస్తామని ఆర్థిక శాఖామాత్యులు చెబుతున్నారు. మా ప్రభుత్వం ఒక లక్షా 50 వేల ఇళ్లు కట్టి ఒక్క సంవత్సరంలో ఇస్తే, 75 వేల ఇళ్లను కేటాయిస్తామని అంటున్నారు. ఎందుచేత కేటాయిస్తున్నారు? ఎలా కేటాయిస్తున్నారు? ఒక విషయం చెప్పాలి. 350 రూపాయలు ఉంటే కనుక వారికి ఇళ్లు కేటాయిస్తామంటున్నారు. 600 రూపాయలు ఆదాయం వచ్చే వారికి కూడా ఇళ్లు కేటాయించాలి. 350 రూపాయలు ఆదాయం వచ్చే వారికే అంటే ఎక్కువ ఇళ్లు రావు. గృహ నిర్మాణం జరగదు. అలా ఊరికే చెప్పడం జరిగింది. దెబ్బ కొట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. కనీసం 1000 రూపాయలు ఆదాయం వచ్చే వారికి కూడా ఇళ్లు కేటాయించవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ ఇళ్లు కట్టడంలో కూడా లేడీస్‌కు వేరుగా ఉండాలని మనవి చేసుకొంటున్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 1243 మొత్తం రాష్ట్రంలో ఉన్నాయి. ఉప కేంద్రాలు 8327 ఉన్నాయి. దీనికి కూడా ఎక్కువ కేటాయించింది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత – చాలా సంతోషం. కానీ ఒక విషయం – ఈ ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు ఉన్నారా? మందులున్నాయా? వారు ఏమి పనిచేస్తున్నారన్నది మంత్రిగారు ఒకసారి ఆలోచించాలి. వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏ గర్భిణీ స్త్రీనయినా తీసుకువస్తే ప్రసవం టైములో కావలసిన పరికరాలు ఉన్నాయా? సహాయపడుతున్నారా? లేడీ డాక్టరు ఉన్నారా? ఏమీ లేదు. ఎం.డి. చదువుకొన్న ఒక లేడీ డాక్టర్‌ను ఈ ప్రాథమిక కేంద్రాలలో నియమించి వారి ప్రాణాన్ని రక్షించవలసిందిగా కోరుతున్నాను. కొంతమంది స్త్రీలు సరయిన సదుపాయాలు లేక సరయిన వైద్యం అందక చనిపోయిన పరిస్థితి ఉంది. మండల హెడ్ క్వార్టర్స్‌లో, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వైద్య సదుపాయం లభించకపోతే జిల్లాలకు పంపాలి. మండలాల నుంచి జిల్లాలకు వెళ్లే సరికి ప్రాణం మధ్యలోనే పోతోంది. ప్రతి ఒక్క మండల కేంద్రంలో ఒక లేడీ ఎం.డి. డాక్టర్‌ను వేయాలి. మామూలు ఎం.బి.బి.ఎస్ డాక్టర్ కూడా సరిగా చేయలేకపోతున్నారు. వారికి ఏమీ అర్థం కావడం లేదు. ప్రతి మండల కేంద్రంలో బ్లడ్ బ్యాంకూ, ఎక్స్‌రే ప్లాంటు కూడా పెట్టాలని కోరుతున్నాను. లేడీస్‌కు ఇలాంటి సదుపాయాలు కలుగజేయాలని కోరుతున్నాను.

వెనుకబడిన బాలుర హాస్టల్స్ విషయం – వారికి 1037 హాస్టల్సు ఉన్నాయి. బాలికలకు 230 మాత్రమే ఉన్నాయి. చూడండి ఎంత అన్యాయమో. అన్ని విషయాలలోనూ ఆడవారికి అన్యాయం చేస్తోంది ప్రభుత్వం. కాబట్టి బాలికల విషయంలో కనీసం 500 హాస్టల్సు కావాలని మనవి చేస్తున్నాను. బాలికలకు హాస్టల్సు కట్టాలని మనం నిర్ణయం చేసుకొన్న తరువాత బాలుర హాస్టల్సు కంటే బాలికల హాస్టల్సుకు ప్రాధాన్యం ఇచ్చి వారికి కావలసిన వనరులు విధ్వరచవలసిందిగా కోరుతున్నాను. విద్యాలయాల్లో బాలికలకు మరుగుదొడ్లు లేవు. పాఠశాలల్లో బాలికలకు కావలసిన సౌకర్యాలు, వనరులూ కల్పించవలసిందిగా కోరుతున్నాను.

విద్య: విద్య విషయంలో గత ప్రభుత్వం రూ. 152 కోట్లు పెడితే ఈ ప్రభుత్వం రూ. 200 కోట్లు పెట్టింది. చాలా సంతోషించతగిన విషయం. మనం నిరక్షరాస్యత

నిర్మూలనం చేయాలనుకొన్నప్పుడు ఎక్కువగా కేటాయించాలి· రూ· 150 నుంచి రూ· 200 కోట్లకు పెంచిన మంత్రిగారు బడ్జెటులో ఒక కిలోమీటరు దూరంలో స్కూలు ఉంటే ఇంకో స్కూలుకు పర్మిషన్ ఇవ్వము అన్నారు· ప్రతి గ్రామానికి ఒక స్కూలు కావాలి అనుకొన్నప్పుడు ఒక కిలోమీటరు దూరం అన్నది తీసివేయాలి· చిన్న చిన్న గ్రామాల్లో స్కూల్సు లేవు వారు ఎట్లా చదువుకొంటారు? నిరక్షరాస్యత ఎట్లా పోతుంది? చిన్న చిన్న గ్రామాలలో ఏకోపాధ్యాయ పాఠశాల అవసరం· వెనుకబడిన వారికి, బాలికలకు హాస్టల్స్ బిల్డింగ్సు ఎక్కువగా కేటాయించాలని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

నేను ఇంకా చాలా విషయాలు చెప్పాలనుకొన్నాను· కానీ సమయం తక్కువగా ఉన్నందున ఇంకొక్క విషయం మాత్రం మనవి చేసి సెలవు తీసుకొంటాను· ముఖ్యంగా మహిళా సంక్షేమం మంత్రిగారిని దృష్టిలో పెట్టుకొని మహిళలకు కావలసిన వనరులు, హాస్పిటల్స్‌లో లేడీ డాక్టరును నియమించాలనీ, మహిళాభ్యుదయం కొరకు, మహిళా ప్రగతికి ఎక్కువ తోడ్పడాలనీ కోరుతూ, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకొంటూ, నేను ఇచ్చిన సూచనలు అమలుపరచవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీమతి జి· అరుణ:– అధ్యక్షా, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్, సోషల్ వెల్‌ఫేర్, ఐయిబల్స్‌కు సంబంధించిన డిమాండ్‌ను నేను పూర్తిగా బలపరుస్తూ నా అభిప్రాయాలను కూడా కొన్ని చెప్పదలచుకొన్నాను· కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చాలా సహాయం ఇస్తున్నది· మరికొంత ఎక్కువ సహాయం వారికి యివ్వాలని నేను అడుగుతున్నాను· రజక సమాఖ్య పెట్టి వారికి ప్రభుత్వం చాలా సహాయం చేస్తున్నది· ముఖ్యంగా వారికి కావలసినది దోభీ ఘాటాలు, ఇస్త్రీ పెట్టెలు మొదలగునవి· దోభీ ఘాటాలు రజకులకే కాదు, ప్రజలకు కూడా చాలా మేలు కలుగజేస్తాయి· ఇప్పుడు పట్టణాలలో కానీ, పల్లెలలో కానీ అవి లేనందువల్ల వారు మురికి నీళ్ళలో బట్టలు ఉతికి తేవలసి వస్తున్నది· దాని వలన ప్రజలకు చాలా రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం వున్నది· దోభీ ఘాటాలు కావాలంటే వాకిలి వారు యేళ్ళ తరబడి కాచుకొని వుండవలసి వస్తున్నది· వారికి అభివృద్ధి రుణాలు కూడా లభించడం లేదు· ఉదాహరణకు ఐరాల మండలంలో వున్న 70 మంది రజకులకు డి·ఆర్· డి·ఎ· వాళ్ళు సబ్సిడీ ఇచ్చారు· సబ్సిడీ ఇచ్చి ఆరు నెలలు అయింది· కానీ యు·కె· బ్యాంక్ వారు వారికి రుణాలు ఇవ్వడం లేదు· ఇది చాలా దారుణం· పేదలు అభివృద్ధి కావాలంటే బ్యాంకుల సహకారం చాలా అవసరం· ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి బ్యాంకుల ద్వారా రుణాలు వారికి అందేటట్లు చూడాలి· ఇకపోతే నాయీ బ్రాహ్మణ స్థితిగతులు రాను, రాను చాలా దిగజారుతున్నవి· గ్రామాలలో కూడా సెల్ఫ్ సేవింగ్స్ మొదలు పెట్టినందువల్ల వారిని చూచే వారే లేరు· వారికి పేలాలు కూడా రావడం లేదు· అందువల్ల ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరుతున్నాను· అంతేకాదు మత్స్యకారులు, వడ్డెరులు, పేదరులు, కుమ్మరులు, కమ్మరులు వీరందరు కూడా వెనుకబడిన కులాలకు చెందిన వారే· మత్స్యకారులు తూర్పు కోస్తా అంతా వున్నారు· వారికి స్నెలాన్ వలలు, పడవలు కావాలి· వేపలు పట్టడంలో మిషన్ బోట్లు, ట్రాలీలతో వాళ్ళు పోటీ పడుతున్నారు· సముద్రపుటంచులలో 10 కిలోమీటర్లలోగా మిషన్ బోట్లు, ట్రాలీలు రాకూడదని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది· కానీ వారు పడవలతో పోటీ పడుతున్నారు· దీనిని ప్రభుత్వం

అరికట్టాలని కోరుతున్నాను. మత్స్యకారులు పట్టిన చేపలకు సరైన ధర రావడం లేదు. దళారీలు వారిని దోపిడీ చేస్తున్నారు. మత్స్య పరిశ్రమను మనం ఎంతో అభివృద్ధి చేయ వలసిన వున్నది. అందువలన ప్రభుత్వమే మత్స్యకారుల నుంచి నేరుగా చేపలు కొనే పద్ధతి చూడాలని కోరుతున్నాను. వడ్డెరులు వంశపారంపర్యంగా బండలు చీల్చి బ్రతుకుతూ వుంటారు. కానీ వాళ్ళు అలా చేయడానికి అధికారులు అడ్డువస్తున్నారు. పర్మిట్లు తీసుకోవాలంటున్నారు. అది ఆలోచించాలి. అలాగే మేదరులు వెదుర్లు తెచ్చి బుట్టలు అల్లుకొని బ్రతుకుతూ వుంటారు. కానీ వాళ్లకు వెదుర్లు దొక్కడం లేదు. వారు లక్షాధికారులతో పోటీపడలేక వెదుర్లు వేలం పాట పాడవలసి వస్తున్నది. ఇక వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు పడుతున్న బాధలు చెప్పవలసిన అవసరమే లేదు. వంశపారంపర్యంగా వృత్తులు చేసుకొని బ్రతుకుతూనే వెనుకబడిన వర్గాలు ఏ, ఏ సమస్యలను ఎదుర్కొంటున్నాయో, వాటిని ఎలా పరిష్కరించాలో తెలియజేయడానికి ఒక నిపుణుల కమిటీని పెడితే బాగుంటుందని నేను కోరుతున్నాను. చేతి వృత్తుల వారి నైపుణ్యాన్ని పెంచడానికి ఆర్టిజోన్ ఎస్టేట్లు చాలా అవసరం. ఈనాడు భవనాల మీద నిర్మాణం పెచ్చుపెరుగుతున్నది. వాటికి తాపీ పనివారు. వడ్రంగులు, కమ్మరులు హెచ్చుగా కావలసి వున్నది. పట్టు పరిశ్రమ పెంపొందడంతో, తోటల అభివృద్ధి హెచ్చుకావడంతో బుట్టలు, తట్టలు, వంద్యవంకలు అల్లడానికి చాలా నిపుణులైన మేదరులు కావలసి వస్తున్నది. వీలైనంత త్వరలో ఈ ఎస్టేట్లను రాష్ట్రం అంతటా పెట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను. వెనుకబడిన వారికి ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇతర సౌకర్యాలను అగ్రకులాల వారు తమ కులాల పేర్లు మార్చుకొని కాజేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఒక కంట కనిపెట్టివుండాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు, అదేవిధంగా ఉమెన్ వెల్‌ఫేర్ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్‌ను పరిశీలించిన తరువాత నాకు వచ్చే అభిప్రాయాలను, గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ఇప్పుడు పొందుపరచదలచుకొన్నాను. ముఖ్యంగా ఏ మాత్రం పార్షియాలిటీ లేకుండా మొదట ఇన్సియేటింగ్ ఎక్స్ మినిష్టర్ ప్రతిభా భారతిగారు, అదే విధంగా నరసింహులుగారు ఇప్పుడు ఇండిపెండెంట్ అభ్యర్థి అయినప్పటికీ కూడా రెండవ ఎక్స్ మంత్రిగా వారికి యివ్వడం, మూడవది వెండింగ్ అప్ నాకు యివ్వడం జరిగినందుకు సంతోషం. సాధారణంగా మా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు తెలియజెప్పాలి. ఎందుకంటే లాస్ట్‌లో మంత్రిగా పనిచేశాను కాబట్టి కొన్ని ఇన్సియేట్ చేసినా కూడా అవి కార్యరూపం దాల్చలేదు. కాబట్టి ఆ విషయాలు కూడా ప్రస్తావనకు వస్తాయి కాబట్టి మంత్రిగారికి తెలియజేయవలసిన సజెషన్స్ వుంటాయి కాబట్టి ఎక్కువ సమయం కేటాయించవలసిందిగా నేను కోరుకొంటున్నాను. ఇప్పుడు అనేక మంది వ్యక్తులు తెలియజెప్పినట్లు వెనుకబడిన వారికి కానీ, హరిజనులకు కానీ, గిరిజనులకు కానీ, స్త్రీలకు కానీ విద్యావకాశాలు కల్గించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం 1982-83వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో 1604 హాస్టల్స్‌లో ఎస్. సి. లకు సుమారు 600 హాస్టల్స్‌ను ప్రతిపాదించడం, దానికోసం చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బి. సి. లకు సంబంధించి ఈ రాష్ట్రంలో 513 హాస్టల్స్ వుంటే ఇంకా అదనంగా 200 పెంచిలుకు పెట్టారు. 1989-90వ సంవత్సరమునకు 1247 హాస్టల్స్‌ను పెట్టడమే గాకుండా వెనుకబడిన వాళ్ళు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, చేనేత కార్మికులు వుండడం వలన వాళ్లకు కూడా

ఆశ్రమ హాస్టల్స్ సుమారు 80 వరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను· అయితే ఈ హాస్టల్స్ రిజల్ట్స్ పరిశీలన చేసేప్పుడు హాస్టల్స్ చాలా తక్కువగా వున్నవని గమనించడం జరిగింది· ఆ విషయం గురించి చాలా మంది ఏదో మాట్లాడితే హాస్టల్స్ చాలా వరకు కన్‌స్ట్రక్షన్ చేయడం పడలేదు· అదే విధంగా నిర్వహణలో లోపాలు వున్నాయని తెలియజెప్పడం జరిగిన తరువాత గత ప్రభుత్వం సుమారు ఈ ఎస్·సి· హాస్టల్స్‌ను 500 వరకు పెట్టడం జరిగింది· అదేవిధంగా బి·సి·లకు సంబంధించి 200 పెంపీలుకు పెట్టడం జరిగింది· ఈవాళ ఎస్·సి· హాస్టళ్ల నిర్మాణం కోసం రూ· 5 కోట్లు, బి·సి·ల హాస్టళ్ల నిర్మాణం కోసం 1 కోటి 80 లక్షల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది· అయితే ఈవాళ రాష్ట్రంలో ఎస్·సి·లకు సుమారు 2,210 హాస్టల్స్ వుంటే, బి·సి·లకు 1247 హాస్టల్స్ వున్నాయి· ఎస్·టి·లకు అనేకమైన హాస్టల్స్ వుండేప్పుడు, ఈ హాస్టల్ నిర్మాణం కోసం ఈ మొత్తం చాలా తక్కువ అయినప్పటికి కూడా పరిధులు తెలుసు కాబట్టి ఈ ఎలాట్‌మెంట్స్ ఇచ్చేప్పుడు కూడా నేను ఇక్కడ ఒక సూచనను చేయదలచుకొన్నాను· గత ప్రభుత్వం ఈ ఎస్·సి·, బి·సి·, ఎస్·టి· హాస్టల్స్ నిర్మాణం కోసం ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ఫైనాన్స్ కావాలనే ఉద్దేశ్యంతో అప్పుడు లైఫ్ ఇన్సూరెన్స్ వారితోను, కమర్షియల్ బ్యాంకులతోను మాట్లాడడం జరిగింది· ఎందుకంటే సుమారు ఈ హాస్టల్స్ కట్టడానికి రూ· 100 కోట్లు పెంపీలుకు కావాలి కాబట్టి ఈ ప్రభుత్వం ఈనాడు ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్‌ను ఉపయోగించి ఈ హాస్టల్స్ నిర్మాణ కార్యక్రమానికి పూనుకొంటుందా లేదా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలని కోరుకుంటున్నాను· ఇకపోతే అన్‌క్లెన్డ్ అక్యుపేషన్ గురించి హాస్టల్స్ సుమారు 108 వున్నాయి· ఈ హాస్టల్స్ నిర్వహణ గురించి కాస్త ఆలోచన చేస్తే మన సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కన్నా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయనే విషయాన్ని గమనించడం జరిగింది· దీనికోసం సెంట్రల్ గవర్నమెంట్ ఆనాడు ఫండ్స్ ఇవ్వడం జరిగింది· అయినప్పటికీ ఆ ఫండ్స్ చాలవు· అలాంటి పరిస్థితిలో అన్‌క్లెన్డ్ అక్యుపేషన్ స్కావెన్‌జర్స్, వెనుకబడిన వాళ్ళు వుండడం వల్ల వారి హాస్టల్స్ నిర్మాణం కోసం స్టేట్ గవర్నమెంట్ ఏదయినా కాంట్రిబ్యూషన్ ఇచ్చి వారి పరిస్థితిని బాగు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందా, జరగదా అనేది తెలియజేయాలి· విద్యా రంగంలో అత్యధికమైన రిజల్ట్స్ తీసుకురావాలని గత ప్రభుత్వం 1983–84వ సంవత్సరంలో సుమారు 44 హాస్టల్స్‌ను, 82 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది· తెలుగుదేశం ప్రభుత్వం క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ ఇవ్వడంలో అనేక చర్యలు తీసుకొందన్న విషయాన్ని మంత్రిగారికి తెలియజేస్తున్నాను· ఎందుకంటే, నేను మంత్రిగా వున్నప్పుడు ఏ స్థలానికి వెళ్ళినా, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 100 పర్సంటు రిజల్ట్ వస్తున్నది, 80 పర్సంటు కన్న ఎక్కువ రిజల్ట్ వస్తున్నది, అదే విధంగా బి·సి·లకు సంబంధించి రెసిడెన్షియల్ స్కూల్స్ ఆరు పెడితే, అందులో కూడ మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలుసుకున్న తరువాత యీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు అత్యధిక ప్రాముఖ్యత యివ్వాలనేది గత ప్రభుత్వ నిర్ణయమని మంత్రిగారికి తెలియజేస్తున్నాను· 1990–91లో 46 హాస్టళ్ళకు – బి·సి·లకు – ప్రతిపాదనలు యివ్వడం జరిగింది· అదే విధంగా ఎస్·సి·లకు 28 హాస్టళ్ళకు ప్రతిపాదనలు యివ్వడం జరిగింది· ఈ హాస్టళ్ళను రెసిడెన్షియల్ స్కూల్స్ క్రింద మారిస్తే చాలా ప్రయోజనాలు వస్తాయని చాలా మంది సభ్యులు తెలియజేశారు· ఇందులో, ఏమైనా నిర్ణయం మార్చడానికి ప్రయత్నం చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను· ఇంత వరకు రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ఆలోచన చేసేప్పుడు – ఒకప్పుడు ధనికవర్గాల వారు

గురుకుల పాఠశాలల్లో చదివే వారు – మొట్టమొదటిసారిగా గురుకుల పాఠశాలలు ప్రవేశ పెట్టిన తరువాత ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సర్వెన అవకాశాలు వచ్చి యీనాడు ఫార్వర్డుగా వున్న వారితో కంప్లీట్ చేసి సీటులో ర్యాంకులు తీసుకురావడానికి ప్రయత్నం చేయగలరనేది దృష్టికి వచ్చిన తరువాత – చాలా మంది ఒక వాదన చెప్పేవారు, మన హాస్టళ్లలో రీజల్టు చాలా తక్కువ రావడానికి కారణం వారి బ్యాగ్రౌండ్ అని – ఎస్.సి., ఎస్.టి., బి.సి. హాస్టళ్లలో చేర్చినా కూడ బ్యాగ్రౌండ్ సర్వెన విధంగా వుండదు గాబట్టి మంచి రిజల్టు తీసుకురాలేకపోతున్నారు, సీటు యావరేజ్ కంటే తక్కువగా వుందనే పరిస్థితులలో, గురుకుల పాఠశాలల్లో అయితే ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులు బాగా చదువుకొని సీటు ర్యాంకు తీసుకువస్తున్నారంటే, హరిజన, గిరిజన, బి.సి.లకు సర్వెన క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ యిచ్చేప్పుడు మంచి రిజల్టు తీసుకురావడానికి సిద్ధంగా వున్నారని మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ఇకపోతే స్కాలర్‌షిప్ కొరకు అత్యధిక కేటాయింపులు యివ్వడం జరిగింది గత ప్రభుత్వములో. నేను మంత్రిగా వుండేప్పుడు స్కాలర్‌షిప్పుకు సంబంధించి అనేక విషయాలు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. కొన్ని బోగస్ వున్నవి. కొన్ని డ్రాపౌట్స్‌కు కూడ స్కాలర్‌షిప్పు యిస్తున్నారు, కొన్ని బినామీ పేర్లతో స్కాలర్‌షిప్పు యిస్తున్నారనే విషయం తెలిసిన తరువాత దాని మీద హౌస్ కమిటీని వేయడం జరిగింది. దానికి ఎర్రన్నాయుడు గారిని ఛైర్మన్‌గా వేస్తే, స్కాలర్‌షిప్పు ఏ విధంగా యిస్తున్నారు, ఏమి చర్య తీసుకోవాలనే దాని గురించి ఒక రిపోర్టు యివ్వడం జరిగింది. అటువంటి పరిస్థితులలో యీనాడు హాస్టళ్ల గురించి, దేని గురించి అయినా కంప్లెంట్లు వచ్చినప్పుడు – మంత్రిగారికి ప్రశ్న వచ్చినప్పుడు – అటువంటి సభా కమిటీలు వేయకూడదనే నిర్ణయం కాకుండా ఖచ్చితముగా సభా కమిటీలను వేసి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఆవేశ వారు యిచ్చిన రిపోర్టు మీద ఏ చర్యలు తీసుకున్నారనే దాని వివరణ యివ్వాలి. ముఖ్యంగా స్కాలర్‌షిప్పు విధానం గురించి వచ్చినప్పుడు అప్పటి డైరక్టరు దయాచారిగారు అన్నారు – బి.సి.లకు సంబంధించి కంప్యూటరైజింగ్ చేద్దాము, ఎస్.సి.లకు సంబంధించి కంప్యూటరైజింగ్ చేద్దాము, అయితే బి.సి.ల వరకు ఫండ్సు మనము సీటు నుండి యిస్తున్నాము కాబట్టి కంప్యూటరైజేషను గురించి మనము చర్య తీసుకోవచ్చు, కాని ఎస్.సి.ల కొరకు రీయింబర్స్‌మెంటు ఆఫ్ ఫండ్సు వుంటాయి కాబట్టి అప్లికేషను మారేప్పుడు, సెంట్రల్ గవర్నమెంటు యిస్తుంది, వారి పరిశీలను అబ్జెక్షన్ చేయాలి, మేము చేయలేమని చెప్పడం జరిగింది. కాబట్టి యీరోజు కంప్యూటరైజేషన్ బి.సి.లకే కాకుండా ఎస్.సి.లకు కూడ పెట్టి స్కాలర్‌షిప్పులో ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వీలే అంబేద్కర్ భవనమును 50 లక్షలతో ఆ ప్రభుత్వం కట్టడం జరిగింది. అయితే దానిలో ఫెర్నిచరే, యింకా యితర ఫెసిలిటీస్ ఏర్పాటు చేయవలసిన అవసరము వుంది. ఈనాడు అంబేద్కర్ గారికి భారతరత్న బిరుదు యివ్వడం జరిగింది. అది చాలా ప్రెస్టీజియస్ భవనం. అందులో చక్కటి ఎమినిటీస్ క్రియేట్ చేయడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అంబేద్కర్ జన్మదినమునాడు ఒక విధాన నిర్ణయం చేయడం జరిగిందనే మాట తమ దృష్టికి తెస్తున్నాను. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లో సుమారు 50 డిపార్టుమెంట్లు పని చేస్తున్నాయి. మనము యిస్తున్న ఫండ్సులో – 50– డిపార్టుమెంట్లుకు – ఎస్.సి.ల కొరకు 15 పర్సంటు, ఎస్.టి.ల కొరకు 6 పర్సంటు వున్నవి; అటువంటి పరిస్థితులలో స్పెషల్ కాంపొనెంట్ ఫండును హరిజనులకు ఖర్చు పెట్టవలసిన అవసరం వుంటుంది; అవసరమైతే

స్పెషల్ కాంపొనెంట్ ప్లానును ప్రవేశపెట్టాలనే విషయాన్ని ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న రామారావుగారు ప్రతిపాదించడం జరిగింది· అయితే నేను డిపార్ట్‌మెంటును కాంటాక్ట్ చేశాను, కాని అప్పటికే బడ్జెట్ ప్రజంట్ చేశాము గాబట్టి యిప్పుడు అమలు చేయడానికి అవకాశం వుండదు అని ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ వారు చెప్పారు· ఆ సందర్భములో చాలా మంది చెప్పారు, యిది హరిజనులకు చాలా బాగా పనిచేస్తుంది, సుమారు 172 కోట్ల వివిధ డిపార్ట్‌మెంట్సు నుండి సమకూర్చుకోవచ్చు, సోషల్ వెల్ఫేరు డిపార్ట్‌మెంటు క్రింద తెచ్చి యీ ఫండ్సును హరిజనులకు ఖర్చు పెట్టడానికి అవకాశం వుంటుందనే విషయం వుంది· ఈ ప్రభుత్వం ఆ చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తుందా అని అడుగుతున్నాను·

ఇకపోతే అతి ముఖ్యమైనటువంటి విషయం – పెన్షన్ విధానము· చాలా మంది వ్యవసాయదారులు వున్నారనే విషయం గమనించిన తరువాత ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు, వెనుకబడినవారు వున్నారని, విశ్లేషణ చేసిన తరువాత నవంబరు 1, 1984 నుండి వ్యవసాయ కూలీలకు పెన్షన్ యివ్వడం జరిగింది· అదే విధంగా విడోస్‌కు పెన్షన్ ఇవ్వడం జరిగింది· ఈనాడు ఫెన్షన్స్ యిస్తున్న ఎలాట్‌మెంటు అధికంగా లేదు· ఎక్కడికైనా శాసనసభ్యుడు వెళ్లినప్పుడు, ఓల్డ్ ఏజ్ పెన్షన్ కావాలని, వ్యవసాయ కార్మికుల పెన్షన్ కావాలని, విడో పెన్షన్ కావాలని ఎంతో మంది అడుగుతారు· దాని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను· ఇకపోతే సోషల్ సెక్యూరిటీ ఎంత ముఖ్యమో యిండ్ల స్థలాలు అంతే ముఖ్యమని, ఆ ప్రభుత్వానికి కూడ సిన్సియారిటీ వుందని తెలియజేస్తున్నాను· 1983–84లో 18 కోట్ల ఎలాట్ చేయడం జరిగింది· 84–85లో 18 కోట్ల ఎలాట్ చేయడం జరిగింది· 85–86లో 12 కోట్ల 50 లక్షలు, 86–87లో 17·4 కోట్ల, యిట్లా గత ఏడు సంవత్సరాలలో 90 కోట్ల ల్యాండు ఎక్విజీషన్ కొరకు ఆ ప్రభుత్వం యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను· అయితే ల్యాండు ఎక్విజీషన్ గురించి విశ్లేషణ చేయవలసిన అవసరం వుంది· ఎందుకంటే నేను లాస్ట్ కేబినెట్‌లో మంత్రిగా వున్నాను· ఇవాళ అనేక మంది అనేక విధాల క్లామెంట్సు చేస్తున్నారు· ఈ వేదికను తీసుకొని, సభాముఖంగా తెలియజేయాలనుకుంటున్నాను· 90 కోట్ల ఎలాట్‌మెంటు యిచ్చిన తరువాత హౌస్ పట్టాలు ఎంతవరకు యివ్వగలిగామంటే – 14,69,932 యివ్వడం జరిగింది· ఎవేలబుల్‌గా వున్న ప్రభుత్వ స్థలం కూడ తీసుకొని 15 లక్షల వరకు తెలుగుదేశము ప్రభుత్వం పట్టాలు యివ్వడం జరిగింది· కావాలంటే స్టాటిస్టిక్స్ యివ్వడానికి సిద్ధంగా వున్నాను· ఎందుకంటే చాలా మందికి యీ విషయములో అపోహలు వున్నవి· నాకు యిచ్చిన నోటులో ఆనాడు వారు చెప్పిందేమంటే, సుమారు 120 కోట్ల వరకు ల్యాండు ఎక్విజీషన్‌కు ప్రభుత్వం యివ్వడం జరిగింది, సుమారు 24 నుండి 25 లక్షల వరకు యిండ్ల పట్టాలు యివ్వడం జరిగింది, అటువంటి పరిస్థితులలో ల్యాండు ఎక్విజీషన్‌ను స్టాండ్‌డౌన్ చేస్తే బాగుంటుంది, ఎందుకంటే, యిప్పటికే 20 కోట్ల వరకు బాకీ వుంది, యీ విషయాన్ని గమనించాలి, ఒకవైపు ఇండ్ల స్థలాలైన యిండ్లు కడుతున్నారు ఆ హోగ్గాం వుంది, యీ యిండ్ల పట్టాల డిస్ట్రిబ్యూషను ద్వారా యిండ్ల పట్టాలు యిచ్చినందువల్ల అన్‌యుటిలైజ్‌డ్‌గా ఎన్ని వున్నవో, అటువంటివి అన్నీ లెక్కలు తీసుకున్న తరువాత స్టాండ్‌డౌన్ చేస్తామనే వుద్దేశముతో ఆనాడు తీసుకున్న చర్య ఏమంటే, ఎక్కడైనా ఎక్విజిషను చేసేప్పుడు ప్రభుత్వ పర్మిషను తీసుకోవాలనేది విధాన నిర్ణయమని సభాముఖంగా తెలియజేస్తున్నాను· అయితే చాలా మంది ల్యాండు

ఎక్విజిషను మీద గత ప్రభుత్వం బ్యాన్ పెట్టింది, మేము లిఫ్ట్ చేశాము అన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వము అన్‌ఆబ్జక్షనబుల్ ల్యాండ్సు యివ్వలేదు, యీ ప్రభుత్వము యిస్తున్నదని అనడం మాత్రము నిజమ్మెనటువంటిది కాదు. 1983–84లో అన్‌ఆబ్జక్షనబుల్ ల్యాండ్సు 785 ఎకరాలు వుంటే 28 వేల మందికి యివ్వడం జరిగింది, 84–85లో 4317 ఎకరాలు వుంటే 90 వేల పట్టాలు యివ్వడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ ల్యాండు 3,566 ఎకరాలు వుంటే 63 వేల పట్టాలు యివ్వడం జరిగింది. ఇట్లా పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. అందుకని అన్‌ఆబ్జెక్షనబుల్ ల్యాండు ఎక్కడ్నైనా వుంటే ప్రభుత్వానిది, ఇచ్చే ప్రతిపాదన యింతకుముందు వున్న ప్రభుత్వం నుండే వుంది, ఇది కొత్తగా తీసుకున్న చర్య కాదని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అన్‌ఆబ్జక్షనబుల్ ల్యాండు అనేది ఇంతకుముందున్న ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. గత 7 సంవత్సరాలలో సుమారు 90 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో సుమారు 15 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే ఈ లాండు ఎక్విజిషను గురించి ప్రభుత్వాలు వచ్చిన తరువాత సుమారు 120 కోట్లు ఖర్చుచేస్తే, ఈవేళ 28 వేలమందికి పట్టాలు ఇచ్చిన తరువాత అన్‌యుటిలైజ్డుగా ఉంటే ఆ పట్టాలు డిస్ట్రిబ్యూషను చేసేప్పుడు మనం ఇళ్ల కట్టలేక పోవడంవల్ల సుమారు 14 లక్షల ఇళ్ల స్థలాన్ని ఉపయోగించకుండా ఉన్నాయి. సన్నకారు రైతు ల్యాండు ఎక్వయిర్ చేసేప్పుడు ప్రభుత్వం నుంచి పర్మిషను తెచ్చుకోవలసి ఉంటుంది. అది క్రమబద్ధం చేయడానికి జిల్లా కలెక్టర్లు కాని ఎమ్.ఆర్.ఓ.లు కాని ఎక్వయిర్ చేయాలని అనుకున్నప్పుడు కన్సరండు డిపార్టుమెంటు దగ్గర పర్మిషను తీసుకోవాలని అనాడు మేము పెట్టినటువంటి ప్రతిబంధకం తప్పిస్తే లాండు అక్విజిషను పూర్తిగా అడ్డడానికి అని బ్లాంకెట్ ఆర్డరు ఇష్యూ చేయడం జరగలేదని మనవిచేస్తున్నాను. ఇందాక శ్రీ ఓంకార్‌గారు మాట్లాడుతూ అన్నారు – అటువంటి జీ.ఓ. ఇవ్వడం జరిగిందని. మా ప్రభుత్వం నుంచి 14–8–1989 జీ.ఓ. ప్రకారం వరంగల్‌లో ల్యాండు ఎక్విజిషను గురించి డబ్బులు రిలీజ్ చేయడం కూడా జరిగింది. అక్కడ కలెక్టరు ఇంప్లిమెంటు చేయలేదనే విషయం ఇప్పుడు శ్రీ ఓంకార్‌గారు తెలియజేసారు. దానికి నేను బాధ్యత వహించవలసిన అవసరం లేదని మీ ద్వారా సభాముఖంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఇంటర్‌కాస్ట్ మారేజెస్ గురించి చాలామంది చాలా అభిప్రాయాలు చెప్పారు, చాలా సంతోషం. ఈదేశం పాడుపడిందని అంటే దానికి ముఖ్యంగా ఈ కాస్టిజం, పాపులేషనే కారణమని నా ఉద్దేశం. ఇటువంటి పరిస్థితులలో ఇంటర్‌కాస్ట్ మారేజెస్ చేసుకుంటే 3 వేల రూపాయలు ఇవ్వడమనే ప్రతిపాదనలు ఇందులో పెట్టడం జరిగింది. అటువంటి వారికి ఉద్యోగావకాశాలు ఇవ్వడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటే నేను సంతోషించే వ్యక్తినని మనవిచేస్తున్నాను. ఇదివరకు ఇంటర్ కాస్ట్ మారేజ్ చేసుకుంటే వెయ్యి రూపాయలు ఉండేది. దానిని నా బ్రెయిన్‌లో 3 వేల రూపాయలు చేసాను. ఈవేళ యువతకు ఉద్యోగావకాశాలు కలుగజేయడం కష్టం కనుక సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్సుకు 25 కోట్ల రూపాయలు ఈ బడ్జెటులో ఇవ్వడం చూసాను. చాలా సంతోషం. ఎస్.సి. కార్పొరేషను వచ్చిన తరువాత ఇంతవరకు సుమారు 100 కోట్ల రూపాయలు ఎస్.సి.లకు మార్జినల్ మనీగా ఇవ్వడం జరిగింది. ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్సు నుంచి 300 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బి.సి.లకు సంబంధించి మార్జినల్

అమౌంటు 30 కోట్లు పెంచిలుకు ఇవ్వడం జరిగింది· 160 కోట్ల వరకు బి·సి· కార్పొరేషనుకు ఇవ్వడం జరిగింది· అదేవిధంగా ఎస్·సి·లకు 50, 60 కోట్లు ఇవ్వడం జరిగింది· అటువంటి పరిస్థితులలో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· కార్పొరేషన్లు ఇస్తున్నటువంటి లోన్లు హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి ఎంతవరకు అందుతున్నాయి, ఎంతమంది పావర్టీ లైనునుంచి ఎలివేట్ అయ్యారు అనేటటువంటి ఉద్దేశంతో ఆలోచన చేసినప్పుడు – ఈవేళ 27 కోట్లు మనం ఇస్తున్నామంటే అది ఎంతవరకు ఉపయోగపడుతుంది, దానికోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేదానిని గురించి ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఈవేళ ఎస్·సి· కార్పొరేషను యాక్టివిటీసు జిల్లాలలో చాలా తగ్గాయి· ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·జి·పి· ఫండ్సు అన్నీ గ్రామాలకు డైరెక్టుగా సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వడంవల్ల ఈవేళ ఎస్·సి· కార్పొరేషనుకు ఇచ్చినటువంటి స్పెషల్ కాంపొనెంటు చాలా తక్కువగా ఉంది· అందువల్ల ఈవేళ సి·ఐ· పెట్టు, సోషల్ ఫారెస్ట్రీ కార్యక్రమంలో మనం సరైన విధంగా చేసుకోలేకపోతున్నాము· అటువంటి పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ఈ ప్రభుత్వం ఏమైనా ఎస్·సి· కార్పొరేషను ఫండ్సు కోసం, బి·సి· కార్పొరేషను ఫండ్సు కోసం, ఎస్·టి· కార్పొరేషను ఫండ్సు కోసం చర్యలు తీసుకొంటుందా అని అడుగుతున్నాను· తరువాత ఉమెన్ వెల్ఫేరు గురించి మాట్లాడవలసి ఉంది· నా స్నేహితులు బాగా చెప్పారు· 30 శాతం రిజర్వేషను గురించి మీరు చర్యలు తీసుకోలేదని చెప్పారు· చాలా సంతోషం· నేను ఉమెన్ వెల్ఫేరు మినిస్టరుగా చాలా చక్కగా చేయాలని అనుకున్నాను· ఆనాడు నేను రిపోర్టు అడిగాను· ఆ రిపోర్టు నా దగ్గర ఉంది· అది మీకు కావాలని అంటే ఇస్తాను· In view of the judgement given by the Division Bench of the High Court the dicision on the subject was deferred. That was the answer given to me at that time. హైకోర్టు డిఫర్ కావడం వల్ల అది ఇంప్లిమెంటు చేయలేకపోయాము· తరువాత సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది· అందువల్ల మాకు ఉమెన్ వెల్ఫేరు అంటే, స్త్రీలు అంటే ప్రత్యేకమైన గౌరవం ఉందని ఈ సభాముఖంగా మనవి చేసుకొంటున్నాను· ఈ ఉమెన్ వెల్ఫేరుకోసమని మేము వరల్డ్ బ్యాంకును ఎప్రోచ్ కావడం జరిగింది· వారు 200 కోట్ల రూపాయలు పౌష్టికాహారం కోసం ఇస్తామని చెప్పి ఆనాడు తెలియజేసారు· మీ రాష్ట్రం నుంచి కూడా మీరు 60 కోట్లు – సంవత్సరానికి 10 కోట్లు చొప్పున ఇస్తే మేము ఖచ్చితంగా ఇస్తామని వరల్డ్ బ్యాంకు టీమ్ వచ్చినప్పుడు తెలియజేసారు· ఆవేళ అధికారులను కష్టపడి పనిచేసి వారు వరల్డ్ బ్యాంకుకోసం చక్కటి రిపోర్టు ఇవ్వడం జరిగింది· వరల్డ్ బ్యాంక్‌కోసం మన దేశం నుంచి రిపోర్టు పంపించిన వారిలో మనం మొదటి వారం లేకపోతే రెండవ వారమోనని మనవిచేస్తున్నాను· ఇటువంటి వరల్డ్ బ్యాంకు స్కీము గురించి బడ్జెటులో ఎక్కడా లేదు· నేను ఇందాక డైరెక్టరుగారిని అడిగాను· అడిగితే డైరెక్టరుగారు చెప్పారు· దానిని గురించి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు· ఆ విషయంలో మంత్రిగారు కాన్సెంట్రేట్‌చేసి ఆ వరల్డ్ బ్యాంకు స్కీమును ఖచ్చితంగా ఇంప్లిమెంటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· ముఖ్యంగా ఆనాడు మేము పెగ్గిన్‌టు ఉమెన్ కోసం చర్యలు తీసుకున్నాము· పెన్షన్లు ఇచ్చే విధానాలు చేయడం జరిగింది· ఈ పెగ్గిన్‌టు ఉమెన్ కోసం ఎక్కువ పెన్షను ఇవ్వవలసిన అవసరం ఉందని సభకు మనవిచేస్తున్నాను· అదేవిధంగా ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ గురించి మనం మాట్లాడాలంటే – వారికి 3 శాతం రిజర్వేషను ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఉందని మేము అన్ని డిపార్టుమెంట్సుకు తెలియజేయడం జరిగింది· అదేవిధంగా

మేము సెంట్రల్ గవర్నమెంటుకు ఒక నోటు వ్రాయడం జరిగింది. మీ తాలూకు డిపార్ట్మెంట్సు అనేకం ఉన్నాయి కనుక ఈ 3 శాతం రిజర్వేషను మీ డిపార్ట్మెంట్సులో కూడా ఇంప్లిమెంటు చేయాలని తెలియజేయడం జరిగించి. ఎక్కడైనా కార్పొరేషన్సు ఉంటే ఆ కార్పొరేషన్సులో వికలాంగులను అబ్జార్బు చేసుకుంటే – ఎక్కువమంది వికలాంగులను తీసుకుంటే వారికి ప్రయిజులు ఇచ్చే విధానం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ముఖ్యంగా ఈ వికలాంగులకు సంబంధించి 3 శాతం రిజర్వేషను అమలుకోసం మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. సెంట్రల్ గవర్నమెంటుకు, ముఖ్యంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెయిడికల్లీ హ్యాండీకాప్డ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హియరింగ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ విజుయల్లీ హ్యాండీకాప్డ్ వారికి కూడా మేము చెప్పాము. మీ సెంటరును మా హైదరాబాద్లో పెట్టండి, ఈవేళ ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ గురించి ఇక్కడ అనేకమైన సబ్జక్టును నేర్చుకొనడానికి అవకాశం లేకపోతున్నదని వారికి మేము తెలియజేయడం జరిగింది. ఈ విషయంలో మీరు పర్సూ చేయవలసిన అవసరం ఉందని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా అనేక కమ్యూనిటీలకు తెలుగుదేశం ప్రభుత్వం సహకరించడమే కాకుండా రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఫెడరేషను ఏర్పాటు చేయడం జరిగింది. ఈవిధంగా ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరిగింది. వారికోసం ఈ సమాఖ్య ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్రంలో అనేకమైన దోభీఘాట్సు కట్టడం జరిగింది. ఈ దోభీఘాట్సు ఎలక్ట్రికల్ కనెక్షన్సు గురించి చాలామంది చెబుతున్నారు. దానిని గురించి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభాముఖంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా నాయీ బ్రాహ్మణుల సమాఖ్యకు అత్యధికమైన ఫండ్సు ఇవ్వవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఇళ్ల కార్యక్రమానికి వచ్చేప్పటికి తెలుగుదేశం ప్రభుత్వం ఏవిధంగా ఇళ్లు కట్టింది అనే విధానంలో మీరే రిపోర్టు సబ్మిట్ చేసారు. సుమారు 11 లక్షల ఇళ్లు కట్టింది. అందులో 9 లక్షల ఇళ్లు పూర్తి చేయడం జరిగిందని మీరు తెలియజేయడం జరిగింది. సుమారు 540 కోట్ల ప్యాకెజ్కును, తెలుగుదేశం ప్రభుత్వం అనాడు ఇళ్లకోసం ఖర్చు చేయడం జరిగింది. అటువంటి పరిస్థితులలో ఈవేళ 75 వేలకు తగ్గిస్తామని అంటున్నారు. దీనిలో మీరు చర్యలు తీసుకొని లక్షా 50 వేల ఇళ్లు కట్టడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. వీఫ్ మినిస్టరుగారు అనేకసార్లు చెప్పారు. ఈ ఇళ్ల పట్టాల కార్యక్రమంలో శాసనసభ్యుల ఇన్వాల్వుమెంటు ఉంటుందని, శాసనసభ్యులు, కలెక్టరు – ఇద్దరూ కలసికట్టుగా చర్యలు తీసుకోవాలనే విషయంలో మీ విధాన నిర్ణయం గురించి కూడా తెలియజేయాలని ఈ సభాముఖంగా కోరుతూ ఈ చక్కని అవకాశం ఇచ్చినటువంటి మీకందరికీ అభివందనములు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker:- Now, the Hon'ble Minister for Social Welfare will give her reply. 7.5 ప్రా.

Dr. J. Geetha Reddy:- Mr. Deputy Speaker, Sir, I would like to take this opportunity to thank all the Hon'ble Members who have spoken on these Demands of Social Welfare and Tribal Welfare.

Today, by names I would say that Smt. K. Pratibha Bharathi, Sri Kiran Kumar, Sri M.B. Chowhan, Smt. G. Kuthuhalamma, Sri D. Raja Gopal, Smt. Mary Ravindranath, Sri Ch. Vidyasagara Rao, Sri Ankaiah, Sri Shyam Sunder Shivaji,

Dr. P. Sankar Rao, Sri M. Omkar, Sri Redya Nayak, Sri Narasimhulu, Sri Ganapathi Rao, Smt. E. Seetharamamma, Smt. Aruna and Sri G. Appala Suryanarayana have spoken on the Demands.

I thank them for all the suggestions and the constructive criticism they have made. I shall bear that in mind before I go ahead with my answer.

I feel that the Government ought to be congratulated for the enhancements it has given in the case of the Weaker Sections.

I would, first of all, take up a few salient features and say that an overall enhancement of 20% has been made. I am sorry - it is 18% in the increase of the total budget and not 20% of enhancement of Scholarships.

I said earlier that in the case of First and Second Classes the incentive Scholarship has been proposed to be enhanced from thirty rupees to fifty rupees in order to cover three lakh Scheduled Caste Students during the year 1990-91. For this, an amount of Rs. 150 lakhs has been provided, which is an increase by Rs. 50 lakhs over the previous budget. Now, coming to the Pre-Matric Scholarships of the Scheduled Caste Students for the third to the Tenth Classes, again there is an enchancement. I shall read out the figures. With regard to Third to Forth Classes the existing rate is Rs. 45 and it has been made to Rs. 100. In the case of Classes Fifth to Eighth it has been enhanced to Rs. 125/-. In the case of Ninth and Tenth Classes the existing rate is Rs. 85/- and it has been enhanced to Rs. 150/-. I think that it is a substantial increase. A budget provision of Rs. 345 lakhs is proposed for this year as against Rs. 295 lakhs provided for the year 1989-1990. That, again, is an increase by Rs. 50 lakhs.

The Stipend for the Industrial Training Institute (ITI) students is also proposed to be enhanced from Rs. 70/- to Rs. 100/- for each student and this is a rise of Rs. 11 lakhs.

The Stipend to the Research Scholars who are 300 in number in the State has been proposed to be enhanced to the level of the University Grants commission (UGC) rates. For this purpose, an amount of Rs. 39.50 lakhs is provided as against Rs. 16.50 lakhs provided last year and this is an increase of Rs. 23 lakhs.

Now, coming to the Mess Charges for the Student Managed Hostels, this has gone up - I am very happy to say - from Rs. 170/- to Rs. 200/-. for this purpose, an amount of Rs.131 lakhs is proposed for the year 1990-1991 as against Rs. 81 lakhs of last year. This, again, is an increase of Rs. 50 lakhs. As you all know, the number of students in these Hostels is 5,500.

I would also like to say that the very first action taken by the Cabinet, soon after this Government Assumed Office, was to lift the ban on Land Ceiling.

A number of new hostels are coming up now. As all of you know, the hostels number has been increased by 23 with each hostel costing Rs. 3½ lakhs. As you might be well aware, they have been new hostels in the year 1989-90. An amount of Rs. 5 crores is provided for the construction of new buildings for the hostels as everybody seems to say that rented buildings are not good. I would say that I agree with your idea and therefore, five crores of rupees may go up to cover sixty new buildings.

It has been proposed also to open three Residential Junior colleges in order to improve the quality of the students education and for this, an amount of Rs. 81 lakhs is being additionally provided.

A very important thing is to arrest the drop-outs in the Scheduled Caste Schools. In order to arrest the drop-out rate among Scheduled Caste Girls in the Scheduled Caste Schools from Classes I to V, it is proposed, as an incentive, to give ten Kgs. of Rice for each sutdent over a period of ten months in a year.

(Interruptions)

Sri P.Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, I want a clarification. I am on a Point of Order.

Sri D.K. Samarasimha Reddy:- Sir, the Hon'ble Minister has been giving her maiden reply on the Demands. The general practice is that she should not be interrupted on the maiden reply.

Sri P. Ashoka Gajapathi Raju:- The question is, a Minister can read a statement, and if the statement is lengthy, copies are to be given to us. If it is a speech it is not expected to be read, Sir. Our understanding is that the Minister is reading a speech.

Dr. J. Geetha Reddy:- No, Sir. I am taking only reference from the papers I have got infront of me.

Sri P. Ashoka Gajapathi Raju:- It does not appear like that.

Dr. J. Geetha Reddy:- I have just taken figures, Mr. Raju I hope that, atleast, that much help I can get.

I shall give the figures again. Sir, I am very proud to say that in order to arrest the drop-outs in the Scheduled Caste Schools in respect of Girl Students of Classes I to V, it is proposed to give ten Kgs. of Rice for each student over a period of ten months, on a pilot basis, in model mandals. An amount of Rs. 25 lakhs is proposed for this purpose. The number of benefeciaries are going to number ten thousand.

Again, I would say that there is always a hue and cry about the disbursement of the Scholarships. Towards this end,

the Government is definitely evolving a procedure or streamlining of the existing procedure to see that the Scholarships are disbursed on monthly basis. In this connection, I must say that I did make a statement in January of this year in this very House that we were short of money even though sixteen crores of rupees of arrears from the Government of India were obtained and within the specified time.

Another new scheme that we are contemplating upon is insurance cover to the Rickshaw Pullers. This new scheme is called Group Life Insurance Scheme to be implemented through the Life Insurance Corporation of India. The details of the Scheme are being worked out and for this purpose, Rs. 20 lakhs are being provided for.

Now, coming to the Scheduled Cast Corporation, I would like to say that the Scheduled Caste Corporation has taken up preparation of a 'Irrigation Master Plan' in all the districts to provide irrigation facilities to the lands belonging to the Scheduled Castes, wherever it is technically possible and economically viable. The Scheduled Caste Corporation is also implementing Irrigation Wells Programme under 'Jeevana Dhara' which was taken up during the year 1989-1990. It has taken up 17,706 wells. So far, 10,500 wells are completed and the work relating to the balance of wells is in progress. During the year 1989-1990 the Corporation has taken up a target of one lakh families and could cover 82,472 families upto 28th of February, 1990. So far, an amount of Rs. 729.54 lakhs towards margin money was released arrived at a total out of Rs. 3,803.57 lakhs. This includes margin money, bank loans, special assistance etc. This was I have to say about the Social Welfare part.

Coming to the Tribal Welfare, our main thrust is Minor Irrigation and I must say that for the year 1990-1991 the allocation of the sum is Rs. 937.57 lakhs as against Rs. 1.5 crores only which was provided last year. That is, there has been a six-fold increase. The enhancement is Rs. 687 lakhs.

Another new scheme is development of roads. Under the accelerated development programme for next year a sum of Rs. 687.47 lakhs is ear-marked for construction of interior roads. This programme covers about 926 K.M. in a phased manner which would cost us Rs. 687.47 lakhs.

Provision of drinking water is another scheme that we are envisaging. this schemes provides drinking water facilities to 2,620 tribal habitants in a phased manner with an estimated cost of Rs. 183.4 lakhs during the year 1990-1991. There was no budget provision for drinking water facilities in the Tribal Welfare Department over last year.

Now, coming to the poverty allievation programme, under this programme, financial assistance will be provided to tribal families whose income is below Rs. six thousand per annum. Subsidy to the tune of 50%, margin money of 20% and the balance 30% of institutional finance are the pattern of finance.

As all of us know, this year, there is a programme to cover 56,000 tribal families as against 54,000 tribal families targetted last year and this is being done by providing an amount of Rs. 1,98 crores as margin money, with the balance available during the last year.

Another new scheme we have taken up is the Creche-cum-Mid-day Meals Centres. During the year 1990-91, it is proposed to open 2,090 Creche-cum-Mid-day Meals Centres with an estimated cost of Rs. 201.68 lakhs, whereas a budget providion has not been made last year. 8.0 ర.

Coming to Ashram Schools, after a gap of two years, we have come up with an idea that we should strengthen the primary hostels in the State. For this, the Department has proposed to take 256 additional teacher posts thereby we are generating employment. For the last so many years, they have suffered due to lack of staff. To improve the educational standards of the tribal children, as against 3,759 seats, now available under the Central Scheme, it is proposed to provide 1,000 additional seats for the year 1990-1991. The Budget Provision will be told to you right now. The details have already been circulated.

I shall now move on to the B.C. Welfare. Again here, as against the total budget of Rs. 5,575.13 lakhs for the year 1989-90, for 1990-91 a total budget of 6,737.42 lakhs is provided and this is an increase of Rs. 1162 lakhs. In the total budget, there is an increase of 20%, I must add.

Under the Government Hostels, as against a total of Rs. 2497.37 lakhs provided during 1989-90, a provision of Rs. 2748.47 lakhs has been provided during 1990-91. Thus, there has been an increase of Rs. 251 lakhs during the year 1990-91, whereby 46 new hostels have been opened.

Again, the Hostels for the children of fishermen and weavers, as against Rs. 76 lakhs provided during 1989-90 an amount of Rs. 93.53 lakhs is provided for 1990-91. Hence, there is an increase of Rs. 16.95 lakhs and it is proposed to open five new hostels in the coastal areas. this again, is an increase of Rs. 16.97 lakhs.

Coming to the Pre-Matric Scholarships, during 1990-91 it is proposed to supply nationalised text-books to 11,20,000 day scholars with a provision of Rs. 337.46 lakhs. During the amount provided in 1989-90 there was a coverage of only 10,20,000 students. Therefore, there is an increase of 1 lakh students during 1990-91.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- యివన్నీ బడ్జెటులో ఉన్న ఫిగర్సే. మా సప్లిమెంటరీస్ మినిస్టరుగారు సమాధానం యిస్తే చాలు.

Sri D.K. Samarasimha Reddy:- May I suggest, if the Hon'ble Members agree, the Hon'ble Minister will make a statement to the House that the Demands be accepted without pressing for the cut motions and other Members also will give their reply so that we can complete it by 9 O' clock.

Sri P. Ashoka Gajapathi Raju:- No. Cut Motion No. 2 we are pressing.

Sri P. Nageswara Rao:- No, No.

10 శ్రీ ఎం· ఓంకార్:- కట్ మోషన్ను చాలా ఉన్నప్పటికి ఒకటి రెండు కట్ మోషన్ను గురించి ప్రెస్ చేయదలచుకున్నాము· గౌరవనీయులైన మంత్రిగారు బడ్జెట్లోని లెక్కలు గురించి చెబుతున్నది· మేము లేవనెత్తిన ప్రధాన అంశములు గురించి చెప్పండి· క్లారిఫికేషన్ను అడుగుతాము·

Sri D.K. Samarasimha Reddy:- Then the Hon'ble Minister will just request the House to pass the Demands.

శ్రీ ఎం· ఓంకార్:- అట్లాగ వదిలేది లేదు·

Sri D.K. Samarasimha Reddy:- She has got enough material with her. She can go on till 9-30 or 10 O' clock even.

శ్రీ ఎం· ఓంకార్:- వారు చెప్పలేరు అని కాదు· మేము వినకూడదు అని కాదు· ఫిగర్సు మా దగ్గర ఉన్నాయి· గౌరవ సభ్యులు – ఇటు పక్షము వారు – అటు పక్షము వారు చెప్పిన విషయాలకు వారు రిప్లయి యిచ్చిన తరువాత – బడ్జెట్ డిమాండ్సుపైన కట్ మోషన్ను ఒకటి రెండు ప్రెస్ చేస్తాము· వాటికి రిప్లయి యివ్వమనండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మంత్రిగారి రిప్లయి అవసరం లేదు అంటారా? క్లారిఫికేషన్ను మాత్రమే అడుగుతానంటారా?

శ్రీ ఎం·బి· చౌహాన్:- నేను కొన్ని పాయింట్స్ లేవనెత్తాను· ఆ పాయింట్ను మంత్రిగారు కవరు చేయాలి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మీరు క్లారిఫికేషన్ను అడగండి· మంత్రిగారు సమాధానం చెబుతారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పుమెన్ వెల్ఫేర్ మినిస్టరు గారిని కూడా రిప్లయి యివ్వమనండి· తరువాత క్లారిఫికేషన్ను ఒకేసారి తీసుకోవచ్చును·

శ్రీ ఎన్· యతిరాజారావు:- ఏదైనా కాపీ ఉంటే మాకు ప్రెస్ వారికి సప్లయి చేయమనండి· మంత్రిగారి రిప్లయి వేరే యివ్వనక్కరలేదు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- డెప్యూటీ స్పీకర్గారు చెప్పినట్లు మంత్రిగారిని రిప్లయి చెప్పనివ్వండి· అయిదు నిముషాలు చెబితే చాలు· మేడమ్ గారిని చెప్పనివ్వండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– సరే ఆ విధంగానే చేద్దాము·

శ్రీమతి పి· శమంతకమణి:– అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసిన విధంగా వారు యిచ్చిన సూచనలు అయితే నేమి, వారు యిచ్చిన సలహాలు అయితేనేమి చాలా చక్కగా ఉన్నవి· నేను రిప్లయి యిచ్చే ముందు మీకు ఒక విషయం గుర్తు చేస్తున్నాను· సంసార జీవితంలో తండ్రి అకాల మరణం చెందిన తరువాత కొడుకు కుటుంబ బాధ్యతలు స్వీకరించిన తరువాత అప్పుల వారు వేధించే బాధలు పడలేక – సమయానికి చేతుల్లో డబ్బు లేని సమయంలో – గౌరవ సభ్యులు శ్రీ సిపాచ్· విద్యాసాగరరావులాంటి స్నేహితులు వచ్చి ప్రక్కనే వరండాలో బాగుచేయలేక అక్కడనే ఉంచిన కారును చూసి "దీనిని ఏ·సి· చేయి, ఎండాకాలం, బాగా ఉక్కగా ఉంది, అట్లాగు ఏ·సి· కారులో తిరిగి వద్దామని సలహా యిస్తే – ఆ కుమారుడు గుడ్లప్పగించి పళ్లు యికిలించిన చందంగా" ఉందని నేను యీ సందర్భంలో గుర్తు చేస్తున్నాను· గౌరవ సభ్యులను విమర్శించడం నా ఉద్దేశ్యం కాదు· మాకున్న బాధలు చెప్పుకుంటున్నాము· బడ్జెట్ సమావేశములో మేము ఎదుర్కొంటున్న పరిస్థితిని మీకు వివరించుతున్నాను· మా శాఖలకు ఆర్థిక శాఖామాత్యులు యింకా ఎక్కువగా డబ్బు కేటాయించినట్లయితే ఆ శాఖలను యింకా తీర్చి దిద్ది యింకా బాగా చేసే ఆలోచన మాలో ఉందని యింకా ఎక్కువ కొన్ని కోట్ల రూపాయలు ఎలాట్‌మెంటు చేయలేదు కాబట్టి మా శాఖలకు చెందిన మా మహిళా శాఖామాత్యులము మేము ఏమీ జవాబు చెప్పాలో తోచక గుడ్లప్పగించి పళ్లు యికిలిస్తున్నామని తెలియచేస్తున్నాను·

శ్రీ మహ్మద్ రజబ్ అలీ:– చనిపోయిన తండ్రి ఎవరు?

శ్రీమతి పి· శమంతకమణి:– తండ్రి – ఆర్థిక వ్యవస్థ· వికలాంగులకు యింకా ఎక్కువగా కేటాయించలేదని తెలియచేశారు· బడ్జెట్ ఎలోకేషను విషయం చూసినట్లయితే 1989-90 ప్రణాళికేతర బడ్జెట్‌లో 131-73 లక్షల రూపాయలు, ప్రణాళికలో 303 లక్షల రూపాయలు· మొత్తం 434·73 లక్షల రూపాయలు కేటాయించారు· 1990-91 బడ్జెట్‌లో చూసినట్లయితే 293·61 లక్షల రూపాయలు ప్రణాళికేతర బడ్జెట్ అయితే 150 లక్షల ప్రణాళికా బడ్జెట్‌లో కేటాయించితే మొత్తం 443·61 లక్షల రూపాయలు· 11·88 లక్షల రూపాయలు అధికంగా కేటాయించడం జరిగింది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మంత్రులు ఎవరూ సమాధానం చెప్పలేరు అనే భావం కాదండి· వారు చెప్పినా రెండు నిముషాలలో సమాధానం పూర్తి చేయమనండి·

శ్రీమతి పి·శమంతకమణి:– గత ప్రభుత్వం అమలుపరచిన 27 పథకాలు పటిష్టంగా క్రమపద్ధతిలో ముందుకు నడుస్తున్నాయి· వికలాంగుల సంస్థ ద్వారా వారికి డాక్టరు, ఇంజనీరింగు ఎంట్రెన్సు ఎగ్జామినేషను గురించి ప్రయివేటు కళాశాలలలో క్లాసులు నిర్వహించి వారికి ట్యూషను ఫీజు చెల్లించడానికిగాను 50 వేల రూపాయలు కేటాయించడం జరిగింది· యిది ప్రత్యేకత అని మనవి చేస్తున్నాను· స్త్రీ, శిశు సంక్షేమం గురించి అనేక మంది పెద్దలు చాలా సలహాలు యిచ్చారు· నేషనల్ చిల్డ్రన్స్ ఫండు ద్వారా గత మంత్రి గారు పిప్పరమెంట్స్, స్వీట్స్ పంచిపెట్టారని చెప్పారు· కాని మేము అట్లాంటి స్వీట్స్

పంచడం లేదు· మరి మాజీ మంత్రిగారు ఎక్కడ నుంచి తెచ్చి పంచారో నాకు తెలియదు· అది కేవలం – ఆ ఫండ్సు చిల్డ్రన్ బిల్డింగ్సు గురించి కేటాయించడం జరిగింది· 50 బిల్డింగులు కట్టించడం జరిగింది· మిగులు ఉన్నది 10 లక్షల రూపాయలు మాత్రము· ఆ పది లక్షల రూపాయలతో అయిదు చిల్డ్రన్ హోమ్స్ను కట్టించడానికి ప్లాను తయారు చేస్తున్నారు· చాలావరకు తక్కువ వస్తుంది కాబట్టి డిస్ట్రిక్ట్ ఎడిషనిస్ట్రేషనులో మిగిలిన ఫండ్సు ద్వారా, క్యూసియల్ బ్యాలెన్సింగ్ ఫండ్సు ద్వారా ఈ అయిదు బిల్డింగులు కట్టడం జరుగుతుంది· గత ప్రభుత్వము హయాములో ఈ చిల్డ్రన్ బిల్డింగ్సు నిర్వహణ 45 వాలంటరీ ఆర్గనైజేషన్సు ద్వారా వీటి నిర్వహణ జరుగుతున్నది· 45 పర్సంటు స్టేట్ గవర్నమెంట్ భరించేది, 45 పర్సంటు సెంట్రల్ గవర్నమెంటు భరించేది, 10 పర్సంటు వాలంటరీ ఆర్గనైజేషన్సు భరించేవి· మూడు సంవత్సరముల తరువాత సంవత్సరం మధ్యకాలంలో నిలిపి వేసినారు· అట్లాగ ఎందుకు నిలిపివేసినారో మాకు తెలియదు· వాటిని పున:పరిశీలించిన తరువాత 35 వాలంటరీ ఆర్గనైజేషన్సు ఆ స్కీమ్సు నిర్వహిస్తామని ముందుకు వచ్చినవి· చాలా మంది పెద్దలు ఐ·సి·డి·యస్· విషయంలో కార్యకర్తల విషయంలో ప్రాంగణం ద్వారా శిక్షణ యిస్తున్నారని అన్నారు· వీరికి ఉత్పత్తి కేంద్రాలలో ట్రైనింగ్ వారికి వుమెన్ ఫ్రెనాన్స్ కార్పొరేషను ద్వారా ఫ్రెనాన్సెస్ అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడే టట్లు చేసి – ఆ ఉత్పత్తి కేంద్రాలను యింకా ఎక్కువ చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము· స్త్రీ, శిశు సంక్షేమం గురించి మా శాఖలో పని తీరుతెన్నుల వ్యవహారం చాలా చక్కగా తీర్చిదిద్దుతామని మీకు హామీ యిస్తూ మహిళా మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సు మీద ఎటువంటి కట్మోషన్సును ప్రతిపాదించకుండా డిమాండ్సును యధాతథంగా ఆమోదించాలని గౌరవ సభ్యులకు హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను·

20 శ్రీ ఆర్· వెంగారెడ్డి:– గౌరవ సభ్యులు వారికి కావలసిన సమాధానము నా దగ్గర, ముఖ్యమంత్రిగారి దగ్గర తెలుసుకున్నారు· చాలా సంతోషము· ఇంకా ఏదయినా వారు సూచనలు ఇచ్చి, వారిచ్చిన కట్మోషన్స్ విత్డ్రా చేసుకొని ఈ డిమాండ్సును ఏకగ్రీవంగా ఆమోదించి పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· శివరామరాజు:– మా పార్టీ వైపు నుండి ఎస్·టి· మెంబరు దుక్కు గారు క్లారిఫికేషన్ అడుగుతారు·

శ్రీ ఎం· ఓంకార్:– బి·సి·లకు యిచ్చిన రిజర్వేషన్ గడువు ఈ సంవత్సరం జూన్తో ఆఖరి అయిపోతున్నది· దాన్ని పొడిగిస్తున్నారా? లేక ఇదే ఆఖరునా? లేక దాన్ని పొడిగిస్తూ జి·ఓ· ఇష్యూ చేస్తున్నారా?

డా· జె· గీతారెడ్డి:– దాన్ని పరిశీలన చేస్తున్నాము·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– బి·సి·లు అంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు· జూన్ దగ్గరకు వచ్చింది· ఇంకా పరిశీలన చేయడం ఏమిటి? వెంటనే రిజర్వేషన్ డేట్ను ఎక్స్టెండ్ చేయమని డిమాండ్ చేస్తున్నాము· బి·సి·లు అంటే రెండు అభిప్రాయాలు తున్నాయా? లేక రిజర్వేషన్ విత్డ్రా చేసుకోవలెనని అనుకొంటున్నారా? రిజర్వేషన్ డేట్ను

పొడిగిస్తూ ఎందుకు అనౌన్స్ చేయకూడదు? పొడిగిస్తామని కమిటీ కాలపరిమితి కోరుతున్నాము· దానికోసము పరిశీలన చేస్తున్నామని అనడం ఏమిటి? సమాధానము చెప్పాలి·

Dr. J. Geetha Reddy:- Sir, earlier the recommendation of the Muralidhar Rao Commission was struck down. That is why we are waiting for the report of Mandal Commission and we shall have no confrontation with them. It is definitely under examination with a positive view.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మండల్ కమీషన్‌లోగాని, మురళీధర్ కమీషన్‌లో గాని రిజర్వేషన్ పెంచమని వుంది· యాజ్ ఇటీజ్ బి·సి· రిజర్వేషన్ కంటిన్యూ చేస్తున్నారా లేదా? రిజర్వేషన్ పొడిగించాలని అనుకుంటున్నారా లేదా? సమరసింహారెడ్డిగారు, చెంగారెడ్డి గారు అందరూ ఉన్నారు· మీ పాలసీ చెప్పండని డిమాండ్ చేస్తున్నాము·

డా· జె· గీతారెడ్డి:- మండల్ కమీషన్ రిపోర్టు వస్తుంది· దాని కొరకు వెయిట్ చేస్తున్నాము·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- బి·సి·లపై ప్రేమ, చిత్తశుద్ధి లేదని క్లియర్‌గా అర్థమవుతున్నది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మిత్రులు ఏమీ అనుకోకపోతే ఒక చిన్నమాట మనవి చేస్తాను· రాష్ట్రములో ఎస్·సి·లు అన్నా, బి·సి·లు అన్నా యింకో అర్థము వస్తూ వుంటే, వారు కోరే బి·సి·ల పట్ల మాకు ఎన్నటికీ అలాంటిది లేకుండా, నిజమైన బి·సి·ల పట్ల మాకు పరిపూర్ణంగా వారి సంక్షేమం·····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- బి·సి·లు అంటే మా మనుషులు, మీ మనుషులు అని లేరు·····

(ఇంటరప్షన్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- సర్, వారి సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి····

శ్రీ ఆర్· చెంగారెడ్డి:- వారు చెప్పే బి·సి·లకు వారే చెప్పాలి సమాధానము·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- నిజంగా ఈ ప్రభుత్వము బి·సి·ల పట్ల చాలా ఆదుర్దాగా వుంది· మురళీధర కమీషన్ రిపోర్టు విషయంలోపల తీసుకున్న చర్యల లోపల కోర్టు యిచ్చిన తీర్పు ఏదయితే వుందో, ఆ తీర్పును దృష్టిలో వుంచుకొని ఈ మధ్య కేంద్ర ప్రభుత్వము వారు ఏమన్నారంటే, అక్కడ సబ్‌మిటీ చేయబడిన మండల్ కమీషన్ రిపోర్టు దేశవ్యాప్తంగా దాన్ని ఇంప్లిమెంట్ చేయాలనే విషయంలోపల ఒక పాలసీ డెసిషన్ తీసుకొంటామని ఎనౌన్స్ చేయడం జరిగింది· ఇక్కడ ఒక నిర్ణయం, అక్కడ ఒక నిర్ణయం చేస్తే కాన్ఫ్లిక్ట్ వస్తుందనే ఉద్దేశముతో, ఒక యూనిఫార్మిటీగా జరగాలనే ఉద్దేశముతో

ప్రభుత్వము పరిశీలన చేస్తున్నదని మంత్రిగారి యొక్క భావమని సవినయంగా మనవి చేస్తున్నాను·

Mr. Deputy Speaker:- The Minister has said "we are examining with a positive view."

శ్రీ ఎం· ఓంకార్:- ముందు ముందు కాంప్రిహెన్షన్ రాకుండా వుండడానికి - సమస్యను రెవిన్యూ శాఖ మంత్రిగారు వేరేవిధంగా అర్థము చేసుకొన్నారు· బి·సి·ల విషయంలో మొత్తం పాలసీకి సంబంధించిన విషయం మురళీధర కమీషన్ రిపోర్టుపై హైకోర్టు డెసిషన్, మండల్ కమీషన్ రిపోర్టుకు సంబంధించి చెబుతున్నారు· బి·సి·లకు ఇంతవరకు యిచ్చిన రిజర్వేషన్ గడువు జూన్‌తో అయిపోతున్నది· ఆ ఒకదానికి ఏమి చేస్తారు?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అది అక్టోబరు దాకా వుంది· నాట్ అప్టు జూన్· Still there is lot of time. We are at it and we will look into it.

శ్రీ ఎల్·బి· దుక్కు (శృంగవరపుకోట):- అధ్యక్షా, గిరిజన సంక్షేమ శాఖ గురించి బడ్జెటులో 65 కోట్లు కేటాయించామని అన్నారు· విజయనగర్ జిల్లాలో ముఖ్య మంత్రిగారు 62 కోట్లు అని చెప్పారు· దీనిలో ఏది నిజము? రెండవ సబ్‌ప్లాన్ ఏరియా - ప్లాన్, నాన్ ప్లాన్ గురించి ఇక్కడ వివరంగా చెప్పలేదు· క్రిందటి తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో 69 కోట్లు సబ్ ప్లాన్ క్రింద ఖర్చు చేయడం జరిగింది· మరి ఈ 65 కోట్లు ప్లాన్‌లోనా, నాన్ ప్లాన్‌లోనా, దేని క్రింద ఖర్చు చేస్తారో తెలియజేయాలి· గిరిజన కార్పొరేషన్ చరిత్రాత్మకంగా తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో జరిగింది· ఆ లిస్టు పంపిస్తున్నాను· 1956-57లో దీన్ని స్థాపించారు· మలయప్పన్ కమిటీ రికమండేషన్ వల్ల అనాటి ప్రభుత్వము చేయడం జరిగింది· ఇపుడు గిరిజన కార్పొరేషన్ అభివృద్ధి చెందలేదు· 1983-89 వరకు అభివృద్ధి కార్యక్రమాలు ఎంత వరకు జరిగాయో ఆ లిస్టును పంపిస్తున్నాను· 195·15 కోట్లు నష్టము వుంటే, 190·14 కోట్లు లాభము వచ్చింది· తమరికి ఆ లిస్టును పంపిస్తున్నాను· ఆ విధంగా అది అనేక విధాలుగా అభివృద్ధి చెందింది· ఆ విధంగా అభివృద్ధి చెందుతున్న గిరిజన కార్పొరేషన్ సంస్థ నుండి డివోలను విస్తరింపజేసి, మారుమూల గ్రామాలకు 200 డివోలు కావలెనని మంత్రిగారికి తెలియజేస్తున్నాను····· గిరిజనులకు సంబంధించి ఇంకా చాలా సమస్యలున్నాయి· గిరిజనులు రాజకీయంగా నానా రకాలుగా భీభత్సము చెంది, మానభంగాలకు గురవుతున్నారు· ఏ కార్యక్రమం వచ్చినా భయాందోళన చెందుతున్నారు· భయంతో బ్రతుకుతున్నారు· వారికి ఎటువంటి ఇబ్బందిని కలిగించకుండా, అత్యాచారాలకు గురికానీయకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా? సమాధానము ఇవ్వాలని కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- His first question is whether the allotment is Rs. 62 crores or Rs. 65 crores.

Dr. J. Geetha Reddy:- It is Rs. 65 crores. As regards Girijan Corporation, now we do have 723 basic Requirement Depots and we are proposing to have another 75.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- వెనుకబడిన కులాల, తరగతుల వారికి పక్కా ఇండ్ల నిర్మాణం గురించి 75 వేల ఇండ్ల వరకు మాత్రమే కేటాయించారు. అది సమంజసంగా లేదు. దాన్ని లక్ష 50 వేల ఇండ్ల వరకు పెంచి, నిర్మించి, కట్టించడానికి ఈ ప్రభుత్వము సంసిద్ధంగా వుందా? దానిని ఆమోదించి, అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా మంది సభ్యులున్నారు. ముగించండి.

శ్రీ డి. చినమల్లయ్య:- బి.సి.లయిన రజకులకు గతములో లక్షల రూపాయల 8.3
ఖర్చుతో దోబీఘాట్స్ నిర్మాణం చేయడం జరిగింది. నిర్మాణము చేసిన దోబీఘాట్సుకి కరెంటు ర.
ఇవ్వకుండా పోయి లక్షలాది రూపాయలు నిరుపయోగము అయిపోయాయి అధ్యక్షా. ఇప్పుడు అవి అన్నీ పడిపోయినాయి. అక్కరకి రాకుండా పోయినాయి. ఇప్పుడు ఈ ప్రభుత్వమైనా వాటికి కరెంటు ఇవ్వడానికి పరిశ్రమల మాదిరిగా కాకుండా కనీసం వ్యవసాయ పర్పస్‌లో ఇప్పించి వాటిని ఉపయోగములోనికి తీసుకురావడానికి ఏమైనా ఆలోచిస్తుందా? 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యవసాయ కార్మికులకి అదే విధంగా పిడో అయినటువంటి ప్రతి సోదరి స్త్రీకి పెన్షను వంద రూపాయలు పెంచి అందరికి పెన్షన్లు ఇప్పించే కార్యక్రమం చేపడుతుందా? ఈనాడు పెరుగుతున్నటువంటి ధరలకు అనుగుణంగా వంద రూపాయలు పెంచి అందరికి పెన్షన్ ఇప్పించే కార్యక్రమం చేపడుతుందా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- దళిత వర్గాల కోసము ఇళ్ల నిర్మాణంలో 75,700 ఈ సంవత్సరము శాంక్షన్ చేయబడింది అన్నమాట సభ్యులందరికి తెలుసు. ఆర్థిక పరిస్థితుల వల్ల అది అంతవరకు లిమిట్ చేయబడింది. మేము మొదటి నుంచి కూడ మేము చెబుతూనే ఉన్నాము అధ్యక్షా, సభ్యులకు. పిండి ఎంత ఉంటే రొట్టె అంతే ఉంటుందని. మేము ఎంత మంజూరు చేస్తామో అంతనే పెట్టడం కూడ జరుగుతుంది. ఎక్కువ మంజూరుచేసి తక్కువ చేయడం ఈ ప్రభుత్వం పద్ధతి కాదు. ఇంకా బాక్‌లాగ్ కూడ ఉంది. సుమారు 2 లక్షల ఇళ్ల బాక్‌లాగ్ కూడ ఉంది. వీటిని కూడ తీసుకోవలసి ఉంది. ఫైనాన్స్ పొజిషన్ ఇంప్రూవ్ అయిన తరువాత వీటిని కూడ తీసుకోవడం జరుగుతుంది అధ్యక్షా.

Dr. J. Geetha Reddy:- Electricity to Dobhighats, that matter has been taken up with the APSEB and the matter will be further pursued. As regards increase of widow pensions, it may not be possible with the financial constraints; but we will definitely give a trial.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంభం):- అధ్యక్షా, మండల హెడ్‌క్వార్టర్సుకి 3 కిలోమీటర్లు ఇవతల ప్రభుత్వ భూములు పోరంబోకులని ఉన్నది ఏమీ ఎక్సయిజు చేయకూడదని చెప్పి ఒక నిషేధము ఏదైనా ఉన్నదా? ఒకవేళ ఆ నిషేధము ఉంటే ఎప్పుడు

ఎత్తి వేస్తారు? మూడవ సెంట్రల్ స్కూలుకి దేనికి ఏ ఫండ్సు ఇవ్వకూడదు, బిల్డింగ్సు కట్టకూడదు అని ఏమైనా నిషేధము ఉన్నదా? మూడవ సెంట్రల్ స్కూలు కట్టి దానికి ప్రభుత్వం ఏమైనా ఫండ్సు క్రియేట్ చేస్తుందా? అదేవిధంగా మా జిల్లాలో డీనోటిఫైడు ట్రైబ్సు ఉన్నారు· మరి వారికి ఎప్పుడూ స్కూలు బిల్డింగ్సు కట్టరు· స్కూల్సు పాకల్లో వున్నాయి· నేను ఎం·ఎల్·ఏ· అయిన దగ్గర నుంచి తిరుగుతున్నాను· ఎవరూ చెప్పలేక పోతున్నారు· ఈ డీనోటిఫైడు ట్రయిబ్సుకి ఎవరు స్కూలు బిల్డింగులు కట్టగలరో అనేది ఎవరినడిగినా చెప్పలేకపోతున్నారు· ఇర్రిగేషన్ వెల్సు క్రింద జీవన ధార పథకంలో 20 వేల రూపాయలు ప్రతి బావికి ఇస్తున్నారు· 20 వేలలో పి·ఎస్· ఛార్జి క్రింద 400 రూపాయలు పోయి 19,600 మాత్రమే వస్తాయి· చాలా చోట్ల బండ పడి డైనమైట్సు అవి పెట్టి చేస్తూ ఉంటే మధ్యలోనే ఆగిపోతూ ఉంది· మా దగ్గర డబ్బు చాలడం లేదని అంటున్నారు· అదే విధంగా దోబీఘాట్సు మామూలుగా ఎప్పుడైతే 50 వేల రూపాయలు ఇస్తున్నారో అవి చాలడంలేదు· ఇంకొక 20 వేలు అయితేనే గాని చాలవు అంటున్నారు· దోబీఘాట్ వారి ఎసోసియేషన్‌ని కోఆపరేటివ్‌ని ఆ 20 వేలు అయినా భరించమంటున్నారు, లేకపోతే పంచాయతీని అయినా భరించమంటున్నారు· మరి ఆ 50 వేలని 70 వేల రూపాయలు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం దగ్గర ఉన్నదా? లేకపోతే ఈ 50 వేల రూపాయలతో మాత్రం దోబీ ఘాట్స్ నిర్మాణము జరగదు అని మీకు చెబుతున్నాను అధ్యక్షా··

Dr. J. Geetha Reddy:- Sir, I have taken note of all his points and everything will be considered.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ పి· పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, ఈ ట్రయిబల్ వెల్ఫేరు పద్ధు క్రింద, మారుమూల కొండ ప్రాంతాలలో ఉంటారు· అడవి ప్రాంతాలలో ఉంటారు కాబట్టి ఈ ఆర్·సి·హెచ్· గృహ నిర్మాణం సాధ్యం కాదు· మరి ఎస్·పి·ఆర్· సెమి పర్మనెంటు గృహాలు నిర్మించుటకు ఉత్సాహము చూపుతున్నారు· దీనిలో భాగముగా ఆదిలాబాదు జిల్లా అదర్శ జిల్లా అని అప్పటి ముఖ్యమంత్రిగారు 19,500 ఇళ్లకి అనుమతి ఇవ్వడం అవి కట్టబడడం కూడ జరిగింది· కాని పది వేల ఇళ్లకి మాత్రమే డబ్బు విడుదల అయింది· ఇంకా దాదాపు 3 కోట్ల 80 లక్షల రూపాయల డబ్బు గిరిజనులు ఇళ్లు కట్టుకున్న వారికి వారి పుస్తె పోగు అన్నీ అమ్ముకుని మరీ ఇళ్లు కట్టుకున్న గిరిజనులకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు ఇచ్చేది వాస్తవమా కాదా అని మంత్రిగారు తెల్పవలసిందిగా కోరుతున్నాను· నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వాలి గిరిజనులకు· ఎప్పుడు విడుదల చేస్తారు?

శ్రీ ఆర్· వెంగారెడ్డి:- అది పరిశీలనలో ఉంది, పరిశీలన చేసిన తరువాత త్వరగా··

శ్రీ పి· పురుషోత్తమరావు:- పరిశీలన కాదు, గిరిజనులకు బాకీ ఉంది· ఎప్పుడు విడుదల చేస్తారు?

శ్రీ ఆర్. నెంగారెడ్డి:- అధ్యక్షా, నేను ముందే చెప్పాను. లక్షా 50 వేలు ఇళ్లు మంజూరు అయితే మనం కట్టినవి ఎన్ని? 60 వేలు ఇళ్లు కట్టినాము. ఒక్క ఆదిలాబాద్ విషయంలో కూడ ఇదే జరుగుతుందేమో మేము ఇది పరిశీలన చేయిస్తాము.

Sri P. Ashoka Gajapathi Raju:- In bureaucratic language consideration means, we have lost the file. Active consideration means they will search the file. Do the Ministers follow this bureaucratic language?

Sri D.K. Samarasimha Reddy:- Sir, do they want the House to be conducted in this way. If they want, we will complete them and send the Bill to Sri N. Chandrababu Naidu.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు కట్టలేకపోతే మేము కట్టిస్తాము. గవర్నమెంటు మాకు ఇవ్వమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పాత బిల్లులు మీకు పంపిస్తాము.

మిస్టర్ స్పీకర్:- మేము అడగ నిప్పినాము గౌరవ సభ్యులు అడిగారు మంత్రిగారు సమాధానం చెప్పారు. అంతకన్నా చేసేది ఏమి ఉంది చెప్పండి.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అవి ఇన్-కంప్లీటు హౌసెస్ అధ్యక్షా, నేను ఎక్కువ చెప్పనక్కరలేదు.....

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పినారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, తమరు రాకముందు మంత్రిగారు జవాబు చదివినారు. మేము క్లారిఫికేషన్ ఇవ్వమని అడిగాము. అందుకనే మేమందరము క్వశ్చన్సు అడగకుండా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్:- ఏ మినిస్టరు చదివారు? కొత్త మినిస్టర్లకు ఎక్స్‌క్యూజు. వారిని చదవనివ్వండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- మేము కోరేది చిన్న క్లారిఫికేషన్. ఇది డి.వో. 8.40 ఆర్.టీ. 525, తేదీ: 14-8-1989. ఇది నా కానిస్టిట్యూయన్సీకి సంబంధించినది. రెండు గ్రామాలలో లాండ్ ఎక్విజిషన్‌కి. అయితే దీనిని స్పెసిఫిక్‌గా ఆ గ్రామాల కొరకు రూ.1.30 లక్షల డబ్బు ఇవ్వడం జరిగింది. మీత్కులు ఓంకార్‌గారు, అప్పల సూర్యనారాయణగారు కూడా మాట్లాడారు. కాని ఈ మధ్యన - 31 మార్చి లోపల లాప్సు అవుతాయని తెలిసి కూడా వరంగల్లు జిల్లా కలక్టరు దీనిని రిజెక్ట్ చేసి లాప్సు చేయడం జరిగింది. దీనిని ఇస్తే ఇంకో ప్రక్కకు డైవర్ట్ చేయడం జరిగింది. డి.వో. స్పెసిఫిక్‌గా ఉంది. దీని గురించి ఏమైనా సమాధానం కాని ప్రభుత్వం నుంచి హామీ కాని ఇప్పించగలుగుతారా?

శ్రీ కె· రోశయ్య:– గతములో జారీ చేయబడిన డి·వో·లు చాలా ఉన్నాయి· ఒకవేళ కాలవ్యవధి దాటిపోతే రీవేలిడేట్ చేసుకొనే దానికి మనకు పొ్రసీజర్ కూడా ఉండ్డి· That will be examined.

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– ఐ·టి·డి·ఎ· సబ్ ప్లాన్ ఏరియాలో ఏ ఏ నియోజక వర్గాల పరిధిలో సబ్ ప్లాన్ ఏరియా ఉందో ఆ సభ్యులందరు సమావేశాలలో, మీటింగులలో పాల్గొననందువల్ల చాలా అవకతవకలు జరుగుతున్నాయి· సభ్యులు ఏమ్మెనా రెయిజ్ చేసుకునే దానికి అవకాశం లేకుండా ఉంది· ఇందాకా గౌరవసభ్యులు శివాజీగారు తమ స్పీచ్‌లో చెప్పారు· కాబట్టి పా్రజక్టు ఏరియాలో ఉండే పా్రజాపా్రతినిధులందరిని అందులో సభ్యులుగా చేరుస్తారా? ఎందుకంటే ఇప్పుడు మనము ఎమ్·ఎల్·ఏ·లుగా ఎన్నికైన తరువాత మన పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయో అన్ని మండలాల సమావేశాలలో పార్టిసిపేట్ చేయవచ్చు· వారు పిలుస్తున్నారు కూడా· కాబట్టి, అదే విధానం ద్వారా పా్రజక్టు ఏరియాలో ఏ నియోజకవర్గాలు ఉన్నాయో వాటికి ఆ విధంగా చేస్తారా? రెండవది, డి·ఆర్·డి·ఎ·లో పా్రభుత్వం ఏమి చేసింది అంటే అందరు ఎమ్·ఎల్·ఏ·లు డి·ఆర్·డి·ఎ·లో చర్చలలో పాల్గొని చర్చించే దానికి అవకాశం కల్పించింది పా్రభుత్వం· అదే విధంగా ఎస్·సి· కార్పొరేషన్‌లో కూడా జిల్లాలలో ఉండేటటువంటి పా్రజాపా్రతినిధులందరిని సభ్యులుగా చేర్చడానికి పా్రభుత్వం ఏమ్మెనా చర్యలు తీసుకుంటుందా? ఇంతకుముందు ఎస్యూరెన్స్ ఉంది· ఎస్·సి· కార్పొరేషన్‌లో ఎమ్·ఎల్·ఏ·స్ నందరిని సభ్యులుగా చేస్తామని ముఖ్యమంత్రిగారి హామీ ఉంది· కాబట్టి, అది మీరు అమలుచేస్తారా?

శ్రీ ఎం·టి· కౌషన్:– నేను మాట్లాడినటువంటి దానిలో ముఖ్యంగా ఉన్న ఈ పా్రశ్నలను నేను మేడమ్‌గారికి రిటెన్‌గా ఇచ్చాను· 1· ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, సెక్యూరిటీయట్ లెవెల్లో సోషల్ వెల్ఫేర్ నుంచి సెపరేట్ చేయాలి అన్నది· 2· ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు బోగస్ సర్టిఫికేట్స్ ఇస్తే తీసుకున్నవారి, ఇచ్చిన వారిమీద – ఇద్దరి పైన చర్య తీసుకొనే దానికి ఆక్ట్ తీసుకువస్తారా, లేదా? 3· మాడా ఏరియాస్‌గా కొత్త పాకెట్స్‌ను గుర్తించడానికి సర్వే చేయిస్తారా, లేదా? 4· వరంగల్లు జిల్లా డి·టి·డబ్ల్యు·ఓ అండ్ ఎ·వి·ఓ·, వి·ఎన్·వి·కె· శాస్త్రి డూప్లికేట్ పెంకులు ఇచ్చి ఫస్ట్ క్లాస్ వాటికి బిల్లులు డ్రా చేశారు· దానిమీద ఎంక్వయిరీ వేయిస్తారా, లేదా? వీటి గురించి జవాబు చెప్పించండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అసలు రాష్ట్రములో సగం మంది మహిళలు ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసినదే· ఆ సగం ఉండే మహిళలకు, శిశువులకు కలిపి పోయిన సంవత్సరం ప్లాన్‌లో రూ· 300 లక్షలు ఉంటే ఈ సంవత్సరం రూ· 150 లక్షలు కేటాయించారు· మరి ఆర్థికశాఖా మంత్రిగారు ఆడవారికి ఇంత అన్యాయం చేయతగునా అనేది పా్రశ్న· ఎందుకంటే, మహిళలంటే ఎంత చిన్నచూపు మాత్రంలో పా్రభుత్వం అని చెప్పడానికి· అది పెంచడం పోయి దినదినానికి దిగజార్చడం ఇది ఏమి న్యాయం అనేది· దీనికి ఆర్థికశాఖా మంత్రిగారు జవాబు చెప్పాలి· ఎందుకంటే ఆమె ఏమి చెపుతారు – అంతే పొ్రమోడ్ చేశారంటారు· వారినేమీ అనడానికి లేదు· ఈ రాష్ట్రములో ఆడవారికి ఇంత అన్యాయం తలపెట్టడం మీకు తగునా?

శ్రీ డి. రాజగోపాల్:- ఇంతకుముందు చర్చ జరిగినప్పుడు గౌరవనీయులు, పెద్దలు, అనుభవజ్ఞులైన ఆర్థికశాఖామాత్యులు రోశయ్యగారు పశ్చిమ బెంగాల్, కేరళ మాదిరిగానే కనీసం కొంతమంది నిరుద్యోగులకైనా నిరుద్యోగ భృతి ఇస్తారా అంటే పరిశీలిస్తామని చెప్పారు. దీని విషయంలో నిరుద్యోగులు మన ప్రభుత్వం మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఈ సందర్భముగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు అయినా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల ప్రకారంగా నిరుద్యోగ భృతి ఇస్తారా? ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా, బలహీనవర్గాలకు అలాగే బి.సి. కార్పొరేషన్ ద్వారా లోన్స్ ఇస్తారా? మార్జిన్ మనీ, సబ్సిడీ గ్రాంట్ చేసిన తరువాత స్టేట్ బ్యాంకు వారు, ఆంధ్రా బ్యాంకు వారు సక్రమంగా లోన్స్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి తిప్పితిప్పి లేట్ చేస్తున్నారు. గవర్నమెంటే బ్యాంకుల ద్వారా కాకుండా డైరక్ట్‌గా ఎవరిని అయితే సెలక్ట్ చేశారో వారికి సబ్సిడీ, మార్జిన్ మనీ, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఇచ్చి బ్యాంకు హామీ ఇచ్చేలా చూస్తారా?

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- మే 1వ తారీఖున రాష్ట్రములో రిక్షా కార్మికులకు గత సంవత్సరం గత ప్రభుత్వం తెలుగుదేశం రంగయిన పచ్చ చొక్కాలు రిక్షా కార్మికులకు ఇవ్వడంవల్ల సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ నష్టమయింది. రిక్షా కార్మికులు ఆ చొక్కాలను తీసుకోలేదు. ఆఫీసులలో పారేశారు. మమ్ములను ఇవ్వమంటే, ఇస్తే కూడా తీసుకోలేదు. కనుక ఈ సంవత్సరం ప్రభుత్వం పచ్చ రంగు మార్చేసి సాధారణమైన కాకీ రంగుగాని, గ్రే కలర్‌లో కాని ఇచ్చే దానికి ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- అధ్యక్షా, ఇందాక నేను మాట్లాడినప్పుడు రెసిడెన్షియల్ స్కూల్ విషయములో చెప్పాను. అయితే చాలావరకు రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్సు కంప్లీట్ కాలేదు. గత రెండు మూడేళ్ళుగా అవి అలాగే ఉన్నాయి. ఈ మధ్య అవి పూర్తి చేస్తారా? ఎవరికైతే కాంట్రాక్టు ఇచ్చారో వారితో కొనసాగిస్తారా, లేకపోతే వారు పూర్తి చేయనందువల్ల కొత్త కాంట్రాక్టర్స్ ఎవరికైనా ఇస్తారా? రెసిడెన్షియల్ స్కూల్స్‌లో డిఫిషియన్సీస్ ఇప్పిస్తే వారు వెజిటబుల్స్ ప్రిజర్వ్ చేసుకోడానికి వీలవుతుంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి కన్వేయన్సు ఫెసిలిటీ ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే అక్కడ వార్డెన్స్ వెళ్ళి ప్రొవిజన్స్ తీసుకురావడానికి వీలవుతుంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టెంపరరీ బేసిస్‌లో టీచర్స్‌ను తీసుకున్నారు. అయితే పర్మనెంట్ టీచర్స్‌ను తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో ఏమి చర్య తీసుకుంటున్నారు? రెసిడెన్షియల్ స్కూల్స్‌లో గర్ల్స్ స్కూల్స్ ఉన్నాయి. వాటిల్లో మేల్ టీచర్స్‌ను తీసుకోవడం జరిగింది. మేల్ టీచర్స్ కాకుండా లేడీ టీచర్స్‌ను తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు:- గత కొన్ని సంవత్సరాల నుంచి బ్యాక్‌వర్డ్ క్లాసెస్ లిస్టులో కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలను చేర్చాలని ఆ కులాలవారు డిమాండ్ చేస్తున్నారు. ఆ కులాలను బి.సి. లిస్టులో చేర్చే ప్రతిపాదన ఉందా? 8.50 ప.

శ్రీ డి. రెడ్యానాయక్:- హరిజన, గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలు మూడు సంవత్సరాలపాటు భర్తీ కాబడకుండా వుంటే ఇతర అభ్యర్థులకు ఇవ్వవచ్చునని జనవరి 22వ తారీఖున ఒక యు.ఓ. నోట్‌ను జారీ చేశారు. దానిని రద్దు చేస్తారా? వరంగల్ జిల్లాలో

1988-89, 1989-90 బాపతు జీవన్‌ధార స్కీము క్రింద ఎస్·టి·ల కొరకు దాదాపు 300 బావులు మంజూరు చేయవలసివుండగా వాటిని మంజూరు చేయలేదు· ఇప్పటికైనా ఫండ్స్ లాప్స్ కాకముందే వాటిని మంజూరు చేస్తారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో నాయకపోడు కమ్యూనిటీని గిరిజనులుగా గుర్తిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వబడింది· తెలంగాణాలోని అన్ని జిల్లాలలోనూ వారిని గిరిజనులుగా గుర్తించి, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు, అయితే నిజామాబాద్ జిల్లాలోని రెవెన్యూ అధికారులు మాత్రం నాయకపోడు కమ్యూనిటీ వారికి కాస్ట్ సర్టిఫికేట్స్ ఇవ్వమంటే నిజామాబాద్ జిల్లాలో ఆ కమ్యూనిటీ లేనేలేదని సర్టిఫికేట్స్ ఇవ్వడంలేదు· ఇదివరకు శాసనసభలో ఈ విషయం స్టార్ క్వశ్చన్ రూపంలో వచ్చింది, అయినా వారికి సౌకర్యం కలుగజేయడం లేదు· ఇప్పటికైనా వారిని గిరిజనులుగా గుర్తించి గిరిజనులకు కల్పించే సౌకర్యాలు కల్పిస్తారా?

శ్రీ ఎం· నరసింహులు:- అధ్యక్షా, ఇంతకుముందు నా స్పీచ్‌లో కూడా చెప్పాను· ప్రభుత్వ హైస్కూల్స్ హాస్టల్స్‌లో వుండే బోర్డర్స్‌కు 120 రూపాయల చొప్పున ఇస్తున్నారు, అది సరిపోవడంలేదు· దానిని 150 రూపాయలకు పెంచే ప్రతిపాదన ఉందా? ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ను పెంచి ఆదుకోవాలని మనవిచేస్తున్నాను, రెండవది హరిజనుల మీద ఎట్రాసిటీస్ జరిగితే వాటికి సంబంధించిన కేసులు సంవత్సరాల తరబడి కోర్టులలో పెండింగులో వుంటున్నాయి· ఏదో విధంగా కోర్టులలో మేనేజ్‌చేస్తే సక్సెస్ కాకుండా పోతున్నాయి· అందువల్ల స్పెషల్ కోర్టులు ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా? అదే రకంగా బోగస్ కాస్ట్ సర్టిఫికేట్లను అరికట్టడానికి గత ప్రభుత్వం ఒక చట్టం తేవాలని నిర్ణయించింది· మీరు అలాంటి చట్టాన్ని తెస్తారా లేదా? ఇక పరిపాలనా సౌలభ్యం కోసం ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· వెల్ఫేర్ ఆఫీసర్స్ జిల్లాలలో వుంటున్నారు· వారు మారుమూల గ్రామాలకు వెళ్లి ఒక హాస్టల్‌ను చూసే పరిస్థితి లేదు· అందువల్ల ప్రతి రెవిన్యూ డివిజన్‌లోనూ ఈ ముగ్గురు ఆఫీసర్లను పెట్టే ప్రతిపాదన ఉందా? అలా చేస్తే బాగుంటుంది· ఇక ఇళ్ల స్థలాల కోసం ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తామన్నారు, చాలా సంతోషం· కాని అందుకు 11 కోట్ల రూపాయలు ఇస్తే ఏ మూలకు సరిపోతుంది· కోర్టులలో అనేక కేసులు పెండింగులో వున్నాయి· కాంపెన్సేషన్ ఇచ్చే వాతావరణం లేదు· కాబట్టి ఇంకా ఎక్కువ డబ్బును కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట):- అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వడ్డెర, మందెమ్మ, బాడిగి జంగాల వంటి అడుక్కతినే జాతులవారు ఇంకా దేశదిమ్మరులుగానే వున్నారు· వారిని గిరిజనుల లిస్టులో చేర్చి గిరిజనులకు కల్పించే సౌకర్యాలు కల్పిస్తారా? లేక వాళ్లను అడుక్కుతినే విధంగానే ఉంచుతారా? గ్రామీణ ప్రాంతాలలో వందల సంఖ్యలో వున్నారు·

శ్రీ వి· జయపాల్ (పర్కాల):- అధ్యక్షా, అనేక డిపార్ట్‌మెంట్లలో బలహీన వర్గాల వారికి రిజర్వేషను రావలసి వుంది· వారికి కేటాయించబడిన ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయో ప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని తయారుచేస్తుందా? ఇక మహారాష్ట్రలో బోగస్

సర్టిఫికేట్లను అరికట్టడానికి ఒక కమిటీ ఉంది· ఎం·ఎల్·ఏ·లు, సోషల్ వర్కర్స్, అధికారులతో కూడిన ఆ కమిటీ ముఖ్యంగా ఎం·బి·బి·ఎస్·, ఇంజనీరింగ్ కాలేజీలలో అడ్మిట్ అయ్యే విద్యార్థుల కాస్ట్ సర్టిఫికేట్లను పెరిష్ చేయడం జరుగుతుంది· అలాంటి కమిటీని ఇక్కడ ఏర్పాటు చేస్తారా? తప్పనిసరిగా రిజర్వేషను రూలును అమలుపరచాలని ఈ అసెంబ్లీలో ఒక చట్టం చేస్తారా?

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, పెనుకబడిన తరగతుల మహిళల కొరకు రాష్ట్ర స్థాయిలో ఒక సహకార ఆర్థిక సమాఖ్యను ఏర్పాటుచేయవలసిందిగా మంత్రిగారిని అడిగాను· దానికి సమాధానం రాలేదు· ఇందాక ఆర్థికశాఖ మాత్యులు వీడోల పెన్షన్ గురించి చెప్పారు· వీడోల పెన్షన్లు ఇవ్వలేనప్పుడు స్త్రీలు వీడోలు కాకుండా ఏమైనా బ్యాన్ పెడతారా?

(నవ్వులు)

డాక్టర్ పి· శంకర్:– అధ్యక్షా, ఈ సంవత్సరం డాక్టర్ అంబేడ్కర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతి జిల్లాలోనూ ఒక అంబేడ్కర్ భవనాన్ని కట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ఇక రెండవ విషయం ఏమిటంటే ఇంటర్ కాస్ట్ మ్యారేజ్ చేసుకొన్నవారికి ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని చెప్పినప్పటికీ రెండు, మూడు సంవత్సరాలైనా వారికి ఉద్యోగాలు ఇవ్వడంలేదు· అందువల్ల ఒక నిర్దేత సమయంలోగా వారికి ఉద్యోగాలు కల్పించాలని ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను· ఇక ఎస్·సి·, ఎస్·టి·, బోగస్ సర్టిఫికేట్లను ఇచ్చిన వారిపై పర్య తీసుకొనేందుకు ఒక చట్టాన్ని తెచ్చి స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను·

ఒక గౌరవ సభ్యుడు:– అధ్యక్షా, హౌజ్ స్మెట్స్ కోసం ల్యాండ్ ఎక్వయిర్ చేయడానికి ల్యాండ్ ఎక్విజిషన్‌పై బ్యాన్ తీసివేశామని మంత్రులంతా ప్రతిసారీ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు· ఈ బడ్జెట్‌లో కేవలం 11 కోట్లు కేటాయించారు· ఇదివరకు ఎక్వయిర్ చేసిన ల్యాండ్స్‌కే సుమారు 80 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వుందని అనుకొంటున్నాను· కాని ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయించింది 11 కోట్లు· ల్యాండ్ ఎక్విజిషన్‌పై బ్యాన్ ఎత్తివేసి కొత్తగా ల్యాండ్స్ ఎక్వయిర్ చేయగలుగుతారా? దీనికి ఖచ్చితంగా సమాధానం చెప్పాలి·

డా· జె· గీతారెడ్డి:– అధ్యక్షా, ఇన్ని ప్రశ్నలకు ఎలా జవాబు చెప్పగలనో కాని I will definitely get them all examined.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, నేను రోశయ్యగారిని ఒక ప్రశ్న అడిగాను·

శ్రీ కె· రోశయ్య:– నేను రాఘవరెడ్డిగారికి చేసే విజ్ఞాపన ఏమిటంటే దయచేసి అడవాళ్లను నామీద ఎగదోలమాకండి·

శ్రీ కె· రామచంద్రరాజు:– అధ్యక్షా, డెల్టా ప్రాంతాలలో ఇళ్లు కట్టాలంటే లెవలింగ్‌కు డబ్బు కేటాయించవలసి వుంటుంది· లెవలింగ్ చేస్తే తప్ప ఇళ్లు కట్టేందుకు

వీలులేదు కాబట్టి ఈ సంవత్సరం బడ్జెట్‌లో లెవలింగ్‌కు ఎంత డబ్బు కేటాయించారో చెంగారెడ్డిగారు చెపుతారా?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:- ఎగ్జామిన్ చేసి ఏమి అవసరమో ఆలోచనచేస్తాము·

Demand No. XXIV - Social Welfare Rs. 372,79,52,000/-

Mr. Speaker:- The question is:·

Sri P. Nageswara Rao
Sri Md. Rajab Ali
Sri C. Vittal Reddy

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాలకి కావలసిన మొత్తాన్ని కేటాయించక రూ· 11 కోట్ల మాత్రమే కేటాయించినందుకు·

Mr. Speaker:- The Cut Motion is before the House.

Sri P. Nageswara Rao:- Sir, I press for division.

(Pause)

Mr. Speaker:- The Cut Motions are lost:

Ayes:- 32
Noes:- 71
Nutrates:- Nil

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

1990-91కి బలహీనవర్గాల ఇండ్ల నిర్మాణ కాలనీలకు కావలసిన మొత్తంని సరి అయిన అవగాహనతో కావలసినంత మొత్తాన్ని కేటాయించనందుకు నిరసనగ·

Mr. Speaker:- The question is:·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లాలోనూ, ఇతర జిల్లాల్లోనూ, హరిజన మరియు బలహీనవర్గాలవారు ఇండ్ల స్థలాలకొరకు పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన జరిగి అన్ని ఫార్మాలిటీసు పూర్తి చేయబడి, సంవత్సరాల తరబడి అన్ని భూములు స్వాధీనం చేసుకుని, హరిజనులకు, బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

To discuss the Policy of the Government to provide funds to complete incomplete Dobhighats and take up new ventures.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Re. 1.00/-

Non-payment of salaries to Vijaya Kumari for over two years in Dirusimarri S.C. Girls Hostel, West Godavari and attempt to kill her by the Deputy Director, Social Welfare.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

To discuss the Policy of the Government in curbing large scale Corruption in Social Welfare Department, who through an agent in Guntur got World Atlas printed for Rs. 8/- and priced at Rs. 18/- and deducted Rs. 18/- from the Scholarship amounts of all S.C. Students.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

To discuss about the Policy of the Government to run buses to all villages, whether roads exist or not and providing a bulb in each hut and supply a buffallow to each poor family.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Re. 1.00/-

To discuss about electrification of Harijanawada, Yakinpur Gram Panchayat, Korutla Mandalam, Kareemnagar District.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Re. 1.00/-

To discuss about taking up Welfare Schemes for the benefit of Yerukalas in Metpally Assembly Constituency.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Re. 1.00/-

To discuss about issue of Patta Certificates to Vadderas in Survey Nos. 2928291 in Godur Village, Ibrahimpatnam Mandalam, Kareemnagar District.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో అత్యధిక సాంఘిక సంక్షేమశాఖ అధ్వర్యాన వున్న హాస్టల్ భవనముల నిర్మాణమునకు సరిపడు నిధులు కేటాయించుటములో వీఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా పొలుగూర రెసిడెన్షియల్స్‌ను, స్కూల్స్‌ను; జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయటానికి నిర్ణయము తీసుకొనుటకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

మెదక్ జిల్లా కొడిపల్లి, వెల్మకన్న, నుమ్మడదలా మొదలగు హాస్టల్‌లో నివసించే విద్యార్థులకు త్రాగేనీరు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా:

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 10/-

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సి·ఆర్·రెడ్డి "లా" కళాశాలలో 3 సంవత్సరముల లా కోర్సులో జాయిన్ అయిన జె·వి·ఎల్· నర్సింహారావు డిగ్రీలో వచ్చిన 65·7 శాతం మార్కులతో ఎకానమీ పూర్ పీపుల్ స్కాలర్‌షిప్ కొరకు అప్లికేషన్ పెట్టినాడు· ఇతనికంటే డిగ్రీలో తక్కువ మార్కులు వచ్చినటువంటి వారికి ఎకానమికల్ పూర్ పీపుల్ స్కాలర్‌షిప్ మంజూరు చేసియున్నారు· ఇతనికి మంజూరు చేయలేదు· ఈ నెలలోపు ఈ సం॥నకు ఇతనికి స్కాలర్‌షిప్ రాకపోతే మిగిలిన రెండు సంవత్సరములు కూడా మంజూరు కాబడదు; ఎకానమికల్ పూర్ పీపుల్ స్కాలర్‌షిప్ డిగ్రీ మార్కులు మెరిట్ మీదనే యివ్వాలని నిబంధన ఉన్నది· ఈయనకు మెరిట్‌మీద స్కాలర్‌షిప్ ఇవ్వలేదని ప్రభుత్వ దృష్టికి తెచ్చినను మంజూరు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

1· బస్మాపురం, 2· అక్కన్నపేట, 3· రామవరంలలో యస్·టి· హాస్టల్స్·
1· ఇందుర్తిలో బి·సి· హాస్టల్ లేదా యస్·సి· హాస్టల్·
1· కోదాడలో బి·సి· హాస్టల్ మరియు యస్·సి· హాస్టల్ మంజూరు యివ్వ నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 51/-

బొమ్మనపల్లిలో ఎస్·సి· హాస్టల్ కంప్లీటు చేయనందుకు, అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ పని ఆపినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

తెనుగు, యాదవ, వడ్డెర కార్మికుల పిల్లలకు ఆశ్రమ పాఠశాల (రెసిడెన్షియల్ స్కూల్) ఫ్రీ వసతి కల్పించుటకు ముందుకు వచ్చిన బొమ్మనాపల్లి పిగురుమామిడి మండలంలో ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

హరిజనులకు, భూమిలేని వారికి భూమికొని యిచ్చే పద్ధతి వ్యవసాయాభివృద్ధి చేయు పద్ధతిని నిలిపి వేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

1. ముల్లనూరు, 2. చిగురుమామిడి, 3. సీతారాంపురం, 4. పీచుపల్లి, 5. గోవర్ధనగిరి, 6. పెడ, 7. శ్రీరాములపల్లి, 8. పరివెద, 9. బసాయపురం, 10. గునుకుల కొండాపురం గ్రామాలలో హరిజనులకు, వెనుకబడిన కులాల వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా నిడుమోలు గ్రామంలో బలహీన వర్గాలకు యిళ్ల స్థలాల కొరకు దేవాలయ భూమిని సేకరించేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

అర్హులైన వృద్ధులందరికీ వృద్ధాప్య పెన్షన్‌లు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా నిడుమోలు హరిజనవాడలో కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేయ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

---

పశ్చిమ గోదావరి జిల్లా వోడూరు మండలం, దిన్నారు గ్రామంలో 3 సం॥ల క్రితం బాలికలు హాస్టల్ నిర్మాణం చేపట్టి కొంతవరకు చేపట్టి ఇంకను పూర్తిచేయక గ్రాంట్లు లేవని నిర్మాణం ఆపివేసినారు. అనేక పర్యాయములు హాస్టల్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అభ్యర్థించినను హాస్టలు నిర్మాణం పూర్తి చేయ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 372,79,52,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలవంచలో జి.సి.సి.లో మేనేజర్‌గా పనిచేస్తూ (పాలవంచలో) పనిచేసి పోయిన బి. కృష్ణారావు పింఛన్, డి.పి.యఫ్. మరియు మేనల్లుడు అయిన భద్రాచలం జి. హరినాథ్‌బాబు వారి కుటుంబ ఉపాధి గూర్చి సేల్స్‌మెన్ ఉద్యోగం గూర్చి కోరగా (ప్లెగా హేండీ క్యాప్డ్ పెర్సన్) ఇంతవరకు ఉద్యోగము రానందున నిరసనగా.

Mr. Speaker:- The cut motions are lost.

The Question is:-

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజనుల సంక్షేమానికై తగినన్ని నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-

ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులు సేకరించు చింతపండు, చీపుర్లు, విప్పపువ్వు, జీగురు మొదలగు అటవీ ఉత్పత్తులకు గిరిజన సహకార సంస్థ అతి తక్కువ ధరలను చెల్లిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా తెలుగురావుపాలెం గిరిజన కాలనీలో కమ్యూనిటీహాలు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 96,47,52,000/- for Tribal Welfare by Rs. 100/-

వుస్నాబాద్, కోహెడ మండలాలలో లంబాడీలు నివసించుచున్నారు. వారికి రోడ్ల సౌకర్యము, పక్కా ఇండ్ల సౌకర్యము వెటర్నరీ హాస్పిటల్ సౌకర్యములు మరియు రవాణా సౌకర్యములు, హాస్టల్ వసతులు కల్పించుటలో వైఫల్యము చెందుతున్నందుకు నిరసనగా.

Mr. Speaker:- The cut motions are lost.

DEMAND NO. XXIV - SOCIAL WELFARE:

Mr. Speaker:- The question is:-

"That the Government be granted a sum not exceeding Rs. 372,79,52,000-00 under Demand No. XXIV - Social Welfare."

(Pause)

The Motion was adopted and the Demand was granted.

DEMAND NO. XXV - TRIBAL WELFARE:

Mr. Speaker:- The question is:-

"That the Government be granted a sum not exceeding Rs. 96,47,52,000-00 under Demand No. XXV - Tribal Welfare."

(Pause)

The Motion was adopted and the Demand was granted.

DEMAND NO. XXVI - TRIBAL SUB-PLAN:

Mr. Speaker:- The question is:-

"That the Government be granted a sum not exceeding Rs. 26,89,41,000-00 under Demand No. XXVI - Tribal Sub-Plan."

(Pause)

The Motion was adopted and the Demand was granted.

DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE:

Mr. Speaker:- The question is:-

"That the Government be granted a sum not exceeding Rs. 40,43,44,000-00 under Demand No. XXVII - Women and Child Welfare."

(Pause)

The Motion was adopted and the Demand was granted.

Mr. Speaker:- Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 9-05 p.m. to meet again at 8.30 a.m. on 3rd April, 1990.)

పేజీ నెం.

సభా సమక్షములో వుంచిన పత్రములు .. 505

ప్రభుత్వ బిల్లులు:

(1) 1990 ఆంధ్రప్రదేశ్ కుష్ఠువ్యాధి (రద్దు) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది) .. 506

(2) 1990 ఆంధ్రప్రదేశ్ సార్వజనిక గ్రంథాలయాల (సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది). .. 506

ప్రకటన:

సమావేశపు గణారక వివరములు: (మార్చి 28 నుండి 30 వరకు) .. 506

1990–91 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు). .. 510

1. అభ్యర్థన నెం. XXIV – సాంఘిక సంక్షేమం.
2. అభ్యర్థన నెం. XXV – గిరిజన సంక్షేమం.
3. అభ్యర్థన నెం. XXVI – గిరిజన ఉప ప్రణాళిక.
4. అభ్యర్థన నెం XXVII – మహిళా, శిశుసంక్షేమం. (ఆమోదింపబడినవి).